mohan
PUBLICATIONS
Mohanpublication.com

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్ర, స్మార్త గ్రంథములకు
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా,
రాజమహేంద్రవరం - 533101.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in

సైజు గురించి బాధపడలేదు

-మంజీమ మోహన్

మంజీమ మోహన్...ఈ పేరు ఇటీవలి కాలంలో కోలీవుడ్‌లో తరచుగానూ, టాలీవుడ్‌లో అడపాదడపా వినపడుతోంది. బాలతారగా అవార్డులు, ప్రశంసలు అందుకున్న మంజీమ హీరోయిన్ అయిన తర్వాత తడబడుతోంది. కోలీవుడ్‌లో ఆమె తాజా చిత్రం మీద ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు ఆమె అభిమానులు. కానీ ఆ సినిమాలో ఆమె నటన ఎన్నో విమర్శలకు దారితీసింది. ఆ విమర్శలు ఎందుకు వచ్చాయో వాటిల్లో తన ప్రమేయం ఎంత ఉందో ....ఆ వివరాలు ఆమె మాటల్లోనే....

కోలీవుడ్‌లో మీ తాజా సినిమా 'ఒరు వడక్కమ్ సెల్ఫీ'లో మీ నటన మీద బోలెడన్ని విమర్శలు వినిపిస్తున్నట్టున్నాయి?

ఈ విమర్శలన్నీ సోషల్ మీడియా ద్వారానే వస్తున్నాయి. కొంతమంది నన్ను నటన ఆపేయమని కూడా సలహా ఇస్తున్నారు. ఇలాంటి విమర్శలు ఎందుకు చేస్తున్నారో ఎవరు చేస్తున్నారో నాకు తెలియదు. ఈ సినిమాలో నాది మరీ పెద్ద పాత్ర కాదు, మరీ చిన్నదీ కాదు. సినిమా మొత్తానికి ప్రాధాన్యం ఉన్న పాత్ర. ఇలాంటి పాత్ర మీద విమర్శలు చేయడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు.

ఆ సినిమాలో ఎమోషనల్ సీన్లు సరిగ్గా చేయలేకపోయారన్నది ప్రధాన ఆరోపణ. నిజమేనా?

నా వంతు ప్రయత్నం నేను చేశాను. ఓ విషయం చెప్పాలి. ఏ నటి అయినా ఒక సీన్లో బాగా చేయలేకపోయినా, ఆ సీను సరిగ్గా రాకపోయినా ఏ డైరెక్టర్ ఒప్పుకుంటారు? కాంప్రమైజ్ అవరు కదా! సీను బాగా వస్తేనే కదా తెర మీద అది కనిపించేది. నేను సరిగ్గా నటించలేదు అని అంటున్నారు. డైరెక్టర్‌గారికి ఆ విషయం తెలీదా? తెలిసే ఆయన వదిలేశారా? సినిమా బాగా వచ్చిందని యూనిట్ మొత్తం ఆనందించాం. ఎవరో ఒకరు చేసిన కామెంట్‌ను పట్టుకుని దాన్నే సాగ తీయడం ఎంతవరకూ సమంజసం? నా మీద విమర్శలు చేస్తున్న వారు అసలు నా సినిమా చూశారో లేదో కూడా నాకు తెలియదు.

ప్రస్తుత హీరోయిన్లందరూ సన్నగా నాజూకుగా ఉండడానికి ప్రయత్నిస్తుంటే మీరు బరువు తగ్గాలని ఎప్పుడూ అనుకోలేదా?

ఈ విషయంలో మా ఫాదర్ ఒక మాట చెప్పారు. ఎవరైనా సరే స్క్రీన్ మీద చాలా పెద్దగా కనిపిస్తారట! నేను మరీ అంత లావుగా ఉండను. మిగతా వారితో పోల్చుకుంటే మాత్రం కొద్దిగా బరువు ఎక్కువగానే ఉంటాను. అయినా సైజు గురించి పెద్దగా పట్టించుకోను. తెర మీద ఎలా నటించామన్నదే చూస్తారు తప్ప లావుగా ఉన్నానా? సన్నగా ఉన్నానా? అన్నది ఆలోచించరని నా అభిప్రాయం. చాలా మంది నా బరువు గురించి అడుగుతుండడంతో ఈ మధ్య జిమ్‌లో ఎక్కువసేపు ఉంటున్నాను. నెమ్మదిగా నేను కూడా తగ్గుతాను.

దర్శకనిర్మాతలకి కండిషన్స్ పెడుతున్నారట కదా?

కండిషన్లని కాదు. సినిమాల్లోకి వచ్చేముందే నాకు నేనుగా కొన్ని నిబంధనలు పెట్టుకున్నాను. తెర మీద ముద్దు సీన్లలో నటించడం నాకు కష్టం. ముద్దు సీన్‌లో నటించలేనన్న విషయం గౌతమ్ సార్‌కి ముందే చెప్పాను. ఆయన ఆ విషయం అర్థం చేసుకున్నారు. ఇంకోటి దుస్తులు. నాకు సౌకర్యంగా లేకపోతే సల్వార్‌లు కూడా వేసుకోను. నా శరీరాకృతికి నప్పేవి, నాకు సౌకర్యవంతంగా ఉండేవి మాత్రమే వేసుకుంటానని చెప్పాను. ఈ రెండు విషయాలకూ గౌతమ్‌సార్ పాజిటివ్‌గా స్పందించారు. వీటికి మించి నేనేమీ కండిషన్లు పెట్టలేదు. నేను ఇంకా అప్‌కమింగ్ హీరోయిన్‌నే!

మాతృభాషలో చేయడం లేదా?

మలయాళంలో మొదటి సినిమా తరువాతే నాకు కోలీవుడ్, టాలీవుడ్‌లలో అవకాశాలు వచ్చాయి. ఇక్కడ ఒప్పుకున్న సినిమాలు అయిపోగానే మాలీవుడ్‌లో చేస్తున్నాను. రెండు సినిమాలకు ఓకే చెప్పాను. కోలీవుడ్‌లో కూడా కథలు విన్నాను. వేటికీ ఓకే చెప్పలేదు. తెలుగులో కూడా అంతే!

-భరత్ కుమార్



వీరి వీరి గుమ్మడిపండు వీరిపేరేమి..?

చార్మినార్ కావాలా అదిగో ఆ చెట్టు దగ్గర ఆడుకుంటోంది చూడండి అంటాడు హోటల్ కొడుకు కాఫీ. గూగుల్, సుప్రీంకోర్టు, మైసూర్‌పాక్, బూందీలడ్డు... వీళ్ళంతా ఆమె ఫ్రెండ్సే. వాళ్ళు కూడా అక్కడే ఆడుకుంటారు మరి. ఏంటి ఏదేదో మాట్లాడేస్తున్నారు అనుకుంటున్నారు కదా!

మీరు ఆ ఊరికి వెళితే ఇలాంటి సంభాషణలే వినపడతాయి మరి. ఎందుకంటే అక్కడుండే వాళ్లందరికీ ఇలాంటి పేర్లే ఉంటాయి! దిమ్మదిరిగి పోయేలా ఏపేరు పడితే ఆ పేరు పెట్టుకోవడమే హక్కిపిక్కి తెగవారి ప్రత్యేకత.

పేర్లంటే శివ, సరస్వతి, రెహ్మాన్, సల్మాన్, పీటర్, జాన్ ఇలాంటి మతాలకు సంప్రదాయలకు సంబంధించినవే ఉంటాయనుకుంటే పొరపాటుపడినట్లే. కర్ణాటకలోని భద్రపుర, మైసూర్, మాండ్య, రామనగర, శివమొగ్గ, చిక్‌మగ్‌ళూరు ప్రాంతాల్లో ఉండే హక్కిపిక్కి గిరిజనులు మాత్రం మిగిలిన వాళ్లలా ఇలాంటి పేర్లు అస్సలు పెట్టుకోరు. వారికి పదార్థాలూ, వస్తువులూ. దేశాలూ అదీ ఇదీ తేడా అన్నది ఏమీ లేదు. దేన్ని పడితే దాన్నే పేర్లుగా పెట్టేసుకుంటారు.

పేర్లు వింటే షాకే!

గూగుల్, గ్లూకోజ్. బూందీలడ్డు, చక్కెర, సెల్‌ఫోన్, విమానం, మైసూర్‌పాక్, బెంగళూర్‌పాక్, కాఫీ, షుగర్, గ్రాస్, హైకోర్టు. సుప్రీంకోర్టు, హోటల్, సైకిల్, కాంపౌండ్, గవర్నమెంట్ లాయర్, ఇన్‌స్పెక్టర్, రేడియో, మిలిటరీ, కాంగ్రెస్, జనతా, సౌత్‌కొరియా, షేక్‌హ్యాండ్, వన్‌బైటు..లాంటి వింత వింత పేర్లెన్నింటినో వాళ్ల వాళ్ల పిల్లలకు పెట్టేసుకుంటారు. ఇదేమిటీ వింత? అనుకుంటున్నారా! ఒకప్పుడు నాగరిక ప్రపంచానికి దూరంగా అడవుల్లో ఉండేవారు ఈ గిరిజనులు. వేటాడటమే వీరి ప్రధాన వృత్తి. అయితే వన్యమృగాలనూ, అక్కడి గిరిజన ప్రజలను, అడవిని రక్షించే అటవీ చట్టాల్లో భాగంగా నాలుగు దశాబ్దాల క్రితం వీరిని అడవుల్లో నుంచి జనజీవనస్రవంతిలోకి తీసుకొచ్చింది స్థానిక ప్రభుత్వం.

మొదట గుర్తొచ్చిన పదమే బిడ్డపేరు

వాళ్లకి మనసులో మొదట ఏ పదం గుర్తొస్తే అదే పేరు తమ పిల్లలకు పెట్టుకుంటారు. ఒకప్పుడు కొండలు, నదుల పేర్లనే పెట్టుకునేవారట. అయితే అడవినుంచి దూరంగా వచ్చేసరికి బాహ్య ప్రపంచంలో వాళ్ళు విన్న కొత్త కొత్త పదాలన్నింటినీ పిల్లలకు పేర్లుగా పెట్టుకోవడం మొదలు పెట్టారు. అంతేకాదు ఇలా పేర్లు పెట్టుకోవడంలో కూడా ఆదివాసీ పద్ధతిని పాటిస్తారు. అదేంటంటే బిడ్డ పుట్టగానే మనసులో మొదట ఏ పదం తోస్తే అదే పదం వారికి పేరుగా పెట్టేస్తారు. ఇలా విచిత్రమైన పదాలను పేర్లుగా పెట్టేసుకున్న ఈ ఆదివాసీలు ఈ పేర్ల పుణ్యమా అని స్థానికంగానే కాదు, అంతర్జాతీయంగానూ వార్తల్లోకెక్కారు.

పాస్‌పోర్టుల్లోనూ అవే పేర్లు

హక్కిపిక్కీలు ఎక్కువ భాషల్ని మాట్లాడగలరు. ప్రస్తుతం వీరిలో ఎక్కువ మంది ప్లాస్టిక్ పువ్వులూ ఇతర గృహాలంకరణ వస్తువులను తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. అయితే ఒకప్పుడు అడవి జంతువుల కొమ్ములూ, తోళ్ళు, మసాజ్ నూనెలు అమ్మే వారిలో కొందరు ఇప్పుడు వాటిని కృత్రిమంగా తయారుచేసి విదేశాల్లో అమ్ముతున్నారు.

భాషతో సమస్య లేదు కాబట్టి ఆయా ఉత్పత్తుల్ని తీసుకుని విదేశాలకు పర్యాటకుల్లా వెళ్తారు. వీరికి పాస్‌పోర్టులు రావడం దగ్గర్నుంచి విదేశాలకు తీసుకెళ్లడం వరకూ మధ్యవర్తులే ఆ తతంగమంతా నడిపిస్తారు. అలా హక్కిపిక్కి తెగలో దాదాపు వందమందికి పైగా పాస్‌పోర్టులున్నాయి. అయితే ఇలా వారు వింత వింత పేర్లు పెట్టుకోవడం వెనుక మరో కారణం నేర ప్రవృత్తే అంటున్నారు స్థానిక అధికారులు. నేరం చేసినప్పుడు పట్టుబడకుండా ఉండేందుకు కొందరు ఇలా వింత వింత పేర్లు పెట్టుకుంటున్నారట.

జీవన విధానం చాలా విభిన్నం

ఈ హక్కిపిక్కి వారి గురించి స్థానిక గిరిజన అధ్యయన శాఖాధికారిని అడిగితే ఒకప్పుడు హక్కిపిక్కి ఆదివాసీలు రాజపుత్రరాజు రాణా ప్రతాప్ సింగ్‌కు అనుచరులుగా ఉండేవారనీ వీళ్లు చాలా తెలివిగల వాళ్లనీ అంటారు. ఈ ఆదివాసీల జీవన విధానం చాలా భిన్నంగా ఉంటుంది. వీరిలో పెళ్ళిళ్ళు కూడా విభిన్నమే. సరిగ్గా అర్ధరాత్రి సమయంలోనే వధువు మెళ్లో వరుడు తాళి కడతాడు.

పెళ్లికొడుకే పెళ్లికూతురికి ఎదురు కట్నం ఇస్తాడు. తర్వాత ఏదైనా కారణంతో విడాకులు తీసుకుంటే పెళ్లి సమయంలో ఇచ్చిన కట్నంలో సగాన్ని తిరిగి అతడికి ఇచ్చేయాల్సి ఉంటుంది మరి. ఇదండీ హక్కిపిక్కీల వింత పేర్ల వెనుక కథ.

-విజేత

42

బలవన్మరణంపై బతుకు బావుటా

మనసు విరిగిపోతే...? ఆశలసౌధం కుప్పకూలిపోతే...? బతుకు భారమైపోతుంది. ఆలోచనల అల్మార మూసుకుపోతుంది. ఇక తక్షణం మృత్యువు మీసం మెలేస్తుంది. మరి దీనికి పరిష్కారమేంటి? సెప్టెంబరు 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా ఒక కథనం

8

రిటైర్మెంట్‌పై ఇక దిగులొద్దు

రిటైర్మెంట్ దగ్గరపడిందని బాధపడేవారు ఎందరో! పూర్తిజీతం రాదు, పెన్షన్‌తోనే సర్దుకోవాలి, ఇక కాలం గడిచేదెలా? అనే ఆలోచనలు చుట్టుముడుతున్నాయా? బేఫికర్!

66

ఇంటర్వ్యూ

నిన్నే పెళ్ళాడతా చిత్రంతో తెరంగేట్రం చేసిన నటి సన. దక్షిణాది భాషల్లో 400 చిత్రాల్లో నటించి నేటికీ తరగని గ్లామర్‌తో ముందుకు దూసుకుపోతున్న సన ఇంటర్వ్యూ

సీరియల్స్

వెట్టి	16
మదరిండియా	32
సమంత@లవ్	44
హవేలీ	58

కథలు

ఆత్మావలోకనం	10
కొండ చుట్టరికము	24
తోడొకరుండిన....	38
నోబెల్ కథలు	52

ఫీచర్స్

సురభి-21, గేమ్ ఆఫ్ లైఫ్-22
ఆరోగ్యమే మహాభాగ్యం-28, సినీ నారాయణీయం-30
పుస్తక సమీక్ష-41, వంటలు-49
రివ్యూ-50, క్రైమ్-56
మనమీదేనర్రోయ్-61, రుధిర జలపాతం-63
రామాయణం-64 సౌభాగ్యచక్రం-68
నవ్యసినిమా-69, చదువుల 'తార'లు-70
చంద్రకు 70 ఏళ్ళు-అభినందన మందారాలు-72
ఇవన్నీ నిజాలే!, పదగారడి-74

ముఖచిత్రం: నిత్యామీనన్
ఫొటో: గోపీకృష్ణ

రచనలు, కథలు పంపవలసిన చిరునామా
నవ్య వీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం.76, అశ్వనీ లేఅవుట్, హుడా హైట్స్, రోడ్ నెం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33. email: navyaweekly@andhrajyothy.com

ప్రయత్నం

1వ వ్యక్తి: నువ్వూ, మీ ఆవిడా, మీ అత్తగారూ ముగ్గురూ ఓ అడవిలో ప్రయాణిస్తున్నారు. నువ్వు కొంచెం వెనగ్గా నడుస్తున్నావు. మీ ఆవిడా, మీ అత్తగారూ కొంచెం ముందు నడుస్తున్నారు. సరిగ్గా అప్పుడు ఓ పులి వచ్చింది. మీ అత్తగారి మీదా, మీ ఆవిడ మీదా ఒకేసారి దాడి చేసింది. వాళ్ళలో ఎవరిని నువ్వు కాపాడతావు?

2వ వ్యక్తి: ఎవరినంటే...పులిని కాపాడతాను. అది అసాధ్యం అనుకో! అయినా ప్రయత్నిస్తాను.

కన్నీళ్ళు

1వ వ్యక్తి: రాత్రి నుంచి ప్రయత్నిస్తున్నాను. మా ఆవిడ చనిపోయినందుకు ఒక్క కన్నీటిచుక్క కూడా రావట్లేదు.

2వ వ్యక్తి: ఓ పని చెయ్యి! ఆవిడ బతికినట్టుగా ఊహించుకో! కన్నీళ్ళొస్తాయి.

పని

భార్య సాధింపుల నుంచి తప్పించుకునేందుకు తాగి వచ్చిన ఆ భర్త, ల్యాప్‌టాప్ ముందుకు లాక్కుని ఏదో టైప్ చేసుకుంటున్నాడు. చూసిందది భార్య. అడిగిందిలా.

"మళ్ళీ తాగొచ్చారా?"

"నా పని నేను చేసుకుంటుంటే తాగి వచ్చారా అని అడుగుతావేంటి?"

"గొప్పగా పని చేస్తున్నావు. అది ల్యాప్‌టాప్ కాదు, నా బ్రీఫ్‌కేస్."

టాయ్‌లెట్

పెళ్ళి అనేది పబ్లిక్ టాయ్‌లెట్‌లాంటిది. బయట ఉన్నవారికి ఎంత త్వరగా లోపలికి వెళ్దామా అనిపిస్తుంది. అలాగే లోపల ఉన్నవారికి ఎంత త్వరగా బయటపడదామా అనిపిస్తుంది.

భోజనం

భార్య: నీ భోజనం అయిందా?

భర్త: నీ భోజనం అయిందా?

భార్య: నేను అడిగిన దానికి సమాధానం చెప్పు?

భర్త: నేనూ అదే మాట అడుగుతున్నాను, సమాధానం చెప్పు.

భార్య: నువ్వు నన్ను కాపీ చేస్తున్నావు.

భర్త: నువ్వే నన్ను కాపీ చేస్తున్నావు.

భార్య: బుద్ధిలేక అడిగాను కాని, పద షాపింగ్‌కి వెళ్దాం.

భర్త: సారీ! సమాధానం చెబుతున్నాను, నేను భోజనం చేశాను.

-వైనతేయ

w m w

పుస్తక పఠనం ఎంతటి
బాధనయినా మరపిస్తుంది.

నవ్య

సంపుటి: 13 సంచిక: 28

14-9-2016

మేనేజింగ్ డైరెక్టర్
వేమూరి రాధాకృష్ణ

ఎడిటర్
ఎ.ఎన్.జగన్నాథశర్మ

మొదటి పేజి

ఏకాంత

రోజుకి ఇరవైనాలుగు గంటలు కదా! ఇరవైనాలుగు గంటల్లో ఇరవైమూడున్నర గంటలపాటు అందరితో కలసి మెలసి తిరగడం, కబుర్లాడడం తప్పు కాదు. కాని మిగిలిన అరగంట కూడా వారికే వెచ్చించడం పెద్ద తప్పు. రోజులో ఓ అరగంట మీకోసమే కేటాయించుకోవాలి. ఆ అరగంటా ఏకాంతంగా ప్రశాంతంగా గడపాలి. అలా గడప గలిగితే శారీరకంగా, మానసికంగా చాలా ప్రయోజనాలు ఉన్నాయట! ఈ సంగతి తెలుసునో ఏమో! ప్రతిరోజూ సాయంత్రం శారదమ్మ ఆలయప్రాకారంలో ఆ మూల పున్నాగచెట్టు కిందే కూర్చుంటుంది. ఆలయానికి వచ్చి, దేవుడి హారతి చూడదు. ఆ అరగంటా చెట్టుకింద కళ్ళు మూసుకుని కూర్చుంటుంది. ఇటు హారతి అయిపోవడం ఏమిటి, అటు శారదమ్మ రెట్టించిన ఉత్సాహంతో లేచి నిల్చుంటుంది. అరగంటపాటు కళ్ళు మూసుకుని ఏం చేశావని అడిగితే నవ్వుతూ చెబుతుందిలా.

ఏమీ చెయ్యలేదు. ఏ ఆలోచనా లేకుండా కూర్చున్నానంతే! దాంతో పొద్దుటి నుంచీ ఉన్న విసుగూ, చిరాకూ పోయాయి. ఏదో తెలియని ఒత్తిడి ఉండేది. అది కూడా పోయి, హాయిగా ఉంది.

శారదమ్మకు ఇద్దరు కొడుకులు. ఇద్దరికీ పెళ్ళిళ్ళయి ఇక్కడే ఉంటున్నారు. ఆరుగదుల దేవిడీ. ఎవరి గదుల్లో వారే! అయినా గొడవలు తప్పవు. శారదమ్మకు పెద్దకోడలంటేనే ఇష్టం అంటుంది చిన్నకోడలు. కాదు చిన్నకోడలంటేనే ఇష్టం అంటుంది పెద్ద కోడలు. సాక్ష్యాలుగా పండక్కి పెద్దకోడలికి కొన్న పట్టుచీరా, చిన్నకోడలికి పెట్టిన ఒంటిపేట బంగారుగొలుసూ ముందు కొచ్చాయి. చూడ్డానికి చిన్న గొడవలే! కాని, పెరిగి పెద్దవవుతాయేమోనని భయం. అలాంటప్పుడు శారదమ్మ ఏం చేస్తుందో తెలుసా? తన గదిలో తాను ఒంటరిగా కూర్చుంటుంది. అరగంటపాటు తనలో తాను మాట్లాడు కుంటుంది. సమస్యకు పరిష్కారాన్ని తెలుసుకుంటుంది. దాని ఫలితమేనేమో! మొన్న పండక్కి కోడళ్ళిద్దరికీ చెరి పది వేల రూపాయలిచ్చి, గొడవల్ని గట్టెక్కించింది.

కళ్ళు మూసుకుని ఆలయంలో కూర్చోవడం ఇష్టం లేకపోతే శారదమ్మ దేవుడితోటలో తోటపని చేస్తుంది. మొక్కలకి నీళ్ళు పోస్తుంది. అంటుకడుతుంది. కుదురు చేస్తుంది. అలా చేయడం వల్ల చాలా ఉత్సాహంగా ఉన్నానంటుంది. అలసటన్నదే లేదంటుంది.

తన చీరలు ఇంకొకరు ఎంపిక చేయడం శారదమ్మకు ఇష్టం ఉండదు. పండక్కీ పబ్బానికీ తన చీరలు తానే ఎంపిక చేసుకుంటానంటుంది. కూడా షాపుకి వస్తామంటే ఎవరినీ రానీయదామె. ఒంటరిగానే వెళ్తుంది. అలా వెళ్ళి చీరలు కొనుక్కోవడం, వాటిని కట్టుకోవడంలో చెప్పలేనంత మానసిక ప్రశాంతత ఉన్నదంటుంది. ఎంపికలో ఒకరి ప్రమేయం లేకపోవడంలో తనని తాను ప్రేమించుకోవడమే కాదు, గౌరవించుకోవడం కూడా ఉన్న దంటుంది.

ఒకసారి ఏమైందంటే...శారదమ్మా, వాళ్ళాయనా మాటా మాటా అనుకున్నారు. పెళ్ళయి ఇన్నేళ్ళయ్యింది. ఎప్పుడూ నాకు అది పెట్టు, ఇది పెట్టు అనడమేగాని, నువ్వు తిన్నావా? అని అడిగిన పాపాన పోయారా? అన్నది. భర్తను నిలదీసింది శారదమ్మ. నిజమే! పెళ్ళయి ఇన్నేళ్ళయినా మూర్తిగారు ఎప్పుడూ శారదమ్మను భోంచేశావా? అని అడగలేదు. అడగకపోవ డానికి శారదమ్మ మీద ప్రేమలేకకాదు, అలా అడగాలని తెలియకపోవడమే! అదే అతను చేసిన పెద్ద తప్పు. దాంతో తల వంచుకుని ఇంట్లోంచి వెళ్ళిపోయారాయన. పొద్దుపోయినా ఇంటికి రాలేదు. అప్పుడు శారదమ్మ ఏం చేసిందో తెలుసా? తలుపులు మూసు కుని గదిలో ఒక్కతే కూర్చుంది. పొద్దున జరిగిందంతా గుర్తు చేసుకుంది. దాంతో రక్తపోటు తగ్గింది. స్థిమితపడింది. పాపం మూర్తి అనుకున్నది. జాలిపడింది. తలుపులు తెరచి ఆయన్ని వెదుకుతూ బయల్దేరింది. ఆలయప్రాంగణంలో ఆమె కూర్చునే పున్నాగచెట్టుకిందనే మూర్తిగారు కూర్చుని కనిపించారు. ఇక్కడ ఏం చేస్తున్నారు? అడిగింది. దేవుడిప్రసాదం పులిహోర నీకోసం పొట్లం కడుతున్నానని చూపించారాయన. ప్రసాదాన్ని కళ్ళకద్దుకుని తిన్నదామె. ఆమెను కళ్ళకద్దుకున్నారాయన. ఏకాంతంలో ఇద్దరూ నవ్వుకున్నారు. గాలివీచిందప్పుడు. పున్నాగవాన కురిసింది.

నవ్య

ఉద్యోగం వదిలేశాడు!

పట్టుదల, కష్టపడేతత్వం ఉండాలే గానీ ఎలాంటి పనిలోనైనా విజయం సాధించవచ్చునని నిరూపించాడతడు. తన గ్రామంలో రైతులు పడుతున్న అవస్థలను, వ్యవసాయ పద్ధతులను చూసి వారిని ఆర్థికంగా ప్రగతిబాటలో నడిపించాలని కంకణం కట్టుకున్నాడు. చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలేశాడు. అతడే మధు చందన్!

బెంగుళూరు, మైసూరు హైవే మధ్యలో ఉన్న ఓ మారుమూల గ్రామం మండ్య. ఈ గ్రామానికి చెందిన మధుచందన్ అమెరికాలోని కాలిఫోర్నియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసేవాడు. అయితే చిన్నతనం నుంచే తన గ్రామంలోని రైతుల బాధలు చూస్తూనే వున్నాడు. మధు

ఇటీవల రైతుల ఆత్మహత్యలు, వ్యవసాయంలో వాళ్ళు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గమనించాడు. వారికి చేయూతనిచ్చేందుకు ఉద్యోగం వదిలేసి సొంతూరు చేరుకున్నాడు. బాగా ఆలోచించి ఆర్గానిక్ వ్యవసాయం వైపు రైతులను నడిపించాలనుకున్నాడు. స్నేహితులతో కలిసి కోటి రూపాయల నిధులు సేకరించాడు. వాటితో మండ్య ఆర్గానిక్ ఫార్మర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అనే సంస్థ స్థాపించాడు. ఆర్గానిక్ మండ్య అనే బ్రాండ్‌ను రిజిస్టర్ చేసి, గ్రామంలోని రైతులకు ఆర్గానిక్ వ్యవసాయంలోని మెళకువలను, సూచనలను అందించాడు. తాము పండించిన పంటను స్వయంగా అమ్ముకునేందుకు హైవే పక్కన ఆర్గానిక్ మండ్య అనే దుకాణం ఏర్పాటు చేశాడు. అంతటితో ఆగలేదు ఆర్గానిక్ రెస్టారెంట్ కూడా ఏర్పాటు చేశాడు. అంతేకాదు నగరవాసులకు, రైతులకు మధ్య అనుసంధానం పెంచడానికి ఆర్గానిక్ టూరిజం అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. ఇలా ఎన్నో రకాల కార్యక్రమాల్లో తలమునకలై ఉన్నాడు మధు.

ఈ సొసైటీలో ఇప్పటికే 500మంది రైతులు సభ్యులుగా ఉండి లబ్ధి పొందుతున్నారు. వీరంతా దాదాపు 200 ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తున్నారు. ఈ రకంగా దాదాపు పదివేల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించాడు మధు. కష్టించే తత్వం, టెక్నాలజీని ఉపయోగించుకోవడం, వ్యాపార దక్షత ఉంటే మండ్యలాంటి గ్రామాలను ఎన్నింటినో తీర్చిదిద్దవచ్చని నిరూపించాడు మధుచందన్. నలుగురికీ మార్గదర్శిగా నిలిచాడు.

మెయిల్ బాక్స్

పెరుగుతున్న కథల వాసి

నవ్య వీక్లీ కథల్లో రోజురోజుకూ వాసి పెరుగుతోంది. స్వంత ఊళ్ళో బంధుజనం మధ్య మన ఆచార సంప్రదాయాలతో వివాహం జరపడం ప్రతి తండ్రికీ ఆనందదాయకమని 'మా ఊరి మట్టి వాసన' కథ రుజువుచేసింది. సమకాలీన సమస్యను వివరించిన 'కొండచిలువ' కథనం చదివి కళ్ళు చెమర్చాయి. అనూహ్యమైన ముగింపుతో కథ కుదిపింది. మానవ సంబంధాలు క్షీణిస్తూ ఆర్థిక సంబంధాలు బలపడుతున్నాయని 'మరణం' కథాంశం నిరూపించింది. 'వశీకరణం' కథనం ఆసాంతం రంజింపజేసింది. డ్రైనేజీ కార్మికుడి జీవితం గురించి 'సలీంగారు రాసిన 'నరకకూపం' కథ మనసును కలచివేసింది. ఉత్తమ కథాంశంతో 'గోచర' ఆసాంతం ఆకట్టుకుంది. గోమాత విశిష్టతను తేటతెల్లం చేశారు. మోగింది మురళి కథ బాగుంది.

-కృష్ణ మాధవరపు, కాకినాడ

అలరించిన కథలు

చక్కటి కథలతో అలరించింది వీక్లీ. తిరుమల భక్తుల అవస్థలను పూర్ణకుంభం కథలో చక్కగా వివరించారు. మరింతజీవనం కథ మనం ఎలా జీవించాలో తెలియజేసింది. మానవత్వం పరిమళించిన వేళ కథ ఉదాత్తంగా ఉంది. సీరియల్స్ అలరిస్తున్నాయి. 'హవేలీ' ఆకట్టుకుంటోంది. వెట్టి సీరియల్ సినిమాలా ఉంది.

-గుంటూరు శ్రీహరిరావు, గంగవరం
నెల్లూరుజిల్లా

సురభి అభిమానులం

కాలక్రమంలో రాయుడుగారు, వాణీ చనిపోయినా వాణీమహల్ మాత్రం మిగిలిపోయిందంటూ మొదటిపేజీలో చెప్పిన కథ అద్భుతం! సురభిలో మూడ్‌బ్యాంక్, దుర్యోధనుడి గుడి గురించి తెలుసుకుని ఆశ్చర్యపోయాం. ఎప్పుడూ ఆకట్టుకునే నూతన విషయాలు చెప్పే సురభి అభిమానులం మేము. మనిషి మనసు ఎలా ఉండాలో చెప్పిన గేమ్ ఆఫ్ లైఫ్ ఎక్సలెంట్.

-మైథిలి, సర్పవరం తూ.గో.జిల్లా

ఆకట్టుకున్న వాణీమహల్

సరదాగా సాగిన మార్నింగ్ కాఫీతోపాటు మొదటిపేజీ 'వాణీమహల్' ఆకట్టుకుంది. ఆ ఇంట్లో ఒకరోజు కథ బాగుంది. ఆరోగ్యమే మహాభాగ్యం శీర్షిక అనేక వైద్యపరమైన అంశాలపట్ల అవగాహన కలిగిస్తోంది. రంగనాథంగారి 'నీలాటిరేవు' కవిత భావగర్భితంగా ఉంది. హీరోలచుట్టూ కథలల్లే తీరు మారాలన్న కాకరాలగారి ఇంటర్వ్యూతో ఏకీభవిస్తున్నాం. కాజల్ వ్యవహారం అబ్బురపరిచింది. కార్టూన్లు నవ్వించాయి. నోబెల్ కథలు చదువుతున్నాం. విజేత, సంతోషి వ్యాసాలు బాగుంటున్నాయి.

-నేమాన సుభాష్‌చంద్రబోస్, విశాఖపట్నం

చక్కటి కథలు

నవ్య వీక్లీలో కథలు చక్కగా ఉంటూ ప్రతి వారం ఎంతో ఆకట్టుకుంటున్నాయి. స్వర్గీయ ఇచ్ఛాపురపు రామచంద్రంగారి కథ 'పని' ప్రచురించి ఆయనకు ఘన నివాళి అర్పించారు. వారి రచనలో సంస్కారం, సంస్కరణ ఉన్నట్టే వారిలోనూ ఆ లక్షణాలున్నాయి. బహుమతి పొందిన కథ 'ఆ ఇంట్లో ఒకరోజు' చాలా బాగుంది. కాకరాల ఇంటర్వ్యూలో చెప్పినవన్నీ అక్షరసత్యాలే.

యన్.కె.నాగేశ్వరరావు, పెనుగొండ. ప.గో.జిల్లా

ఆలోచింపజేసే కథలు

నవ్య కథలు ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. 'పని' కథ ఆలోచింపజేసింది. ముకుందరావులాంటి కొందరు పదవీ విరమణ తర్వాత ఉద్యోగం సరిగా చేయలేదని చింతిస్తూ ఉంటారు. అందుకే సర్వీస్‌లో ఉండగానే జాబ్‌కు న్యాయం చేయాలి. రాజశుక రివ్యూలు బాగుంటున్నాయి.

-కె.రఘుపతి, ఆల్వాల్, సికింద్రాబాద్-10

మొబైల్ పుష్కర్ ఘాట్!

సరసి పుష్కరాల స్పెషల్ కార్టూను భలేగా ఉంది. మొబైల్ పుష్కర ఘాట్ ఊహకందని గొప్ప ఆలోచన. చెప్పలేం. రోజులు మారిపోతున్నాయి. అలాంటి రోజులు కూడా రావచ్చు. వశీకరణం కథ బాగుంది. అశ్లీలం లేకుండా నడిచిన మంచి సెక్స్ కథ. సినీ నారాయణీయం సీరియల్ అద్భుతం. కూనపరాజు గారు ఆసక్తికరంగా రాస్తున్నారు. మంచి చెడు నిష్కర్షగా చెప్పగలగడం ఈ సీరియల్ ప్రత్యేకత. కొండచిలువ కథ బాగుంది. మా ఊరి మట్టి వాసన కథ నేటితరం పౌరులకు కొరడాదెబ్బ లాంటిది.

-డాక్టర్ కె.ఎల్.వి.ప్రసాద్, హన్మకొండ

ఎమ్మెస్ స్వానుభవం ఎక్సలెంట్

ఎమ్మెస్ స్వానుభవం ఎక్సలెంట్. నంది అవార్డుల కమిటీ నిజాయితీకి ఉదాహరణ. కథలు బాగుంటూ ఆలోచింపజేస్తున్నాయి. సినిమాపేజీ, సురభి కథనాలు ఇన్‌స్టంట్‌గా ఆకట్టుకుంటున్నాయి. సరసి కార్టూన్ సూపర్‌కిక్ ఇచ్చింది.

-తాళాబత్తుల సత్యనారాయణమూర్తి,
విశాఖపట్నం-11

జీవితం పట్ల మన బాధ్యత

గేమ్ ఆఫ్ లైఫ్ జీవితం పట్ల మన బాధ్యతను తెలియజేసింది. జీవితాన్ని సీరియస్‌గా తీసుకోలేనివారికి విలువలతో పనిలేదని వాళ్ళజీవితం ఒక లక్ష్యం వైపు ప్రయాణించదని, మనిషి ప్రవర్తన మీద శరీరం, ఇగో, అంతరాత్మ అనే ప్రేరణలు పని చేస్తూ ఉంటాయని కంఠంనేని రాధాకృష్ణమూర్తిగారు వివరంగా తెలియజేశారు. లోపాలు తొలగించుకుని సచ్ఛీలత అలవర్చుకోవడానికి ఈ శీర్షిక దోహద పడుతుంది.

-ఎల్.ప్రఫుల్లచంద్ర, ధర్మవరం

ప్రైమ్ హాస్పిటల్స్
హైదరాబాద్

డా॥ జి. సతీష్ రెడ్డి
MS. M.Ch. (Ortho) (UK)
Orthopedics & Joint Replacement Specialist
ప్రైమ్ హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్. 98495 63360 / 040-4959 4959

రుమటాయిడ్ అర్థరైటీస్ (కీళ్ళ నొప్పులు) సమస్య మహిళల్లో అధికంగా ఉండటానికి కారణాలు చికిత్సా మార్గాలు

మన కీళ్ళు తెలియకుండానే వంగిపోతూ రోజూవారి పనుల్లో పాల్గొంటాయి. అవి ఏదైనా కారణాలతో వంగక తీవ్రమైన నొప్పి లేదా వాపు వస్తేగానీ కీళ్ళకు సమస్య వచ్చినట్లు మనకు తెలియదు. కీళ్ళ నొప్పుల్లో సుమారు వంద రకాలు ఉంటాయి అందులో ప్రధానమైనవి ఒకటి ఆస్టియో అర్థరైటీస్, కీళ్ళ నొప్పులు. వయస్సు పెరిగిన వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. రెండవది రుమటాయిడ్ అర్థరైటీస్, చిన్న కీళ్ళలో వచ్చే నొప్పులు, ఇది మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంటుంది. సమస్యను సకాలంలో గుర్తించి చికిత్స చేయించుకుంటే మెరుగైన ఫలితాన్ని పొందగలుగుతారు.

ఎలా గుర్తించాలి.....?

రుమటాయిడ్ అర్థరైటీస్ మహిళల్లో అధికంగా వస్తుంటుంది. పిల్లలు, పురుషులు, వృద్ధులలో కూడా అరుదుగా ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్య మెట్లు ఎక్కుతున్నప్పుడు కీళ్ళలో నొప్పి రావడం. కుర్చున్నప్పుడు, కూర్చుని లేచిన్నప్పుడు, నడుస్తున్నప్పుడు కీళ్ళలో నొప్పి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంతకాలంగా ఈ లక్షణాలు కనిపిస్తూ కీళ్ళ నొప్పులు తగ్గకపోతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. రుమటాయిడ్ అర్థరైటీస్ సమస్య వల్ల చర్మం, కళ్ళు, ఊపిరితిత్తులు, గుండె, రక్తనాళాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది.



అందోళన కలిగిస్తున్న గణాంకాలు :

ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇంటర్నేషనల్ లీగ్ ఆఫ్ అసోసియేషన్ ఫర్ రుమటాలజీ ప్రకారం భారతదేశంలో సుమారు ఐదు మిలియన్ల మంది రుమటాయిడ్ అర్థరైటీస్‌తో బాధపడుతున్నారు. ఈ సమస్య మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు తదితర సమస్యలతో ముడిపడి ఉండటంతో కచ్చితమైన గణాంకాలు తెలుసుకోలేకపోతున్నారు.

మహిళ్ళల్లో అధికం :

జన్యుపరమైన కారణాలతో పాటు హార్మోన్ల అసమతుల్యత, ఊబకాయం వంటి కారణాల వల్ల మహిళలు ఎక్కువగా ఈ సమస్య బారినపడుతున్నారు. ఆస్టియో అర్థరైటీస్ తర్వాత మహిళలు అధికంగా రుమటాయిడ్ అర్థరైటీస్‌తో బాధపడుతున్నారు. తాజా అధ్యయనాల ప్రకారం కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల మహిళలు అధికంగా

రుమటాయిడ్ అర్థరైటీస్‌తో బాధపడుతున్నట్లు తేలింది. గర్భధారణకు సిద్ధమవుతున్న మహిళలు, డెలివరీ కాబోతున్న, డెలివరీ అయిన మహిళలు, పిల్లలకు పాలిచ్చే తల్లులు వారి ఆరోగ్య సమస్యలను వైద్యులతో చర్చించి, వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ మందులు వాడాలి. మహిళల్లో త్వరగా మెనోపాజ్ దశ తలెత్తడం వల్ల రుమటాయిడ్ అర్థరైటీస్‌తో వచ్చే సమస్య ఉంటుంది. సాధారణంగా మహిళలు 45 ఏళ్ళ వయస్సులో మోనోపాజ్ దశ వస్తుంటుంది. అలా కాకుండా 40 ఏళ్ళ వయసులోనే త్వరగా మోనోపాజ్ దశ తలెత్తిన మహిళల్లో ఈ సమస్య వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటుంది.

వ్యాధిని ఎదుర్కోవడం ఎలా...?

రుమటాయిడ్ అర్థరైటీస్‌ను పూర్తిగా నయం చేయడం కంటే దానిని అదుపులో ఉంచుకోవడమే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రక్రియ. రోగి, వ్యాధి పట్ల సరైన అవగాహన పెంపొందించుకుని వైద్యులు సూచించిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ సమస్యను అదుపులో ఉంచుకోవచ్చు. వైద్యులు సూచించిన మందులను మాత్రమే వాడాలి. మందులు వాడుతున్న సమయంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తినా, దుష్ప్రభావాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించి సలహాలు, సూచనలు పాటిస్తూ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలి.

మీ కీళ్ళను కాపాడుకోండి :

క్రమం తప్పకుండా ప్రతిరోజు నడవడంగానీ, వ్యాయామం చేయడంగానీ చేయాలి. ముఖ్యంగా ఒత్తిడికి దూరంగా ఉండేందుకు ప్రయత్నించాలి. అందుకు యోగా, మెడిటేషన్, బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు వంటివి చేయడం మంచిది. చేపలు, స్ట్రాబెరీ, ఫైబర్, ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు, గింజలు వంటివి ఎక్కువగా తీసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కలిగి ఉండటం శ్రేయస్కరం.

రిటైర్మెంట్‌పై ఇక దిగులొద్దు

రిటైర్మెంట్ దగ్గరపడిందని దిగులుగా ఉందా? తర్వాత ఏం చేయాలనే ఆవేదన మిమ్మల్ని పట్టిపీడిస్తోందా? పూర్తిజీతం చేతికి రాదు, వచ్చినదాంతో ఎలా సర్దుకోవాలో... అని బాధపడు తున్నారా? ఫికర్ చేయకండి. ప్లానింగ్ ఉంటే ఇప్పుడు రిటైర్మెంట్ బాధాకరమేమీ కాదంటున్నారు అనుభవజ్ఞులు.

ప్రతి ఉద్యోగీ నిర్ణీత కాలానికి పదవీ విరమణ పొందాల్సిందే. రిటైర్మెంట్ దగ్గరపడిందంటే చాలామంది భయపడతారు. ముసలితనం మీదపడిందనీ, ఇక పొద్దు గడవదనీ, ఏమీ తోచదనీ, పెన్షన్ డబ్బుల్లోనే అన్నీ సర్దుకోవాలనీ... ఎన్నో భయాలు ముసురుకుంటాయి.

జీవితాంతం కష్టపడినవారు మలివయసులో విశ్రాంతి కోరుకుంటారు. ఇలాంటివారెందరో ఉంటారు. దేశంలో క్రమంగా రిటైరైన వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. అందుకే రిటైర్మెంట్ తర్వాత జీవితం ఏంటి? సెకండ్ ఇన్నింగ్స్‌లో ఏం చేయాలి? వంటి ప్రశ్నలు ఎక్కువమందిని వేధిస్తున్నాయి.

పదవీ విరమణ చేసినవారిలో దాదాపు ఎనభై శాతంమంది జీవితం ఎలా గడపాలనే విషయాన్నే ఆలోచిస్తారట. రిటైర్మెంట్ దగ్గరపడేకొద్దీ భారతీయ ఉద్యోగుల్లో ఆందోళన, ఆవేదన పెరుగుతున్నాయి. ఇలా 78 శాతం మంది దిగులుతోనే ఉంటున్నారని ఓ సర్వేలో వెల్లడైంది. దాదాపు 12 దేశాల్లో సర్వే నిర్వహించిన ఓ సంస్థ భారతీయుల గుండెల్లో గూడుకట్టుకున్న ఆందోళనను వెలికితీసింది. మరి పదవీవిరమణ తర్వాత జీవితాన్ని ఎలా గడపవచ్చో తెలుసుకోండి!

ఆదాయం ఉండదు ఖర్చు తగ్గదు

రిటైర్మెంట్ తర్వాత మన సమయాన్ని ఎలా ఆనందంగా గడపాలో కొందరు చాలా సంవత్సరాల ముందు నుంచే ప్లానింగ్ చేసుకుంటారు. సంపాదించింది చాలు, ఉన్నదాంతో హాయిగా సంతోషంగా గడిపితే చాలు, ఎలాంటి పొదుపూ అవసరం లేదు అనుకుంటారు మనలో చాలామంది. కానీ రిటైర్మెంట్ ముందు ఎలాంటి అవసరాలున్నాయో తర్వాతకూడా అలాంటి అవసరాలే ఉంటాయి. అంతేకాదు ఆ అవసరాలు పెరిగే అవకాశాలూ లేకపోలేదు. అలాంటి సమయాల్లో ఎవరిమీదా ఆధారపడకుండా ఉండాలంటే ఆర్థిక స్వేచ్ఛ ఉండాలి. రిటైరైపోయాక ఇక ఖర్చులు ఏం ఉంటాయి? ప్రస్తుత ఆదాయంలో కనీసం 70 శాతం వచ్చినా సరిపోతుంది కదా! అనుకుంటారు. రిటైరయ్యాక ఆదాయం ఉండదు. కానీ ఖర్చులో మాత్రం పెద్ద తేడా ఉండదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అందుకే ఆర్థిక ప్రణాళికను మార్చుకోకుండా డబ్బు విషయంలో మరింత జాగ్రత్త పాటిస్తూ ఆచితూచి ఖర్చుపెట్టాలి.

బీమాతో ధీమా

వృద్ధాప్యం వచ్చిందంటే చాలు వ్యాధులతో సావాసం మొదలైనట్టే అంటారు చాలామంది. మీరు ఎంత ఆరోగ్యంగా ఉన్నా ఎన్ని ఆహార నియమాలు పాటించినా సరే తప్పించుకోలేని వ్యాధులు చాలా ఉంటాయి. అలాంటి సమయంలో అనారోగ్యం పాలైనప్పుడు ఆర్థిక ఇబ్బందితో కుంగిపోకుండా ఉండాలంటే బీమా పాలసీ కచ్చితంగా ఉండాల్సిందే. అసలే ఖర్చులు పెరిగిపోయాయి నెల నెలా బీమా చెల్లింపు అంటే అదొక అనవసరమైన ఖర్చు కదా? అనుకోకూడదు. ఏదైనా పాలసీ తీసుకుంటే ఆర్థికంగా భరోసా వస్తుంది. ధీమాగా ఉండొచ్చు .

ఇందుకోసం చాలా ఇన్స్యూరెన్స్ కంపెనీలు ముదిమి వయసువారి కోసం ప్రత్యేక పాలసీలు అందిస్తున్నాయి. కొన్ని ఖరీదైన పాలసీలు కూడా ఉన్నాయి. కొంచెం అటూ ఇటూగా మన బడ్జెట్‌కి అనుగుణంగా ఆ బీమా పాలసీలు తీసుకుంటే, కష్టకాలంలో ఆ డబ్బు మిమ్మల్ని ఆదుకుంటుంది.

పొదుపు చేస్తూనే ఉండాలి

ఇన్ని రోజులూ ఆ ఖర్చులు ఈ ఖర్చులు వచ్చాయి. ఇప్పుడు అసలు ఏ బాధలూ ఉండవు, ఇంకా పొదుపేమిటి లైఫ్ ఎంజాయ్ చేయకుండా? అని అనుకుంటున్నారా! అసలా ఆలోచనే తప్పు. రిటైర్మెంట్ వయసులో పొదుపు చాలా అవసరం. నెలనెలా వచ్చే ఆదాయంలోనే పెన్షనర్ ఎంతో కొంత పొదుపు చేయడం మంచిది. సంపాదించడం ప్రారంభించినప్పటి నుంచీ మనం పొదుపు చేసిన మొత్తమే రిటైర్మెంట్‌లో మనకు ఉపయోగపడుతుంది. అదేవిధంగా ఇప్పుడు పొదుపు చేస్తే భవిష్యత్తులో ఏదైనా మరో సందర్భంలో ఆ డబ్బు ఉపయోగపడవచ్చు. ఈ విషయం గుర్తుపెట్టుకుని పొదుపు అలవాటు కొనసాగించాలి. దీనివల్ల వృధా ఖర్చులు చేసే అలవాటు తగ్గుతుంది.

ఎక్కడైనా పెట్టుబడి పెట్టాలి

పదవీ విరమణ చేశాక ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు చేతికి వస్తుంది. దాన్ని ఇతరత్రా ఖర్చులకు ఉపయోగించకుండా నెలనెలా రాబడి వచ్చే అంశాలపై పెట్టుబడి పెట్టడం మేలు. కొంత మంది వచ్చిన డబ్బు మొత్తాన్ని పిల్లలందరికీ సమానంగా పంచడమో లేకుంటే ఇతరత్రా వస్తువులు కొనడమో చేస్తారు. లేదంటే, ఉన్న డబ్బంతా ఖర్చు పెట్టి పిల్లల పెళ్ళిళ్ళు చేసేస్తారు. నిజమే! కుటుంబంపై మనకున్న ప్రేమ, బాధ్యత అలాంటిది మరి! కానీ భవిష్యత్తు ఎప్పుడూ ఒకేరకంగా ఉండదన్న విషయాన్ని గుర్తుంచుకుంటే మంచిది. ఎందుకంటే డబ్బు మొత్తం పిల్లల కోసం ఖర్చుపెట్టి ఆ తర్వాత పిల్లలపైనే జీవితాంతం ఆధారపడే వాళ్లను చాలామందిని మనం చూస్తున్నాం. మన పరిస్థితి వాళ్లలా ఉంటుందని అనుకోకూడదుగానీ, మనవంతు ఆర్థిక స్వేచ్ఛ తప్పనిసరిగా మనకు ఉండాలి. డబ్బు విషయంలో ఇతరులపై ఆధారపడి మనల్ని మనం ఎప్పుడూ చులకన చేసుకోకూడదు. ఎందుకంటే ఇప్పుడు మన చేతిలో ఉన్న సొమ్మంతా ఖర్చు అయిపోతే తర్వాత జీవించినంతకాలం ఖర్చులకు డబ్బు లేకుండా బాధపడాల్సి వస్తుంది. అందుకే పొదుపు ఎప్పటికైనా అవసరమే.

ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే..

కొన్ని పథకాల్లో పెట్టుబడులు పెట్టాలంటే పెరుగుతున్న ఖర్చులను కూడా బేరీజు వేసుకోవాలి. నెలవారీ ఖర్చులు తట్టుకుంటూ, కోరిన పథకాల్లో పెట్టుబడులు పెట్టేంత ఆదాయం మనకు ఉండకపోవచ్చు. అందుకే పెట్టుబడి పెట్టే మొత్తంలో కనీసం ఇరవై శాతమైనా ఈక్విటీ ఆధారిత పథకాల్లో లేదా స్థిరాస్తుల్లో పెట్టుబడులు పెట్టడం మంచిది. వీటిని వెంటనే నగదుగా మార్చుకోవడానికి ఇబ్బందిగా ఉండొచ్చుగానీ, ఆర్థికవృద్ధి వీటిల్లో ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే క్రమం తప్పకుండా ఆదాయం రావడం రిటైర్మెంట్ తర్వాత తప్పనిసరి. అందుకే వెంటనే ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టుబడి పెడితే కొంత మొత్తంలో నెలనెలా ఎంతో కొంత రాబడి మన చేతికి అందుతుంది. ఇలాంటివాటిల్లో పెట్టుబడి పెట్టడంవల్ల మనం బతికున్నంత కాలం పించన్ అందించి తర్వాత నామినీకి మిగిలిన డబ్బు అందజేసే సదుపాయం కూడా మనకు లభిస్తుంది.

రివర్స్ మార్టిగేజ్ పథకం

సర్వీసులో ఉండగా అందరూ అన్ని సదుపాయాలూ సమకూర్చుకోలేరు. కొందరికి సొంత ఇల్లు తప్ప ఇంకెలాంటి పొదుపు ఉండదు. అలాంటి వారికి రివర్స్ మార్టిగేజ్ పథకం ఉపయోగపడుతుంది. రివర్స్ మార్టిగేజ్ అనేది ఇప్పుడు దాదాపు అన్ని రకాల బ్యాంకుల్లో అందుబాటులో ఉంది. దీని ద్వారా బ్యాంకులు ఇంటిని తనఖా పెట్టుకుని నెలనెలా కొంత మొత్తాన్ని అందిస్తాయి. నెలనెలా పించను పొందలేని స్థితిలో ఏ ఇతర ఆదాయమూ లేని వారికి ఈ స్కీమ్ బాగా ఉపయోగపడుతుంది. దాదాపు ఇరవై సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జీవితం గడపవచ్చు. ఆ తర్వాత ఆ బ్యాంకు ఆ ఇంటిని సొంతం చేసుకుంటుంది. ఒకవేళ ఇంటిని తిరిగి పొందాలనుకుంటే బ్యాంకు అప్పటివరకు మనకు చెల్లించిన సొమ్ముతోపాటు వడ్డీ చెల్లించి ఆ ఇంటిని తిరిగి సొంతం చేసుకోవచ్చు. లేదనుకుంటే అది బ్యాంకు వారికే చెందుతుంది.

పదవీ విరమణ తర్వాత కూడా ఇంతకు ముందున్న ఆర్థిక ప్రణాళికలను కొనసాగిస్తూ, భవిష్యత్తుకోసం పొదుపు చేస్తూ ఉండడంవల్ల జీవితం చివరి దశలో కూడా ఎలాంటి ఆర్థికపరమైన చింతలు ఉండకుండా సంతోషంగా జీవించవచ్చు. వృద్ధాప్యంలో ఎక్కువగా బాధించే వాటిలో ఆర్థిక సమస్యలది కూడా ముఖ్యస్థానమే. ప్రణాళిక ప్రకారం వీటిని పరిష్కరించుకోగలిగితే వృద్ధాప్యంలోనూ ఆనందంగానే ఉండొచ్చు.

-విజేత దహగాం

భారతీయులకే ఎక్కువ ఆందోళన

నిజానికి ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో పొదుపు స్పృహ ఎక్కువ. పొదుపు విషయంలో చైనా ఉద్యోగులు ఫస్ట్ ప్లేస్‌లో ఉంటే భారతీయ ఉద్యోగులు రెండో స్థానంలో ఉంటారు. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో మాదిరిగా అప్పు చేయాలంటే భయపడేవారి సంఖ్య మనదేశంలో ఇప్పటికీ ఎక్కువే. భారతీయ ఉద్యోగులు సగటున తమ సంపాదనలో కనీసం 16 శాతం పొదుపు ఖాతాలో వేయడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఓ సర్వేలో తేలింది. 12 దేశాల్లో సాగిన ఈ సర్వే మరికొన్ని ఆసక్తికర విషయాలను కూడా బయటపెట్టింది. 40 ఏళ్ల నిండిన వారిలో రిటైర్మెంట్ ప్లాన్ ఆలోచన మొదలవుతుంది. నాలుగుపదుల వయసులో ప్రవేశించిన క్షణం నుంచే రిటైర్మెంట్ ప్లాన్ కార్యాచరణ మొదలు పెడుతున్నారు. సొంత ఇల్లు సమకూర్చుకోవాలన్న ఆకాంక్ష కూడా ఈ వయసులోనే బలీయంగా ఉంటుంది. ఇక యాభై ఏళ్లు దాటిన వారికి రిటైర్మెంట్ ప్లానే అత్యంత ప్రధానాంశంగా మారుతున్నట్లు ఈ సర్వేలో వెల్లడైంది.

పన్ను భారం పడకుండా

ఒకేసారి అధిక మొత్తంలో డబ్బులు రావడం అటుంచితే పన్నుభారం కూడా మీద పడుతూ ఉంటుంది. వృద్ధాప్యంలో పన్ను పరిధిలోకి రాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరమూ ఉంది. అందుకే పన్ను పరిమితిదాటినంత ఆదాయం ఉన్నప్పుడు మినహాయింపుల కోసం ప్రయత్నించడం మంచిది. ఈ మొత్తాన్ని జీవిత భాగస్వాములందరూ కలిసి పంచుకోవడంవల్ల ఎక్కువ మొత్తంలో పన్ను ఆదా చేసుకోవడానికి వీలవుతుంది.



ఆత్మావలోకనం

సోమంచి శ్రీవాగ్దేవి

"సుమిత్రా!" హడావిడిగా పిలుస్తూ వచ్చాడు మధుసూదన రావు.

"ఏమైంది?" కంగారుగా అడిగింది.

"మా అన్నయ్య ఫోన్ చేశాడు. అర్జంటుగా రెండు లక్షలు అవసరమయ్యాయట. ఏదైనా కొంచెం సర్దమన్నాడు" మధుసూదనరావు హడావిడి పడిపోతున్నాడు.

"ఏమిటి?" అయోమయంగా అర్థం కానట్టు అడిగింది సుమిత్ర.

"ఈ మధ్య నువ్వు మరీ అయోమయమైపోతున్నావు. ఏం చెప్తున్నానో అర్థం కావట్లేదా?" విసుగ్గా అడిగాడు.

మొగుడికేసి విచిత్రంగా చూస్తోంది సుమిత్ర.

"ఏమిటలా చూస్తావ్?" విసుగు ఎక్కువైనట్టుంది. మాటల్లో ధ్వనిస్తోంది.

"మీరేం చెప్పారో ఒక ముక్క అర్థమైతే ఒట్టు" అంది అంతే చిత్రంగా.

"మా అన్నయ్యకి అర్జంటుగా రెండు లక్షలు కావలసి వచ్చాయి. కొంచెం ఏమైనా సర్దగలనేమోనని ఫోన్ చేశాడు" తాపీగా చెప్పాడు మధుసూదనరావు.

ఈసారి సుమిత్ర మెదడు మొద్దుబారిపోయింది. మధుసూదనరావుకి అన్నదమ్ములన్నా, అక్కచెల్లెళ్ళన్నా ఎంత ప్రేమో తెలుసు. వాళ్ళేదైనా నోరు తెరచి అడిగారో భార్య, పిల్లల సంగతి కూడా

నవ్యవీక్లీ- నాటా సంయుక్త నిర్వహణలో బహుమతి పొందిన కథ



తోడబుట్టినవాళ్ళు, బంధువులు కష్టాల్లో ఉంటే చూడలేడతను. డబ్బు కాదు, తనవాళ్ళ సంతోషమే ముఖ్యం అతనికి. చెల్లెలు పెళ్ళికి, అన్న కూతురు పెళ్ళికి కట్టుకున్న ఇల్లుకూడా అమ్మేసి డబ్బు సాయం చేశాడు. తనే నడుం కట్టుకుని పనులన్నీ చేశాడు. మరి ఇంత చేసిన ఆ మనిషికి అతని బంధువులు కనీస కృతజ్ఞత చూపించగలిగారా? సహాయం పొందిన సొంత అన్నయ్య తమ్ముడిపట్ల ఎలాంటి ఆలోచనలు చేశాడు?

మరచిపోయి సర్దేస్తాడు. ఇచ్చిన సొమ్ముకు నోటూ ఉండదు, తిరిగి వస్తుందన్న గ్యారంటీ లేదు. ఈయన అడగడు. ఇప్పటికే ఆఖరి చెల్లెలు పెళ్ళి బాధ్యత నెత్తిన వేసుకుని కష్టపడి కట్టుకున్న ఇల్లు అమ్మేసి దాంతో ఆ పెళ్ళి చేసేశాడు. తల్లిదండ్రులను తృప్తిపరుస్తాడు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారన్న ఆలోచనేలేదు. చదువుల గురించిగానీ, వారి భవిష్యత్తు గురించిగానీ ఈయనకి పట్టట్లేదని సుమిత్ర ఎన్నోసార్లు బాధపడింది.

ఆమె బాధ అతను అర్థం చేసుకోడు. తాను అనుకున్నట్టే చేస్తాడు. పిల్లలు ఇంకా చిన్నవాళ్ళే. వాళ్ళు ఎదగాలి, పెద్దయ్యాక వాళ్ళ పెళ్ళిళ్ళు చెయ్యాలి ఇవన్నీ ఎలా అనేదే సుమిత్ర దిగులు.

నెమ్మదిగా నోరు పెగల్చుకుని “ఏమిటంత అవసరం?” అడిగింది. “ఓ నీకు చెప్పలేదుగా అసలు సంగతి! సుజాతకి పెళ్ళికుదిరింది. మంచి సంబంధం. పిల్లాడికి మంచి ఉద్యోగం’ సంతోషంగా చెప్తున్నాడు.

సుజాత అంటే మధుసూదనరావు రెండో అన్నయ్య కృష్ణారావు కూతురు. మరీ అందగత్తె కాకపోయినా బాగానే ఉంటుంది. మంచిపిల్ల. ఎన్నోసార్లు తనని హెచ్చరించింది బాబాయి దానాలు ఆపించమని. తోడికోడలు కుసుమ కూడా ఎన్నోసార్లు తనతో అంది. పిల్లలను చదివించి పెళ్ళిళ్ళు చెయ్యాలి మరిదిగారిని ఆ చేతిసాయాలు మానెయ్యమను అని. తను చెపితే వింటాడా? ఎవరికైనా మనం సహాయం చేస్తేనే తిరిగి మనకి సాయం చేస్తారు అంటాడు. పైపెచ్చు నేనేమైనా బయట వాళ్ళకి చేస్తున్నానా? మా వాళ్ళకే కదా చేస్తున్నాను అంటాడు. ఇంకేం మాట్లాడుతుంది.

కృష్ణారావు చిన్నఉద్యోగమేమీ చెయ్యట్లేదు. బాగానే వెనకేశాడు. అదే మాట అడిగింది భర్తని. “బావగారు బాగానే సంపాదిస్తున్నారుగా. మిమ్మల్ని అడగాల్సిన అవసరమేముంది.”

“అదా! అన్నీ ఫిక్సడ్‌లో ఉన్నాయట. అవి రావడానికి టైం పడుతుందట. మనం ఇప్పుడు సర్దితే అవిరాగానే ఇచ్చేస్తానన్నాడు”. హుషారుగా చెప్తున్న భర్తని “ఓరి అమాయకుడా!’ అన్నట్టు చూసింది. అవి తిరిగిరావని సుమిత్రకి కచ్చితంగా తెలుసు. ‘ఆడబడుచు పెళ్ళికి ఇల్లు అమ్ముతున్నప్పుడు అన్నదమ్ములంతా తర్వాత ఇస్తామన్నవారే. ఎవ్వరూ ఇవ్వలేదు. ఇప్పుడు అద్దె ఇంట్లో ఉంటున్నాం’ అనుకుంది.

‘మన దగ్గర ఇప్పుడు అంత డబ్బు ఎక్కడుంది?” అడిగింది.

“అదేమిటి సుమిత్రా! పిల్లలపేర వేస్తున్నావుగా. అవి ఇవ్వు. నేను నీకు తర్వాత ఇస్తాను” అన్నాడు.

“అవీ ఫిక్సడ్‌లోనే ఉన్నాయిగా. ఎలా తీస్తాం?” అంది కోపంగా.

“ఉంటే ఉన్నాయి. క్యాన్సిల్ చేసి ఇవ్వు. నీకు నేను మళ్ళీ ఇస్తాను.” అన్నాడు.

“ఆ పని ఆయన చేసుకోవచ్చుగా. నా పిల్లల డబ్బులే కావాలా?” రోషంగా అడిగింది.

“సుమిత్రా!” విస్తుపోయాడు మధుసూదనరావు.

“అవును. పెద్దదానికి పదిహేనేళ్ళు వచ్చాయి. అది చదువు కోవాలి. ఇంకో ఐదారేళ్ళల్లో దానికి పెళ్ళి చెయ్యాలి. ఇప్పుడు ఆ డబ్బులిచ్చేస్తే దాని పరిస్థితి ఏమిటి? మన పరిస్థితి ఏమిటి?” ఏడుస్తోంది.

“నేను లేనా? నేను సంపాదిస్తున్నానుగా!” మధుసూదనరావు సుమిత్రని ఓదార్చడానికి అన్నట్టుగా అన్నాడు.

"కీడెంచి మేలెంచాలండీ" అంది ఆఖరిగా సుమిత్ర.

"నా మాటకన్నా నీకు డబ్బే ఎక్కువా? ఇన్నాళ్ళూ నిన్ను తప్పుగా అర్థం చేసుకున్నాను. నేను మాట ఇస్తే నువ్వు కూడా ఆ మాటకి కట్టుబడతా వనుకున్నాను" బాధగా అన్నాడు.

ఆ మాట సూటిగా తాకింది సుమిత్రని. విలవిల్లాడింది. మాట్లాడకుండా లోపలికి వెళ్ళిపోయింది. మర్నాడు డబ్బు తెచ్చి మధుసూదనరావు చేతిలో పోసింది. ఎంతో సంతోషపడ్డాడు. "నీకు తొందరలో ఇచ్చేస్తాను" అన్నాడు.

సుమిత్ర ఏమీ మాట్లాడలేదు. "మా ఖర్మ ఎలా ఉంటే అలా జరుగుతుంది" అనుకుంది నిర్లిప్తంగా.

సుజాత పెళ్ళిలో ఎంతో హడావిడిగా పనులు చేశాడు మధుసూదనరావు. పెళ్ళి అయిపోయింది. రోజులు మామూలుగా గడుస్తున్నాయి. ఎవరి పనులలో వాళ్ళు బిజీ అయిపోయారు.

ఒకరోజు హఠాత్తుగా ఆఫీస్ నుంచి సుమిత్రకి కబురు వచ్చింది. మధుసూదనరావుకి ఒంట్లో బాగోకపోతే ఆసుపత్రిలో చేర్చారు. పిల్లల్ని తీసుకుని ఆదరాబాదరగా పరుగెత్తింది. వెళ్ళాక తెలిసింది గుండెనొప్పి. డాక్టరు వచ్చి చెప్పాడు, ఆపరేషన్ చేస్తే కాని బతకడని. ఎక్కడ నుంచి తెచ్చేది? బావగార్లకి ఫోన్లు చేసింది. ఆడబడుచులకి ఫోన్ చేసింది. అందరూ వచ్చి చూసి వెళ్ళారు. ఎవరూ డబ్బులున్నాయా? అని అడగలేదు. ఆఖరి ఆడబడుచు ఏం చెప్పిందో తెలియదు కానీ మర్నాడు ఆమె భర్త వచ్చి ఒక ఇరవైవేలు ఇచ్చి మందులకైనా ఉంటాయని చెప్పి వెళ్ళాడు. కృష్ణారావు అయితే చూడటానికి కూడా రాలేదు.

కుసుమ బాగా మందలించింది కృష్ణారావుని. "చూడటానికి కూడా వెళ్ళరా? మీ తమ్ముడికి వచ్చింది చిన్నాచితకా జబ్బుకాదు. గుండె నొప్పి" అని.

"నీకు తెలీదు. వెడితే ఇప్పుడు నేను వాడికి ఆ రెండు లక్షలూ ఇవ్వాలి. ఎక్కడి నుంచి తేవాలి?" విసురుగా అడిగాడు.

"ఫిక్సడ్‌లో ఉన్నవి తీసి ఇవ్వచ్చుగా. అతను సుజాత పెళ్ళికి అలాగే ఇచ్చాడట. ఇప్పుడు అతని వైద్యానికి కూడా డబ్బులు లేవు" కుసుమ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"అదే పని నేను చేస్తే మనమూ ఇలాగే బాధపడతాం. అంచేత అవి తీసే ప్రసక్తి లేదు" తెగేసి చెప్పాడు.

భర్తకేసి విస్తుపోయి చూస్తోంది కుసుమ. 'ఈయనకి అసలు తమ్ముడి మీద ప్రేమలేదా? డబ్బుకిచ్చిన విలువ దేనికీ ఇవ్వరు" కుసుమకి భర్తతో వాదించడానికి కూడా అసహ్యంగా అనిపించింది.

అయినా వదలకుండా తను చెప్పాల్సింది చెప్పి తీరాలనుకుంది. "బంధువులు ఏమనుకుంటారో కాస్త ఆలోచించడం నేర్చుకోండి. మీరు అన్నీ దులిపేసుకున్నా మేం తలెత్తుకోలేం" ఘాటుగా చెప్పి అక్కడ నుంచి వెళ్ళిపోయింది.

సాయంత్రం నాలుగున్నర అవుతుండగా కుసుమ ఎక్కడికో బయలుదేరింది. 'ఎక్కడికి' అడిగాడు కృష్ణారావు.

"అక్కడ ఆ అమాయకురాలు పిల్లలిద్దర్నీ వేసుకుని ఆసుపత్రిలో ఏడుస్తోంది. ఆ అమ్మాయి ఉసురు తగిల్తే మనం బాగుపడం. అందుకే నేనన్నా వెళ్తాను" కోపంగా చెప్పింది కుసుమ.

"అక్కడికెళ్తే డబ్బులు గురించి అడుగుతుంది. నేనివ్వడానికి సిద్ధంగా లేను" కృష్ణారావు పట్టుదలగా అన్నాడు.

"మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి" చిరాగ్గా చెప్పింది కుసుమ.

"సరే. నేనూ వస్తాను. కానీ డబ్బు విషయం ఎత్తకూడదు" పట్టుదలగా అన్నాడు.

కుసుమ మాట్లాడలేదు. ఇద్దరూ ఆసుపత్రికి వెళ్ళారు. అక్కడ కృష్ణారావు డబ్బు విషయం ఎత్తలేదు. మధుసూదనరావు అడగలేదు. బయటకొస్తూ అమ్మయ్య అనుకున్నాడు కృష్ణారావు.

కుసుమకి మనసులో బాధగా ఉంది. భర్తతో వాదించలేక మౌనంగా ఉండిపోయింది.

మధుసూదనరావుకి మళ్ళీ ఎటాక్ వచ్చింది. ఇక వైద్యం కోసం కూడా ఆగలేదు. అందరి దగ్గరా సెలవు తీసుకున్నాడు. సుమిత్ర పూర్తిగా షాక్‌లోకి వెళ్ళిపోయింది. ఏం జరుగుతోందో అర్థం కాలేదు. ఏడుస్తూ ఉండిపోయింది. పిల్లలిద్దరూ బాగా ఏడుస్తున్నారు. బంధువులు ఎంతో ఓదార్చారు. 'ఆపరేషన్ చేసుంటే బతికేవాడేమో. డబ్బుల్లేక వైద్యం చేయించలేదుట. అందరికీ సాయం చేశాడు. కానీ, అతనికి సాయం చేసే వాళ్ళే లేరు. కృష్ణారావుకి రెండు లక్షలు ఇచ్చాడట. ఆ డబ్బు కనీసం ఇప్పుడు కూడా ఇవ్వలేదు చూడు. ఇచ్చుంటే వైద్యం అందేది. బతికేవాడు' బంధువుల వ్యాఖ్యానాలు కుసుమ చెవిని పడ్డాయి. కుసుమకి తప్పుచేసినందుకు బాధగా ఉంది. తమ వల్ల ఒక కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. అదే ఆమె మనసును దొలిచేస్తోంది. ఏడుస్తోంది. భర్తమీద ఆమెకి ద్వేషం పుట్టుకొచ్చింది.

సుమిత్ర అలా షాక్‌లోనే ఉండిపోయింది. కోలుకోలేదు. పెద్ద కూతురు లీల పదిహేను సంవత్సరాల వయసులోనే ఇంటి బాధ్యత నెత్తిన వేసుకోవలసి వచ్చింది. బంధువుల సహాయంతో తండ్రి కర్మకాండ జాగ్రత్తగా జరిపించింది. ఎవరు సహాయం చేసినా ఇల్లు జీవితాంతం నడవదు. తను సంపాదించకపోతే కష్టం అనే విషయం మాత్రం లీలకి బాగా అర్థమైంది. లీల మంచి స్టూడెంట్. చుట్టుపక్కల అందరికీ ఆ విషయం తెలుసు. చుట్టుపక్కల ఇళ్ళల్లో వారి పిల్లలకు చదువు చెప్పమని, ఆ సంపాదనతో ఇల్లు గడుపుకోమంటూ అందరూ ఆమెకు ధైర్యం చెప్పారు. మధుసూదనరావు మంచితనం గురించి తెలుసు కనుక, వెనుక రెండు గదుల్లో అద్దె లేకుండా ఉండమని ఇంటి యజమాని చెప్పాడు. వాళ్ళ అమ్మాయికి చదువు చెప్తే చాలన్నాడు.

లీల అలాగే చేస్తోంది. టెన్త్ తర్వాత కాలేజీలో చేరే స్తోమత లేదు. ప్రైవేటుగా ఇంటర్ చదవాలనుకుంది. చెల్లెల్ని బాగా చదివించాలనే ధ్యేయం ఆమె మనసులో బలంగా నాటుకుంది. పగలు ఒక షాపులో పనిచేస్తూ సాయంత్రం ఆరింటి నుంచి ఇంటిదగ్గరే ట్యూషన్లు చెప్తూ గడుపుతోంది. తల్లికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయిస్తోంది. రోజులు గడుస్తున్నాయి. చెల్లెల్ని పాలిటెక్నిక్‌లో చేర్పించింది. తాను ప్రైవేట్‌గా డిగ్రీ పాసయింది. తల్లి పరిస్థితి పరవాలేదు. ఒక్కొక్కసారి చాలా తెలివిగా మాట్లాడుతుంది. మతి స్థిమితం లేదంటే నమ్మరన్నట్టు ప్రవర్తిస్తుంది. మరుక్షణం షరా మామూలే. అయితే పని ఏదైనా చెప్తే చక్కగా చేస్తుంది. తల్లిని చాలా బాగా చూసుకుంటోందని బంధువులు, చుట్టూ ఉన్నవారు అందరూ లీలను మెచ్చుకుంటారు. చెల్లెలి బాధ్యత, తల్లి వైద్యం లీలని తన జీవితం గురించి ఆలోచించనివ్వలేదు.

అయితే బంధువులు ఊరుకోరుగా. "ఏమ్మా! నీ పెళ్ళి విషయం ఏం చేశావు?" వరుసకు బాబాయి ఆమెను అడిగాడు.

"నాకు పెళ్ళేంటి బాబాయ్! నేను పెళ్ళి చేసుకుని వెళ్ళిపోతే అమ్మ, చెల్లి ఏమైపోతారు?" అడిగింది.

"నిజమే, కాని. అలాగని వదిలేస్తే ఎలా? సరే. మేమందరం ఉన్నాంగా. మా కొదిలెయ్" అన్నాడు.

"లీల నవ్వేసి ఊరుకుంది. ఇక తర్వాత ఆ సంగతి మర్చిపోయినా, ఆయన మాత్రం వదలలేదు. పెళ్ళి సంబంధాలు వాకబు చెయ్యడం మొదలు పెట్టాడు. లీల ఆఖరి మేనత్తకు ఫోను

చేసి మాట్లాడాడు. ఆవిడ కూడా "చూడం డన్నయ్యా. అందరం కలిసి ఆ కుటుంబాన్ని ఇప్పటికైనా నిలబెట్టగలిగితే అదే చాలు" అంది.

విషయం కృష్ణారావుకి తెలిసింది. "బాబోయ్ మళ్ళీ డబ్బు కోసం వచ్చేస్తారు. ఎలా?" అను కున్నాడు. విషయం తెలియనట్టే గమ్మున ఊరు కున్నాడు. కుసుమకి తెలిస్తే ఇప్పుడన్నా డబ్బు ఇవ్వండి అని గొడవ పెడుతుందని భయపడ్డాడు.

కుసుమకి, సుజాతకి విషయం తెలియనే తెలిసింది. సుజాత తల్లిని కలవడానికి వచ్చింది. కుసుమ సుజాతతో అంటోంది. నాకు తెలిసి "మీ నాన్న డబ్బు విదల్చరు. చేజేతులారా తమ్ముడిని పొట్టనపెట్టుకున్నాగానీ ఆ మనిషికి వీసమెత్తు పశ్చాత్తాపం లేదు" కుసుమ కంఠంలో అసహ్యం. కృష్ణారావు పెద్దగా పట్టించుకోలేదు.

సుజాత తల్లితో అంది. "మా ఆయన పాతిక వేలు సర్దుదాం అన్నారమ్మా. దానికి మంచి సంబంధం దొరికితే అంతే చాలు".

"వాళ్ళ అమ్మని, చెల్లిని చూసేవాడు దొరకాలి కదమ్మా" అంది కుసుమ.

ఇవన్నీ విన్న కృష్ణారావుకి మనసు కాస్త నెమ్మ దించింది. 'అలాంటివాడు దొరికినప్పుడు కదా! అప్పుడు చూద్దాంలే" అనుకున్నాడు.

సుజాతతో మాట్లాడడం మొదలుపెట్టాడు. ఇక మనసుకి స్థిమితంగా ఉందిగా, కూతురితో ఉత్సాహంగా మాట్లాడుతున్నాడు. మధ్యమధ్య కుడికాలు రాసుకుంటున్నాడు.

"ఏమైంది నాన్నా! కాలు అలా రాస్తున్నావు" అడిగింది సుజాత.

"ఏంలేదమ్మా. ఈ కాలు కొంచెం వాచింది. బరువుగా నొప్పిగా ఉంటోంది" చెప్పాడు.

"ఔనే. వారం రోజులుగా ఉంది ఆ కాలు వాపు. డాక్టర్ దగ్గర కెళ్తే షుగర్ టెస్ట్ రాశాడు" కుసుమ చెప్పింది.

"చేయించారా?" అడిగింది సుజాత.

"లేదు. మందులు రాయకుండా టెస్టులు రాసిచ్చారని మీ నాన్నకి కోపం. అందరూ కమీ షన్ కొట్టేవాళ్ళేనట" వెటకారంగా అంది కుసుమ.

"షుగర్ టెస్ట్ చేయించాలి. లేకపోతే ప్రమాదం" అంది సుజాత. కూతురి మాట కృష్ణారావుని టెన్షన్‌కి గురిచేసింది. వెంటనే చేయించాలను కున్నాడు. షుగర్ చాలా ఎక్కువగా ఉన్నట్టు టెస్ట్‌లో తేలింది. రిపోర్ట్స్ తీసుకుని డాక్టర్ దగ్గరికి పరు గెత్తాడు. కాని, ఈ లోగా కాలు బాగా మోపు చేసింది. డాక్టరు కాలు టెస్ట్ చేసి చెప్పాడు. గాంగ్రిన్. కాలు తీసెయ్యాలి తప్పదు.

ఒక్కసారిగా కృష్ణారావు అదిరిపోయాడు. "ఏం చెయ్యాలో అర్థం కాలేదతనికి. "భయంతో నోరు ఎండిపోయింది. కాలు తీసెయ్యాలన్న డాక్టర్ మాటతో మెదడు మొద్దుబారిపోయింది.

"ఇంటికి వెళ్ళి ఆలోచించుకుంటాం సార్" అన్నాడు నోరు పెగల్చుకుని.

"ఇంక మీకు ఆ అవకాశం లేదు. రేపటిలోగా తీయించుకోండి. నేను మళ్ళీ ఊరు వెళ్తాను. పది హేను రోజులు ఉండను" చెప్పాడు డాక్టర్.

"మరి ఆపరేషన్ చేసి మీరు ఊరెళ్ళిపోతే నాకు కష్టం కాదా?" అడిగాడు కృష్ణారావు.

"పరవాలేదు. మా అసిస్టెంట్లు చూసు కుంటారు" చెప్పాడు డాక్టరు.

"పోనీ మీరు ఊరు నుంచి వచ్చాక చేయించు కోనా?" అడిగాడు.

"లేదు. వెంటనే చేయించుకోకపోతే అది పైకి పాకే అవకాశం ఉంది. ఇంకే ఆర్గాన్ అయినా పాడైతే కష్టం. ఇప్పటికే మీరు ఆలస్యం చేశారు. ముందే వచ్చిఉంటే షుగర్ కంట్రోల్ చేసి మందులతో తగ్గించే వాళ్ళం" వివరంగా చెప్పాడు డాక్టర్.

"డబ్బులు రెడీ చేసుకోండి. వెంటనే హాస్పి టల్‌లో జాయిన్ అవ్వండి. ఇవాళ ఇన్సులిన్ ఇచ్చి... షుగర్ కంట్రోల్ చెయ్యాలి. మీరు ఇంటికి వెళ్ళేం దుకు కూడా అవకాశం లేదు" డాక్టర్ చెప్తు న్నాడు.

"అర్జంటుగా డబ్బులు కావాలి ఎలా?" అను కున్నాడు కృష్ణారావు.

"ఫిక్సడ్‌లోంచి డబ్బు బైటకు తియ్యాలంటే తను వెళ్ళాలి. డాక్టర్ వెళ్ళొద్దంటున్నాడు. ఇదే టైంలో మధుగాడు ఉండిఉంటే టక్కున తెచ్చి ఇచ్చే వాడు" అనుకున్నాడు.

ఇంటికి ఫోన్‌చేసి విషయం చెప్పాడు. సుజాతకి కూడా చెప్పమని చెప్పాడు. కుసుమ, సుజాత గబగబా వచ్చారు.

"సుజాతా! కాస్త డబ్బులు సర్దుబాటు చెయ్య గలవా?" అడిగాడు.

"అదేమిటి నాన్నా! ఇన్నాళ్ళుగా సంపాదిస్తు న్నారు. మీ దగ్గర డబ్బులు లేవా?" అడిగింది సుజాత.

"అంటే అన్నీ ఫిక్సడ్‌లో ఉన్నాయి. తర్వాత ఇచ్చేస్తాను" అన్నాడు.

"బాబాయ్‌ని మోసం చేసినట్టనుకున్నావా నాన్నా! నువ్వు తర్వాత ఇస్తానంటే నమ్మ మంటావా? నా పిల్లలు చిన్న పిల్లలు. వాళ్ళకి చదువులు చెప్పించాలి. బాబాయ్‌కి జరిగింది చూసైనా నేను గుణపాఠం నేర్చుకోవాలిగా" సుజాత మాటలు సూదుల్లా పొడుచుకున్నాయ్.

"లేదమ్మా. నిజంగా ఇచ్చేస్తాను" మాటలో జీవం లేదు. అవమానం అంటే ఏమిటో తెలు స్తోంది.

"నేను నమ్మను నాన్నా" సుజాత వెళ్ళి పోయింది.

"అదేమిటే, తండ్రి ప్రాణం కన్నా, దీనికి డబ్బు ఎక్కువా?" భార్యని అడిగాడు బాధగా.

"ఇదేమాట నేను మీ తమ్ముడి విషయంలో అడి గాను, గుర్తుందా! అప్పుడు మీరు వినిపించు కోలేదు. ఆ కుటుంబం ఉసురే మీకు తగిలింది" భార్య నిష్ఠూరం మరింత బాధ పెట్టింది.

కాలు బాగా బాధ పెడుతోంది. దానికన్నా వాళ్ళ మాటలు మరీ బాధ పెడుతున్నాయి. "మధు ఇలాగే నరకయాతన పడుంటాడు. వాడిది మరీ బాధ. నాకు బాధ్యతలు అయిపోయాయి. వాడు ఇంకా మొదట్లో ఉన్నాడు. మానసికంగా వాడెంతో నలిగిపోయి ఉంటాడు. వాడు హాస్పిటల్‌లో ఉండగా నేను చూడటానికి వెళ్ళినప్పుడు అన్నయ్య డబ్బులు కట్టడానికే వచ్చాడని అనుకున్నాడా? లేకపోతే మోసం చేశాడని అనుకున్నాడా?" కృష్ణా రావు ఆలోచనలు తెగటం లేదు.

తనకు ఇలా జరిగిందన్న బాధ భార్య మొహంలో ఎక్కడా కనిపించలేదు కృష్ణారావుకి.

"కుసుమా! నీకు నా మీద కోపం ఉందని తెలుసు

మనసు మార్చుకున్న నిత్యామీనన్

ఎక్స్‌పోజింగ్ చేయమంటే దర్శకనిర్మాతల మీద నిత్యా విరుచుకుపడేది. ఇదంతా నిన్న మొన్నటి వరకు. ఇప్పుడు సీన్ మారింది. కొద్దిపాటి ఎక్స్‌పోజింగ్‌కు నిత్య ఓకే చెప్పేసిందట! అలాగే నచ్చిన కథలే చేస్తాను అని అనకుండా తన దగ్గరకి వచ్చిన కథల్లో కొద్దిగా బాగున్నాసరే చేస్తానని అంటోందట! నిత్యాలో వచ్చిన ఈ మార్పు చూసి కొందరికి నోట మాట రావడం లేదట! మరికొందరైతే ఈ తరుణం మించిన దొరకదు అన్న రీతిలో నిత్యా చేత ఓకే చెప్పించుకోవడానికి ట్రై చేస్తున్నారట! మొత్తా నికి నిత్యాలో ఈ మార్పుకు కారణం ఏమిటో అర్థం కావడం లేదని ఆమె సన్నిహితులు సైతం వాపో తున్నారు. నిత్యాలో ఈ మార్పుకి కారణం ఒకటే కావచ్చు. ఒకటి వయస్సు. ఇప్పటికే మూడు పదు లకు దగ్గరగా ఉన్న నిత్యా తనకు సరిపోయే కథ లంటే రావడం కొద్దిగా కష్టమే! మరో పక్క కుర్ర హీరోయిన్లు ఎక్స్‌పోజింగ్‌కి ఓకే చెబుతుండడం. ఇవన్నీచూసి తన పద్ధతి మార్చుకోకపోతే కష్టం అనుకునే పై రెండు షరతులను సడలించింది అని సినీ జనాలు అంటున్నారు.

గానీ, నాకిలా అయినందుకు నీకు కొంచెం కూడా బాధగా లేదా?" అడిగాడు.

"ఉంది. మీరు ఆరోగ్యంగా ఉండాలనే నేను కోరుకుంటాను. అలాగే మీరు బాగుండాలంటే మన వల్ల ఎవరికీ అపకారం జరగకూడదనుకుంటాను. మీ తమ్ముడికి, అతని కుటుంబానికి మీరు చేసిన అపకారం మనకి శాపంలా తగుల్తుందని భయపడుతూనే ఉన్నాను. మనం చేసిన తప్పులకి ఎప్పటికో అప్పటికి శిక్ష తప్పదు" ఆమె మాటలు స్థిరంగా ఉన్నాయి.

"నిజమే. చేసిన తప్పులకి శిక్ష తప్పదు. డబ్బుంటే చాలు అన్నీ అందుబాట్లో ఉంటాయి, నాకేంటి అని ఇన్నాళ్ళు అనుకున్నాను. కానీ నేను ఒంటరి వాడిననీ, ఒంటరితనం ఇంత భయంకరమైనదనీ తెలియదు. ఇప్పుడేం చెయ్యడం?" ఆలోచిస్తున్నాడు.

కళ్ళ ముందు లీల మెదిలింది. తనవల్ల ఆ కుటుంబానికి అంత అన్యాయం జరిగినా ఏనాడు తనని అవమానించలేదు. నిలదీయలేదు. అంత సమర్ధురాలిని ఇప్పటిదాకా చూడలేదు. తల్లిని, చెల్లెలిని ఎంత బాగా చూసుకుంటోంది? లీల ఆడపిల్ల. అందులోను చిన్నపిల్ల. ఆ అమ్మాయి కున్న వితరణ, ఆలోచన నాకు లేవు. నిజమే, తన వల్లే ఆ కుటుంబం చితికిపోయింది. ఆ పాపం తనని వదిలిపెట్టదు. ఈ పాపానికి నరకంలో కాదు ఇక్కడే శిక్ష అనుభవించాలి, తప్పదు. డబ్బులు డిపాజిట్‌లోంచి బైటకు తీసే విషయం రేపటి వరకు తేలదు. తను ఇక్కడ నుంచి కదలలేని పరిస్థితి ఎలా? ఆలోచిస్తున్నాడు కృష్ణారావు. వదిలేస్తే ప్రాణానికే ప్రమాదం.

మధు కూడా ఇలాగే మానసికంగా ఎంతో బాధపడి ఉంటాడు. అంతమందికి సాయం చేసినా మాలో ఎవరూ వాణ్ణి ఆదుకోలేదు. మందులు ఇప్పించారుతప్ప ఆపరేషన్‌కి సరిపడ డబ్బు ఎవ్వరూ ఇవ్వలేదు. తనే రెండు లక్షలు ఎగ్గొట్టాడు. అడిగే వాళ్ళు లేరు కదా అనుకున్నాడు. కానీ, మనస్సాక్షే ఇప్పుడు తనను నిలదీస్తుందని అనుకోలేదు. తప్పు చేసిన వాడు అందరినీ తప్పించుకోవచ్చు కానీ, మనస్సనే కోర్టులో ముద్దాయిగా నిలబడాల్సి వస్తుందని, దానికి ఆత్మసాక్షి తోడవుతుందని శిక్ష ఇంత భయంకరంగా ఉంటుందని తెలుసుకోలేకపోయాడు. అనుభవించినప్పుడే ఏదైనా తెలుస్తుంది. మనస్సు విధించే శిక్ష ప్రత్యేకమైంది. ఆ శిక్ష ఒంటరిగా ఉన్నప్పుడు అమలు జరుగుతుంది. దానికన్నా చావే తేలిక. కాని, అంత తేలికగా చావురాదు. కృష్ణారావు ఇప్పుడు అలాంటి శిక్షే అనుభవిస్తున్నాడు.

ఏం చెయ్యాలో తెలియని అయోమయంలో ఉన్నాడు. ఎవరికైనా ఫోన్ చేసి మాట్లాడదామన్నా, అడుగుదామన్నా కూతురు చెప్పినట్టే చెప్తారు.

"పెదనాన్నా!" లీల గొంతు. కళ్ళు తెరిచాడు. ఎదురుగా లీల. పేలవంగా నవ్వాడు. ఆ నవ్వులో జీవం లేదు.

"పెదనాన్నా! బాధగా ఉందా? ఏడుస్తున్నావెందుకు?" ఆ గొంతులో ఎంతో ప్రేమ కనిపించింది.

"అది కాదమ్మా. డబ్బులు తెచ్చేందుకు కూడా వెళ్ళొద్దంటున్నాడు డాక్టర్. ఎలాగో అర్థం కావటం లేదు" చెప్పాడు కృష్ణారావు.

"నేను తెచ్చాను పెదనాన్నా!" చెప్పింది లీల.

"నీకెక్కడిదే అంత డబ్బు" అడిగింది ఆశ్చర్యంగా కుసుమ.

"వచ్చే నెల చెల్లెలు ఫీజు కట్టాలి. దానికోసం ఒక ఇరవై వేలు దాచి ఉంచాను. మిగిలింది మా ఇంటి ఓనర్‌ని అడిగాను. మెల్లగా అప్పు తీరుస్తానని చెప్పాను" లీల చెప్తోంది.

కృష్ణారావు మెదడు మొద్దుబారిపోయింది. ఇలాంటి కుటుంబానికా నేను ద్రోహం చేసింది? నిజమే వీళ్ళ ఉసురే నాకు తగిలింది. అందుకే నాకిలా అయింది. లీల చేతులు పట్టుకుని ఏడ్చేస్తున్నాడు.

"పెదనాన్నా! ఏమిటిది? చిన్నపిల్లాడిలా?" లీల గొంతులో ప్రేమ.

తర్వాత సుజాత, ఆమె భర్త వచ్చారు. "మామయ్య గారు! సుజాతకి తొందరెక్కువ. తన మాటలు పట్టించుకోకండి. డబ్బులు తెచ్చాను. మీకు వీలైనప్పుడే ఇవ్వండి' అల్లుడి మాటలు విన్న కృష్ణారావు మనసు తేలిక పడింది.

"లేదండి. లీల డబ్బులు తెచ్చికట్టింది. రేపు ఆపరేషన్. కుసుమకు మీరు కాస్త తోడుంటే చాలు" చెప్పాడు.

మర్నాడు ఆపరేషన్ పూర్తయింది. కృష్ణారావు కాలు తీసేశారు. విషయం తెలిసి బంధువులు చూడటానికి వస్తున్నారు. ఆఖరి చెల్లెలు కూడా చూడటానికి వచ్చింది.

"ఇదేమిటన్నయ్యా? ఇలా అయ్యింది" అని ఏడుస్తోంది.

"చేసిన తప్పుకి శిక్ష అనుభవించాలి కదా! ఇంకా నయం ప్రాణానికి ప్రాణమే శిక్ష అనలేదు దేవుడు. కాలితోనే సరిపెట్టాడు" నవ్వాడు కృష్ణారావు.

"ఏమిటన్నయ్య నువ్వనేది?" అయోమయంగా అడిగింది చెల్లెలు.

"ఏముందమ్మా, మధు నా వల్లే వైద్యం అందక పోయాడు. చేసిన తప్పుకి శిక్ష అనుభవించొద్దూ?" అడిగాడు కృష్ణారావు. చెల్లెలు ఆశ్చర్యపోయింది.

కుసుమ కూడా ఆశ్చర్యంగా చూస్తోంది. ఇంతలోనే లీలతో పెళ్ళి గురించి మాట్లాడిన బంధువు వచ్చాడు. ఆరోగ్యం గురించి వాకబు చేశాడు. ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ "అన్నయ్యా! లీలకి ఒక సంబంధం చెప్పాను. పిల్లాడికి ఎవ్వరూ లేరు. మంచివాడు. నెలకి ముప్పై వేలు సంపాదన. లీల బాధ్యతలన్నీ తను కూడా పంచుకుంటానన్నాడు. లీలకి చెప్తే మీరు ఒప్పుకోవాలి అని చెప్పింది. మీరే ఇంటి పెద్ద అని కూడా అంది. మీరు ఇంటికి వచ్చాక మాట్లాడదాం".

"అక్కర్లేదు. అన్నీ మీరే చూసి మాట్లాడండి. ఇంటికి వచ్చాక అంటే ఆలస్యం అవుతుంది. ఇప్పటికే నా వల్ల ఆ పిల్లకి పెళ్ళి ఆలస్యమైంది. ఇక ఆమెకి ఎటువంటి అసౌకర్యం కలగకూడదు. డబ్బు గురించి చూడకండి. నా తమ్ముడి కుటుంబ ఋణం తీర్చుకునే అవకాశం ఈ రూపేణా నాకు కలిగింది" సంతోషంగా అన్నాడు కృష్ణారావు.

"అవునన్నయ్యా! మా వంతు భారం కూడా మేం మోస్తాం. ఆ పిల్లకి పెళ్ళి చేస్తే, నా పెళ్ళి చేసిన మా మధు అన్నయ్య ఋణం కొంచెమైనా నేను తీర్చుకున్న దాన్ని అవుతాను".

"సరే. అయితే అబ్బాయి మేనత్తలున్నారు. వాళ్ళతో మాట్లాడి ఖాయం చేస్తా" అన్నాడా బంధువు.

సరే, అంటే సరే అన్నారు అందరూ.

"నాన్నా, నీలో ఈ మార్పు రావడం నాకు చాలా ఆనందం కలిగిస్తోంది" అంది సుజాత.

"తప్పుచేసిన ప్రతీవాడూ ఆత్మావలోకనం చేసుకుంటే మార్పు తప్పకుండా వస్తుంది" కృష్ణారావు అన్నాడు.

ఇప్పుడతనికి కుసుమ కళ్ళల్లో సంతోషం, ప్రేమ కనిపిస్తున్నాయి. మనసుకి హాయిగా ఉంది.



సయాటికా, నడుంనొప్పులకు చెక్

నడుం నొప్పి ఉంటే జీవితం నిర్జీవంగా మారుతుంది. నొప్పి మూలంగా ఏ పనీ చేసుకోలేకపోతారు. ఉదయం వేళ నొప్పి తీవ్రంగా ఉంటుంది. అరుదుగా మూత్రవిసర్జనపై నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది. దీర్ఘకాలంగా బాధపడే వారిలో శృంగార సమస్యలు కూడా ఎదురవుతాయి. సరియైన భంగిమలో కూర్చోకుండా పని చేసే వారిలోనూ, గంటల తరబడి కూర్చుని పనిచేసే వారిలోనూ ఈ సమస్య వస్తుంది. కొందరిలో నొప్పి నడుం నుంచి మోకాళ్లు, పిక్కల ద్వారా అరికాళ్లు, కాలివేళ్ల దాకా వ్యాపిస్తుంది. దీన్ని సయాటికా అంటారు. వెన్నులో ప్రతి రెండు వెన్నుపూసల మధ్య కొంత ఖాళీ ప్రదేశం, ఒక సయాటిక్ నరం, పూసలను బంధించి ఉంచే కొన్ని కండరాలు ఉంటాయి. మన దైనందిన పనుల్లోని కొన్ని లోపాల వల్ల కొందరిలో ఈ పూసలను బంధించి ఉంచే కండరాలు బలహీనమవుతాయి. ఫలితంగా పూసల మధ్య సహజంగా ఉండవలసిన ఖాళీ తగ్గిపోతుంది. దీనివల్ల పూసల మధ్య ఉండే సయాటికా నరం ఒత్తిడికి లోనవుతుంది. దీనివల్ల ఆ నరం వెంట నొప్పి వస్తూనే ఉంటుంది.

లక్షణాలు : చాలా మందిలో కుడి వైపు నొప్పి ఎక్కువగా వస్తుంది. నడుము నొప్పి రావడం, కొద్దిగా శారీరక శ్రమ చేయగానే నొప్పి తీవ్రత పెరగడం, మొదట నడుము భాగంలో మొదలై క్రమేణా తొడ వెనక భాగానికి పాకుతుంది. కరెంట్ షాక్ కొట్టినట్లు నొప్పి వస్తుంది. కొన్నిసార్లు నడవడానికి, కూర్చోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది.

హోమియో చికిత్స : నొప్పి ఏదైనా సమూలంగా తగ్గాలంటే హోమియో చికిత్స ఒక్కటే మార్గం.లుంబార్‌స్పాండిలోసిస్, సయాటికా సమస్యలకు హోమియోలో మంచి మందులు ఉన్నాయి. వీటితో నడుం నొప్పి శాశ్వతంగా పోతుంది.

సుఖవ్యాధులకు చరమగీతం

హెచ్ఐవి

ఈ వ్యాధి పేరు చెబితేనే ప్రతీ ఒక్కరూ భయపడిపోతారు. చికిత్స లేని వ్యాధిగా హెచ్ఐవికి పేరుంది. నిజానికి హోమియోలో హెచ్ఐవి వైరస్‌ను కట్టడి చేసే మందులు ఉన్నాయి. హెచ్ఐవి ఎక్కువ విస్తరిస్తుండటానికి కారణం దీని లక్షణాలు కొన్ని ఏళ్ల తరువాత బయటపడటమే. అప్పటి వరకు వారికి హెచ్ఐవి ఉన్న విషయం కూడా తెలియదు. రోగనిరోధక శక్తి తగ్గినపుడు వ్యాధి లక్షణాలు బయటపడతాయి. విరేచనాలు కావడం, బరువు తగ్గడం, అవకాశవాద వ్యాధులు విజృంభించడం, చిన్న చిన్న వాతావరణ మార్పులను తట్టుకోలేకపోవడం, త్వరగా వ్యాధులు వస్తుండటం జరుగుతుంది.

హెర్పిస్ సింప్లెక్స్

పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. నీటిపొక్కులు ఎర్రగా ఉండి దురద ఉంటుంది. నీటిపొక్కులు పగిలి ఎర్రగా పుండు పడుతుంది. ఇటువంటి సమయంలో తగు చికిత్స తీసుకోకపోతే ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. లైంగిక కలయిక ద్వారా సంక్రమించే ఈ వ్యాధిని హెర్పిస్ అని అంటారు.

హోమియో చికిత్స

హెర్పిస్ నివారణకు హోమియో చికిత్స అద్భుతంగా పనిచేస్తుంది. హోమియో చికిత్స మూలకారణాన్ని తొలగించే విధంగా ఉంటుంది. సాధారణంగా హెర్పిస్ తగ్గినట్లే తగ్గి మళ్లీ వస్తుంది. అయితే హోమియో చికిత్స అనంతరం వ్యాధి మళ్లీ తిరగబెట్టడం ఉండదు. రోగనిరోధక శక్తి బలపడటం ద్వారా హెచ్ఐవి రోగుల్లో అవకాశవాద వ్యాధులన్నీ దూరమవుతాయి. వైరల్‌లోడ్ బాగా తగ్గిపోతుంది. ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి ఆస్కారం లభిస్తుంది.

Dr. K Ravikirane
M.D.,M.sc(psych), P.G(virology)LONDON
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్,
విజయవాడ, కరీంనగర్, విశాఖపట్నం,తిరుపతి
ఫోన్ : 7842 106 106, 9032 106 106

మైగ్రేన్ తలనొప్పి మళ్లీ రాదు

తలనొప్పి వచ్చిందంటే చాలు తగ్గే వరకు మామూలు మనిషి కాలేరు. రోజూ నరకం అనుభవిస్తారు. వెలుతురు చూడలేరు, చిన్న శబ్దాలను వినలేరు. తలనొప్పిఅంత తీవ్రంగా ఉంటుంది. మరి కొందరికి రెండు, మూడు రోజులకొకసారి తలనొప్పి వస్తూనే ఉంటుంది. తలనొప్పితో పాటు వాంతులు, తలతిరగడం వంటి లక్షణాలుంటాయి. ఏ పని చేసుకోలేకపోతారు. నెలలో 10 రోజులు ఆఫీసుకు సెలవు పెట్టాల్సి వస్తుంది. ఏదైనా పనిచేస్తున్నప్పుడు తలనొప్పి మరింత తీవ్రమవుతుంది. తీవ్రమైన తలనొప్పి వల్ల ఏ పనీ చేసుకోలేకపోతారు వికారం, వాంతులు, వంటి లక్షణాలు ఉంటాయి.

కారణం ఏమై ఉంటుంది? : సైనసైటిస్‌తో బాధపడే వారిలోనూ తలనొప్పి ఉంటుంది. తీవ్రమైన ఒత్తిడికి గురయ్యే వారిలోనూ తలనొప్పి ఉంటుంది. కాబట్టి ముందుగా కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.. మెదడులో కొన్ని రకాల కెమికల్స్ విడుదల కావడం, రక్తనాళం ఎన్‌లార్జ్‌మెంట్ కావడం వంటివి తలనొప్పికి కారణమవుతుంది. అలర్జీ, లైట్, పెర్‌ఫ్యూమ్, స్ట్రెస్, స్మోకింగ్, ఆల్కహాల్, సమయానికి భోజనం చేయకపోవడం వంటి కారణాలు అందులో ఉంటాయి.

హోమియో చికిత్స తరువాత : మైగ్రేన్ సమస్యకు ఇతర చికిత్సా విధానాల్లో పరిష్కారం లేదనే చెప్పవచ్చు. ఇతర చికిత్సల్లో లక్షణాలు తగ్గించేందుకు చికిత్స ఇస్తారే తప్ప మూలకారణాన్ని తొలగించేలా చికిత్స ఉండదు. నాలుగు రోజుల తరువాత మళ్లీ మామూలే అవుతుంది. కానీ హోమియో చికిత్స అలా కాదు. మూలకారణాన్ని తొలగిస్తుంది. మైగ్రేన్‌కు కారణమవుతున్న నరాలను సాధారణ స్థితికి తీసుకువస్తుంది. కెమికల్స్ విడుదలను అడ్డుకుంటుది. ఫలితంగా మైగ్రేన్ సమస్య శాశ్వతంగా తగ్గిపోతుంది. సమస్య మళ్లీ పునరావృతం కావడం అంటూ ఉండదు.

హెపటైటిస్ బి, సి, హెర్పిస్‌లపై విజయం

హెపటైటిస్ అనగానే అందరికీ హెపటైటిస్ బి గుర్తుకువస్తుంది. కానీ అదొక్కటే కాదు అందులో చాలా రకాలున్నాయి. హెపటైటిస్ అంటే కాలేయంలో కణాలు వాచిపోయి ఫైబ్రోసిస్, సిర్రోసిస్‌కు దారితీస్తుంది. దీంతో కాలేయ పనితీరు మెల్లగా తగ్గి ప్రాణాంతకంగా మారుతుంది. ఈ వ్యాధి వచ్చిన తర్వాత శాశ్వత పరిష్కారాన్ని చూపే చికిత్స ఇతర వైద్యవిధానాలలో లేదు. కానీ హోమియో వైద్యంలో అద్భుతమైన చికిత్స ఉంది.

ఇవీ కారణాలు : ఎక్కువ మందితో సెక్సువల్ కాంటాక్ట్స్ పెట్టుకోవడం, అపరిచితుల నుంచి సేకరించిన రక్తం అంటే హెపటైటిస్ వైరస్ ఉన్న రక్తాన్ని ఎక్కించడం, స్వలింగ సంపర్కం, ఒకరు వాడిన సిరంజీలు మరొకరు వాడటం వల్ల కూడా హెపటైటిస్ వచ్చే అవకాశం ఉంటుంది. తల్లి గర్భవతిగా ఉన్నపుడు ఈ వ్యాధి సోకినట్లయితే కడుపులోని బిడ్డకు కూడా సంక్రమించే అవకాశం ఉంటుంది.

లక్షణాలు : ఆకలి లేకపోవడం, వాంతి వస్తున్నట్లుగా ఉండటం, ఒళ్లంత నొప్పులు, మూత్రం పచ్చగా రావడం జరుగుతుంది. తరువాత నెమ్మదిగా కామెర్లు మొదలవుతాయి. దీంతో పాటు చర్మంపై దద్దుర్లు కనిపిస్తాయి. హెపటైటిస్ బి వ్యాధి చాలా ఆలస్యంగా బయటపడుతుంది. కొన్ని సందర్భాలలో సంవత్సరాల తర్వాత బయటపడవచ్చు. దీన్ని క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్ ఆఫ్ లివర్ లేదా క్రానిక్ హెపటైటిస్ అంటారు. వీరిలో కామెర్ల వ్యాధి తగ్గకుండా అలాగే ఉంటుంది.

హోమియో చికిత్స : హెపటైటిస్ బి, సి వైరస్‌లు కాలేయంలో మల్టిపుల్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీన్ని రెప్లికేషన్ అంటారు. ఈ రెప్లికేషన్ అయ్యే పద్ధతిని హోమియోపతి మందుల ద్వారా అడ్డుకోవచ్చు. అంతేకాకుండా పెరిగిన వైరల్ లోడ్‌ను రోగనిరోధక వ్యవస్థ ద్వారా సమర్థంగా అడ్డుకోవచ్చు.

ADVT

'గుగ్గూరు నిండా మనోళ్ళు రెడీగా ఉన్నారు. ఆడు గనుక అటుగా పోయినాడంటే నీళ్ళల్లో నుంచి ఒడ్డున పడ్డ చేప పిల్ల మాదిరి చిక్కుకుపోతాడు' అన్నాడు పగిడయ్యతో మాట్లాడిన దృఢకాయుడు.

అటువంటి ఏర్పాటు ఏదో జరిగి ఉండే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని ముందుగానే ఊహించి ఉండటం వల్ల పెద్దగా ఆశ్చర్యపడలేదు చెట్టుచాటున మోహరించి కూర్చుని ఉన్న వెట్టి.

అయితే వాళ్ళు దారి మధ్యలోనే ఆగిపోవటానికి కారణం ఏమిటో అతని ఊహకి అందలేదు. పిక్నిక్‌కో, వనభోజనాలకో వచ్చినట్లు లంచ్‌బాక్స్‌లతో సహా వచ్చి చాలా తీరికగా కూర్చుని ఉన్నారందరూ. తినటం పూర్తయిన వెంటనే వెహికల్స్‌ని రోడ్డు పక్కన ఉన్న పొదల్లోకి నెట్టి, చెట్లచాటున మాటు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు కనిపిస్తోంది వాళ్ళ వాలకం.

ఆ పనేదో బుంగిడి పొలిమేరల్లోనే చేయకుండా ఇటు పక్కకి ఎందుకు వచ్చినట్టు?

ఉన్నట్లుండి తన వెనుకపక్క చిన్నగా అలికిడి అవటంతో ఉలిక్కిపడి అటుకేసి చూశాడు అతను.

ఒంటరిగా చెట్టుకింద కూర్చోవటం ఇష్టం లేక పోయింది కాబోలు, పాము మాదిరిగా వచ్చేసింది పిచ్చమ్మి.

'తల్లీ... నువ్వెందుకొచ్చావ్? ఏ మాత్రం అలికిడి అయినా వాళ్ళకు తెలిసిపోతుంది. మన కొంపలు మునిగిపోతాయ్...' కంగారుగా ఆమెను హెచ్చరించి, వచ్చిన దారినే వెనక్కి వెళ్ళిపొమ్మని సైగ చేశాడు గబగబా.

'కండబలం తప్ప బుద్ధిబలం మచ్చుకి కూడా ఆ పగిడయ్యలో కనిపించదని అనుకున్నాను. నా అభిప్రాయం తప్పు. చాలా తెలివి ఉంది వాడికి. సరైన ఎత్తే వేశాడు' అతని చెవి దగ్గర నోరుపెట్టి గుసగుసలాడింది పిచ్చమ్మి.

'నీ మాటలు నాకు అర్థం కాలేదు తల్లీ...' కనులు చిట్లిస్తూ చెప్పాడు అతను.

'ఇక్కడి నుంచి ఇంకో పది నిమిషాలు నడిస్తే ఈ గుగ్గూరు రోడ్డుకు బోలెడన్ని బ్రాంచి రోడ్లు కనిపిస్తాయి. ఒక్కొక్కటి ఒక్కో దిక్కుకు దారి తీస్తుంది. ఈ జిల్లా మొత్తానికి ఇది సెంటర్ పాయింటు'. మళ్ళీ అదే మాదిరి చెప్పింది పిచ్చమ్మి.

పగిడయ్య ఆ పర్టిక్యులర్ ప్రదేశాన్ని ఎందుకు ఎంచుకున్నాడో అర్థమయ్యేసరికి, చిన్న నవ్వు ఒకటి వెంటనే పరిగెత్తుకు వచ్చింది అతని పెదవుల మీదికి.

కొండలు, గుట్టలు, తుప్పలు, పొదలతో నిండి ఉండే ఏరియా అది. మెయిన్‌రోడ్డును వదిలి ఎవరైనా పక్కదారి పట్టటం జరిగితే, వెతికి పట్టుకోవటానికి ఒక రోజు రెండు రోజులు సరిపోవు. నెలల తరబడి చక్కర్లు కొట్టాల్సిందే.

'మునిరెడ్డి ఇంటి దగ్గర్నుంచి మనం ఎక్కడా ఆగకుండా ఇటుగా రావటం చాలామంచిది అయింది తల్లీ. ఏ మాత్రం ఆలస్యం చేసి ఉన్నా, వీళ్ళ ఉచ్చులో చిక్కుకుపోయే వాళ్ళం' అంటూ చిన్నగా వెనక్కి జరగబోయాడు.

'నేను చెప్పింది ఏం చేశావ్?' ఉన్నట్లుండి అతని కాలర్‌ని పట్టుకుంటూ కోపంగా అడిగింది పిచ్చమ్మి.

ఒక్క క్షణం పాటు అయోమయానికి గురైపోయాడు అతను. 'ఏం చెప్పావు తల్లీ?' అని అడగబోతూ, ఆఖరి క్షణంలో గుర్తుకు వచ్చి నాలుక కరుచుకున్నాడు.

'పది నిమిషాలు తల్లీ! పదంటే పది. నువ్వెళ్ళి ఇందాక కూర్చున్న చోటులోనే తీరికగా కూర్చో. నేను వచ్చేస్తాను' అంటూ ఆమెను వెనక్కి పంపటానికి ప్రయత్నం చేశాడు.

ఫలించలేదు అతని ప్రయత్నం. మొండిగా తల అడ్డం తిప్పింది ఆమె. 'నిన్ను నేను నమ్మను. ఒంటరిగా వదిలితే వాళ్ళందరి మొద్దు ముఖాలను చూస్తూ, వాళ్ళని పరుగులు పెట్టిస్తున్న నీ తెలివితేటల్ని తలుచుకుని మురుసుకుంటూ కాలక్షేపం చేస్తావు. నాకు ఆకలి మండిపోతోంది. వెంటనే ఆహారం కావాలి' కచ్చితమైన కంఠంతో చెప్పి, అక్కడే నేల మీద బాసిపట్టు వేసుక్కూర్చుంది.

పిచ్చమ్మికి ఖరీదయిన చీర తెప్పించి ఇచ్చాడు మునిరెడ్డి. ముట్టుకుంటే మాసి పోయేటంత ముద్దుగా కనిపిస్తోంది అది. ఇప్పుడు చెత్తా చెదారాలతో నిండి ఉన్న ప్రదేశంలో కూర్చోవటం వల్ల మురికి పట్టి ఇప్పుడు పరమ దరిద్రపు అవతారం ఎత్తబోతున్నది ఆ చీర.

'నా తల్లివి నువ్వు... సాక్షాత్తు నాగమ్మవి. చెప్పిన మాట వినకుండా మొండిపట్టు పట్టటం దేనికి? వెనక్కి పోమ్మా. నేను వెంటనే వచ్చేస్తానని చెపుతుంటిని కదా..' ఆమె చుబుకం పట్టుకుని అనునయంగా అన్నాడు అతను.

'నేను ఇక్కడ ఉంటే నీకేమిటి నష్టం? నా చీర మాసిపోతుందని బాధపడుతున్నావా?' అతని మనసులో మాట తనకు తెలిసిపోయినట్లు కోరగా అడిగింది

జరిగిన కథ

తనను తిరిగి బానిసగా మార్చాలని ప్రయత్నం చేస్తున్న గూండా ముఠాలకు కనిపించకుండా తప్పించుకుతిరుగుతూ ఉంటాడు వెట్టి. నాగ దేవతగా పరిచయమైన ఒక అమ్మి వెట్టికి పరిచయమవుతుంది. గూండాల చేతికి చిక్కకుండా వెట్టిని కాపాడుతుంది ఆ అమ్మి. ఆమె తెగువ, చాకచక్యం చూసి అబ్బురపడతాడతను. ఇంట్లోంచి పారిపోయిన ఈ అమ్మికోసం వెతుకుతూ ఉంటారు. తనను వెంటబెట్టుకుని తన ఇంటికి తీసుకెళ్ళమని వెట్టికి ఒక ఉపాయం చెబుతుంది ఆ అమ్మి.

ఆ తర్వాత......

వెట్టి (ది వారియర్)

-మధుబాబు

ఆమె. అరచేత్తో నుదుటిమీద టపటపా చరుచుకోవాలన్న కోరికను అతి బలవంతంగా అదుముకుంటూ తల అడ్డం తిప్పాడు అతను.

'ఇప్పుడు నేను చేయబోతున్న గందరగోళం సామాన్యమైంది కాదు. తీరికగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్న ఆ చవటలు అందరూ ఒక్కసారిగా లేచి తలా ఒక పక్కకు పరుగులు తీస్తారు. కర్మకాలి ఎవడైనా ఇటుగా వచ్చి నిన్ను గమనిస్తే నా పని అయిపోతుంది' బుజ్జగిస్తున్నట్టు మెల్లగా అన్నాడు.

'ఇప్పటికిప్పుడు నువ్వు కల్పించి చెపుతున్న మాటలు ఇవి. ఇందాక మాత్రం నా చీర మాసిపోతున్నదనే బాధపడ్డావు. నిజం చెబితేగాని నేను వెనక్కి పోను' మరింత మొండిగా అన్నది పిచ్చమ్మి.

ఆలస్యం చేయటం అనవసరం అనిపించింది అతనికి. 'అవును తల్లీ. బంగారం లాంటి చీరలో దేవత మాదిరి కనిపిస్తున్నావు. మాసిపోయి మరకలు పడితే బస్‌స్టేషన్ దగ్గర బిచ్చగత్తె మాదిరిగా ఉంటావు. చూడటానికి బాగోదు' అన్నాడు.

కిలకిలా నవ్వటానికి నోరు తెరిచి, అతని ముఖంలో ఉన్నట్లుండి ప్రత్యక్షం అయిన భయం గమనించి, నిశ్శబ్దంగానే నవ్వింది ఆమె.

'మాటలు చెప్పటంలోను, చెప్పవలసిన మాటల్ని మనసులోనే మగ్గపెట్టుకోవటంలోను నిన్ను మించినవాడు మరొకడు ఉండడు. నేను వెళుతున్నాను. త్వరగా వచ్చేయ్' అంటూ అతను మరోసారి బతిమాలవలసిన అవసరం లేకుండా, వచ్చిన దారినే వెనక్కి వెళ్ళిపోయింది ఆమె.

గుండెల మీది నుంచి కొండంత బరువు దిగిపోయినట్లు తేలికగా నిట్టూర్చి మళ్ళీ రోడ్డు మీదికి చూశాడతను.

లంచ్ బాక్సుల్ని ఖాళీచేసి మూతలు పెట్టేసుకుంటున్నారు పగిడయ్య అనుచరులు అందరూ. ఒకరి తర్వాత ఒకరుగా లేచి వెహికల్స్ దగ్గరికి పోతున్నారు.

ప్యాంటు జేబులో చేతిని పెట్టి, అతి జాగ్రత్తగా వెంట తెచ్చుకుంటున్న నాటు రివాల్వర్‌ని బయటికి తీశాడు.

మధ్యకు విరిచి, దానిలోపల లోడ్‌చేసి ఉన్న బుల్లెట్లను పరిశీలించాడు. ఆరు బుల్లెట్లు కలిగి ఉండే ఆయుధం అది. చెంబేడు పట్టణాన్ని చేరుకోక ముందు మొక్కజొన్న తోటలో కోతులమంద మీదికి ఒక బుల్లెట్ వదలటం జరిగింది. మిగిలినవన్నీ క్షేమంగానే ఉన్నాయి.

పగిడయ్య తన వెంట తెచ్చుకుని రోడ్డు పక్కనే వదిలేసిన లంచ్‌బాక్స్ దగ్గరికి పోతున్నాడు అంతకు ముందు అతనితో మాట్లాడిన దృఢకాయుడు.

అతను ఆ బాక్స్ మీద చేతులు వేయకముందే, తుపాకీని ఎత్తి అతని ఎడమ కాలికి గురిపెట్టాడు వెట్టి. గుండెల నిండా ఊపిరి పీల్చుకుని ట్రిగ్గర్‌ని ప్రెస్ చేశాడు.

ఉరుము ఉరిమి, పెద్ద పిడుగు పడినట్లు వెలు

తనను తాను రక్షించుకునే పోరాటం కొనసాగిస్తూనే ఉన్నాడు వెట్టి. దానికితోడు ఆ అమ్మిని కాపాడే బాధ్యత అతడికి అదనం. ఒకవైపు వెట్టిని పట్టి బంధించేందుకు రహదారిపై రౌడీలు కాచుక్కూర్చున్నారు. మరోవైపు ఆ అమ్మి ఆకలో రామచంద్రా అంటూ కేకలు వేస్తోంది. ఆమె ఆకలి తీర్చేందుకు ఒకేఒక ఉపాయం అతడికి కనిపించింది. కానీ పెద్ద సాహసం చేయాలి. ఆహారం సంపాదించేందుకు అతడెలాంటి సాహసం చేశాడు?

వడింది దారుణమైన శబ్దం. ముందుకు వంగి లంచ్ బాక్స్‌ని చేతుల్లోకి తీసుకోబోతున్న దృఢకాయుడు, బలమైన బాణా కర్రతో తన గుండెల మీద ఎవరో బాదినట్లు ఎగిరి వెనక్కి పడిపోయాడు.

చీలమండకు ఆరు అంగుళాల ఎత్తులో అతని ఎడమకాలి కండను కస్సున చీల్చుకుంటూ పోయి రోడ్డు మీద పడింది బుల్లెట్.

గంగాళం మాదిరి నోటిని తెరిచి, చెవులు చిల్లులు పడిపోయేటట్లు గావుకేక పెట్టాడు ఆ మనిషి. 'చచ్చిపోయాను... నేను చచ్చిపోయాను... నా కాలు విరిగిపోయింది" అంటూ పొర్లిగింతలు ప్రారంభించాడు.

తుపాకీ మోత చెవులపడిన మరుక్షణం ఒక్కసారిగా మారిపోయింది అక్కడి ప్రశాంత వాతావరణం. తాపీగా తీరికగా కదులుతున్న వారందరూ కాళ్ళు విరగదొక్కుకుంటూ తలా ఒక పక్కకు పరుగులు తీశారు.

'ఎవడ్రా అది? ఎవడ్రా? ఎక్కడినుంచిరా?' కోపం, భయం కలగలసిన కంఠంతో అడుగుతూ తాను కూర్చున్న వెహికల్ నుంచి కిందకి దూకి, కళ్ళు పెద్దవిచేసి మరీ చూశాడు పగిడయ్య, తన చుట్టూ ఉన్న చెట్టూ పుట్టల్నీ.

పెదవులు బిగించి మరోసారి తుపాకీ పైకి ఎత్తాడు వెట్టి. అలవోకగా ట్రిగ్గర్ ప్రెస్ చేశాడు.

పగిడయ్య నడుముకు నాలుగు అంగుళాల దూరంలో నుంచి పోయి అతను ఏ వెహికల్‌లో నుంచి దిగాడో ఆ వెహికల్ డాష్‌బోర్డుకు తగిలింది బుల్లెట్.

చెత్తచెత్త అయిపోయింది డాష్‌బోర్డు. సలపరిస్తున్న భుజాన్ని చేతులతో అదుముకుంటూ తాను కూడా దూరంగా పరిగెత్తాడు పగిడయ్య.

పొగలు వెలువరుస్తున్నది తుపాకీ బారెల్. నాటు రకం కావటం వల్ల బాగా వేడెక్కిపోయింది.

దాన్ని అలాగే తన ఒంటికి దూరంగా పెట్టి పట్టుకుంటూ రోడ్డు మీదికి పరిగెత్తాడు వెట్టి. ఎడమకాలు గాయపడిన వ్యక్తి లేచి నిలబడటం చేతకాక చేతుల మీదనే పాకుతూ ఎటో వెళ్ళిపోతున్నాడు.

అతను పైకి ఎత్తబోయిన లంచ్‌బాక్స్ తీసుకుని ఎంత వేగంగా వచ్చాడో, అంతకు రెట్టింపు వేగంతో వెనక్కి పరుగు తీశాడు వెట్టి.

ఇచ్చిన మాట తప్పలేదు పిచ్చమ్మి. రావిచెట్టును ఆనుకుని పొందికగా కూర్చుని కనిపించింది.

'తిండి దొరికింది తల్లీ.. అయితే తీరికగా ఇక్కడ కూర్చుని ఆరగించటానికి మాత్రం అవకాశం లేదు. చెల్లాచెదురయిన పగిడయ్య జనం ధైర్యాన్ని కూడగట్టుకోకముందే దూరంగా వెళ్ళిపోవాలి" లంచ్ బాక్స్‌ని ఆమెకు చూపిస్తూ చెప్పాడు.

పసిబిడ్డ తన ముందుకు జాచబడిన తాయిలాన్ని చూసి ఎలా సంతోషిస్తుందో, అచ్చం అలాగే సంబరపడిపోయింది పిచ్చమ్మి.

'నువ్వు ఏదైనా పని చేయాలని అనుకున్నావంటే దాన్ని అక్షరాలా అతిచక్కగా చేసి చూపిస్తావు. పద పదా, ఈ చవటలందరికీ కనిపించకుండా మాయం అయిపోదాం' అంటూ లేచి నిలబడింది.

'మాయం అయిపోవటమంటే ఏమిటి తల్లీ! ఏదైనా పుట్టలోకో, గుట్టలోకో తీసుకుపోతావా?' ఆందోళన నటిస్తూ అడిగాడు అతను.

'ఏమో అనుకున్నాను గాని, నువ్వు చతుర్లు కూడా ఆడగలవు. పరవాలేదు. దగ్గర ఉండాల్సిన వాడివే..' అంటూ బయలుదేరింది ఆమె. రోడ్డు మీదికి కాదు, రావిచెట్టుకి పది గజాల దూరంలో రోడ్డును ఆనుకుని దట్టంగా పెరిగి ఉన్న ముళ్ళపొదల మధ్యలోకి.

'నాకు దారి తెలియదు తల్లీ! కర్మకాలిందంటే ఆ చవటలు దాక్కున్న పొదల్లోకి పోయి నిలబడతాం' భయం భయంగా అన్నాడు అతను.

'నీకు తెలియాల్సిన అవసరం లేదు. నాకు తెలుసు' అంటూ ఎక్కడా ఆగకుండా మూడు ఫర్లాంగుల దూరం నడిపించింది ఆమె.

ఒక పెద్ద మట్టిగుట్ట ఎక్కి అవతలి పక్కకు దిగిన వెంటనే వెట్టికి కనిపించింది చిన్న నీటిగుంట.

స్వచ్ఛంగా ఉన్నాయి నీళ్ళు. గాలి గట్టిగా వీచినప్పుడల్లా అలలు రేగి ఒడ్డుకు వచ్చి తిరిగిపోతున్నాయి.

'జయమ్మగుంట అంటారు దీన్ని' ఒడ్డున నిలబడి ఆరాధన పూర్వకంగా ఆ నీటివంక చూస్తూ చెప్పింది పిచ్చమ్మి.

బుంగిడిలో అడుగుపెట్టి మొట్టమొదటిసారిగా మునిరెడ్డి భవనం దగ్గర ఆమెను చూసిన వెంటనే అతను పిలిచిన పేరు చటుక్కున గుర్తుకువచ్చింది వెట్టికి.

'తల్లీ... జయమ్మ అంటే అది మీ పేరే కదూ?' అని అడిగాడు తడుముకోకుండా.

మెరుస్తున్న కనులతో అతని వైపు చూసింది ఆమె. 'పరవాలేదు. నీకు జ్ఞాపకశక్తి కూడా చాలా ఎక్కువే" అంటూ తల పక్కకు తిప్పుకుని, 'ఈ గుంట మా నాయనమ్మకి అమ్మ తవ్వించిందట. చాలా కాలం అయిపోయింది. ఆమె పేరు కూడా నా పేరే' అంటూ మోకాళ్ళ మీద కూర్చుని నీటిని ముఖం మీద జల్లుకుంది.

'ఆకలి ఆకలంటూ నా కాళ్ళ కింద నిప్పులు పోశావు. ఆరగించేస్తే ఒక పని అయిపోతుంది కదా..' అంటూ ఓపికగా వెంట తీసుకువచ్చిన లంచ్‌బాక్స్‌ని ఆమె పక్కన పెట్టాడు అతను.

చేతులు శుభ్రం చేసుకుంది పిచ్చమ్మి. లంచ్ బాక్స్ ఓపెన్ చేసి, నాన్ వెజిటేరియన్ పదార్థాలున్న గిన్నెలను అతని ముందుకు జరిపింది.

'నాకు రొట్టెలు చాలు" అంటూ పై వరుసలో ఉన్న గిన్నెలోని రొట్టెల్ని విరిచి నమలటం మొదలు పెట్టింది.

'మీ ఊరికి వెళ్ళేందుకు దారి ఎటునుంచి మొదలవుతుంది తల్లీ?' తనవైపు జరిపిన గిన్నెల్ని దగ్గరికి తీసుకుంటూ అడిగాడు అతను.

'నీకు భయం వద్దు. ఆ పగిడయ్య ఇప్పట్లో నీ జోలికి రాలేడు' చెప్పింది ఆమె. ఆపైన ఆమెను మాట్లాడించలేదు అతను. వంచిన తల ఎత్తకుండా తన ముందున్న గిన్నెలన్నింటినీ ఖాళీ చేసి, నీటి గుంటలోని నీటిని తాగాడు.

'మా ఊరికి వచ్చిపోయే బాటసారులు దాహం తీర్చుకోవటానికి తవ్వించిన కుంట ఇది. మహా తియ్యగా ఉంటాయి నీళ్ళు" అంటూ తాను కూడా అదే పని చేసింది పిచ్చమ్మి. పని కట్టుకుని ఆమె చెప్పవలసిన అవసరం లేకుండా తెలిసిపోయింది వెట్టికి, తాము సరైన దిశలోనే ప్రయాణం మొదలు పెట్టినట్టు.

●●●

'ఇంత బతుకూ బతికి, ఎందుకూ పనికిరాని వాడి ననిపించుకోవాల్సి వచ్చింది. చాలా బాధగా ఉంది శంకరయ్య. తలని గోడకేసి కొట్టుకోవాలన్నంత కచ్చగా కూడా ఉంది. 'గేటు ముందు సిద్ధంగా ఉన్న కార్లో కూర్చున్న శంకరరెడ్డితో అన్నాడు మునిరెడ్డి.

'బాధ పడినందువల్ల జరిగింది మారదు. వెతికించటానికి ఎవరినైనా పంపించావా?' కిందికి దిగను కూడా దిగకుండా అడిగాడు శంకరరెడ్డి.

తల అడ్డం తిప్పాడు మునిరెడ్డి.

'ఆడు.. ఆ తలకు మాసినవాడు ఎవడు?' నొసలు ముడివేస్తూ అడిగాడు శంకరరెడ్డి.

'తెలియదు శంకరయ్య. చిన్నపాటి సందు కూడా దొరకలేదు. రెక్కల్లో పొదువుకున్నట్టు ఎంట ఉండింది అమ్మాయి గారు. నన్ను నోరు తెరవనీయలేదు'.

'అలా అయితే ఎలా మునిరెడ్డీ.... చాలా ప్రమాదకరమైన పరిస్థితి కదా' నుదురు రుద్దుకుంటూ అన్నాడు శంకరరెడ్డి.

'అదే నాకు కూడా అనిపించింది శంకరయ్య. నువ్వు వెక్కిరించకపోతే ఒక మాట చెపుతా! ఎక్కిరించ కూడదు' అన్నాడు మునిరెడ్డి.

'చెప్పు. సొద పెట్టకు' విసుగ్గా తల ఊపాడు శంకరరెడ్డి.

'అమ్మాయిగారంటే అకాశం నించి దిగివచ్చిన దేవత మాదిరిగానే మాట్లాడాడు ఆ అబ్బడు. ముక్కుమొఖం తెలియనోళ్ళకి అంత గౌరవం ఇచ్చి



మాట్లాడేవోళ్ళని ఈ మధ్య కాలంలో నేను చూడ లేదు'.

'అమ్మాయిగారిని గురించి బాగా తెలుసుకుని బుట్టలో ఏసుకోవటానికి అలా మాట్లాడి ఉంటాడు. నమ్మకూడదు' అన్నాడు శంకరరెడ్డి.

'అబ్బే... వయసులో చాలా చిన్నవాడు శంకరయ్య. చిన్నమ్మాయి గారి వయసుకంటే ఒక్క నెల కూడా ఎక్కువ ఉండదు'.

'నువ్వు ఏమైనా చెప్పు. ఆడు అమ్మాయిగారితో తిరగటానికి వీల్లేదు. ఆడి నడుము విరగగొట్టైనా సరే దూరం పెట్టేయాలి' కరకుగా అన్నాడు శంకరరెడ్డి.

'పనిగట్టుకుని మరీ దూరం చేయాల్సిన అవసరం లేదు శంకరయ్య. ఆడి వాసన తగిలితేచాలు ఆ గువ్వలగుట్ట గ్రానైట్ మైన్సోళ్ళు ఆడి భరతం పట్టేస్తారు' అంటూ శంకరరెడ్డి ఆశ్చర్యంగా చూసేసరికి పిచ్చమ్మి తన భవనంలోకి వచ్చిన క్షణం నుంచీ మొదలు పెట్టి, పగిడయ్య నడివీధిలో తలకిందులు అయిపోవటం వరకూ వివరంగా చెప్పాడు మునిరెడ్డి.

'ఆడు ఎవడోగాని మామూలోడు కాదు. అమ్మాయిగారికి ఎక్కడ పరిచయమయ్యాడో గాని అఖండుడు' అని పూర్తి చేశాడు మాటల్ని.

'ఏది ఏమైనా వాడిని ఊరికే వదిలి పెట్టకూడదు కదా' అన్నాడు శంకరరెడ్డి.

'మనం ఏమైనా చేస్తే అమ్మాయిగారికి అపాయం శంకరయ్య. ఆడు కనిపించకపోతే ఆ గ్రానైటోళ్ళ అమ్మాయిగారి కోసం దేవులాడుతారు' అన్నాడు మునిరెడ్డి.

సాలోచనగా తల ఊపాడు శంకరరెడ్డి. 'నువ్వు ఒక పని చెయ్. ఇంకోసారి ఆడు గనుక నీ దృష్టిలోకి వస్తే నీకు నువ్వే ఆ గ్రానైటోళ్ళకి అప్పగించు. దరిద్రం వదిలిపోతుంది' అంటూ డ్రైవర్‌కి తల ఊపాడు శంకరరెడ్డి.

'గేటు ముందుకు వచ్చి లోపలికి రాకుండా పోతున్నావు. నువ్వేమైనా అమ్మాయిగారిని ఎతకబట్టినావా?' అడిగాడు మునిరెడ్డి.

'అమ్మాయిగారు ఉండి ఉంటే వచ్చి కూర్చునే వాడిని. లేదు కదా. కర్నూలు పోవాలి. అక్కడ చిన్నమ్మ ఈ పాటికి చిందులు తొక్కుతూ ఉండి ఉంటుంది. ఆ యమ్మను తీసుకుబోయి ఇంటిదగ్గర దింపి మళ్ళొస్తా! అప్పుడు ఆలోచిద్దాం.. ఆ అబ్బడి గురించి' అంటూ మరోసారి తల ఊపాడు శంకరరెడ్డి.

వెంటనే కదిలింది ఆ వెహికల్. వేగంగా కర్నూలు రహదారి వైపు దూసుకుపోయింది.

గేటు దగ్గరే నిలబడిపోయిన మునిరెడ్డి దగ్గరికి వచ్చి భుజం మీద చేతులు వేసింది అతని భార్య. 'ఏంటి బొమ్మలా నిలబడిపోయినవ్... పెద్దమ్మ ఏమైనా కబురు చెప్పి పంపించిందా' అని అడిగింది.

'శంకరరెడ్డి యవ్వారం నాకు అంతుబట్టడం లేదు. అమ్మాయిగారు కనిపించడం లేదనే బాధ కంటే, ఆయమ్మతో వచ్చిన అబ్బడి గురించిన బాధే ఎక్కువగా ఉన్నట్టు అనిపించింది. ఎందుకో తెలియలా' ముఖం రుద్దుకుంటూ అన్నాడు మునిరెడ్డి.

'బాధ ఉండకుండా ఎలా ఉంటుంది? పరాయి మగాడితో తిరుగుతోందని అందరూ అనుకుంటే ఎంత నగుబాటు? ఆ శివారెడ్డికి తెలిస్తే ఎంత ప్రమాదమో ఆలోచించావా? అడిగింది ఆమె.

'వచ్చిన క్షణం నుంచీ చూస్తూనే ఉన్నా. ఆ అబ్బడు అట్టాంటోడు కాదే. అమ్మాయి గారంటే ఎంతో మర్యాద, మన్నన. తల్లి మాదిరిగానే మాట్లాడిండు' అన్నాడు మునిరెడ్డి.

'అది నీకు తెలుసు. దగ్గరగా చూశాను కాబట్టి నాకు తెలుసు. చూడనోళ్ళకి తెలియదు కదా... ఒక ఆడ ఒక మగ కలిసి తుప్పవెంట, గుట్టవెంట ఒంటరిగా తిరుగుతున్నారంటే సవాలక్ష అనుమానాలు పుట్టుకువస్తాయ్. శంకరరెడ్డి బాధ అందుకే అయ్యుంటుంది' అతని చేయిపట్టుకుని భవనంలోకి తీసుకుపోతూ అన్నది భార్య.

హాల్లో ఉన్న సోఫాలో కూర్చుంటూ, 'దొరికిపోయి ఉంటాడంటావా ఆ అబ్బడు?' అని అడిగాడు మునిరెడ్డి.

'దొరకటమా? అబ్బడా? ఆళ్ళకా? నిప్పుకణిక మాదిరి ఉన్నాడు. దగ్గరికిపోయినోళ్ళు నిలువునా తగలబడిపోవటమే' అన్నది ఆమె.

•••

నడుము మీద చేతులు వేసుకుని, ఎగసుకు వస్తున్న ఆయాసం అణుచుకోవటానికి ప్రయత్నిస్తున్నది ప్రణవి.

'క్యాచ్ ప్రణవీ, క్యాచిట్' గొంతు చినిగిపోయేటట్టు అరిచింది, వికెట్ కీపింగ్ చేస్తున్న ప్రత్యూష.

గాల్లోకి లేచిన బంతి వైపే చూస్తూ పరిగెత్తటం మొదలు పెట్టింది ప్రణవి. ఊపిర్లు బిగపట్టేశారు ప్లేయర్లు అందరూ. ఉద్వేగంగా చూడటం మొదలుపెట్టారు మ్యాచ్ చూడటానికి వచ్చిన స్టూడెంట్స్.

'కమాన్ ప్రణవీ... కమాన్...కమాన్' అంటూ వత్తాసు పలికారు కొందరు.

ఆమె కాన్‌సన్‌ట్రేషన్ చెడగొట్టడానికి పిల్లి కూతలు కూశారు మరికొందరు. ఈలలు వేశారు. వెకిలిగా అరిచారు.

'పట్టేయ్ ప్రణవీ.. పట్టేయ్..' మరోసారి హెచ్చరించింది ప్రత్యూష.

బౌండరీ లైనుకు మూడు అడుగుల దూరంలోకి పోయిన వెంటనే ఒక్కసారిగా గాల్లోకి ఎగిరింది ప్రణవి. గద్ద కోడిపిల్లను ఒడిసి పట్టుకున్నట్టు చటుక్కున బంతిని పట్టుకున్నది. అదే వేగంతో ఆరడుగులు అవతలికిపోయి బౌండరీకి జానెడు దూరంలో దఢేలున కింద పడింది.

ఆమె టీమ్ మెంబర్లు కొట్టిన చప్పట్లతో స్టేడియం దద్దరిల్లిపోయింది. చేతులకున్న గ్లవ్స్ అవతలకు విసిరికొట్టి బాణం మాదిరి పరిగెత్తుకు వచ్చింది ప్రత్యూష. కిందినుంచి లేపి గట్టిగా కౌగిలించుకున్నది.

'గెలిచాము... మనం మ్యాచ్ గెలిచాము.. ఉయ్ హేవ్ డన్ ఇట్..' మూడు అడుగులు వెనుకగా వచ్చి తను కూడా అభినందించింది టీమ్ కెప్టెన్.

కింద పడడంతో ఎడమ భుజానికి కొంచెం గట్టి దెబ్బే తగిలిన విషయం బయటికి తెలియనీయకుండా చిరునవ్వు నవ్వింది ప్రణవి.

ముఖం మీది నుంచి కనులలోకి జారుతున్న చెమట బిందువుల్ని అరచేత్తో అద్దుకుంటూ అందరికీ షేక్‌హాండ్స్ ఇస్తున్న ప్రణవి దగ్గరికి పరిగెత్తుకుంటూ వచ్చింది ఒక ఫ్రెండ్.

'మీ ఊరి నుంచి మీ బాబాయ్ వచ్చారు. మీ కోసం వెయిటింగ్ నవ్వుతూ చెప్పింది.

ప్రత్యూష చేయి పట్టుకుంది ప్రణవి. 'వెయిట్ ప్రణవీ, రెండు నిమిషాలు వెయిట్ చేయి. మ్యాచ్ గెలిస్తే మనకి పార్టీ ఇవ్వాలి. రేపు మంచి మూవీకి తీసుకుపోవాలి' అంటూ అభ్యంతరం చెప్పబోయింది ఆమె.

'బాబాయి వెయిటింగ్. పార్టీలు, మూవీలు

నవ్యవీక్లి-నాటా సంయుక్త నిర్వహణలో బహుమతి పొందిన కవిత

దారి తప్పిపోయింది

బస్సు దిగానన్న ఊసేగాని
గుండె గుబగుబలాడతానే ఉంది.
రోడ్డు దిగి పుంతదారంట నడుస్తుంటే
దూరం నుంచే సక్కంగ సేతులూపేది
యిపుడు కనుసూపు మేరన
పుంతన్న వూసే కానరాకుంది

నాతో బాటు పిట్టలకు కూడెట్టి
సంకురాత్రిని పెద్దపండుగ సేసేది
యిపుడు గూటిపై గూడుకట్టిన
గూళ్ళలోంచి మనుసుల మొగాలే తప్ప
పిట్ట జాడ సెరిగిపోయింది.

మా అయ్య దాకా కట్టం, సుగం పంచుకుంది గాని
నాకాడ కొచ్చేసరికి
వొళ్ళంతా నీరట్టో
సర్మం పగలేసుకుపోయో

సీడ తగిలి రోగమొచ్చో
నా కడుపునిండా కూడెట్టనేక
కడుపు సేతికిచ్చి సేయిడి సేసింది.

కూలోడిలా వూర్లట్టి పోయినా
ఒక్కపాలి కనుల నిండుగా సూసి
కడుపార కౌగలించుకుందామనొత్తే

యీ అపార్ట్‌మెంట్ల కింద నడ్డిరిగిపోయో

యీ రోడ్డున తారులో సిక్కడిపోయో
యీ ఫ్యాక్టరీ నెత్తి భుజం సిట్లిపోయో
యీ మురిగ్గాలవే జీవితమై పోయో

యెప్పటి నుంచో, యెక్కడో, యెలానో
నా తల్లి, నా నేను, నా పొలం
దారి తప్పిపోయింది

-నారాయణమూర్తి తాతా
సెల్: 92980 04001

మనకి అనవసరం. కమాన్' అంటూ పరుగు మొదలుపెట్టింది ప్రణవి. మిగిలిన టీమ్ మెంబర్స్‌కి చేయి ఊపి ఆమెను అనుసరించింది ప్రత్యూష.

●●●

'ఆడపిల్లలు ఆడపిల్లల గేమ్స్ ఆడాలి. మగ రాయుళ్ళ మాదిరి క్రికెట్లు, ఫుట్‌బాల్ ఆడటం ఏమిటి?' విసుగు నిండిన కంఠంతో అడిగాడు, హాస్టల్ వెయిటింగ్ రూమ్‌లో కూర్చుని ఉన్న శంకర రెడ్డి. 'చిన్నమ్మ సరదాపడితే పడి ఉండవచ్చు. నువ్వు తగదని చెప్పాలి కదా? ఏమైపోయింది. నీ తెలివి?' తన కూతురివైపు ఈసారి కోపంగా చూస్తూ అన్నాడు.

'బాబాయ్... నువ్వు ప్రత్యూష మీద ఎగరటం బాగోలేదు. తను బెస్టెస్ట్ వికెట్ కీపర్. ఎంత ఫాస్ట్ బాల్ అయినాసరే, తనను దాటి ఒక్క అడుగు కూడా అవతలికి పోలేదు. ఇంటర్ కాలేజీ కాంపిటీషన్స్‌కి ప్రిపేర్ అవుతున్నాం. ఈసారి మేమే ఛాంపియన్స్.' నవ్వుతూ చెప్పి అతని పక్కన కూర్చుంది ప్రణవి.

'మేము క్లీనప్ అయి వస్తాం. షాపింగ్ పూర్తి అవగానే ఊరికి వెళ్ళిపోవటమే' అంటూ తమ రూమ్ వైపు బయలు దేరింది.



'ప్రత్యూషా, ఆగు' ఆమె వెనుకే బయలుదేరిన తన కూతుర్ని ఆపేశాడు శంకరరెడ్డి.

ఆగిపోయింది ఆమె.

'ప్రత్యూషా, ఆలస్యం చేయకు. బాబాయ్ నేను లేకుండా చూసి నీకు క్లాస్ పీకటానికి ప్రిపేర్ అయ్యాడు. పట్టించుకోకు' బిగ్గరగా అరిచింది వరండా చివరికి పోయిన ప్రణవి.

'నీకు బుద్ధిలేదు. చిన్నమ్మను జాగ్రత్తగా చూసుకోవాల్సిన దానివి. పిచ్చిపిచ్చి ఆటలు వద్దని చెప్పకుండా వత్తాసు పలుకుతున్నావు. బాగోలేదు' చుర చురా చూస్తూ కూతుర్ని మందలించబోయాడు శంకరరెడ్డి.

'చిన్నమ్మ ఏం చెపితే అది చేయమని నువ్వు చెప్పావు. చిన్నమ్మ మాటతప్ప, ఎవరి మాటా విన కూడదని కూడా చెప్పావు. అవునా?' నవ్వుతూనే అడిగింది ఆమె.

'నేను మాట్లాడుతున్నది అది కాదు. నేను చెప్పేది ఏమిటంటే...' అంటూ తన మాటల్ని సమర్థించుకోబోయాడు శంకరరెడ్డి.

'చిన్నమ్మ చెప్పింది వినొద్దని అంటే ఇకమీదట పొరపాటున కూడా వినిపించుకోను. తనకు నచ్చినా, నాకు నచ్చకపోతే ఎదురు తిరిగి మాట్లాడతాను. ఏం చెయ్యమంటావ్?' అడిగింది ఆమె.

'ఎదురు తిరుగుతావా? చిన్నమ్మకు నువ్వు ఎదురు తిరుగుతావా? ఏం మాట్లాడుతున్నావ్? ఒళ్ళు ఎలా ఉంది?' చివాలున కుర్చీలోంచి లేస్తూ మహా కోపంగా అడిగాడు శంకరరెడ్డి. అతనికి తెలియకుండానే పైకి లేచింది చేయి, ఆమె చెంపమీద వాలటానికి.

ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదు ప్రత్యూష. 'నువ్వు నా చెంప పగలగొట్టే ముందు నేనేం చేయాలో చెప్పిన తర్వాత ఆ పని చెయ్..' అతని కనులలోకి సూటిగా చూడటం మానుకోకుండా రెట్టించింది ఆమె.

పైకి ఎత్తిన శంకరరెడ్డి చేయి అతనికి తెలియకుండానే కిందికి వాలిపోయింది. కోపంగా చూస్తున్న కనులు కిందికి దిగిపోయాయి.

'చిన్నమ్మను నా ప్రాణం కంటే ఎక్కువగా చూసుకోమని చెప్పావు. ఏదైనా దెబ్బ చిన్నమ్మ మీద పడబోతుంటే నా తలని అడ్డం పెట్టాలని అన్నావు. తనకి నీడ మాదిరి ఇరవై నాలుగు గంటలూ వెంట ఉండాలని చెప్పావు. ఇప్పుడు ఆ మాటలకి విరుద్ధంగా మాట్లాడటం దేనికి? ముందుకు జరిగి మృదువుగా అడిగింది ఆమె.

చేతులతో ముఖం రుద్దుకుంటూ తిరిగి కుర్చీలో కూర్చున్నాడు శంకరరెడ్డి.

'నువ్వు ఎప్పుడూ మాట్లాడని మాటలు మాట్లాడుతున్నావంటే, నిన్ను ఏదో విషయం విపరీతంగా కలవరపెడుతున్నదని అర్థమైంది. అదేమిటో మాకు చెప్పకూడదా?' అడిగింది ఆమె మరింత మృదువుగా.

'నాకు చెప్పకూడదా అని అడగటానికి బదులుగా ఆమె మాకు అనే పదాన్ని ఉపయోగించటం శంకరరెడ్డి దృష్టి నుంచి తప్పించుకోలేదు.

అంతకుముందు ఒక్కక్షణం వరకూ, ఎంతో మూడీగా ఉన్న అతని ముఖం ఒక్కసారిగా తేటపడింది.

'నిజం చెప్పావు తల్లీ. నువ్వు చెప్పిందే కరెక్టు. నాదే పొరపాటు. మిన్నువిరిగి మీదపడినా కూడా నువ్వు చిన్నమ్మ మనిషివే! అది మర్చిపోకు. ఒకవేళ నేను వేరేగా మాట్లాడినా నువ్వు పట్టించుకోవద్దు' ఆమె తలమీద చెయ్యివేసి ఆప్యాయంగా నిమురుతూ స్థిరమైన కంఠంతో చెప్పాడు.

'నేను కూడా రెడీ అయి వస్తాను. ఆలస్యం అయితే చిన్నమ్మ నీ జుట్టు నా జుట్టు పీకి పక్కన పెడుతుంది' అంటూ తమ రూమ్‌వైపు పరుగుతీసింది ఆమె.

●●●

'నాకు దారి కనిపించి చావటం లేదు. దోమలు అదేపనిగా కుట్టేస్తున్నాయ్. ఇంకా ఎంతసేపు నడిపిస్తావ్?' చీకట్లు దట్టం అవుతున్న సమయంలో ఉన్నట్లుండి విసుగ్గా అడిగింది పిచ్చమ్మి.

'తల్లీ... నువ్వు చూపించిన దారే ఇది. నేను చూపించింది కాదు. ఇక్కడ దోమలు ఉంటయ్యో, చీమలు ఉంటయ్యో చెప్పాల్సింది నువ్వే. నేను కాదు' తాము అనుసరిస్తున్న మట్టి రోడ్డుకు అడ్డంగా వాలి ఉన్న ఒక పెద్ద చెట్టుకొమ్మను అతి జాగ్రత్తగా అవతలికి నెట్టి, ఆమెకు మార్గాన్ని సుగమం చేస్తూ అన్నాడు అతను.

'ఒకప్పుడు ఫర్లాంగుకి పదిమంది జనం కనిపించే వాళ్ళట ఈ దారిలో. ఇప్పుడు మారిపోయింది ఆ పద్ధతి. జనం అందరూ కంకరరోడ్డుకు అలవాటుపడి ఈ మట్టిరోడ్లను మర్చిపోయారు' చీర కుచ్చిళ్ళను ఎత్తి పట్టుకుని అతి జాగ్రత్తగా అడుగులు వేస్తూ అంది పిచ్చమ్మి.

'మూడు రోజుల నడక అని చెప్పావు మీ ఊరు చేరుకోవటానికి. మనం ఇటుగావచ్చి ఇంకా ఒక్కరోజు కూడా పూర్తికాలేదు. అప్పుడే నీకు చిరాకు ఎక్కువైపోయింది' ముఖానికి కొట్టుకోబోతున్న చెట్టుకొమ్మను అవతలికి జరుపుతూ అన్నాడు అతను.

'నా చిరాకు సంగతి తర్వాత మాట్లాడుకుందాం. ఏదో దరిద్రపు వాసన అదే పనిగా వస్తోంది. అదేమిటో చూడు ముందు' ఉన్నట్లుండి అతన్ని హెచ్చరించింది పిచ్చమ్మి.

ఒక్కసారిగా ఆగిపోయాడు అతను. తల పైకెత్తి గాలిని గట్టిగా వాసన చూశాడు. ఉన్నట్లుండి అతని పెదవుల మీద ప్రత్యక్షం అయింది ఒక చిరునవ్వు.

'కాపుసారా వాసన తల్లీ. ఎక్సైజు వాళ్ళకి భయపడి ఈ నట్టడవిలో బట్టీలు పెట్టుకున్నట్లున్నారు ఎవరో. చాలా బాగుంది' సంతోషంగా చెప్పాడు.

'ఏడ్చినట్టుంది. ఎవరో వెధవలు ఏదో పాడుపని చేస్తుంటే అసహ్యించుకోవటానికి బదులుగా బాగుందని అంటావేమిటి? తాగుడేమైనా అలవాటుందా నీకు?' కోపంగా అడిగింది ఆమె.

'అయ్యో తల్లీ! నా ఉద్దేశం అది కాదు. వాళ్ళ దగ్గరికిపోతే మనకు తినటానికి ఏదో ఒకటి లభిస్తుంది. దేవుడు మేలు చేస్తే వేగంగా పోవటానికి ఏదైనా మార్గం కూడా కనిపిస్తుంది. నా సంతోషానికి కారణం అదే' అంటూ వాసన వస్తున్న వైపు నడవటం మొదలు పెట్టాడు.

'ఆగు... ఆగిపో... అటుకేసి పోవద్దు. ఆగు' అంటూ అతన్ని ఆపటానికి ప్రయత్నించింది ఆమె.

వినిపించుకోలేదు అతను. ఒక్కసారి కూడా ఆగి ఆమె వైపు చూడలేదు. మరింత వేగంగా నడిచాడు.

వందగజాల దూరం పోయిన తర్వాత అతని ఎదుట ప్రత్యక్షం అయింది పెద్ద ఖాళీస్థలం. ఒకదాని పక్కనే ఒకటి కనిపిస్తున్నాయి అక్కడ సారా కుండలు.

పంచెల్ని మోకాళ్ళ పైవరకూ మడిచి కట్టుకున్న పదిమంది వ్యక్తులు ఆ కుండల దగ్గిర నిలబడి ఆశ్చర్యంగా చూశారు అతనికేసి.

'అర్థాంతరంగా అడవిదారిలో ఇరుక్కుపోయాం. తినటానికి ఏదైనా మీ దగ్గర ఉంటే చాలా బాగుంటుంది. ఈ రాత్రి గడిచేందుకు మంచి ప్రదేశం ఎక్కడో చెప్పగలిగితే ఇంకా బాగుంటుంది' నవ్వుతూ చెప్పాడు వారికి అతను.

నోళ్ళు తెరుచుకు చూస్తున్న ఆ వ్యక్తుల చూపులు ఉన్నట్లుండి తన ముఖం మీద నుంచి తన వెనుక భాగంలోకి మారటం గమనించాడు అతను.

నిశ్శబ్దంగా వచ్చి అతని వెనకాల నిలబడింది పిచ్చమ్మి.

వెకిలిగా నవ్వుతూ ముందుకు బయలుదేరారు, అక్కడ ఉన్న వారిలో ముగ్గురు.

(ఇంకావుంది)

పెంగ్విన్ ఓ ఆర్మీ బ్రిగేడియర్!

సకల జీవరాశులను సంరక్షించినప్పుడే మానవ మనుగడ కూడా సజావుగా సాగుతుంది. మతాలూ, శాస్త్ర వేత్తలూ కూడా ఇదే చెబుతున్నారు. దీనినే జీవ వైవిధ్యం అంటున్నారు. ఓ పెంగ్విన్ పక్షికి బ్రిగేడియర్ పదవిచ్చి అలాంటి ఉన్నత భావానికి నలభైనాలుగేళ్ళ క్రితమే ఆచరణాత్మకంగా ఊపిరిలూదారు ఒక బ్రిటీష్ సైనిక పటాలాధిపతి!

జీవజాలానికి ఇలాంటి సముచిత సత్కారాలు అరకొరగా జరుగుతూనే ఉన్నాయి. ఒకచోట పిల్లి స్టేషన్‌మాస్టర్ పదవి అలంకరిస్తే, మరోచోట పోరాడే సైనికుడిగా ఓ కుక్క...ఆ కోవలోకే వస్తుందీ పెంగ్విన్ కూడా! సైనిక పటాలంలో బ్రిగేడియర్‌గా మారిందీ పక్షి! అదెలాగంటే...

నీల్స్ ఓలవ్ అనే బ్రిటీష్ సైనికాధికారి ఒకరు పెంగ్విన్ పక్షిని తమ సైనిక పటాలంలో దత్తత తీసుకునే సంప్రదాయానికి 1972 లోనే శ్రీకారం చుట్టారు. అతని పేరుమీదనే ఇప్పుడీ బ్రిగేడియర్ పెంగ్విన్ బాధ్యతలు చేపట్టింది. ఎడిన్‌బర్గ్ ప్రదర్శనశాలలోని పెంగ్విన్‌కు ఈ విశిష్ట గౌరవం దక్కింది. ఈ పెంగ్విన్ సేవలకు మెచ్చి, నార్వేజియన్ సైనిక పటాలానికి అధిపతి (బ్రిగేడియర్)గా నియమించారు. స్కాట్లాండ్, నార్వే మధ్య స్నేహ బంధాలను పెంపొందించేందుకు ఇప్పుడీ పెంగ్విన్ దోహదం చేస్తుందట! దీని పదవీ స్వీకార వేడుకను ఘనంగా నిర్వహించడమే కాదు, సైనికాధికారులు వరుసలో నిలబడి పెంగ్విన్‌కు గౌరవ వందనం చేశారు. పెంగ్విన్‌గారు కూడా చక్కగా నడుస్తూ గౌరవ వందనం స్వీకరించి అబ్బురపరచింది. మరి ఈ బ్రిగేడియర్‌గారు ఆ హోదాలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నారో వేచి చూడాల్సిందే!

సురభి

అన్నీ బుల్లి బుల్లి బుక్సే!

మ్యూజియం గురించి మనకు బాగా తెలుసు కదా! చరిత్ర, సంస్కృతి, పురాతన వస్తుసామగ్రిని దాచిపెట్టే మ్యూజియములే కాకుండా, కెమెరా మ్యూజియం, ఐస్‌క్రీం మ్యూజియం, బైక్ మ్యూజియం, క్లాక్ మ్యూజియం....లాంటి సరికొత్త మ్యూజియముల గురించి విన్నాం, తెలుసుకున్నాం. కానీ బుల్లి బుల్లి పుస్తకాలున్న మినియేచర్ బుక్స్ మ్యూజియం ఒకటి ప్రత్యేకంగా ఉందంటే నమ్ముతారా? అజర్‌బైజాన్‌లో ఉందీ మ్యూజియం!

అజర్‌బైజాన్ రాజధాని నగరం బాకులో జారిఫా సలాహోవా అనే మహిళ 2002లో ఈ మ్యూజియం ఏర్పాటుచేసింది. ప్రపంచంలోని ఎక్కడెక్కడో ఉన్న మినియేచర్ బుక్స్ అన్నీ సేకరించి ఇక్కడ భద్రపరిచింది. దాదాపు మూడు దశాబ్దాలు కష్టించి ఈ గొప్ప మ్యూజియమును తీర్చిదిద్దిందామె. అజేరి, రష్యన్, ఇంగ్లీష్, జర్మన్ వంటి ఎన్నో భాషల్లో ఉన్న ఎంతోమంది గొప్ప రచయితల గొప్ప పుస్తకాలు ఈ మ్యూజియంలో ఉన్నాయి. 17వ శతాబ్దం నాటి 'మినియేచర్ ఖురాన్' ప్రతి మనకు ఇక్కడ కనిపిస్తుంది. ఇదే అత్యంత పురాతనమైనదట! అంతేకాదండోయ్. సైజులో అత్యంత చిన్నదైన 'ద మోస్ట్ మిరాక్యులస్ థింగ్ " అనే రష్యన్ పుస్తకం కూడా ఇక్కడే ఉంది. దీన్ని చదవాలంటే మాగ్నిఫయింగ్ గ్లాసెస్ ఉపయోగించాల్సిందే!

రేపటి తరం కోసం సాహిత్యాన్నీ, సంస్కృతినీ భద్రపరిచి వారికి అందించాలన్నదే తన ఉద్దేశమని చెబుతోంది జరీఫా. అంతేకాదు, ఆమె స్వయంగా కొన్ని మినియేచర్ పుస్తకాలను ప్రచురించింది కూడా. చిన్ని పుస్తకాల మ్యూజియం భలే ఉంది కదూ!

పీపుల్స్ మ్యారేజ్ పార్క్

మ్యారేజెస్ ఆర్ మేడిన్ హెవెన్ అంటారు! కానీ పిల్లల పెళ్ళిళ్ళ కోసం తల్లిదండ్రులు మాత్రం ఎన్నో తంటాలు పడుతూ ఉంటారు. మ్యారేజ్ బ్యూరోలను ఆశ్రయించటం, బంధువులు, స్నేహితులకు చెప్పడం లాంటివి. కానీ చైనాలో తల్లిదండ్రులకు ఇలాంటి తంటాలేం లేవు! ఓ పార్కులోకి వెళితే చాలు! కోరిన కోడలో, అల్లుడో వాళ్ళకి దొరుకుతారట! వింతగా ఉంది కదూ!

షాంఘై నగరంలోని పీపుల్స్ పార్క్ ప్రతి శని, ఆదివారాల్లో పెళ్ళికాని పిల్లలున్న తల్లిదండ్రులతో నిండిపోతుంది. అదీ మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే. ఎందుకంటే, ఆ పార్కులో వందల కొద్దీ వధూవరుల బయోడేటాలు వేళ్ళాడుతూ ఉంటాయి. పెళ్ళికాని వారి సమస్త సమాచారం ఉంటుందీ పార్కులో. అందుకే ఆ రెండు రోజులూ యమ రద్దీగా ఉంటుందా పార్కు! చదువు, ఉద్యోగం అంటూ పెళ్ళి వయసును వెనక్కి నెట్టేస్తుండటంతో సంబంధాల కోసం ఇలా పార్కుల వెంట పడాల్సివచ్చిందంటున్నారు అక్కడి పెద్దలు. వివాహ బజారు వింతయిన బజారు కదూ!

వంటింటి చప్పుళ్ళే అలారం!

మత్తు వదలరా...నిద్దుర మత్తు వదలరా అంటూ టకటకలాడుతూ నిద్దుర లేపుతుందీ అలారం! అంటే పాట పాడుతుందా? అనుకుంటున్నారేమో! కాదండీ. ఆ అలారం చూస్తే కిచెన్ గుర్తొస్తుంది. మరి దాని రూపు, రంగు, పనితనం ఏంటో చూద్దామా!

ఒక్కోసారి అలారం ఎంత గట్టిగా మోగినా లేవలేం. కానీ వంటగదిలో చప్పుళ్ళకు చప్పున నిద్ర ఎగిరిపోతుంది. వంటగది నుంచి వచ్చే వాసనలు, కత్తిపీట శబ్దాలే మనల్ని నిద్రమత్తు నుంచి బయటపడేస్తాయి. ఇది గమనించిన ఓ జపాన్ సంస్థ వంటగది కాన్సెప్ట్‌తో 'జిక్కా అలారం' తయారుచేసింది.

టైం సెట్ చేస్తే చాలు, ఆ సమయానికి కత్తిపీట శబ్దంతో మనల్ని మేల్కొలుపుతుందీ అలారం. ఎందుకంటే ఇందులో నిజంగానే కత్తి ఉంటుంది! దాంతోపాటు బ్రేక్‌ఫాస్ట్ సువాసనలు కూడా వెదజల్లుతుంది. మరి అలాంటప్పుడు ఎవరైనా లేవకుండా ఉంటారా? కావాలంటే రెండు

రకాల అలారం శబ్దాలు వినవచ్చు. ఒకటి మామ్ మోడ్. అమ్మ వంట చేస్తే వచ్చే శబ్దం. రెండు న్యూలీ మ్యారీడ్ మోడ్. అంటే కొత్త దంపతుల వంట చప్పుళ్ళ అలారం అన్నమాట. త్వరలో మార్కెట్లోకొచ్చే ఈ అలారాన్ని స్మార్ట్‌ఫోను ద్వారా ఆపరేట్ చేసే సౌలభ్యముంది. బద్ధకిస్టులకు ఇది భలే అలారం కదూ!

-నర్మద వాసిరెడ్డి

గే.మ్.ఆ.ఫ్.లై.ఫ్

-కంఠంనేని రాధాకృష్ణమూర్తి **11**

జీవితంలో గెలవటం అంటే డబ్బు, హోదా సంపాదించటం లాంటివే కాకుండా సమాజంలో రాణించటం కూడా అందులోకే వస్తుంది.

సమాజంలో రాణించటం అంటే మీ చుట్టూ ఉండే వాళ్ళు, మీరు ఇంటరాక్ట్ అయ్యే మనుషులు మిమ్మల్ని ఇష్టపడాలి. మీ పట్ల సదభిప్రాయం ఉండాలి. మీపట్ల వాళ్ళలో ఆహ్లాదకరమైన ఇంప్రెషన్ ఏర్పడాలి. మీరు మంచివాళ్ళనే విశ్వాసం వాళ్ళలో కలగాలి. మీతో సంభాషణ, ఇంటరాక్షన్‌లో అవతలి వాళ్ళు సౌకర్యవంతంగా ఫీలవ్వాలి.

ఇంప్రెషన్ల వంతెన కట్టాలి!

జీవిత పర్యంతం మీరు ఇతరులతో జరిపే సహచర్యంలో, సంబంధ బాంధవ్యాలలో ఇలాంటి ఇంప్రెషన్స్ కోసం ప్రయత్నిస్తూ ఉండాలి. అదొక నిరంతర ప్రక్రియ. కాస్త మొరటుగా చెప్పాలంటే-

జీవిత పర్యంతం మనం ఇష్టం ఉన్నా లేకపోయినా స్టేజి మీద నటుడిలా నటిస్తూనే ఉండాలి. అయితే ఈ 'నటన' అనేది ఇతరులను మోసం చేయటానికి కాకుండా మీ ప్రవర్తనకు, ఆకర్షణకు హుందాతనాన్ని తెచ్చి పెట్టుకోవటం కోసం మాత్రమే అయి ఉండాలి. అప్పుడే మీరు 'విలువలు' దిగజార్చుకోనివాళ్ళ జాబితాలోకి వస్తారు. ఇది చాలాముఖ్యం.

ఒక వ్యక్తిని మొట్టమొదటిసారి కలిశామనుకోండి. అలా అతడితో స్నేహం ఏర్పడటం దగ్గర నుంచి అతనికి మన పట్ల సదభిప్రాయం కలిగే వరకు జరిగే సంఘటనల్ని ఒక కాలవ ఇవతలి ఒడ్డు నుంచి అవతలి ఒడ్డుకు చేరుకునే ఒక వంతెనగా భావిద్దాం. అంతముఖ్యమైన వంతెనను మనం అందమైన, పటిష్టమైన, సౌకర్యవంతమైన ఇంప్రెషన్స్‌తో నిర్మించుకోవాలి. సమాజంలో రాణించటానికి అవసరమయ్యే అతిముఖ్యమైన అంశమిది.

ఒక వ్యక్తిని మొట్టమొదటిసారి కలిసిన ఫస్ట్ ఇంప్రెషన్‌తో ప్రారంభమవుతుందీ వంతెన. ఫస్ట్ ఇంప్రెషన్ ఎంత బెస్టుగా ఉంటే ఆ వంతెన అంత మృదువుగా, మెత్తగా, సాఫీగా సాగిపోతుంది. అంతేకాదు, అంత చిటుక్కున, త్వరితంగా పూర్తయిపోతుంది. అలా ఒక విజయం సాధించిన వాళ్ళమవుతాం. ఫస్ట్ ఇంప్రెషన్ బాగోకపోతే ఆ వంతెన అతుకులు గతుకులతో, ఎగుడు దిగుళ్ళతో ఇబ్బందికరంగా మారుతుంది.

ఫస్ట్ ఇంప్రెషన్‌కి సూత్రాలు

ఫస్ట్ ఇంప్రెషన్‌ని సానుకూలంగా ఏర్పరచడంలో అద్భుతంగా ఉపయోగపడే తొలి సమ్మోహనాస్త్రం చిరునవ్వు!

చిరునవ్వులో నాలుగు శక్తిమంతమైన ప్రభావాలు ఇమిడి ఉంటాయి. అవి:

1. కాన్ఫిడెన్స్: నవ్వుతున్న మనిషి ఇతరులకు చాలా కాన్ఫిడెంట్‌గా కనిపిస్తాడు.

నెర్వస్‌గా ఉన్నప్పుడు, లేకపోతే చుట్టూ పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పుడు మనం నవ్వలేం. నవ్వినా అది చాలా కృత్రిమంగా కనిపిస్తుంది.

2. సంతోషం: నవ్వుతున్న మనిషి సాటివాళ్ళకు సంతోషంగా ఉన్నవాడిలా కనిపిస్తాడు. సంతోషంగా కనిపించే వ్యక్తిపట్ల చుట్టుపక్కల వాళ్ళకు ఒక సదభిప్రాయం ఏర్పడుతుంది. కల్మషం లేని మనిషి, బోళా మనిషి అన్నట్లుగా, దానితో అతని పట్ల సానుకూలంగా స్పందిస్తారు.

3. ఉత్సాహం, ఆసక్తి: నవ్వుతున్న మనిషి హుషారైన వాడిగా, ఉత్సాహవంతమైన వ్యక్తిగా అగుపిస్తాడు.

ఒక మనిషిని మనం నవ్వుతూ పలకరిస్తే అతని పట్ల మనం ఆసక్తి ప్రదర్శిస్తున్నట్టు ఫీలవుతాడు. బదులుగా అతనుకూడా నవ్వుతూ స్పందిస్తాడు.

4. అంగీకారం: మనం నవ్వుతుంటే అవతలి వ్యక్తి తనను మన కంపెనీలోకి (లేక స్నేహంలోకి) ఆహ్వానిస్తున్నట్లుగా ఫీలవుతాడు.

పెంపుడు కుక్కల్ని, కుక్కపిల్లల్ని మనం ఎందుకు ఇష్టపడతామో తెలుసా? అవి తోక ఊపుతాయి కాబట్టి! తోక ఊపుతూ మన వద్దకు వస్తాయి కాబట్టి.

మీకు తోక ఉంటే ఊపండి. ఉండదు కాబట్టి నవ్వండి.

నవ్వటం తోక ఊపటంలాంటిది అవతలి మనిషిని మనం ఇష్టపడటాన్ని సూచిస్తుంది. అవతలి మనిషికి మనం క్యూట్‌గా కనిపిస్తాం.

తొలి పరిచయంలో మన ప్రవర్తన ఎలా ఉండాలి?

తొలి పరిచయం అనేది సాధారణంగా ప్రయాణ సందర్భంలో జరుగుతుంది. కొత్త ఆఫీసులో చేరినప్పుడు లేక కొత్తగా ఆఫీసులో చేరినప్పుడు జరుగుతుంది. విందులు, వినోదాల వంటి ఫంక్షన్స్‌లోను, ఎవరన్నా మిత్రుడు లేక పరిచయస్థుడు ఎవరినన్నా కొత్తగా పరిచయం చేసినప్పుడూ ఈ తొలి పరిచయాలు జరుగుతాయి.

ఫస్ట్ ఇంప్రెషన్ బాగుండటానికి ఎలా ప్రవర్తించాలి అనే దానికి పడికట్టు సూత్రాలు లేక రూల్స్ అంటూ ఏమీ ఉండవు. సందర్భానుసారం, సమయానుసారంగా ఉండాలి.

అవతలి వ్యక్తి వయస్సును బట్టి (మనకంటే పెద్దవాడా, చిన్నవాడా, ఆ తేడా ఎంత ఉంది, లేక సమవయస్కుడా... లాంటివి), హోదాని బట్టి (మన కంటే పై స్థాయి వాడా, కిందిస్థాయి వాడా) మన ప్రవర్తన నిర్ణయించుకోవాలి.

పరిచయం కాగానే అతడి వ్యక్తిత్వాన్ని మాట్లాడే తీరును పైనుంచి కిందికి స్కాన్ చేయాలి. మనం అలా పరిశీలిస్తున్నట్లు అతనికి తెలియకూడదు కూడా. తొలి పరిచయాలలో సాధారణంగా ఎక్కువమంది తమ గురించిన గొప్పలు చెప్పుకోవటానికే ప్రాధాన్యమిస్తారు.

అతను చెప్పేవాటిని ఆసక్తిగా (లేక ఆసక్తి ఉన్నట్లుగా) ఆలకించాలి. మెప్పుగా అప్పుడప్పుడు మొహంలోకి చూస్తుండాలి. మీరు ఎంత తక్కువ మాట్లా

జీవితంలో గెలుపు అంటే డబ్బు, హోదా మాత్రమేనా! సమాజంలో రాణించాలంటే ఎదుటివ్యక్తిని పరిచయం చేసుకోవాలిగా! వాళ్ళ ఇంప్రెషన్ సంపాదించాలిగా! ఇలా ఎదుటివారితో మంచి మార్కులు వేయించుకోవాలని కోరుకునేవారెవరైనా కొన్ని లక్షణాలు అలవర్చుకోవాలి. మన పట్ల ఎదుటివారికి, ఎదుటివారిపట్ల మనకు సదభిప్రాయం కలగాలంటే మనం ఏం చెయ్యాలి? సమాజాన్ని గెలుచుకునే ఆ సింపుల్ టెక్నిక్ ఏమిటి?

డితే అంత మంచిది. కాని ఆసక్తి ఉన్నట్లుగా మాత్రం ప్రవర్తించాలి.

సాధారణంగా తొలి పరిచయంలో ఎవరూ తమ గురించి నెగెటివ్ విషయాలు చెప్పడానికి ఇష్టపడరు. ఒకవేళ అతను అలాంటివి వెల్లడించాలనే తాపత్రయంలో ఉంటే చెప్పనివ్వండి. తన బాధ ఎవరో ఒకరితో చెప్పుకోవాలనే ఆర్తిలో ఉంటాడు. అతను చెప్పే దానిని సావధానంగా వినాలి. ఎక్కువ కామెంట్స్ చేయవద్దు. కళ్ళతోనే సానుభూతి కనబరచాలి.

కొందరు ముక్తసరి స్వభావులు ఉంటారు. అతను అలాంటి వాడయితే మనం కూడా తక్కువ మాట్లాడటం మంచిది. కావాలంటే అతనికి సంబంధించిన హైయర్-ఎండ్ క్వాలిటీస్-పాజిటివ్ విషయాల గురించి స్పృశించాలి.

అప్పటికి మనపట్ల అతనికి ఆసక్తి ఉందో లేదో తెలిసిపోతుంది. ఆసక్తి ఉన్నట్లనిపిస్తే అదే ధోరణిలో ముందుకు సాగాలి. అతిగా మాత్రం వద్దు.

ఒకవేళ ఆసక్తిలేదనిపిస్తే వదిలేయాలి. జిడ్డుగా మాత్రం ఉండకూడదు. ఈ పరిచయం ఇంతటితో సరిపెట్టుకోవాలి.

ఒక విచిత్రం ఏమిటంటే ఇలాంటి సందర్భంలోనే అతనికి మనపట్ల కుతూహలం ఏర్పడవచ్చు. తర్వాతకాలంలో అతనే మనస్నేహం కోసం వెంపర్లాడవచ్చుకూడా.

తొలిచూపు ప్రేమ అంటామే అలాంటిదే తొలి పరిచయపు ఇంప్రెషన్ కూడా. ఆ మనిషిమీద మనం వేసే తొలి ప్రభావం ఎదుటివ్యక్తి మనస్సులో మనం నాటే తొలిముద్ర.

ఆ తర్వాత అతన్ని కలిసిన ప్రతిసారీ అతనిలో ఏర్పడే భావాలు, అభిప్రాయాలు 'తొలి పరిచయ ముద్ర' (First Impression) అనే ఫిల్టర్‌లోంచి వడబోయబడుతూ అతడి తర్వాతి ప్రవర్తనకు బీజం వేస్తుంటాయి. మనం మంచివ్యక్తి లేదా తనకు అనుకూలంగా ఉంటాం అనే ముద్రపడితే, మన గురించి మంచిగా ఫీలవుతారు. మనం నచ్చకపోతే లేక తన వ్యక్తిత్వానికి అనుకూలం కాదనే ముద్ర పడిపోతే, ప్రతిసారీ ఇక మన గురించి నెగెటివ్‌గానే ఆలోచిస్తుంటాడు. చూశారా, జీవితంలో ఎన్ని సున్నిత అంశాలో, జీవితం ఎంత కష్టమో..... లేక

జీవితం ఎంత రసమయభరితమో...

నవ్వు, సీరియస్‌నెస్.. రెండిటిలో ఏది మంచిది?

మనుషులలో స్వతహా కొందరు ఎప్పుడూ నవ్వుతూ ఉంటారు. కొందరు సీరియస్‌గా ఉంటారు. స్వతస్సిద్ధంగా అది వాళ్ళలో జీర్ణించుకుపోయిన లక్షణాలు.

ఒక వ్యక్తితో మాట్లాడుతున్నపుడు మనం నవ్వుతున్నామంటే అతడి సమక్షంలో మనం ఎంజాయ్ చేస్తున్నామనేందుకు అది సూచన. అది సంతోషం కలిగించేదే కాబట్టి వీలైనప్పుడల్లా నవ్వుతూ ఉండటమే మంచిది.

అయితే ఒకటి, నవ్వు కృత్రిమంగా ఉండకూడదు.

స్వచ్ఛమైన నవ్వు నోటిచుట్టూ, కళ్ళ చుట్టూ ఉండే కండరాల మీద ప్రభావం చూపుతుంది. స్వచ్ఛమైన నవ్వు నోటితో ప్రారంభమై పైకి కళ్ళదాకా పాకి ఆ ఛాయలు మీ మొహమంతా ప్రతిఫలిస్తాయి.

చిరునవ్వా, పకపకలా?

మాట్లాడేటప్పుడు చిరునవ్వు నవ్వటం మంచిదా లేక పక పకా నవ్వటం మంచిదా అని కొందరికి సందేహం వస్తూ ఉంటుంది. అది పైన చెప్పిన స్వతస్సిద్ధ లక్షణాలను బట్టి కూడా ఉంటుంది. ఎప్పుడూ సీరియస్‌గా ఉండే మనిషి చిన్న విషయానికే పక పకా నవ్వితే అది కొంత ఎబ్బెట్టుగా ఉంటుంది. అవతలి మనిషిని మెప్పించటానికో, ప్లీజ్ చేయడానికో నవ్వుతున్నట్లుగా ఉంటుంది. ఒక్కోసారి వెక్కిరిస్తున్నట్టు కూడా అనిపించవచ్చు. అదే ఎప్పుడూ నవ్వుతుండే మనిషి సీరియస్‌గా ఉంటే కూడా ఇబ్బందిగానే ఉంటుంది. ఎదుటిమనిషికి తను అక్కడ ఉండటం ఇష్టంగా లేదుగామోసు అనిపిస్తుంది. లేక మూడ్ బావోలేదుగామోసు అనిపిస్తుంది.

నవ్వు ఎప్పుడూ సహజసిద్ధంగా మనస్సు నుంచి వస్తున్నట్టు ఉండాలి.

నవ్వు స్విచ్ ఆఫ్ కాకూడదు!

నిజమైన నవ్వుకూ, కృత్రిమ నవ్వుకూ ఉండే తేడా ఏమిటంటే- నిజమైన నవ్వు స్విచ్చాఫ్ చేసినట్లుగా ఎప్పుడుపడితే అప్పుడు చటాలున ఆగి పోదు. నిజమైన నవ్వు కొద్ది క్షణాల పాటు కొనసాగి నెమ్మది నెమ్మదిగా ఆగిపోతుంది. నవ్వుతున్న 'చప్పుడు గురించి కాదు చెబుతున్నది, మొహంలో కనిపించే 'వెలుగు' గురించి! నవ్వుతూ నవ్వుతూనే తేలికగా చటాలున ఆగిపోయే నవ్వు నిజమైన నవ్వుకాదు. కృత్రిమ నవ్వు!

నోటికి రెండు వేపులా పెదాలు సాగటమే నిజమైన నవ్వు.

నోటికి ఒకవైపు మాత్రమే పెదాలు సాగటం, లేక పైకి లేవడం కృత్రిమమైన నవ్వు. కృత్రిమ నవ్వువల్ల మనపట్ల అపనమ్మకం, నెగెటివ్‌భావం కలిగేందుకు ఎక్కువ అవకాశం ఉంది.

సందర్భాన్నిబట్టే నవ్వు

సంభాషణ సీరియస్‌గా ఉన్నప్పుడు, అవతలి వ్యక్తి సీరియస్‌గా ఉన్నప్పుడు మనం కూడా సీరియస్‌గానే కనిపించాలి. టాపిక్ లైట్‌గా ఉంది, పిచ్చాపాటీ కబుర్లే, సరదాగా మాట్లాడుకుంటున్నారు అనుకున్నపుడు 'హహ హోహో' అంటూ మనం నవ్వుల బాణాలు విసురుకోవచ్చు.

ఆవలింతలాగానే చిరునవ్వులు చిందించటం, పెద్దగా నవ్వటం, ఈ రెండూ కూడా అంటు, జాడ్యం లాంటివి. మనం నవ్వితే అవతలివాళ్ళు కూడా మనతో పాటు నవ్వుతారు.

నవ్వుతూ బతకాలి...

ఒక మనిషి మొహంలోకి నవ్వుతూ చూసినప్పుడు అతనితో "ఏ షరతులూ లేకుండా నిన్ను నేను Accept చేస్తున్నాను" అని చెప్పిన వాళ్ళవుతారు.

మనం నవ్వుతూ ఒక మనిషి వేపు చూసినప్పుడు అతడికి మనం విలువ ఇస్తున్నట్లూ, ప్రాముఖ్యత నిస్తున్నట్లూ ఫీలవుతాడతను. మనపట్ల స్నేహభావం పెంచుకుంటారు.

మనం వెలువరించే - లేక ఖర్చుపెట్టే - ఒక చిన్ని నవ్వుకు అంతటి ప్రభావం ఉంది.

'నవ్వటం చాతకాని మనిషి దుకాణం తెరవకూడదు' అనేది ఒక చైనా సామెత.

'వ్యాపారం చేసే వాళ్ళకు నవ్వు ఎంత అవసరమో ఈ సామెత తెలియ చెబుతుంది. నవ్వు ఇతరులతో సత్సంబంధాల్ని తెచ్చి పెడుతుంది.

కోపంతో మనం మొహాన్ని గండుగా పెట్టినప్పుడు మొహంలోని 112 కండరాలు పని చేస్తాయి. కాని నవ్వటానికైతే మాత్రం మొహంలో 13 కండరాలు సరిపోతాయి.

అంటే కోపంతో మొహం కందగడ్డలా పెట్టటం కంటే నవ్వటం తేలికగా ఉంటుందని అర్థమవుతుంది.

నవ్వు ఎదుటివాళ్ళ నుంచి పాజిటివ్ స్పందనలు రాబడుతుంది. ఎదుటివాళ్ళలో మనపట్ల నెగెటివ్ భావాలున్నా కూడా మన నవ్వు వాళ్ళలోని ఆ నెగెటివ్ భావాల్ని గాలికి చెదరిన దూది పింజల్లా చెదరగొడుతుంది.

ఇలా చూసినప్పుడు ఎదుటివాళ్ళను మనం నవ్వుతూ గెలవటం తేలిక!

(ఇంకా వుంది)

"హలో! ధనకొండగారు!" వినబడుతోందా... నేను సార్, సేట్ చమన్‌లాల్‌ని. హైదరాబాదు నుండి... హలో హలో"

"హలో! చెప్పండి చమన్‌లాల్‌గారు" ధనకొండ పలకరించాడు. "సార్! సార్! ఎలాగున్నారు? మేడమ్ బాగుందా? పిల్లలు బాగున్నారా? మీ బుజ్జి సితారా అదే మీ బుల్లి కుక్కపిల్ల" అంటూ ఛమన్‌లాల్ పరామర్శలు మొదలుపెట్టాడు.



"అంతా బాగానే ఉన్నారు చమన్‌లాల్‌గారు! ఏది ఈ మధ్య మీరు దేవస్థానానికి వచ్చినట్టులేదే? నాకు మీరు కాల్ చేసి కూడా ఒక నెల దాటిపోయిందను కుంటా. ఎప్పుడొస్తున్నారు? ఏదైనా ప్రోగామ్ ఉంటే ముందుగానే చెప్పండి. అరేంజ్‌మెంట్స్ చేసి పెడ్తాను. డ్యూటీలో ఉన్నాను. మిగతా విషయాలు మళ్లీ మాట్లాడు కుందాం. ఆఫీసు బాధ్యతలనుండి గుడి లోపలికి నా డ్యూటీ మార్చుకున్నాను. టికెట్లకు, దర్శ నాలకు, సేవలకు అప్పటిలాగా కష్టపడాల్సిన పనిలేదు" అని ధనకొండ అనీ అనక ముందే... అటువైపు నుంచి సేట్ చమన్ లాల్ ఉబ్బితబ్బిబ్బైపోతున్నాడు.

"అయితే సార్! ఇప్పుడు కొండ మీద ఆలయం లోపలే పనిచేస్తున్నారా? చాలా

కొండచుట్టరికము

డా॥ మౌని

ఆనందంగా ఉంది సార్! ఈ వారంలోపే కొండకు ప్రోగ్రామ్ పెట్టుకుంటాం సార్. ఈలోపు రానూ పోనూ రైల్వే టికెట్లు బుక్ చేసుకుని తారీఖులు చెప్పేస్తాను సార్" అని చమన్‌లాల్ అంటుంటే ధనకొండ అందుకున్నాడు.

"చమన్‌లాల్‌జీ! రైల్వే టికెట్లు కన్‌ఫర్మ్ కాక పోయినా తీసేసుకోండి. రైల్వే వాళ్ళకు చెప్పి వాటిని నేను కన్‌ఫర్మ్ చేసిపెడ్తాను. రైల్వేవాళ్ళకు వాళ్ళ అధి కార్లకు నాతో రోజూ పని ఉండనే ఉంటుంది. అందరూ మనోళ్ళే. ఏ పనైనా చిటికెలో చేయించి పెడ్తాను. సరేనా! అంటుంటే...

"అవును సార్! మీరిప్పుడు దేవుని సన్నిధానంలో పనిచేస్తున్నారు. దేవుని తర్వాత దేవుడంతటివారు. మీ మాటకు అడ్డుచెప్పేవాళ్ళెవరు సార్! మీలాంటి వారు గుడిలో ఉంటే మాలాంటివారికి దేవుడు మా నట్టింట్లో ఉన్నట్టే సార్" అంటూ చమన్‌లాల్ చమత్క రించాడు.

"చమన్‌లాల్‌జీ! మీకు నామీద ఉండే అభి మానంతో అలా అంటున్నారు అంతే, అయితే మీరు తొందరగా ప్రోగ్రామ్ గురించి ఫోన్ చేయండి. మీ పని చేసి పెట్టేస్తాను. గుడిలో పనిచేసే మాలాంటి వాళ్ళు ఎంత బిజీగా ఉంటామో మీకు తెలియంది కాదు. మీలాగా నాకు ముంబై, చెన్నై, బెంగుళూరు లాంటి నగరాలనుంచి వచ్చే పాతమిత్రులు ఎంతో మంది ఉన్నారు కదా? వారికి కూడా దర్శన సేవ లకు సాయం చేయాల్సి వస్తుంది. నాకు తీరిక దొరి కేది అంతంత మాత్రమే" అని ధనకొండ అంటుంటే

మధ్యలో అడ్డొచ్చి "ధనకొండ సార్! మా ఆవిడ మీతో మాట్లాడాలంటోంది సార్! అంటుంటే... ఆయన భార్య వచ్చీరాని తెలుగులో "ధనకొండ సార్‌జీ ఘర్‌మే అందరూ అచ్ఛాజీ! బెహన్ జీ, బచ్చేం, సభీ బాగున్నారా?"

"అందరూ బాగున్నారమ్మా? మీరు వచ్చి నప్పుడు అందరం మా ఇంట్లో కలుద్దాం" అంటుంటే భార్య నుంచి చమన్‌లాల్ ఫోన్ అందుకొని "ధనకొండ సార్, మాటల్లోపడి అడగడం మర్చి పోయా. మేము వచ్చేటప్పుడు మీకు ఏమైనా కొత్త వస్తువులు తేవాలా సార్! లాస్ట్ టైమ్ పంపించిన వాషింగ్‌మెషీన్ బాగా పని చేస్తావుంది కదా?" అని అంటున్న చమన్‌లాల్‌తో,

"చమన్‌లాల్‌జీ! వాషింగ్‌మెషీన్ సూపర్‌గా పని చేస్తోంది. మీకు చెప్పలేదు కదూ. మా అబ్బాయి ఈ సంవత్సరమే బెంగుళూరులో ఇంజనీరింగ్‌లో చేరాడు. వాడు ఏదో ల్యాప్‌టాప్ మంచి కంపెనీది కావాలంటు న్నాడు. హైదరాబాద్ సిటీలో మీకు తెల్సి ఉంటాయి కదా, అక్కడేదో ఒక మంచి కంపెనీ పీస్ తీసుకు రండి, మీరొచ్చినప్పుడు అన్నీ మాట్లాడుకుందాం అంటుంటే చమన్‌లాల్‌కు ల్యాప్‌టాప్ రేటుకు సంబం ధించిన కూడికలు, తీసివేతలు వేసే టైమ్ లేక "అలాగే సార్! దానికేముంది తప్పకుండా తెస్తాను సార్! ప్రోగ్రాం విషయం సాయంత్రంలోగా ఫోన్ చేస్తాం సార్! ఉంటాను సార్! బహుత్ షుక్రియా!" అంటూ ఫోన్ పెట్టేశాడు. లేకుంటే ఇంకో పెద్ద

ఆ కొండమీదకు వచ్చే భక్తుల సేవలకోసం ఎంతోమంది సిబ్బంది పనిచేస్తూ ఉంటారు. అలాంటివారిలో ఒకడు ధనకొండ. దైవసన్నిధిలో డ్యూటీ పడేసరికి రెచ్చిపోయాడు. ప్రత్యేక దర్శనాలు, కాటేజీ బుకింగులు వంటి వ్యవహారాల్లో ఆరితేరిపోయాడు. స్థానబలిమి పెంచుకున్నాడు. ఆ కొండమీదకు వచ్చేవాళ్ళంతా అతని చుట్టాలే! కానీ దేవుడు మాత్రం పట్టించుకోకుండా కళ్ళుమూసుకుని చిద్విలాసంగా నవ్వుకుంటున్నాడు. ఎందుకని?

వస్తువేదైనా తెమ్మని ఆర్డర్ వేస్తాడేమోనన్న భయంతో!

ధనకొండ ఫోన్ మళ్ళీ రింగయింది. చెన్నై నుండి మైలాపూర్ స్టీలుకొట్టు యజమాని అర్ముగం పలకరించాడు. "ఎన్నా సార్ వణక్కం, మీరు బాగుంటిరా వీడులో అందురుదా బాగుండిరా! కొండకుదాపోయి మీరు రొంబా బిజీదా అయిపోతిరే" అని అరవం తెలుగు మిక్స్ చేసి మాట్లాడుతుంటే,

ధనకొండ అందుకున్నాడు. "హలో అర్ముగం సర్! ఎప్పిడిరుక్కుం! అందరూ బాగుండారా, మేమంతా బాగానే వున్నాం. గుడిలో డ్యూటీ కదా! తీరికే లేకుండా పోయింది. ఇక్కడికివచ్చే పర్సనల్ వి.ఐ.పిలతోనే సరిపోతోంది. అయినా నిన్నెట్లా మర్చిపోతాను అర్ముగం సారు అని చెప్తుంటే అర్ముగం బదులు మాట్లాడినాడు. ఇల్లేసర్! మీరుదా బిజీగా ఉంటిరనే నేనేదా ఫోన్ కలిపితి. నాన్ సెప్పేది ఏమిదా అంటే మాకు బాగా కావాల్సిన బార్ మేనేజరువాడు ఫ్యామిలీతో వస్తుండాడు. వాణ్ణినల్లా పాత్తుకో సర్! మీకు పండగదా చేస్తాడు.

"అప్పిడియేబ్బా అర్ముగం. నీవు ఆయన్ను పంపించు. అన్నీ నేను చూసుకుంటాను. నా నెంబరు, అడ్రస్సు ఇచ్చి పంపించు. ప్రోగ్రామ్ డీటైల్స్ నాకు తెలియ జెయ్యి. అయితే మీవాడు వచ్చేటప్పుడు చిన్న సాయం చేసిపెట్టమను. పొంగల్ ఫెస్టివల్ దగ్గరకు వచ్చేసింది కదా! అక్కడుండే పోతీస్, కుమరన్ లాంటి బట్టల షాపులో రెండో, మూడో పట్టుచీరలు తీసుకొని రమ్మను. డబ్బులు నేనిచ్చేస్తాను అని అంటుంటే అర్ముగం ఏడ్వలేక నవ్వుతూనే "అదెన్నాసర్ ఏ ఎదుకుదా పణమ్ కుడకనమ్ వాడుదా తెస్తాడులే, నాన్ దాన్ అరేంజ్ చేస్తా మీ మట్టుకు నల్లదర్శనం, కాటేజి పొత్తికుడు సర్! అదుపోదుం. అడుత్తవారం నాన్‌దా వస్తుం

డాను. నేరులోదా మాట్లాడు కొందాం" అంటూ అర్ముగం ఫోన్ పెట్టేశాడు.

ఆంధ్ర, తమిళ రాష్ట్రాల్లోనే కాదు యావత్ భారత దేశంలో గొప్ప గొప్ప దేవాలయాలన్నీ కొండలమీదే ఉంటాయి. అక్కడి దేవుళ్ళు, దేవతలు నిత్యపూజ అందుకుంటూ భక్తుల్ని అనుగ్రహిస్తూ ఉంటారు. ఈ దేవాలయాల ఆలనా పాలనా చూచే కార్యాలయాలు, వాటి ఆదాయ వనరులను బట్టి దేవస్థానాలు విస్తరించబడి ఆయా కొండలకింద ప్రాంతాలలో విద్యాసంస్థలు, విశ్రాంతి భవనాలు, వసతి గృహాలు, కార్యాలయాలు ఇత్యాదులు నడపబడుతుంటాయి. దాదాపుగా వీటిని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల ప్రత్యేక దేవాదాయ శాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తూ ఉంటారు.

మరీ కొన్ని పెద్ద పెద్ద దేవాలయాలు స్వయం ప్రతిపత్తి కలిగి ప్రభుత్వ కనుసన్నల్లో ఒక ప్రత్యేక బోర్డు ద్వారా పనిచేస్తుంటాయి. ఆదాయ వనరులు, భక్తజనుల తాకిడి ఉండే ఆలయాల్లో పని చేయాలంటే ఉద్యోగుల్లో పోటీ తీవ్రంగా ఉంటుంది. ఈ పోటీ తట్టుకుని ఎన్నో అడ్డదార్లు తొక్కి అవినీతి అధికార్లను మెప్పించి కొందరు గుడిలో ఉద్యోగం (డ్యూటీ) సొంతం చేసుకుంటారు. నిజాయితీపరులు కూడా ఉండనే ఉంటారు. గుడిలో పనిచేసే ఉద్యోగులలో ఈ నిజాయితీపరులు మాత్రం 'ఆ ఉద్యోగులు' ముందు నియాన్ లైట్ల కాంతిముందు నూనె కాగడాలతో సమానమే. ఒక దేవస్థానం ఆధీనంలో ఒకే గొడుగు కింద గుడిలో పనిచేసే ఉద్యోగికి ఉన్న పరపతి, ఆదాయవనరులు గుడికి సంబంధించిన ఆఫీసుల్లో మిగతా చోట్ల పనిచేసేవారికి ఉండదన్న సత్యం అందరికీ తెలిసిందే.

అందుకే అలాంటి ఒకానొక గుడిలో పనిచేసే ధనకొండ అనే ధనకొండలరావు అనబడే ఈ ఉద్యోగి కొండ కింద ఆఫీసుకు మార్చిన తర్వాత నాలుగైదు నెలలు మాత్రమే ఎంతో కష్టంగా పనిచేశాడు. అష్ట కష్టాలుపడి, అధికారుల కాళ్ల చేతులు పట్టుకున్నాడు. గోప్యంగా ముడుపులు ఇనాములు చెల్లించాడు. ఎలాగైతేనేం 'చచ్చి బతికానురా దేవుడా' అని అనుకుంటూ మళ్ళీ గుడిలో పోస్టింగ్ వేయించుకున్నాడు. అలా అనడం కంటే పోస్టింగ్ కొన్నాడనడమే సబబుగా ఉంటుంది. గత ఐదు నెలలుగా పిల్లిలా బతికిన ధనకొండ గుడిలో అడుగు పెట్టీ పెట్టంగానే 'పులి'లా మారిపోయాడు.

గుడిలో కైంకర్యాలు, సేవలు జరిపించే పర్యవేక్షణ డ్యూటీ అప్పగించడంతో 'గుడే' తన ఆధీనంలో ఉన్నట్లు భావించాడు. గుడిలో అర్చకులు, పూజారులు, ఇన్‌చార్జ్ ధనకొండ వచ్చేంతవరకు కొంత ఆలస్యమైనా ఆగి దేవుడి పూజాది కార్యక్రమాలు, హారతులిచ్చి కైంకర్యాలు చేసేవారు. ఈ గౌరవ మర్యాదలు, తన హోదాను చూసుకొని ధనకొండ తానిప్పుడు ఎంతో ఎత్తులో ఉన్నట్టు ఊహించుకుంటూ ఊగిపోతున్నాడు. ఇదంతా తన బలమే అనుకుంటున్నాడు. గుడిలో ఉండే దేవతలు అరమూసిన కళ్ళతో ముసి ముసిగా ఎందుకు నవ్వుకుంటూ ఉంటారో భక్తజనులకు అర్థం కాదు.

అయితే కొందర్లో కొందరు భక్తులకు మాత్రం సూత్రప్రాయంగా ఒక బోధ వారి చెవుల్ని తాకుతూ ఉంటుంది.

'ఇదంతా అశాశ్వతం. ఉప్పు తిన్నవాడు నీళ్ళు తాగాల్సిందే. దురాశ దుఃఖమునకు చేటు. స్థాన బలిమి కాని తన బలము కాదు. పరులసొత్తు పాపిసొత్తు' లాంటి సూక్తుల్ని విని అనుభూతి చెందిన వాడు, ఆచరించినవాడు మాత్రమే ధన్యులౌతారన్న అంతరార్థమే ఆ దేవతల ముసి ముసి నవ్వుల్లో దాగి ఉంటుంది. గుడులలో పనిచేసే ధనకొండలాంటి అనకొండలు అన్నివేళలా కోకొల్లలుగా తారసపడుతూనే ఉంటారు. వీళ్ల బమ్మిని తిమ్మిని చేసైనా తమ పబ్బం గడుపుకుంటూ ఉంటారు. వీరికి ఆదాయమే ఊపిరి, హోదాయే జీవితం. ఒక్కరోజు ఆదాయం లేకపోతే పక్షవాతం వచ్చినవారిలా వారి కాళ్ళు, చేతులేం కర్మ శరీరం మొత్తం చచ్చుబడిపోయినంత పని అవుతుంది. అప్పుడు ఏదో ఒక ఆదాయం చేతిలో పడగానే క్షణంలో ఆ స్ట్రోక్ ఆగిపోతుంది. ఇదో మానసిక రోగంగా మార్చుకున్న వాడి బ్రతుకు నరకానికి దగ్గరవుతూ ఉంటుంది. అయితే ధనకొండ ఇలాంటి ఆలోచనలేమీ పెట్టుకోలేదు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న ఆశతో బరితెగించడం మొదలుపెట్టాడు.

సేఠ్ చమన్‌లాల్, అర్ముగం లాంటి వందలాది పార్టీ జనాలతో సంబంధం పెట్టుకొని అడ్డదిడ్డంగా సేవలు, కైంకర్యాలు, దర్శనాలు, వసతి సదుపాయాల్ని కలుగజేస్తూ దొరికినంత సంపాదించుకుంటున్నాడు. గుళ్ళో ఉద్యోగం తలకుమించిన తలపాగాలా చుట్టుకొని, తన హోదా, తన బలం తలుచుకొని గర్వపడి పోయాడు. గుడిలో దేవుని దగ్గర ఉద్యోగం వెలగ బెడుతున్నాడు. వచ్చే వాళ్ళు, తన సాయం పొందేవాళ్ళు అందరూ ఇప్పుడు ధనకొండకు బంధువులుగా, స్నేహితులుగా మారిపోయారు. గుళ్ళో పని చేస్తుంటే ఎప్పుడూ తనని కనీసం పలకరించని వారు కూడా ఇప్పుడు నిలబడి, కుశల ప్రశ్నలతో ఆప్యాయంగా మాట్లాడుతున్నారు. ఏకంగా గుడికొచ్చే మంత్రులు, ఎం.ఎల్.ఏలు, ఎంపీలు, ఐ.ఎ.ఎస్ అధికార్లు సైతం ధనకొండను పేరుపెట్టి పిలిచి విచారిస్తున్నారు. ఏ సహాయం ఎప్పుడు కావాల్సి వచ్చినా సంప్రదించమని మరీ మరీ చెప్తున్నారు. నీకు అండగా మేము ఉన్నాం కదా అన్నట్టుగా! ధనకొండ ఆనందానికి అంతే లేకుండా పోతోంది. తనను ఇంతమంది గొప్పగొప్ప వాళ్ళు అభిమానించి ఆసరాగా ఉన్నామని చెబుతుంటే ఏమి చేసినా తనకు ఎదురేముంది? అని నమ్మి ఇది తప్పు అని తెలిసినా కూడా తన పద్ధతి మార్చుకోకుండా ఇంకా స్పీడు పెంచడం మొదలు పెట్టాడు.

గుడి బయటికొచ్చాడు 'ధనకొండ', అప్పుడే గుడి పక్కన అధ్యయన మండపంలో వేద విద్యార్థులకు బోధనచేస్తూ, మధ్య మధ్యలో తాళ్ళపాక అన్నమయ్య కీర్తనల్లోని 'పాదాలలో' దాగిన మర్మాలు చెబుతూ 'కొండ చుట్టరికము' అనే పదాన్ని గుర్చి వేద పురోహితుడు వివరణ యిస్తున్నారు. కొండలలోని "ఆలయాల్లో వేంచేసియున్న దేవతా మూర్తుల్ని దర్శించేందుకు, భక్తజనులు ఎంతో ప్రయాసలకు ఓర్చి వస్తుంటారు. వారు దైవ సేవకులైన ఉద్యోగులను, అర్చక స్వాములను దేవుని తర్వాత దేవుడంతటి వారుగా భావించి కృతజ్ఞతా పూర్వకంగా గౌరవ మర్యాదలు చేస్తుంటారు. ఉద్యోగ సేవకులు ఇదంతా తమ మహిమేనని భావించుకుంటూ పొరబడుతూ ఉంటారు. దేవాలయాలలో పనిచేస్తూ, కొండమీద ఉండేవారికి దైవదర్శనానికి వచ్చే వాళ్ళంతా బంధువులు, చుట్టాలు, స్నేహితులు గానే ఉంటారు, కనిపిస్తుంటారు. వారి మధ్య అలాంటి బాంధవ్యమే నడుస్తూ ఉంటుంది. నిజానికి కొండకు భక్తజనులు ఎందుకు వస్తారు? ఆ దేవతామూర్తుల దర్శనంకోసం, ఆ భగవంతుని దివ్యాశీస్సులకోసం. అంతేకాని కొండమీద ఉండే వారి కోసమూ కాదు, ఉద్యోగ సేవకుల కోసమూ కాదు. ఇది సేవలు చేస్తున్నంతవరకే ఉంటాయి. ఆ తర్వాత ఎవరైనా కావొచ్చు. గుడిలో దైవ సన్నిధిలోంచి గుడికి దూరమైనాక దేవుని సేవలో భక్తులకు సహాయం అందించే భాగ్యం కోల్పోతారు. అప్పుడు వారిది నిజమైన బలమా లేక స్థాన బలమా? తెలుసుకోమంటున్నారు ఆచార్యులు. కాబట్టి ఈ 'కొండచుట్టరికము' కొండమీద భగవంతుని సేవలో ఉన్నంతవరకే ఉంటుంది. ఆ తర్వాత ఉండమన్నా ఉండదు. అందుకే ఈ చుట్టరికాలు, బంధాలు, బాంధవ్యాలు వదిలేసి అసలైన బంధువు, ఆత్మబంధువులైన ఆ భగవంతునితో చుట్టరికం కలపండి" అని ముగించాడు.

అయితే ధనకొండ ఆ ఉపన్యాసం వింటున్నట్టు



గానే ఉన్నాడుగానీ విన్నట్లు లేదు. అతని ఆలోచనలు మాత్రం ముంబై నుంచి కిషోర్ సింఘానియా ఫోన్ కోసం ఎదురు చూస్తూ వారికి చేయాల్సిన అరేంజ్‌మెంట్ల గురించి మథనపడి పోతున్నాడు. కాలమెప్పుడూ ఎవరికైనా సరే ఒకేవిధంగా ఉండదంటారు అనుభవజ్ఞులు. ధనకొండ విషయంలో కూడా అంతేనేమో అనిపిస్తోంది.

ధనకొండతోపాటు పనిచేస్తున్న ఆలయ ఉద్యోగులతో బాటు, నిఘా విభాగం సిబ్బందికి 'ధనకొండ' అంటే ఏ మాత్రం పడకుండా ఉంది. అన్నిట్లో తానే వేలు పెడుతూ ఇతరులకు విదల్చకుండా అందినంతా తానే దోచేస్తున్నాడని వాళ్ళ భావన. అందుకే ధనకొండపై ఈర్ష్య, ద్వేషాలు మండుకున్నాయి. సమయం కోసం ఎదురుచూస్తున్నారు. భాస్వరంతో కలిసిన వస్తువు ఎండ వేడికి నిప్పు రాజుకుంటే దానికి కారణం ఎవరికి తెలుస్తుంది గనక! శోధించిన తర్వాత కదా అసలు విషయం తెలిసేది! ఇంతలో ధనకొండ సెల్ మోగింది.

"హలో! ధనకొండగారా! నేను భాయ్ కిషోర్ షింగానియా, ముంబైసే బాత్‌కర్తాహు!"

"చెప్పండి సింఘానియాజీ! మీ ఫోన్ కోసమే ఎదురు చూస్తున్నాను" అన్నాడు ధనకొండ.

"ఏం లేదు భాయి సాబ్! రేపు వారం మేం పది మంది దర్శనానికి వస్తున్నాం. మా పేరుతో స్పెషల్ దర్శనం టికెట్లు, మంచి కాటేజీలు తీసి పెట్టండి. ఎంత ఖరీదైనా పర్వాలేదు" అంటుంటే...

"సార్ సింఘానియాజీ మీరు వివరాలన్నీ తర్వాత చెప్పండి, నేను తప్పకుండా అన్నీ అరేంజ్ చేసి పెడ్తాను. వచ్చేటప్పుడు మాత్రం నేను చెప్పింది తీసుకురండి"

"ఎంత మాట భాయ్‌సాబ్ అది మర్చిపోతానా, అది మర్చిపోతే ఇంకేమైనా ఉందా! దేవుని దర్శనం అవుతుందా? తప్పక తెస్తాను భాయిసాబ్" అంటూ సింఘానియా ఫోన్ కట్ చేశాడు. ధనకొండకు కిషోర్ సింఘానియా పేరు మాత్రమే తెలుసు. ఆ వచ్చే మిగతావాళ్ళ పేర్లు మాత్రం తెలియవు. అయినా ఏదో ఒకటి రాసివ్వచ్చులే, ఏం రాసినా నన్నడిగేవాళ్ళెవరున్నారు? అంతా ఇక్కడ మనోళ్లే కదా! ఇక్కడ పనిచేసే వాళ్ళకు ఏదో ఒక విధంగా పదో పాతికో సంపాదించుకునేందుకు వీలుగా సాయం చేస్తున్నానుగా అని అనుకుంటూ ప్రత్యేక దర్శనసేవ కోసం పదిపేర్లతో కూడిన కిషోర్ సింఘానియా, ముంబై అడ్రసుతో మా బంధువులు కేరాఫ్ ధనకొండ ఆలయసేవ కైంకర్యాలు పర్యవేక్షకులు అని రికమెండ్ చేసి పై అధికారులకు పంపించాడు. అలాగే రెండు కాటేజీలకు కూడా లెటర్ రాసి పంపించాడు. అధికారులు ప్రత్యేక దర్శన టికెట్లు, కాటేజీలు పొందేందుకు ఉత్తర్వులిచ్చారు. అన్నీ సవ్యంగా జరిగిపోయాయి. ఆ రోజు రానే వచ్చింది. కిషోర్ సింఘానియా ముంబై నుంచి తన పార్టీతో వచ్చి ధనకొండను కలిశాడు. వారి నుంచి తనకు రావల్సిన మొత్తాన్ని రాబట్టుకుని సింఘానియా ఇచ్చిన ప్రత్యేక వస్తువు తీసుకుని, ఆనందంగా సేవా టికెట్లు, కాటేజీ అలాట్‌మెంట్ ఉత్తర్వులు ఇచ్చి ఆనందంగా పంపించేశాడు.

ప్రత్యేక సేవా దర్శనానికి వెళ్ళిన కిషోర్ సింఘానియా, ముంబై అండ్ పార్టీని సెక్యూరిటీ, విజిలెన్స్ అధికారి ప్రత్యేకంగా విచారించడం మొదలు పెట్టాడు. ఈ టికెట్లు మీరు ఎలా పొందారు? ఎంత డబ్బులు పంపించారు? లేదా మీకు ఎవరైనా తీసిచ్చారా? వారు ఎవరు? వారు మీకేమౌతారు? మీరు వారికి ఎంత డబ్బులు ఇచ్చారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు. సడన్‌గా జరిగిన ఈ పరిణామానికి కిషోర్ సింఘానియా బిత్తర పోయాడు. ముచ్చెమటలు పోశాయి. తనకేమీ తెలియదని గుడిలో పనిచేస్తున్న ధనకొండల్‌రావు అన్నీ చేసి పెట్టాడనీ, వారికి రావాల్సిన మొత్తం డబ్బు యిచ్చి... అని మాత్రం చెప్పగలిగాడు.

"మంచిదే! అయితే మీ పేరుతో ఇచ్చిన లెటర్‌లో మీరు ధనకొండ తన బంధువులు అని రాశారు. అందులో మీ పేరు తప్ప, మిగతా పేర్లని ఈ వచ్చిన వారి పేర్లతో పోల్చితే సరిపోవడం లేదు. మీరు కొంచెం సేపు వెయిట్ చేయండి. మీకేమీ భయం లేదు అంటూ వారి వాంగ్మూలం రికార్డ్ చేసి వారి సంతకాలు తీసుకుని దర్శనానికి వెళ్ళి తిరిగి రావాల్సిందిగా సెక్యూరిటీగార్డును తోడిచ్చి పంపించారు. వారు వెళ్ళిన తర్వాత ప్రత్యేకంగా ధనకొండను పిలిపించి దీనిమీద మీ సంజాయిషీ రాసివ్వండి అంటూ కిషోర్ సింఘానియా ముంబై విషయం బయటపెట్టాడు విజిలెన్స్ ఆఫీసర్. ఇలా జరుగుతుందని ఏమాత్రమూ ఊహించని ధనకొండకు దిమ్మదిరిగిపోయింది. ఏమి చెయ్యాలో తోచలేదు. తనకు తెలిసిన అధికారులకు ఆత్మీయులుగా మసలుతున్న పెద్దవాళ్ళకు ఫోన్ చెయ్యాలనుకుంటే విజిలెన్స్ అధికారి ససేమిరా కాదన్నాడు. చివరకు ఏమీ చేసేది లేక నిజం ఒప్పుకొని, సంజాయిషీ రాసిచ్చాడు. ఈ విషయం చూచాయగా గ్రహించిన ఆలయ సిబ్బంది, ధనకొండ తస్మదీయులకు ఆనందం రెట్టింపైంది. ఈ వార్త క్షణకాలంలో పై అధికార్లకు తెలిసిపోయింది. ప్రత్యేక దర్శన టికెట్ల కుంభకోణంలో చిక్కుకొన్న 'ధనకొండల్రావ్' అంటూ టి.వి. ఛానెల్స్ పదే పదే స్క్రోలింగ్ వేస్తూనే ఉన్నాయి.

ధనకొండ ముఖం నల్లగా వాడిపోయింది. వంచిన తల ఎత్తకుండా పోతున్నాడు. ఇప్పటిదాకా తనతో పూసుకొని తిరిగిన సహోద్యోగులు, అధికారులు ముఖం చాటు చేస్తున్నారు. చేసేది లేక ఎలాగో ఒకలాగ రూముకొచ్చి పడిపోయాడు. తనకు ఇప్పటివరకు అత్యంత ఆప్తులుగా ఉన్న వారందరికీ ఫోన్లు చెయ్యడం మొదలెట్టాడు. అటువైపు నుంచి స్పందన కరవైంది. టీవీలో స్క్రోలింగ్ చూచిన వాళ్ళు, వాళ్ళ వాళ్ళ మిత్రులకు 'ధనకొండ' దుస్థితిని ఆ చెవిలో, ఈ చెవిలో చేరవేసేసినట్లుంది. పాపం ఫోన్ ఎత్తేవాళ్ళే కరవయ్యారు. పొరబాటుగా ఎత్తిన వాళ్ళు, నేనిప్పుడు ఊర్లో లేనుసర్, పనిమీద బయటున్నాను. రాగానే కలుద్దాం, మాట్లాడుదాం, అదెంతపని అంటూ ఫోన్ పెట్టేస్తున్నారు. ఎం.ఎల్.ఎలు, మంత్రుల పిఏలకు ఫోన్ చేస్తే ఇప్పుడు వారు అందుబాటులో లేరని తర్వాత ప్రయత్నించమని చెబుతున్నారు. ధనకొండ ఆ రాత్రంతా నరకం అనుభవించాడు. నిన్నటి వరకు తన వెనుక ఎంతో మంది అండగా ఉన్నారనుకున్నాడు. అది వాపు మాత్రమేనని నిజమైన బలం కాదని తేలిపోయింది. గుడిలో పనిచేసి తన బలం పెంచుకున్నానని భ్రమించాడు. అది దేవుని ఆలయ స్థాన బలిమి అని తేలిపోయింది.

అలా ఆలోచిస్తుంటే భళ్ళున తెల్లారిపోయింది. పక్కరూంలో దిగిన భక్తుల కుటుంబంలోని పిల్లలు వరండాలో 'దేవుడు సేవకుడు' ఆట ఆడుకుంటూ ఒకరి వెనుక ఒకరు పరుగులు తీస్తున్నారు. ఇంతలో భార్య అందించిన దినపత్రిక అందుకున్నాడు ధనకొండ. ఆత్రుతతో జిల్లా ఎడిషన్ చూశాడు. అందులో నిన్న గుడిలో జరిగిన విషయం గూర్చిగాని, కిషోర్ సింఘానియా ఎంక్వైరీ చేసిన విషయంగానీ రాయలేదు. కొంచెం సంతోషంతో పెదాలు విచ్చుకుంటున్నాయి. అంతలో మెయిన్ ఎడిషన్‌లో పెద్ద పెద్ద అక్షరాలతో కన్పించిందీ వార్త. "తదుపరి విచారణ పెండింగ్‌లో ఉంచుతూ ప్రత్యేక దర్శన టికెట్ల కుంభకోణం నిందితుడు ధనకొండల్ రావును సస్పెండ్ చేస్తున్నట్టు."

సెల్: 93970 48771

అమల అంత పని చేసిందా?

అమలాపాల్ బ్రేకప్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. అమలాపాల్‌కే, ఆమె భర్త విజయ్‌కే చెడడానికి కారణం ఓ యువ నిర్మాత అంటున్నారు. ఆ నిర్మాతతో అమల చాలా చాలా సన్నిహితంగా ఉండడం, హద్దులు మీరి ప్రవర్తించడంతో విజయ్ ఆమెతో తెగతెంపులు చేసుకోవడానికి సిద్ధమయ్యాడని అంటున్నారు. నిర్మాతతో వ్యవహారం గురించి అమల ఇచ్చిన సమాధానం ఆమె మామగారికి షాక్ ఇచ్చిందట! మొత్తానికి అమల వ్యవహారం ఇప్పట్లో సద్దుమణిగేటట్టు లేదని అంటున్నారు. ఈ విషయంలో అమల నోరు విప్పితే తప్ప అసలు నిజాలు బయటకి రావు.

ఇబ్బంది పెట్టే కృత్రిమ మరుపు

ఒక వ్యక్తి ఎంతటి మేధావి అయినప్పటికీ అప్పుడప్పుడు తలెత్తే కృత్రిమ మరుపు ఆ వ్యక్తిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది అంటున్నారు ఐర్లాండ్ పరిశోధకులు. నిరంతరం ఉండే మతిమరుపు కన్నా కూడా కృత్రిమంగా కలిగే మతిమరపే ఎక్కువ ఇబ్బందులకు గురిచేస్తుందన్న విషయం వారి పరిశోధనల్లో వెల్లడైంది. ఈ కృత్రిమ మతిమరుపు అనేది సామాన్యులలో కన్నా నిపుణులలోనే ఎక్కువగా కనిపిస్తుందని వారు అంటున్నారు. ఇదే విషయంపై 489 మంది మీద వీరు పరిశోధనలు నిర్వహించారు. వీరిలో చాలా మంది ఫుట్‌బాల్ ఆట దగ్గర నుంచి రాజకీయాల దాకా పలు విషయాల మీద నిష్ణాతులు. వీరిని తమకు ఆసక్తి కలిగించే అంశాన్ని ఎంచుకొమ్మని చెప్పి, ఆ అంశం గురించి రకరకాల ప్రశ్నలు అడిగారు. వీరిలో 25 శాతం మందికి తమకు ఆసక్తి కలిగించే విషయానికి సంబంధించిన ప్రశ్నలు కూడా చెప్పలేకపోయారు. దానికి కారణం అప్పటికప్పుడు వారికి కలిగే కృత్రిమ మతిమరుపేనని పరిశోధకులు అంటున్నారు. ఈ మతిమరుపు నిష్ణాతులకే కాకుండా కొన్ని సందర్భాలలో సామాన్యులకు కూడా ఎదురవుతుందని వారు చెబుతున్నారు. దీని మీద వీరు ఇంకా పరిశోధనలు నిర్వహిస్తున్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

కాళ్లూ, చేతులూ ఊపితేనే మేలు!

చాలామంది కూర్చున్నా కాళ్లూ చేతులూ కదుపుతూనే ఉంటారు. అలాంటి వారికి డిసిప్లిన్ తెలియదని నిందిస్తారు కానీ అలా ఊపితేనే మంచిదని అమెరికా పరిశోధకులు అంటున్నారు. ఎప్పుడూ ఒకే చోట ఎక్కువ సేపు కదలకుండా కూర్చోకుండా, ఉన్నచోటే చేతులూ, కాళ్లూ అటూ ఇటూ కొద్దిసేపు కదిలిస్తే గుండెకు సంబంధించిన సమస్యలు తలెత్తవు అన్న విషయం వీరి పరిశోధనలో వెల్లడైంది. దాదాపు 12 మంది ఆరోగ్యవంతులైన వ్యక్తుల్ని కుర్చీలో మూడు గంటల పాటు కూర్చోపెట్టి ఒక కాలునూ, ఒక చేతినీ తరచూ కదిలించమని చెప్పారు. మరొక చేతికీ, కాలికీ ఎలాంటి కదలిక లేకుండా విశ్రాంతిగా వదిలేశారు. మూడు గంటల అనంతరం వీరి ధమనుల్లో రక్తప్రసరణను పరిశీలించారు. అటూ ఇటూ కదిపిన కాలూ, చేతిలో రక్తప్రసరణ బాగా ఉండగా, ఎలాంటి కదలికా లేని కాలూ చేతిలో రక్తప్రసరణలో విపరీతమైన మార్పులు రావడాన్ని వీరు గుర్తించారు. ఎక్కువ సేపు ఒకేచోట కూర్చునేవారు రోజు మొత్తంలో కనీసం 250 సార్లు కాళ్ళు అటూ ఇటూ కదపాలని వీరు సూచిస్తున్నారు. ఈ విధంగా చేస్తేనే గుండెజబ్బుల నుంచి తప్పించుకోవచ్చనీ, లేకపోతే గుండెజబ్బుల బారిన పడక తప్పదనీ వారు హెచ్చరిస్తున్నారు.

కలిసి ఉంటే కలదు ఆరోగ్యం

ఇది కచ్చితంగా వృద్ధులకు వర్తిస్తుంది అంటున్నారు టొరంటో హెల్త్ యూనివర్సిటీ పరిశోధకులు. ఒంటరిగా ఉండే వృద్ధులకన్నా కుటుంబంతోనూ, స్నేహితులతోనూ కలిసి ఉండే వృద్ధులు ఎక్కువ కాలం జీవిస్తారన్న విషయం వీరి అధ్యయనంలో వెల్లడైంది. సుమారు వందమంది వృద్ధులమీద వీరు అధ్యయనం నిర్వహించారు. ఒంటరిగా ఉండే వృద్ధులు తరచూ ఒత్తిడికీ, డిప్రెషన్‌కీ గురికావడం వీరు గమనించారు. అదే కుటుంబంతో కలిసి ఉండే వృద్ధులలో ఇవి చాలా తక్కువగా కనిపించాయట! వీరికి ఆరోగ్య సమస్యలు తలెత్తినా కుటుంబసభ్యులు, స్నేహితుల సహకారంతో వాటిని అధిగమించి ఆనందంగా గడపడం వీరు గమనించారు. ఒంటరిగా ఉండే వృద్ధులు ఆరోగ్య సమస్యలకన్నా మానసికసమస్యల కారణంగా కుంగిపోయి మరణించారని వీరు చెబుతున్నారు. అయితే దీనిమీద ఇంకా విస్తృతంగా పరిశోధనలు నిర్వహించాల్సి ఉందని వారు చెబుతున్నారు.

అపాయాన్ని అరికట్టే గ్రీన్ టీ

గ్రీన్ టీని క్రమం తప్పకుండా తీసుకోవడం వలన గుండెజబ్బులు, కేన్సర్ వంటి వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చు అనే విషయం తెలిసిందే! దీని వలన మరో ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్యనుంచి కూడా తప్పించుకోవచ్చని పరిశోధకులు అంటున్నారు. మనకు తెలియకుండానే మరణానికి చేరువచేసే ఓ సమస్య పేరు బృహద్ధమని వాపు. కడుపులో ఉండే ఈ ధమని వాచి పగిలిపోయినట్టయితే కొన్ని సందర్భాలలో ప్రాణాంతకమవుతుంది. ఈ ధమని వాపును గుర్తించే ముందస్తు లక్షణాలేవీ కనపడకపోవడంతో ప్రాణాల మీదకి వచ్చే వరకూ ఈ సమస్యను కనుక్కోవడం కష్టం అని నిపుణులు అంటున్నారు. ఉదర బృహద్ధమని వాపు (abdominal aortic aneurysm) సమస్యను గ్రీన్‌టీతో అడ్డుకోవచ్చన్న విషయం జపాన్‌లోని ఓ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన పరిశోధనలో వెల్లడైంది. ఎలుకలమీద వీరు ప్రయోగాన్ని నిర్వహించారు. ఎలుకలను రెండు గ్రూపులుగా విభజించి వాటికి ప్రతిరోజూ గ్రీన్ టీ ఇచ్చారు. గ్రీన్ టీ తాగిన ఎలుకల్లో ఉదర బృహద్ధమని వాపు 50 శాతం వరకూ తగ్గిన విషయాన్ని గుర్తించారు. దీనికి కారణం గ్రీన్ టీలో ఉండే పాలిఫినోల్ అని వారు అంటున్నారు. దీని గురించిన పరిశోధనలు ఇంకా విస్తృతంగా నిర్వహించాల్సి ఉందని వారు చెబుతున్నారు.

-అవినాష్

అలర్జీ - హోమియో చికిత్స

అలర్జీ అనే పదం మనము సర్వసాధారణంగా ప్రతీ రోజు వింటూ వుంటాము. అలర్జీ అనేది రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన ఒక రుగ్మత. వర్షాకాలం మెరిసే వేడి వేసవి నుండి ఉపశమనం ఇస్తుంది. అలాగే అది పలురకాల వ్యాధులతో ప్రాణాలు తోడేయనూ వచ్చు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వర్షాకాలంలో ఒక అలర్జీ సమస్య వేదిస్తుంది. తుమ్ములూ, దగ్గులే కాదు ఒక్కోసారి శ్వాస తీసుకోవడము కష్టమవుతుంది. ఈ జలుబు మరియు దగ్గు సహజంగా వైరల్ జ్వరాలకు దారితీస్తుంది. ఈ వర్షాకాలంలో ఆస్తమా, అలర్జీ, బ్రాంకైటీస్, ఫ్లూ వంటి వ్యాదులు ఎక్కువ చూస్తాము. మన అధునిక జీవనం, పారిశ్రామిక ప్రాంతాలలో మరియు పెద్ద పట్టణాలలో వాతావరణ కాలుష్యం ఈ అలర్జీ ఒక పెద్ద కారణం.

అలర్జీతో ఇబ్బందులు పడేవారి బాధ వర్ణనాతీతం. వయసుతో నిమిత్తం లేకుండా చిన్నా పెద్దా అందరు శ్వాసకోశ అలర్జీలను కలిగించే వాటిలో ప్రధాన మైనవి. అలర్జీతో బాధ పడేవారిలో ఏదో ఒక ప్రత్యేకమైన పదార్థానికి దగ్గరగా వచ్చినప్పుడు శరీరంలోని రక్తంలో ఉండే ఇమ్యూనోగ్లోబిన్-ఇ అనే యాంటీబాడీస్ తో అలర్జిన్ కలవడం వల్ల హిస్టమిన్ విడుదల వుతుంది. దీని వలనే వ్యాధి లక్షణాలు ప్రారంభ మవుతాయి. మనిషి శారీరకతత్వము, వాతావరణం, వంశపారంపర్య చరిత్ర, గాలి, నీరు, ఆహారం వీటిలో కలిగే మార్పులు, కలుషితం వలన రక్తంలో జరిగే మార్పుల వలన ఈ అలర్జీ కొందరికి కొన్ని పదార్థములు, కొన్ని వస్తువులు అలర్జీ కారణం అవుతాయి.

కారణాలు: 1.దుమ్ము, పుప్పొడి రేణువులు. 2. పెంపుడు జంతువుల వెంట్రుకలు 3. ఘాటు వాసనలు, చల్లటిగాలి. 4. శీతలపానియాలు, ఐస్‌క్రీమ్‌లు. 5.వంశపారం పర్యం. 6.మస్కిటో రిపెల్లెంట్స్. 7.వాతావరణ మార్పులు.

లక్షణాలు: తుమ్ములు, ఆయాసం, శ్వాసలో ఇబ్బందులు, వాంతులు, ఉబ్బసం, ముక్కు కారడం, ఎర్రని దద్దుర్లు, కళ్లు దురద, కంటిపోర గుచ్చు కోవడం.

డా. మురళి అంకిరెడ్డి
M. D (Homeo)
స్టార్ హోమియోపతి

వ్యాధి నిర్ధారణ: సి.బి.పి, ఈఎస్ఆర్, ఇస్నోఫిల్ కౌంట్ (ఏఈసీ), ఐజీ.ఈ.యాంటీబాడీస్, ఎక్స్‌రే, ఫల్మనరీ ఫంక్షన్‌టెస్ట్, సిటీస్కాన్, అలర్జిక్‌ప్రొఫైల్.

హోమియోచికిత్స: హోమియోపతిలో అలర్జీ నుంచి పూర్తిగా ఉపశమనంకలిగించే మందులు ఉన్నాయి. హోమియోచికిత్సతో అన్ని రకాల అలర్జిక్ సమస్యలు దూరమవుతాయి. హోమియోపతిలో అలర్జీకి మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధి నివారణ త్వరితంగా అయ్యేలా చేయడం జరుగుతుంది. అలర్జీ ఏ కారణం వలన వస్తుంది. ఎంత తీవ్రంగా వుంది, తీవ్రతను బట్టి మందులు ఇవ్వబడుతాయి. దీనికి హోమియోలో ఆర్సనిక్ ఆల్బ్, రస్టాక్స్, బెల్లడోన, ఆర్టికముర్రిన్స్, ఆరమ్‌డైఫిలమ్, ఇఫ్రెసియా, ఆలెయంసెప మొందలగు మందులు ఉన్నాయి. వీటిని అనుభవజ్ఞులైన డాక్టర్ పర్యవేక్షణలో వాడితే అలర్జీ సమూలంగా తగ్గిపోతుంది.

www.starhomeo.com | సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । హన్మకొండ । గచ్చిబౌలి
విజయవాడ । తిరుపతి । విశాఖపట్నం । రాజమండ్రి । కర్నాటక | **90300 64224**

చర్మం మీద నల్లమచ్చలు, తెల్లమచ్చలు

చర్మం యొక్క వర్ణమునకు మన శరీరంలోని మెలానిన్ పిగ్‌మెంట్ కారణంగా ఉంటుంది. ఈ మెలానిన్ పిగ్‌మెంట్ ఉత్పత్తిలో ఉన్న హెచ్చుతగ్గుల వల్ల మన చర్మంలో తెల్లమచ్చలు లేదా నల్లమచ్చలు రావచ్చు. మెలానిన్ పిగ్‌మెంట్ వల్ల చర్మం, కంటికి, జుట్టుకి వర్ణం వస్తుంది.

నల్లమచ్చల రుగ్మతలు:

1. పోస్ట్ ఇన్‌ఫ్లమేటరీ హైపర్ పిగ్మెంటేషన్: గాయం లేక వాపు వచ్చి మానడం వల్ల చర్మంలో నల్లమచ్చలు రావడాన్ని పోస్ట్ ఇన్‌ఫ్లమేటరీ హైపర్ పిగ్మెంటేషన్ అని అంటారు. ఈ అవస్థకి తరువాతనే మొటిమలు, సోరియాసిస్, ఎటోపిక్ మరియు కాంటాక్ట్ డెర్మటైటీస్, లైకెన్ ప్లానస్ వచ్చే అవకాశం వుంది. దీని వల్ల తెల్లమచ్చలు అప్పుడప్పుడు వచ్చే అవకాశం వుంది.

2. మెలాస్మా: శరీరంలో ఏ భాగమైతే ఎక్కువగా ఎండకి బహిర్గతం అవుతుందో అక్కడ ఈ విధంగా గోధుమ వర్ణంలో వున్న మచ్చలు వస్తాయి. ముఖ్యంగా ముఖము, చేతులు, పాదాలు, ఈ రకమైన మచ్చలు గర్భిణిలో కూడా చూడవచ్చు, కాని ఇవి ప్రసవం తరువాత వాటికంతట అవే పోతాయి.

3. సోలార్ లెంటిజినెస్: ఎక్కువ అల్ట్రావైలెట్ లైట్‌కి (కిరణాలకి) బహిర్గతం అయినప్పుడు చర్మం మీద నల్లగా చిన్నచిన్న మచ్చలు వస్తాయి. ఇవి ప్రాథమికంగా, ముఖం, చేతులు, చాతి, వీపు, కాళ్ళమీద వస్తాయి.

4. ఎఫిలైడ్స్: ఇవి సాధారణంగా పిల్లల్లో ఎక్కువగా కనబడతాయి. పిల్లలు ఎక్కువ ఎండకి బహిర్గతం అవడం వల్ల వస్తాయి. ఇవి ఎరుపు రంగు నుండి గోధుమరంగులో ముఖము, మెడ, ఛాతి, చేతుల మీద వస్తాయి. ఇది స్వయంగా వాటికంతట అవే చలికాలం వచ్చేసరికి మానిపోతాయి.

తెల్లమచ్చలు:

1. విటిలిగో: మెలెనిన్ శాతం తక్కువ అవ్వడం వల్ల చర్మం మీద తెల్లమచ్చలు ఏర్పడతాయి. ఇవి మృదువుగా, తెల్లమచ్చలుగా ఏర్పడతాయి. ఇవి శరీరం మీద అక్కడక్కడ లేదా మొత్తం కూడా రావచ్చు.

2.ఆల్బినిజమ్: శరీరంలో పూర్తిగా మెలెనిన్ పిగ్మెంట్ లేకపోవడం వల్ల ఈ రకమైన తెల్లమచ్చలు వస్తాయి. జుట్టు రంగు మరియు చర్మం రంగు తెల్లగా మారిపోతుంది. వంశపారంపర్యంగా వచ్చే అవకాశం వుంది.

3. టీనియా మెర్సికలర్: ఇది ఒకరకమైన ఫంగల్ ఇన్‌ఫెక్షన్. దీనిలో చర్మంపై అనేక తెల్లమచ్చలు. పొరలలో కూడా వస్తాయి. ఈ మచ్చలు అప్పుడప్పుడు పెరుగుతాయి కూడా. చర్మం జిడ్డుగా ఉన్నవాళ్ళు, చెమటలు ఎక్కువగా వస్తున్నవాళ్ళు, వ్యాధినిరోధకశక్తి తగ్గినవాళ్ళు వీళ్ళకి ఇవి ఎక్కువ రావడానికి అవకాశం వుంది.

నిర్ధారణ: రోగి శరీర, మానసిక, వంశపారంపర్య చరిత్ర ఆధారంగా రోగనిర్ధారణ చేయవచ్చును.

చికిత్సవిధానం: ఆయుర్వేద వైద్యనుసారం దూషించబడిన వాత, పిత్త, కఫ దోషాలను సమస్థితిలోకి తీసుకుని వచ్చే ఔషదాలు అద్భుతమైన లేపనాలు, పంచకర్మ విధానాలు ఉన్నాయి. వ్యాధి ఆరంభంలోనే రోగి ఆలస్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించి వ్యాధిని పూర్తిగా నివారించుకోవచ్చును.

డా. లక్ష్మి.. M. D (Ayurveda)
స్టార్ ఆయుర్వేద

ADVT

90300 85456 | సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । హన్మకొండ । గచ్చిబౌలి
విజయవాడ । తిరుపతి । విశాఖపట్నం । రాజమండ్రి । కర్నాటక | **www.starayurveda.com**

సినీ నారాయణీయం

(ఎమ్మెస్ నారాయణ జీవితచిత్రం) 34

ప్రపంచం ఓ హాస్య నటుణ్ణి నెత్తిన పెట్టి చూసుకుంది

అక్కడి కాపలా వ్యక్తిని అడిగాను. ఈ నది పేరేంటి? అని. మందాకిని అన్నాడు. ఒళ్ళు ఝల్లుమంది. కాళిదాసు రాసిన అనేక కావ్యాలలో మందాకిని ప్రస్తావన ఉంది. నా ఊహలలో ఉన్న ఆ నదిని నేను చూశానా! ఆ నీటిని రుచి చూశానా? గొప్ప ఆనందం కలిగింది. గంగోత్రి, మందాకిని, అలకనంద, త్రివేణీ సంగమం, గంగ సముద్రంలో కలిసేచోట, కలకత్తా దిగువనా స్నానం చేసే అదృష్టం కలిగింది. ధన్యుణ్ణయ్యాననే తృప్తి నాకు మిగిలింది.

నా పొలిటికల్ హీరో సుభాష్ చంద్రబోస్. నా ఆధ్యాత్మిక హీరో వివేకానంద. కలకత్తాలో నాయక్ షూటింగ్ కోసం వెళ్ళినప్పుడు వీరి ఇద్దరి మ్యూజియమ్‌లు చూసే అదృష్టం లభించింది నాకు. ఓ రోజు ఖాళీ సమయంలో కెమేరా భుజానవేసుకుని సుభాష్ చంద్రబోస్ మ్యూజియంకి వెళ్ళాను. కెమేరా తీసుకెళ్ళకూడదన్నారు. దాన్ని అక్కడే వదిలి, నేను పైకెళ్ళి ఎగ్జిబిషన్ చూస్తూ ఉంటే ఓ గైడ్ కుర్రాడు వచ్చాడు. 'మీరు సినిమా యాక్టరేనా' అని అడిగాడు హిందీలో. అవునన్నాను. నాకు మీ యాక్షన్ నచ్చుతుంది అన్నాడు. అప్పుడు నా కెమేరా గురించి చెప్పాను. వెంటనే వెళ్ళి నా కెమేరా తెచ్చిచ్చాడు. హాయిగా ఫోటోలు తీసుకున్నాను.

పరాయి రాష్ట్రంలో గుర్తింపు

సాయంత్రం వివేకానంద మ్యూజియంకు వెళ్ళాను. అక్కడ ఆయన రాసుకున్న కుర్చీ, టేబుల్, పడుకునే మంచం అన్నీ ఉన్నాయి. ఆ అనుభూతిని మనస్సు నిండా నింపుకున్నాను. కలకత్తాలో ఒకసారి షూటింగ్ పూర్తిచేసుకుని వెళుతుంటే, మార్కెట్‌లో గుండ్రటి మామిడి పళ్ళు కనిపించాయి. బెంగాల్ మామిడి పండు రుచి చూడాలనిపించి దుకాణం దగ్గర ఆగాను. ఆ దుకాణందారుడు నన్ను గుర్తుపట్టాడు. "ఆప్ సినిమా యాక్టర్ హైనా" అన్నాడు. ఈమధ్య హిందీ ఛానల్స్‌లో తెలుగు సినిమాలు హిందీలోకి డబ్ చేస్తున్నారు. దీనివల్ల మన తెలుగు యాక్టర్‌లు కూడా హిందీకి పరిచయం అవుతున్నారు. ఓ అరకేజీకి నాలుగు చిన్న మామిడి రసాలు వచ్చాయి. డబ్బులు ఇవ్వబోతే తీసుకోలేదు. అతని అభిమానం నాకు ఆశ్చర్యం, ఆనందం కలిగించింది. ఆ పళ్ళు ఎంతో రుచిగా ఉన్నాయి.

హాస్య రసానికి ఏజ్‌గ్రూప్ లేదు

శృంగారం, హాస్యం, కరుణ, రౌద్రం, వీరత్వం, భయానకం... ఇలా నవరసాలున్నాయి. వీటిల్లో శృంగార రసం టీనేజ్ వచ్చినప్పుడు, కరుణరసం మైండ్ మెచ్యూరయ్యాక అర్థమవుతాయి. కానీ పుట్టుక మొదలు గిట్టే వరకు వర్కవుటయ్యేది హాస్యరసం ఒక్కటే. పుట్టిన వెంటనే బిడ్డ ఏడుస్తాడు, అదే కరుణరసం. ఆ బిడ్డ చిరునవ్వే హాస్యరసం. కష్టం వచ్చినప్పుడు కరుణరసం, సుఖం వచ్చినప్పుడు శృంగార రసం వస్తుంది. ఏమీ లేకుండానే హాస్య రసం వస్తుంది. హాస్య రసానికి ఏజ్ గ్రూప్‌తో సంబంధం లేదు. దీనిని మించింది ప్రపంచంలో మరొకటి లేదు. అందువల్ల ఒక హాస్య నటుడిగా నేను చాలా ఆనందంగా ఉన్నాను. అద్భుతంగా ఉన్నాను. దాని సారం ఏంటో నాకు తెలుసుకాబట్టి ఇంకా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నాను.

సినిమా డబ్బులకోసం టైలర్ పని చేశా

"ఎనిమిది, తొమ్మిదో తరగతి నుంచే నాకు సినిమాలు చూసే అలవాటు పెరిగింది. ఈ ఖర్చుల కోసం మా ఇంటి పక్కన టైలర్ దగ్గర పనిచేసేవాణ్ణి. అక్కడ బొత్తాలుకుట్టి, ఆ డబ్బుతో సెకెండ్ షో సినిమాలకు వెళ్ళేవాణ్ణి. షాడో, డిటెక్టివ్ నవలలు చదవడంవల్లనే ఇంగ్లీషు సినిమాల మీద మోజు ఏర్పడింది. పత్తేపురంలో భాషాప్రవీణ చదువుతూ, తరచూ భీమవరం వెళ్ళి క్లియోపాత్ర, మెకన్నాస్ గోల్డ్, బెన్‌హర్, టెన్ కమాండ్‌మెంట్స్, సీన్ కానరీ నటించిన జేమ్స్‌బాండ్ సిరీస్ వంటి సినిమాలు చూసేవాణ్ణి.

చాప్లిన్ బర్త్‌డే నాడే నేనూ పుట్టా

భీమవరంలో ఫిలిం క్లబ్‌లో సభ్యునిగా చేరి చాప్లిన్ సినిమాలన్నీ చూశాను. మోడరన్ టైమ్స్, ది గ్రేట్ డిక్టేటర్, సిటీ లైట్స్, ది కిడ్, గోల్డ్‌రష్ వంటి ఎన్నో మంచి సినిమాలు చూసి ఆశ్చర్యపోయాను. 'ది కిడ్‌లో ఓ అనాథ పిల్లవాణ్ణి పెంచుకుంటాడు. అతను ముందే వెళ్ళి రాళ్ళతో కిటికీల అద్దాలు పగులకొట్టడం, చాప్లిన్ అమాయకుడిలా ఆ వీధిలోకెళ్ళి అద్దాలు బాగు చేసే వ్యాపారం చేయడం, ఎంతో నవ్వు పుట్టించింది. మోడ్రన్ టైమ్స్‌లో యాంత్రీకరణ, పేదరికం రెంటినీ జోడించి అద్భుతంగా హాస్యం పండించాడు. 'సిటీ లైట్స్'లో కళ్ళు లేని పూలు అమ్ముకునే పిల్లల్ని చూస్తే చాలా జాలేస్తుంది. 'ది గ్రేట్ డిక్టేటర్‌లో హిట్లర్‌గా, సామాన్య బార్బర్‌గా ద్విపాత్రాభినయం చేశాడు. యూదుల కష్టాలు కళ్ళకు కట్టిన చిత్రమిది. హిట్లర్ స్పీచ్ అద్భుతం. హిట్లర్ బతికున్నప్పుడే చాప్లిన్ ఈ సినిమా తీయడం నిజంగా ఎంతో డేరింగ్! చాప్లిన్

బ్రహ్మానందం, నాగార్జున తదితరులతో..

జీవిత చరిత్ర చదివాను. కొన్నిచోట్ల ఏడ్చాను. కొన్ని చోట్ల ఆశ్చర్య పోయాను. అమెరికన్ ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్, ఇంగ్లండ్ ప్రెసి డెంట్ చర్చిల్, మహాత్మాగాంధీ, నెహ్రూ, చైనా ప్రధాని చౌ ఎన్ లై కూడా ఆయనను కలిశారు. అంటే ప్రపంచం ఒక హాస్య నటుణ్ణి నెత్తిమీద పెట్టు కుందన్నమాట! ఎంతో ఆనందం పొందాను. అందుకే చాప్లిన్ నా హృదయాన్నంతా ఆక్రమించాడు. విశేషం ఏంటంటే ఆయన పుట్టినరోజూ నా పుట్టిన రోజూ ఒక రోజే కావడం. అదే ఏప్రిల్ 16.

ఇతర ఇంగ్లీష్ హాస్య నటులు లారల్, హర్డీ అంటే ఆ రోజుల్లో మంచి పేరు. ఇటీవల మిస్టర్ బీన్ సినిమాలు చాలా బాగున్నాయి. సీరియల్స్ కూడా వచ్చాయి. ఈ మధ్య ఓ నిర్మాత వచ్చి మీ కళ్ళు 'బీన్' కళ్ళులాగా ఉంటాయి. మేం ఒక సీరియల్ ప్లాన్ చేస్తున్నాం, మీరు చేయాలి అని అడిగారు. కానీ సినిమాల హడావిడిలో చేయలేకపోయాను.

బ్రహ్మానందం సిఫార్సు

భీమవరం హైస్కూల్లో గ్రేడ్ టూ తెలుగు పండిట్‌గా చేసేకాలంలో బ్రహ్మానందంగారు కూడా అక్కడే డీఎన్ఆర్ కాలేజీలో తెలుగు ఎం.ఏ. చేసే వారు. మిమిక్రీలో దిట్ట. అక్కడే నాకు పరిచయం. నావన్నీ హేతువాద భావాలు. అక్కడే మాకు భేదాలు వచ్చేవి. కానీ సాహిత్యం, ఇతర విషయాల్లో కలిసే ఉండేవాళ్ళం. ఆయన త్వరగా చిత్రపరిశ్రమకు వెళ్ళిపోయారు. నేను తరువాత కాలంలో వెళ్ళి నప్పుడు, అక్కడ ముత్యాల సుబ్బయ్యగారి వద్దకు తీసుకువెళ్ళి 'ఇతని కథలు బాగుంటాయి, మీరు వాడుకోవచ్చు' అని రికమెండ్ చేశారు. నేను రాసిన సినిమా కథలలో ఆయన కోసం కొన్ని సీన్‌లు రాశాను. తరువాత కాలంలో అవి నేనే వేశాను. ఎదుటివాడు బాగా చేస్తే, బ్రహ్మానందంగారు విజృంభించి సీన్‌లు పండిస్తారు. ఆయన దగ్గర నుంచి నేను నేర్చుకున్నది ఇదే. మొదట్లో ఆయ నతో చాలా కాంబినేషన్స్‌లో చేశాను. ఇప్పటికీ మా కాంబినేషన్ సక్సెస్‌ఫుల్లే.

అలీ, కోట, వేణు

అలీకి నేను అభిమానిని. బహుశా అతనే తెలుగు సినీ పరిశ్రమలో ఎక్కువ కాలం నుంచీ పని చేస్తున్న హాస్యనటుడు. కళ్ళు, కనుబొమల కదలిక లతో మెప్పించగలడు. మా ఇద్దరి కాంబినేషన్స్ కొన్ని సూపర్ సక్సెస్ అయ్యాయి. కోట శ్రీనివాస రావుగారి గురించి ప్రత్యేకంగా చెప్పాలి. మా అంద రికీ ఓ కుటుంబ పెద్దగా ఆయనతో అనుబంధం పెరిగింది. నాకు ఇష్టమైన వారిలో వేణుమాధవ్ ఒకడు. వాళ్ళ అమ్మగారితో వంటలు చేయించి ఆప్యా యంగా పెట్టేవాడు.

కృష్ణభగవాన్ సెటైర్లు

కృష్ణభగవాన్ మంచి నటుడవుతాడని పరి చయమైన కొత్తల్లోనే పసిగట్టా. ఓ సినిమాలో అత నితో 'పాపం తల్లిలేని పిల్ల' అన్నాను. అతను వెంటనే 'అలా ఎలా పుట్టింది గురూగారూ' అన్నాడు. నేను ఆశ్చర్యపోయాను. ఆ డైలాగ్ స్క్రిప్టులో లేదు. సరే బాగుందని ఉంచేశాం. ఇటువంటి గుణం రావు



ఒక సందర్భంలో ప్రముఖ నటులతో...

టీనేజ్‌లో శృంగార రసం, మైండ్ మెచ్యూరిటీ వచ్చాక కరుణరసం తెలిసొస్తాయి. కానీ హాస్య రసానికి మాత్రం వయసుతో సంబంధం ఉండదంటారు ఎమ్మెస్. పుట్టుక మొదలు గిట్టే వరకు హాస్య రసాన్ని అందరూ ఎంజాయ్ చేస్తారు. చార్లీ చాప్లిన్ లాంటి గొప్ప నటుణ్ణి ప్రపంచం నెత్తిన పెట్టుకుని చూసుకుంది. గొప్ప గొప్ప నాయకులు సైతం చాప్లిన్‌ను వ్యక్తిగతంగా కలిసేవారని, హాస్య నటుడికున్న గొప్పతనం అదేనని అంటారు ఎమ్మెస్.

గోపాలరావుగారికి ఉండేది. నేను అనుకున్నట్లే మంచి హాస్యనటుడయ్యాడు.

ఓ ప్రత్యేక వాయిస్ మాడ్యులేషన్‌తో రఘు బాబు, ఖణేల్‌మనే కంచుకంఠంతో 'ఐతే ఓకే' అనే సూపర్ హిట్ డైలాగ్‌తో కొండవలస, పట్టుబట్టి మాట్లాడే మరోతరహా మాడ్యులేషన్‌తో ఎల్బీశ్రీరామ్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు.

రాజబాబు, అల్లు

హిందీ సినిమాల్లో మహమూద్ హాస్యం నచ్చేది. జానీవాకర్, ముక్రి వంటి నటులు బాగా చేసే వారు. ఇక తెలుగులోకి వస్తే పాత హాస్య నటులు మల్లాది, రేలంగి, రమణారెడ్డి, రాజబాబు బాగా నవ్వించేవారు. రాజబాబు హాస్యం అప్పుడప్పుడూ నేను అనుకరించి మిత్రులకు చూపించేవాడిని. ఈ సినిమా లోని సీన్లు మా ఊరి దగ్గర ఉన్న రైస్‌మిల్లు వర్కర్ల వద్ద రాత్రులు వేసి చూపించేవాడిని.

రాజబాబుగారి తమ్ముళ్ళు, చిట్టిబాబు, అనంత్‌తో సరదాగా గడిపేవాళ్ళం. అనంత్‌తో యాక్షన్ రాజబాబు గారిని గుర్తుకు తెచ్చేది. అల్లు రామలింగయ్యగారు ఒకరకంగా నా గురువుగారు. 'మంచి మనసులు' సినిమాలో కోర్టుసీను నుంచి, 'ముత్యాలముగ్గు' సినిమాలో ఆయన కోతిలాగా యాక్ట్ చేసిన సీన్లదాకా ఎప్పుడూ గుర్తుకు వస్తుండేవి.

ఇక జయప్రకాష్‌రెడ్డిగారు గుంటూరులో బీఈడీ టీచర్‌గా ఉండి వేషాల కోసం ప్రయత్ని స్తున్న సమయంలో నాతో ఓ నాటిక రాయించు కున్నారు. నాకు మిత్రుడు, విచిత్ర నటుడు. విలన్‌గా ఎంటరై హాస్యనటుడిగా మారారు జీవా. ఆయన కళ్ళు బయటకు ఉబికి కొంచెం భయం పుట్టి స్తాయి. ఆయనకు తెలియకుండా ఇ.టి. అని పిలిచే వాడిని. ఇ.టి. సినిమాలో ఏలియన్స్‌కి ఇలాగే కళ్ళు బయ టకు వచ్చి ఉండేవి. ఓసారి 'మీరు విలనీ వదిలి కామెడీ కూడా చేస్తే బాగుంటుంది' అన్నాను. నావల్లో ఏమోగానీ ఆయన తర్వాత కామెడీలోకి వచ్చాడు. సునీల్‌తో భీమవరంలోనే నాకు పరి చయం. నేను మద్రాసుకి తిరిగే రోజుల్లో సునీల్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌లు అప్పుడప్పుడూ స్టేషన్‌కు వచ్చి రైలెక్కించేవారు. అప్పటి నుండే వాళ్ళు కూడా సినిమా ప్రయత్నాలు చేసేవారు. తరువాత సునీల్ చాలా ఎదిగి కామెడీ హీరో అయ్యాడు. నాకు చాలా సంతోషం వేసింది.

గిరిజన జాతరలో నా పాట హిట్

గుండు హనుమంతరావు విభిన్న నటుడు. చాలా మంచివాడు. సినిమాలలో పెద్దగా పాత్రలు లేనివారి కోసం ప్రైవేటు ప్రోగ్రాంలు నిర్వహించే వారు. ఖాళీ సమయాల్లో నేను పాల్గొనేవాడిని. దేశ విదేశాల్లో ఇటువంటి కార్యక్రమాలు చేశా డాయన. విశాఖపట్నం జిల్లా పాడేరులో సుమారు మూడు నాలుగు లక్షల మంది గిరిజనులతో జరిగిన పెద్ద జాతరలో కొన్ని స్కిట్స్ వేశా, జనంలో కదలిక తెచ్చేందుకు నేను ఓ పాట మొదలెట్టా....

చేయెత్తి జై కొట్టు తెలుగోడా!
గతమెంతో ఘనకీర్తి కలవోడా!
వీర రక్తపుధార...ధారపోసిన సీమ
పలనాడు నీదిరా! పాడేరు నీదిరా!!

వాళ్ళ ఊరిపేరు వినేటప్పటికి విపరీతమైన కరతాళ ధ్వనులతో, విజిల్స్‌తో నిండిపోయింది. ఈ ప్రోగ్రాం నా మదిలో ఎప్పటికీ నిలిచిపోయింది.

(ముగింపు వచ్చేవారమే)

-కూనపరాజు కుమార్

సెల్: 99899 99599

మదరిండియా 13

-వక్కంతం సూర్యనారాయణరావ్, సెల్:98662 67287

డాక్టర్ సంకేత్ విజయవాడలో సకల అధునాతన సదుపాయాలతో, అత్యంత ఆధునిక మైన పరికరాలతో, అనుభవజ్ఞులైన టెక్నీషియన్స్‌తో 'కవితా డయాగ్నోస్టిక్ సెంటర్' ప్రారంభించాడు. నగరంలోని ప్రైవేటు ప్రాక్టీషనర్లందరూ ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేశారు.

దక్షిణాదిలో మొట్టమొదటిసారిగా తాను అమర్చిన అధునాతన పరికరాలను సంకేత్ అందరికీ సగర్వంగా చూపించాడు. సామాన్యుడికి అందుబాటులో ఉన్న ధరల్ని నిర్ణయించామనీ, తమ సేవలు ఉపయోగించుకోమనీ డాక్టర్లందరికీ విజ్ఞప్తి చేశాడు సంకేత్.

కవిత ఆధ్వర్యంలో, కవితా డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రజలకు సేవ చేయడం ప్రారంభించింది. అచిరకాలంలోనే పరీక్షలకు వచ్చే రోగులసంఖ్య విపరీతంగా పెరిగిపోయింది.

జరిగిన కథ

తన బిడ్డలు నీతినిజాయితీగా బతకాలని ఆశించి కష్టపడి వారిని పెంచి పెద్దచేస్తుంది నిగమ. కానీ వాళ్ళు అందుకు భిన్నంగా తయారవుతారు. కన్న కొడుకుల దుర్మార్గాలకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తుందా కన్నతల్లి. ఫ్లాష్‌బ్యాక్‌లో కెళితే, తన తండ్రిని చంపిన వ్యక్తి కూతుర్ని ప్రేమించి పెళ్ళాడి ఇల్లరికం వెళ్ళడంతోపాటు, ఓ డబ్బున్న మారాజుకు దత్త పుత్రుడైపోతాడు పెద్దకొడుకు. అతని తమ్ముడు కూడా డబ్బున్న విదేశీ యువతిని పెళ్ళాడి తల్లిని మోసం చేస్తాడు. ఆఖరి కొడుకు కూడా అడ్డదారిలో ప్రభుత్వ డాక్టరై అవినీతిపరుడవుతాడు. ఆమె అల్లుడు కూడా పోలీసు ఉద్యోగంలో అక్రమ ఆర్జనకు అలవాటు పడతాడు. అతడి భార్య నిలదీయడంతో పైకి మంచివాడిలా నటించడం మొదలుపెడతాడు. ఈ విషయం కూడా పసిగడుతుంది అతడి భార్య.

తర్వాత......

ఆ సెంటర్‌కు సమీపంలోనే డాక్టర్ సంకేత్ ప్రైవేట్ క్లినిక్ ప్రారంభమైంది. గవర్నమెంటు ఆస్పత్రిలో నయంకాని మొండి రోగాలున్న రోగులు సంకేత్ ప్రైవేట్ క్లినిక్‌కి రాసాగారు. కుక్కకాటు మందు ఇప్పుడు ఒక్క సంకేత్ క్లినిక్‌లో మాత్రమే లభిస్తోంది!

డయాగ్నోస్టిక్ సెంటర్‌ని ఓపెన్ చేయడానికి అవసరమైన లక్షలాది రూపాయలను వడ్డీ లేకుండా ఇచ్చిన వ్యక్తికి, క్రమం తప్పకుండా తిరిగి చెల్లిస్తున్నాడు సంకేత్.

రోజులు గడిచే కొద్దీ గవర్నమెంట్ ఆస్పత్రి, డా.సంకేత్ క్లినిక్‌కి రోగుల్ని సరఫరా చేసే ఏజెన్సీగా మారిపోయింది. ఆస్పత్రిలో సిబ్బంది రుణం తీర్చుకుంటూ ప్రాక్టీసు పెంచుకుంటున్నాడు సంకేత్.

•••

టైటానియం అడ్వెంచర్‌లో కేవలం



నోటి మాటతో సంపాదించిన కోట్లు రాజవర్మకు అందించిన ఆనందాన్ని, పిడుగు పాటులా ఊడిపడ్డ అనారోగ్యం అపహరించేసింది.

రెండు కిడ్నీలూ పాడైపోయినట్టు డాక్టర్లు తేల్చారు. డయాలిసిస్ ప్రారంభమైంది. ట్రీట్‌మెంట్ కొనసాగుతోంది. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని పెద్దలు ఎందుకన్నారో మొట్టమొదటిసారిగా అర్థమైంది రాజవర్మకు.

ఏకాంత్ మామగారి అనారోగ్యం గురించి చర్చించడానికి సంకేత్‌ని రమ్మన్నాడు. రాజవర్మకు వైద్యం చేస్తున్న డాక్టర్లతో సంకేత్ మాట్లాడాడు. రాజవర్మ కిడ్నీల పరిస్థితి మెరుగుపడే అవకాశాలు తక్కువే అని గుర్తించారు డాక్టర్లు.

అదృష్టం సంపద రూపంలో రాజవర్మ పంచన చేరింది. దురదృష్టం అనారోగ్య రూపంలో అతని శరీరాన్ని చేరింది! అవయవదానాలు చేసే త్యాగధనుల నుండి అవయవాలు సేకరించే సంస్థల్లో ఏవీ రాజవర్మకు కిడ్నీ అందించే స్థితిలో లేవు.

విజయవాడకు తిరిగి వెళ్ళిపోయిన సంకేత్‌కు ఆ రాత్రి అన్నయ్య ఏకాంత్ నుండి ఫోనొచ్చింది.

"సంకేత్, వీలైనంత త్వరగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలంటున్నారు డాక్టర్లు. దురదృష్టం ఏమిటంటే కిడ్నీదాత దొరకడం లేదు."

"అవునన్నయ్యా! మునుపట్లాగా కిడ్నీ సేల్స్ జరగడం లేదు.."

"ట్విన్‌సిటీస్ పరిధిలో అన్నిరకాల ప్రయ



త్నాలు... అంటే అర్థమైందిగా?... అన్నిరకాల ప్రయత్నాలూ చేసేశాం. నో లక్! నువ్వు ప్రయత్నం చేయగలవేమో అన్న ఆశతో ఫోన్ చేస్తున్నా. ఈ ఐడియా మామయ్యదే! డబ్బు ఎంతైనా పరవాలేదు. ఇంట్లోవాళ్ళ కిడ్నీ తీసుకోడానికి మామయ్య ఒప్పుకోవడం లేదు. ట్రై చేస్తావా?"

"ఎంతవరకూ ఫలిస్తుందో చెప్పలేను గానీ... ప్రయత్నిస్తాను. మీ ప్రయత్నాలు మీరూ చేస్తూనే ఉండండి.." సంకేత్ అనుమానిస్తూ అన్నాడు.

"సంకేత్... మామయ్య నీకోమాట చెప్పమంటున్నారు. ప్రలోభ పెడుతున్నారని అనుకోవద్దు..." ఏకాంత్ జాగ్రత్తగా చెప్పసాగాడు. "నువ్వు ఒక హెల్తీ కిడ్నీ అరేంజ్ చేయగలిగితే డయాగ్నోస్టిక్ సెంటర్ కోసం మావయ్య నుండి నువ్వు తీసుకున్న అప్పు పూర్తిగా రైటాఫ్ చేసేస్తానంటున్నాడు.."

"వ్వాట్!" సంకేత్ ఆశ్చర్యంతో అరిచాడు. "అన్నయ్యా.... ఇది చాలా చాలా పెద్దమొత్తం..."

"తెలుసు. నీ ద్వారా పని జరిగితే ఆ పైకం గురించి మామయ్య పూర్తిగా మరిచిపోతాడు. అసలూ, వడ్డీ అంతా! కిడ్నీ ఖరీదూ, ట్రాన్స్‌ప్లాంటేషన్, మెడికల్ ఖర్చులూ అన్నీ ఆయనే భరిస్తాడు. నువ్వు ఇవ్వాల్సిన మొత్తం నీకు బహుమతి అని చెప్పమన్నారు. ప్రయత్నించడం మంచిదని నా సలహా, సంకేత్. అది ఉభయతారకం!"

"ఒక్క వారం రోజులు టైమ్ ఇవ్వండి.." సంకేత్ సాలోచనగా అన్నాడు.

•••

అయితే వారం రోజులపాటు సంకేత్ వేచి చూసే అవసరం లేకుండా పోయింది. ఆ మరుసటి రోజే అదృష్టం వెతుక్కుంటూ అతని హాస్పిటల్‌కే వచ్చింది. వచ్చిన పది నిమిషాలకి గానీ, ఆ అదృష్టం ఒక మానసిక వికలాంగురాలు అన్న సత్యం బోధపడలేదు సంకేత్‌కి!

ఎలావచ్చిందో తెలీదుగానీ, పద్దెనిమిది - ఇరవైఏళ్ళ ఆ అదృష్టం, తిన్నగా వచ్చి సంకేత్ టేబుల్ ముందు కుర్చీలో కూచుంది. ఎన్నో ఏళ్ళుగా పరిచయం ఉన్నదానిలా చిరునవ్వు నవ్వింది.

"ఆకలితో చచ్చిపోతున్నా... ఒక ఇంజెక్షన్ చెయ్యవూ?" అంది సీరియస్‌గా కళ్ళు చిట్లిస్తూ. సంకేత్ వైపు అర్థం కానట్టు చూసింది. 'పాప పుడితే పాలెలా పడతావు నువ్వు?' అంది.

సంకేత్ బుర్ర బ్రహ్మాండమైన వేగంతో ఆలోచిస్తోంది. ఆ యువతిలో అతనికి రాజవర్మకు అమర్చబోయే కిడ్నీ కనిపిస్తోంది. ఆ యువతి ఏమిటేమిటో అడుగుతోంది. ఏమిటేమిటో చెప్తోంది. సంకేత్ అన్నింటికీ మౌనంగా తల ఊపుతున్నాడు.

వార్డ్‌బాయ్ పరుగున కన్‌సల్టింగ్ గదిలోకి వచ్చాడు. డాక్టర్ సంకేత్ వైపు భయంభయంగా చూశాడు. "సారీసార్... మా కళ్ళు గప్పి వచ్చేసింది" అంటూ ఆ యువతి వైపు తిరిగాడు. "ఏయ్.. లే!"

"కోదండం, ఆగు!" సంకేత్ అన్నాడు. వార్డుబాయ్ ప్రశ్నార్థకంగా, వినయంగా చూశాడు.

"ఈ అమ్మాయిది ఇంటరెస్టింగ్ కేస్. అంబులెన్స్‌లో మన క్లినికల్ ల్యాబ్‌కి తీసుకెళ్ళండి. ఈ టెస్టులన్నీ చేయించమని మేడమ్‌కి చెప్పు!" అంటూ కాగితం మీద చకచకా రాశాడు. వార్డుబాయ్‌కి అందించాడు.

"నేను వచ్చేదాకా ఈ అమ్మాయిని అక్కడే ఉంచు. జాగర్త సుమా!"

"అలాగే సార్"

సంకేత్ ఆ యువతి వైపు చూశాడు.

అయాచితంగా కోట్లాదిరూపాయలు సంపాదించిన ఆనందం రాజవర్మకు కొద్దికాలంలోనే లేకుండా పోయింది. అతడి రెండు కిడ్నీలు చెడిపోయాయి. అట్టహాసంగా అత్యాధునిక డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభించిన తమ్ముడితో తన మామగారి విషయం చర్చించాడు ఏకాంత్. ఏ మార్గంలోనైనా కిడ్నీ సంపాదించాలన్నాడు. సరేనన్నాడు తమ్ముడు. కిడ్నీ కోసం వాళ్ళు ఎలాంటి అడ్డదారులు తొక్కారు? ఎవరిని మోసం చేశారు?

"ఇతనితో వెళ్ళు. ఆకలికి ఇంజెక్షన్ చేస్తాడు!' అన్నాడు.

ఆ అమ్మాయి నవ్వుతూ లేచింది.

•••

సంకేత్ ఆలోచిస్తూ కుర్చీలో వెనక్కి వాలాడు. తను రాసిన టెస్టులతో ఆ యువతి బ్లడ్‌గ్రూప్ తెలుస్తుంది. కిడ్నీల పరిస్థితి తెలుస్తుంది. ఎయిడ్స్ లాంటి జబ్బుల గురించీ తెలుస్తుంది. అన్నీ సవ్యంగా ఉంటే... రాజవర్మ పంట పండినట్టే! ఈలోగా రాజవర్మ బ్లడ్ గ్రూప్ తెలియాలి తనకు. ఆలోచిస్తూ మొబైల్ అందుకుని ఏకాంత్ నంబర్ డయల్ చేశాడు.

•••

హాస్పిటల్ నుండి తిన్నగా కవిత డయాగ్నోస్టిక్ సెంటర్‌కు వెళ్ళాడు సంకేత్. రిపోర్ట్స్ సిద్ధంగా ఉన్నాయి. బ్లడ్ గ్రూప్ చూడగానే సంకేత్ ముఖం చిరునవ్వుతో వికసించింది. అమ్మాయి కిడ్నీలు చక్కగా, నార్మల్‌గా పని చేస్తున్నాయి. అంటురోగాలు లేవు. రాజవర్మ అదృష్టాన్నీ, తన అదృష్టాన్నీ సంకేత్ నమ్మలేకుండా ఉన్నాడు!

అమ్మాయి అద్భుతమైన కిడ్నీదాత. నా అనేవాళ్ళు లేరు. మానసికంగా వైకల్యం! ఏం జరిగినా ఏడ్చేవాళ్ళు కాదు కదా; అడిగేవాడే ఉండడు! అదృష్టం అంటే ఇదే! ఏకాంత్‌కి చెప్పాలి. కిడ్నీకేర్ సెంటర్‌లో ఏర్పాట్లు చేయమనాలి. కిడ్నీకేర్ సెంటర్ డాక్టర్‌తో తను మాట్లాడాలి. యుద్ధ ప్రాతిపదికన రేపే ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగిపోవాలి. కిడ్నీదాత గురించి తను చెప్పేదే వేదం! తను చెప్పేదే పేరు! ఇబ్బందికరమైన ప్రశ్నలు ఎవ్వరూ అడగకుండా రాజవర్మ డబ్బు చూసుకుంటుంది! తను చేయాల్సిన ముఖ్యమైన పని ఒక్కటే. స్వయంగా కార్లో అమ్మా

పాపం పూజా హెగ్డే!

పూజా తన కెరీర్‌లో చేసిన ఓ పొరపాటు ఆమె రాతను పూర్తిగా మార్చేసింది. ఆ పొరపాటు పేరు 'మొహంజొదారో'! బాలీవుడ్‌లో ఇంత పెద్ద డిజాస్టర్ సినిమా ఇప్పటి వరకూ రాలేదని అంటున్నారు. ఈ సినిమా మీద బోలెడన్ని ఆశలు పెట్టుకున్న పూజా ఏకంగా రెండు సంవత్సరాల పాటు ఈ సినిమాకే తన కెరీర్‌ను రాసిచ్చేసింది! చివరికి ఫలితం చూస్తే జీరో! ఈ సినిమా చేసే సమయంలోనే పూజాకి టాలీవుడ్ నుంచి మంచి మంచి ఆఫర్లు వచ్చాయి. కానీ బాలీవుడ్ మీద మోజుతో వాటి వంక కన్నెత్తి కూడా చూడలేదు. ఇప్పుడు ఆ కలలు కరిగిపోయి బాలీవుడ్ మైకం దిగిన తరువాత టాలీవుడ్ వైపు చూస్తున్నా ఆమె వైపు మాత్రం ఎవరూ చూడడం లేదు. చేతిలో ఒక్కటంటే ఒక్క సినిమా కూడా లేని పూజాని చూసి చాలా మంది పాపం పూజా అంటున్నారట! ఎవరు తీసుకున్న గోతిలో వాళ్ళే పడతారన్న సామెత పూజా విషయంలో నిజమైంది అంటున్నారు సినీ జనాలు.

యిని హైదరాబాద్ కిడ్నీ సెంటర్‌కు తీసుకెళ్ళడం. అది సమస్యే కాదు. మైల్డ్ సెడేషన్. ఐదారు గంటల పాటు హాయిగా నిద్రపోతుంది. ఆ తరువాత కిడ్నీకేర్ సెంటర్ చూసుకుంటుంది!

●●●

అదృష్టం మరొక్కసారి తన రాజవర్మ పక్షపాతాన్ని చూపించింది. అమెరికా నుండీ నెలనెలా కిడ్నీకేర్ సెంటర్లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ పనిమీద వచ్చే డాక్టర్ విలియమ్స్ వచ్చాడు. ఆ ఉదయం జరగాల్సిన ఒక కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స వాయిదా పడింది. పేషెంట్ కండిషన్ అందుకు అనుకూలంగా లేదు.

ఆ పేషెంట్ స్థానంలో రాజవర్మ ఆపరేషన్ టేబుల్‌మీదికి చేరాడు. కిడ్నీ మార్పిడి విజయవంతంగా పూర్తయింది. రోజులు గడుస్తున్నాయి. రాజవర్మ డాక్టర్ల ఊహలను తారుమారు చేస్తూ అతి త్వరగా కోలుకున్నాడు.

హాస్పిటల్ నుండి డిస్‌చార్జ్ అయ్యాక ఆ యువతిని ఎక్కడికి తీసుకెళ్ళాలో, ఏం చేయాలో సంకేత్ జాగ్రత్తగా ఆలోచించి, పథకం సిద్ధం చేసుకునే ఉన్నాడు.

హైదరాబాదు నగర శివార్లలో ఉన్న 'జనయిత్రి మానసిక వికలాంగుల పునరావాసకేంద్రం' ఆ యువతి గమ్యస్థానం అని నిర్ణయించుకున్నాడు సంకేత్. కొన్ని గంటలపాటు నిద్రలో ఉండేలా మత్తు మందు ఇచ్చి, అర్ధరాత్రి దాటాక, 'జనయిత్రి' గేటు ముందు నేలమీద పడుకోబెట్టేస్తే చాలు!

ఆ తరువాత జరగబోయేది ఊహాతీతమేం కాదు. జనయిత్రి సిబ్బందిలో ఎవరో ఒకరు చూస్తారు. ఒక్కమాటలో ఆ పిల్ల మానసిక స్థితి అర్థం చేసుకుంటారు. పునరావాస కేంద్రంలోకి కొత్త ఇన్‌మేట్‌గా చేర్చేసుకుంటారు. అక్కడ అమ్మాయి క్షేమం. ఇక్కడ రాజవర్మ క్షేమం, తనూ క్షేమం! ఈ విషయంలో తన ఆలోచనలకి అదృష్టం సహకరిస్తూనే ఉంది! ఎందుకో!

మరునాటి రాత్రి, తెల్లవారుజామున యువతిని తన కారు వెనకసీట్లో పడుకోబెట్టి 'జనయిత్రి' కేంద్రానికి బయల్దేరాడు సంకేత్. అరగంటలో గమ్యస్థానం చేరుకున్నాడు. గేటుకి కొంచెం దూరంలో కారాపాడు. యువతిని రెండు చేతుల్తో మోస్తూ గేటును సమీపించాడు. నేలమీద పడుకోబెట్టబోతూ, గేటుని కాలితో తోసిచూశాడు. అతన్ని ఆశ్చర్యపరుస్తూ గేటు తెరుచుకుంది. కొద్దిగా తెరిచి, లోపల యువతిని పక్కవాటంగా పడుకోబెట్టి, గేటు దాటి ఇవతలికి వచ్చాడు సంకేత్. గేటుని మూయకుండా అలాగే వదిలేశాడు. గేటుతెరిచి, మూయకుండా ఆ పిల్ల పడుకుందని, జనయిత్రి సిబ్బంది అనుకుంటారు! అది సహజంగా ఉంటుంది కూడా.

సంకేత్ కారు స్టార్ట్ చేశాడు. తన అదృష్టాన్ని మెచ్చుకుంటూ, కారును ముందుకు పోనిచ్చాడు. తన అదృష్టం, తనని వెతుక్కుంటూ వచ్చిన అదృష్టం త్వరలో దురదృష్టంగా మారి తనను వెతుక్కుంటూ వస్తుందని అతను ఊహించలేకపోయాడు!

●●●

'జనయిత్రి' కేంద్రం చీఫ్ సెక్యూరిటీ శామ్యూల్ గేటు ముందు సైకిల్‌దిగి, కొద్దిగా తెరుచుకున్న గేటుని లోపలికి తోశాడు. సైకిల్‌ని లోపలికి తీసుకొస్తూ, గేటు దాటి, తటాలున ఆగాడు. ఎదురుగా, నేలమీద పక్కవాటంగా పడుకున్న యువతి. సైకిల్ స్టాండ్ వేసి, వంగి, ఆ యువతి ముఖంలోకి చూశాడు.

సైకిల్ని అక్కడే వదిలేసి, భవనం వైపు పరుగు తీశాడు. వరండా మెట్లెక్కి, చివరవున్న ఆఫీసు గది వైపు వేగంగా వెళ్ళాడు. మూసి ఉన్న తలుపును తోసుకుని లోపలికి జొరబడ్డాడు. తలుపు తట్టకుండా లోపలికి దూరిన శామ్యూల్ వైపు మేనేజర్ సుబ్బలక్ష్మి కోపంగా చూసింది.

"మేడమ్! రెండు నెలల కిందట పారిపోయిన దుర్గ గేటు వద్ద నేలమీద పడుకుని నిద్రపోతోంది!" శామ్యూల్ ఉద్రేకంతో అన్నాడు.

సుబ్బలక్ష్మి ఆశ్చర్యంతో కళ్ళుపెద్దవి చేస్తూ, కూచున్న చోటు నుండి లేచింది.

●●●

దుర్గకు స్నానం చేయించడానికెళ్ళిన ఆయా కంగారుగా మేనేజర్ సుబ్బలక్ష్మిగారి వద్దకు వచ్చింది.

"మేడమ్.."

"ఏమిటి కాంతమ్మా?"

"దుర్గను స్నానం చేయించడానికి తీసుకెళ్ళాను. ఎడమవైపు నడుం కిందిభాగంలో జానెడు పొడవు కోసి, కుట్లు వేసినట్లుంది మేడం..."

"ఏమిటీ!" సుబ్బలక్ష్మిగారు ఆశ్చర్యంగా అరిచారు. "కోసి, కుట్లు వేసినట్టుందా? పద!" అంటూ లేచింది...

●●●

అరగంటలో మానసిక వికలాంగుల కేంద్రంలోని వాళ్ళకు ఉచిత వైద్యసేవలు అందించే డాక్టర్ బాలాంబ దుర్గను పరీక్షించి పెదవి విరిచింది.

"సందేహం లేదు. సర్జరీ వల్ల ఏర్పడిన స్కార్. ఉన్న పొజిషన్‌ను బట్టీ... కిడ్నీ..."

"వ్వాట్?" సుబ్బలక్ష్మి అరిచింది.

"కిడ్నీ రిమూవ్ చేయడానికి సహజంగా ఈ ప్రాంతంలోనే కోత పెడతారు. కోత సైజు కూడా ఆ అనుమానాన్నే బలపరుస్తోంది.."

"మైగాడ్!"

"పరీక్షలు చేయించి, ఒక నిర్ణయానికి వద్దాం. దుర్గను హైటెక్స్ ల్యాబ్‌కి తీసుకెళ్దాం!" డా. బాలాంబ అంది.

ఎలక్ట్రానిక్ మీడియా టెక్నీషియన్లూ, ప్రింట్ మీడియా విలేకరులూ, ఫొటోగ్రాఫర్లూ జనయిత్రి మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం వద్ద గుమిగూడారు. మేనేజర్ సుబ్బలక్ష్మి, డాక్టర్ బాలాంబ దుర్గను వాళ్ళ ముందుకు తీసుకు వచ్చారు.

●●●

'మానసిక వికలాంగురాలైన యువతి కిడ్నీని కోసుకున్న కిరాతకులు" రాత్రి తొమ్మిది గంటల వార్తలలో టీవీ ఛానల్స్‌లో ప్రముఖంగా ప్రసారమైన వార్త సంచలనం సృష్టించింది.

టీవీ తెరమీద అమాయకంగా చూస్తున్న దుర్గ. ఆమె నడుం ఎడమవైపు ఇంకా మానుతున్న జానెడు పొడవు గాయం.

తెరమీద జనయిత్రి మేనేజర్ సుబ్బలక్ష్మి ప్రత్యక్షమైంది. "దుర్గ రెండు నెలల కిందట ఒక వేకువజామున కేంద్రం నుంచి ఎలాగో బైటికి వెళ్ళిపోయింది. ఆ రోజు నుండీ ఆమె కోసం వెతుకుతూనే ఉన్నాం. ఇవాళ ఉదయం ఆశ్చర్యకరంగా గేటు వద్ద పడుకుని నిద్రపోతూ కనిపించింది..."

"దుర్గకు మానసిక వైకల్యం ఉంది. 'జనయిత్రి' కేంద్రాన్ని గుర్తుంచుకుని తను తిరిగి అక్కడికి రాగలిగిందంటారా?" యాంకర్ ప్రశ్నించింది.

ఇల్లీ బేబి పెళ్ళయిపోయిందట!

ఆస్ట్రేలియా ఫోటోగ్రాఫర్‌తో పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన ఇలియానా చివరకి అతగాడినే గత డిసెంబర్‌లో పెళ్ళి చేసుకుందట! కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో అతగాడికి భార్య అయింది ఇల్లీ బేబీ. అయితే పెళ్ళయిపోయిందంటే బాలీవుడ్‌లో అవకాశాలు రావనుకుందేమో ఆ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచమని పెళ్ళికొచ్చిన బంధువుల దగ్గర ప్రామిస్ తీసుకుందట! ఆమె బంధువుల్లో ఒకరు పొరపాటుగా నోరుజారడంతో ఈ విషయం బయటకు పొక్కింది. తనకి పెళ్ళయ్యిందన్న వార్త దుమారం రేపుతున్నా ఇలియానా మాత్రం నోరు మెదపడం లేదు. 'రుస్తుం' సక్సెస్‌తో బోలెడన్ని అవకాశాలు ఆమె తలుపు తడుతున్నాయట! ఈ సమయంలో నోరు తెరిస్తే అసలుకే మోసం వస్తుందని ఇలియానా నోరు మెదపడం లేదని అంటున్నారు. అయితే మౌనం అర్ధాంగీకారం అన్న విషయం ఇలియానాకు తెలిసినట్టు లేదు అని సినీ జనాలు జోక్ చేస్తున్నారు.

"అసంభవం. ఎవరో తనని తీసుకువచ్చి ఇక్కడ వదిలేశారు. దుర్గ 'జనయిత్రి' ఇన్‌మేట్ అని వాళ్ళకి తెలిసివుంటే ఇక్కడికి తీసుకు వచ్చే సాహసం చేయరు! మానసిక వికలాంగులను ఆదరించే ఏదో ఆశ్రమం వద్ద వదిలేస్తే, ఆమె బాగోగులు ఆశ్రమం చూసు కుంటుందన్న ఆలోచనతో దుర్గను ఇక్కడ వదిలేశా రని మా అనుమానం.."

'డాక్టర్ బాలాంబగారి అభిప్రాయం తెలుసు కుందాం...' అన్నాడు యాంకర్.

తెరమీద డాక్టర్ బాలాంబ ప్రత్యక్షమైంది.

"డాక్టరు గారూ, మీ అభిప్రాయం చెప్తారా?"

"మేనేజర్ సుబ్బలక్ష్మిగారి అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తాను. దుర్గ కిడ్నీని కోసుకున్న రాక్ష సులకు ఆమె జంట నగరాల ప్రాంతంలో దొరికి ఉండదు. వేరే ఊళ్లో దొరికి ఉంటుంది. అందుకే కిడ్నీ కోసేసుకున్నాక ఈ నగరంలో వదిలిపెట్టి వెళ్ళి పోయారు. అదలా ఉంచితే దుర్గ ఆరోగ్యం బాగానే ఉంది. గాయం కూడా త్వరగానే నయమవుతోంది. స్కార్ సైజును బట్టి, ఇన్‌సెషన్‌ను బట్టీ ఆలోచిస్తే ఎవరో ఆరితేరిన సర్జన్ నైపుణ్యం కనిపిస్తోంది.."

"ఈ కేసుని ఇన్‌స్పెక్టర్ కల్యాణ సుందరంగారు చూస్తు న్నారు. ఆయన ఏమంటారో విందాం.." అన్నాడు యాంకర్.



తెరమీద ఇన్‌స్పెక్టర్ కల్యాణ సుందరం కనిపిస్తు న్నాడు.

"ఇన్‌స్పెక్టర్ గారూ... మీరేమనుకుంటున్నారు?"

"మూడేళ్ళ క్రితం వరకూ మన రాష్ట్రంలో కిడ్నీ రాకెట్ పనిచేస్తూ అమాయకుల కిడ్నీల్ని అమ్ముకునేది. మా పోలీసు శాఖ తెలివిగా వల వేసి ఆరుగురు సభ్యులున్న అంతర్ రాష్ట్ర కిడ్నీ దొంగల ముఠాను అరెస్ట్ చేసింది. అప్పటి నుంచీ కిడ్నీ దొంగతనాలు మన రాష్ట్రంలో జరగలేదనే చెప్పొచ్చు. మెంటల్లీ డిసేబుల్డ్ పర్సన్ కిడ్నీ దొంగిలించడం మన రాష్ట్రంలో ఇదే మొదటిసారి. ఇందాక డాక్టరుగారు చెప్పినట్టు విక్టిమ్ దుర్గ వాళ్ళకి వేరే ఊళ్లో దొరి కింది. అందుకే ఇక్కడికి తీసుకువచ్చి వదిలేశారు.."

"ఇన్‌స్పెక్టర్ గారూ, దుర్గ కిడ్నీ ఆమె దొరికిన ఊళ్లో తీసేసుకుని ఉంటారా? లేక ఇక్కడికి ఆమెను తీసుకు వచ్చాక కోసుకుని ఉంటారా?"

"అది క్షుణ్ణంగా పరిశీలించి, పరిశోధించాల్సిన విషయం. దుర్గ ఆ దుర్మార్గులకి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటే షన్ సౌకర్యాలున్న సిటీలో దొరికివుంటే, అక్కడే పని ముగించి, ఇక్కడికి తీసుకువచ్చి వదిలేసి ఉండొచ్చు. చిన్నవూళ్లో దొరికివుంటే ఇక్కడికి తీసుకువచ్చి, కిడ్నీ తీసుకుని వదిలేసి ఉండొచ్చు.."

"మీరు ఏ విధమైన చర్యలు తీసుకోబో తున్నారు?" యాంకర్.

"మా పరిశోధనను ట్విన్‌సిటీస్‌తో ప్రారంభిస్తాం. విక్టిమ్ ఫోటో తీసుకుని, కిడ్నీ మార్పిడిచేసే సౌకర్యాలున్న అన్ని హాస్పిటల్స్‌నూ విచారిస్తాం. అవసరమైతే, ఇతర నగరాల్లో, మన రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కర్నా టక, తమిళనాడు రాష్ట్రాల్లోనూ మా పరిశోధనను విస్తరిస్తాం.."

"ఇన్‌స్పెక్టర్ గారూ, ఇందాక మీరు మన రాష్ట్రంలో కిడ్నీ దొంగతనాలు జరగడం లేదన్నారు. మన రాష్ట్రంలో నుంచి కిడ్నీదాతల్ని కొలంబోకి ఎగుమతి చేస్తున్న 'కిడ్నీముఠా' మన రాష్ట్రంలో యాక్టివ్‌గా ఉన్నట్టు వార్తలొస్తున్నాయి..." యాంకర్ అంటున్నాడు.

"అవును. హైదరాబాద్, విజయవాడ, విశాఖ పట్నం వగైరా నగరాలను కేంద్రాలుగా చేసుకుని కిడ్నీ రాకెట్ ముఠాలు పనిచేస్తున్నాయి. కిడ్నీలు అమ్మ డానికి ఇష్టపడే వాళ్ళను చెన్నై మీదుగా కొలంబోకీ, సింగపూర్‌కీ తరలిస్తున్నారన్న రిపోర్ట్స్ ఉన్నాయి. ఇటీవలే హైదరాబాద్ యువకుణ్ణి ఉద్యోగం ఇప్పిస్తామన్న మిషతో, బాగా నమ్మబలికి, కొలంబో తీసుకెళ్ళారు. కిడ్నీ తీసేసుకున్నారు. అనంతరం ఆ యువకుడిని చంపేశారు. ఆ యువకుడి ఈ-మెయిల్స్ ఆధారంగా కిడ్నీ రాకెట్ సభ్యులతో అతను చాలా సార్లు సంప్రదింపులు జరిపినట్లు గుర్తించాం. త్వరలో ఆ రాకెట్‌ను పట్టుకుంటాం.

"కుటుంబ సభ్యులే కిడ్నీలు దానం చేయాలన్న నిబంధన మన రాష్ట్రంలో ఉంది. అమ్మకానికి అవ కాశం లేదు. అంచేత కొలంబో లాంటి ప్రదేశాలకు తరలించే ముఠాలకు మన వాళ్ళు అమ్ముడు పోతు న్నారు. ఒక్కొక్క కిడ్నీ అయిదు నుంచి పదిహేను లక్షల దాకా పలుకుతోందని మాకు ఇన్‌ఫర్మేషన్ ఉంది. త్వరలో ఆ కిడ్నీ రాకెట్ సభ్యులను పట్టుకుంటాం. వాళ్ళు డబ్బు పేరుతో, ఉద్యోగాల పేరుతో పెట్టే ప్రలోభాలకు లొంగవద్దని మన యువతనూ, పేద లనూ హెచ్చరిస్తున్నాం.."

"ఇన్‌స్పెక్టర్ గారూ... దుర్గ కూడా ఆ కిడ్నీ రాకెట్ బారిన పడి ఉంటుందా?"

"పడివుంటే, ఆమె ఇక్కడ మనకు కనిపించదు. కొలంబోలో ఎక్కడో ఉండిపోయేది. లేదా కొలంబో లోనే, హైదరాబాద్ యువకుడిలాగా ప్రాణాలు కోల్పో యేది! ఇది ఇక్కడివాళ్ళ పనే! ప్రాణం విలువ తెలి సిన వ్యక్తి హస్తం ఇందులో కనిపిస్తోంది. అందుకే మానసిక వికలాంగురాలైన దుర్గను చంపకుండా ఈ పునరావాస కేంద్రం వద్ద వదిలి వెళ్ళారు.

అది ఆ వ్యక్తిలో ఇంకా మానవత్వం మిగిలి ఉందని తెలియజేస్తోంది. మరో అంశం కూడా ఉంది. దుర్గకు మానసిక వైకల్యం ఉంది. తనను ఎవరు ఏం చేశారో చెప్పగలిగే స్థితి ఆమెకు లేదు. అందుకే ఆమెను ప్రాణాలతో వదిలేశారు. ఈ కేసుని ఒక సవాలుగా తీసుకుని పరిశోధించి, దోషుల్ని పట్టుకుంటాం!" ఇన్‌స్పెక్టర్ దృఢంగా అన్నాడు.

●●●

టీవీల్లో, మరునాడు వార్తాపత్రికల్లో వచ్చిన 'దుర్గ కిడ్నీ' వార్త రాష్ట్రంలో, దేశంలో పెద్ద సంచలనం కలి గించింది. ఆ వార్తతో కొందరు భయపడిపోయారు.

డా. సంకేత్ భయపడిపోయాడు.

ఐ.ఏ.యస్. అధికారి ఏకాంత్ భయపడిపోయాడు.

కిడ్నీ స్వీకర్త రాజవర్మ భయపడిపోయాడు.

కిడ్నీ కేర్ సెంటర్ డైరెక్టర్ భయపడిపోయాడు.

అయితే కిడ్నీకేర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జగ్గా రావు వెంటనే స్పందించాడు. భయాన్ని అభయంగా మార్చడానికి అత్యవసర చర్యలు ప్రారంభించాడు. సర్జన్ వీరేశాన్ని తన చాంబర్‌కి పిలిపించాడు.

"వీరేశం, వార్త చూశారా?"

"ఏ వార్త సార్?"

"రాత్రి టీవీ చూడలేదా?"

"లేదు సార్.... ఫ్యామిలీతో ఏదో పార్టీకి..."

"ఆల్‌రైట్... ఉదయం న్యూస్ పేపర్?"

"ఇటీవల వార్తలతో విసిగిపోయి, చదవడం మానేశాను సార్..."

"అన్‌ఫార్చ్యునేట్!" డైరెక్టర్ జగ్గారావు విసుగ్గా అన్నాడు. "ఓకే... ఇదిగో ఈ వార్త చదువు. నీ విసుగు పారిపోతుంది!" అంటూ పేపరు అతని ముందుకు తోశాడు. 'మానసిక వికలాంగురాలైన యువతి కిడ్నీ అపహరించిన నరరూప రాక్షసులు" హెడ్డింగ్. చిన్నఅక్షరాల్లో వార్త. మధ్యలో బాక్సులో ఆ యువతి ఫొటో. తమ రికార్డుల ప్రకారం ఆ యువతి పేరు మాధవి. అసలు పేరు దుర్గ.

చదవడం ముగించి, వీరేశం కంగారుగా చూశాడు. "అమ్మాయి మెంటల్లీ డిసేబుల్డ్ అని డాక్టర్ సంకేత్ మనకు చెప్పలేదు. రెసిపియంట్ రాజవర్మకి బంధువన్నాడు. చిన్నప్పట్నుంచీ యాక్టివ్ కాదనీ, చాలా నెమ్మదస్తురాలనీ చెప్పాడు.."

"ఫర్గెట్ ఆల్ దట్ నాన్సెన్స్! మన హాస్పిటల్లో రాజ వర్మకి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరగలేదు.. అర్థమైందా?"

"యస్సార్..."

"యస్సార్ కాదు, రికార్డ్స్ అన్నీ కాల్చిపారేయండి. సిస్టం లోంచీ ఇన్‌ఫర్మేషన్ పూర్తిగా డిలీట్ చేయండి. ఆ ట్రాన్స్‌ప్లాంటేషన్ గురించి ఏ విధ మైన ఆధారాలూ ఎవ్వరికీ దొరకకూడదు. లక్కీగా యు.యస్. సర్జన్ విలియమ్స్ చేశాడు; వెళ్ళిపోయాడు. ఆ ప్రొసీజర్‌లో ఆయనకి ఎవరెవరు సహాయం చేశారో, వాళ్ళందర్నీ వెంటనే నా వద్దకు తీసుకురండి. వా ళ్ళకు అనుమానం రాకుండా, భయం కలగకుండా జాగర్తలు చెప్పాలి. అన్నట్టు ట్రాన్స్‌ప్లాంటేషన్ విజు వల్సుంటాయి కదా! అన్నింటినీ కాల్చిపారేయండి!

"యస్సార్! చిన్న ట్రేస్ కూడా లేకుండా చూస్తాను!" వీరేశం భరోసా ఇచ్చాడు.

(ఇంకా వుంది)

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో థైరాయిడ్ సమస్యలకు సరైన వైద్యం

డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

నేటికాలంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 200 మిలియన్ల మంది ఏదో ఒక థైరాయిడ్ సమస్యతో బాధ పడుతున్నట్లు తేలింది. ఆధునికతతోపాటు మారుతున్న మానవుని జీవన విధానం, వ్యాయామం లేకపోవడం, అధిక మానసిక ఒత్తిడి, పౌష్టికాహార లోపం మరియు వంశపారంపర్యత వంటి అంశాలన్నింటి వలన ఎంతో మంది థైరాయిడ్ సమస్యలకు గురి అవుతున్నారు. కాబట్టి ఈ వ్యాధి పట్ల అవగాహన పెంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ థైరాయిడ్ సమస్యలకు గురి కాకుండా కొంతవరకు జాగ్రత్త పడవచ్చును.

మానవ శరీరంలోని అతి ముఖ్యమైన గ్రంథులలో థైరాయిడ్ గ్రంథి ఒకటి. ఇది మెడ ముందు భాగంలో, కంఠానికి దగ్గరగా సీతాకోకచిలుక ఆకారంలో శ్వాసనాళానికి ఇరుప్రక్కలా ఉంటుంది. ఇది T3, T4 అనబడే థైరాయిడ్ హార్మోన్‌లను విడుదల చేస్తుంది. శరీర ఎదుగుదల, శ్వాస వ్యవస్థ, గుండె, నాడీమండలం పనితీరు, జీర్ణక్రియ, బేసల్ మెటబాలిక్ రేట్ మరియు సంతాన ఉత్పత్తి వ్యవస్థ వంటి అన్ని రకాల జీవవ్యవస్థల పైన ఈ థైరాయిడ్ హార్మోన్‌ల ప్రభావం ఉంటుంది.

సాధారణంగా ఈ గ్రంథి, మెదడులోని పిట్యుటరీ గ్రంథి నియంత్రణలో ఉంటుంది. శరీరంలో తగినన్ని థైరాయిడ్ హార్మోన్‌లు లేనప్పుడు, ఆ అవసరాన్ని గ్రహించిన పిట్యుటరీ గ్రంథి TSH (Thyroid Stimulating Hormone)ను విడుదల చేస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజ పరచడం ద్వారా, థైరాయిడ్ గ్రంథి T3, T4 హార్మోన్‌లను ఉత్పత్తి చేసి, వాటిని రక్త ప్రవాహంలోకి పంపుతుంది. తద్వారా ఆ హార్మోన్‌లు శరీరంలోని అన్ని కణాలకు చేరుకుని, తిరిగి యథావిధిగా అన్ని జీవక్రియలపై తమ ప్రభావం చూపుతాయి. ఇలా నిరంతరం మన శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌లు తగిన స్థాయిలో ఉండే వ్యవస్థ విఫలమైనప్పుడు థైరాయిడ్ హార్మోన్‌ల ఉత్పత్తి తక్కువ లేదా ఎక్కువ అవడం ఒక ఖచ్చితమైన సమస్యగా పరిణమిస్తుంది. ఈ రకమైన అసమతుల్యత హైపోథైరాయిడిజం లేదా హైపర్‌థైరాయిడిజం మరియు గాయిటర్ వంటి దీర్ఘకాలిక సమస్యలకు దారి తీస్తుంది.

(1) హైపోథైరాయిడిజం: ఇది సర్వసాధారణంగా ఎక్కువ మందిలో కనిపించే సమస్య. శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌లు తక్కువ మోతాదులో ఉత్పత్తి కావడంతో తలెత్తే ఈ సమస్యను హైపోథైరాయిడిజం అని అంటారు. ఇది పిల్లలలో మరియు స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుంది.

లక్షణాలు: పిల్లలలో: బుద్ధి మాంద్యం, ఎదుగుదల లోపం, జ్ఞాపకశక్తి లేకపోవడం, మలబద్ధకం, చురుకుదనం కోల్పోవడం, వయస్సుకు మించి లావుగా ఉండటం, ముఖం వాపునకు గురి కావటం, ఎక్కువగా నిద్ర పోవడం వంటి లక్షణాలు ఏర్పడతాయి.

యుక్త వయస్కులలో: అలసట, చలికి తట్టుకోలేకపోవడం, మలబద్ధకం, చర్మం పొడిబారడం, బరువు పెరగడం, ముఖంలో వాపు, కీళ్ళలో నొప్పి–వాపులు, కండరాల బలహీనత మరియు నొప్పి, గొంతు బొంగురు పోవడం, జుట్టు రాలిపోవడం, రజస్వల ఆలస్యమవడం, నెలసరిలో అధిక లేదా అల్ప రక్తస్రావం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, సంతానలేమి లోపాలకు గురి కావటం వంటి లక్షణాలను గమనించడం ద్వారా 'హైపోథైరాయిడిజం'ను సులువుగా గుర్తించవచ్చు.

(2) హైపర్‌థైరాయిడిజం: థైరాయిడ్ గ్రంథి ఎక్కువ మోతాదులో 'థైరాక్సిన్'ను విడుదల చేయడం వలన ఈ సమస్య ఏర్పడుతుంది.

లక్షణాలు: ఆకలి ఎక్కువగా లేదా తక్కువగా కావడం, ఆహారం సరైన మోతాదులో తీసుకున్నా కూడా శరీర బరువు తగ్గటం, నిద్రలేమి, గుండెదడ, చెమటలు పట్టడం, విరేచనాలు, చేతులు వణకడం, నీరసంగా ఉండటం, నెలసరి త్వరగా రావడం, ఋతుచక్రములో అధిక రక్తస్రావం కావడం, వెంట్రుకలు రాలిపోవడం, సంతానలేమి లోపాలు తలెత్తడం వంటి లక్షణాలను గమనించవచ్చు.

(3) గాయిటర్: థైరాయిడ్ గ్రంథి వాపునకు గురి కావడాన్ని 'గాయిటర్' అని అంటారు. కొన్ని సందర్భాలలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పరిమాణం కంటే రెండింతలు ఎక్కువగా పెరిగి, స్వరపేటిక పై ఒత్తిడి కలిగించడం వలన స్వరంలో మార్పు వస్తుంది. గాయిటర్‌లో థైరాయిడ్ హార్మోన్‌లు (T3, T4) సాధారణ స్థితిలో ఉన్నప్పటికీ గాయిటర్ లేనట్లుగా నిర్ధారించలేము.

లక్షణాలు: గొంతు క్రింద వాపు వచ్చి మ్రింగడానికి కష్టంగా ఉండటం, స్వరంలో మార్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, ఎక్సాప్తాల్మిక్ గాయిటర్‌లో కనుగుడ్లు బయటకు పొడుచుకు వచ్చినట్లుగా ఉండటం వంటి లక్షణాలు ఏర్పడతాయి.

కారణాలు: గాయిటర్ లోపం ఉత్పన్నమవటానికి గల ముఖ్య కారణం "అయోడిన్" అనే మూలకం యొక్క లోపం, గ్రేవ్స్ డిసీజ్, పిట్యుటరీ గ్రంథి ట్యూమర్లు మరియు థైరాయిడ్ క్యాన్సర్ దీనికి కారణాలుగా చెప్పవచ్చు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు: థైరాయిడ్ ప్రొఫైల్ – T3, T4, TSH; యాంటీ థైరాయిడ్ యాంటీ బాడీస్, USG ఆఫ్ థైరాయిడ్ గ్లాండ్; గొంతు యొక్క సి.టి. స్కాన్ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స: హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో రోగి శరీరతత్వాన్ని బట్టి మరియు వ్యాధి లక్షణాలను బట్టి, జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ సిమిలిమం చికిత్సా విధానంతో, హైపోథెలామిక్ పిట్యూటరీ థైరాయిడ్ వ్యవస్థను సరిచేయడం ద్వారా, ఎలాంటి హార్మోన్‌లను బయట నుండి అందించే పని లేకుండా మరియు జీవితకాలం మందులు వాడే అవసరం లేకుండానూ ఈ థైరాయిడ్ సమస్యలను సంపూర్ణంగా నయం చేయడం జరుగుతుంది.

ఉచిత కన్సల్టేషన్ **955 000 1188 / 99**

www.homeocare.in

తోడొకరుండిన

-జంధ్యం వెంకటేష్‌బాబు

"ఏం చేస్తున్నావ్?"

"స్నానం చేసి బట్టలు మార్చుకుంటున్నా"

అవతలివైపు సుదీర్ఘ నిశ్వాసం. "ప్చ్! టైమ్‌కి అక్కడ లేకపోవడం నా బ్యాడ్‌లక్"

"ఎందుకు?"

"ఉండుంటే, హాయిగా భుజంమీద తలవాల్చి, తనువు వెదజల్లే పరిమళాలు ఆస్వాదిస్తూ, రెండు చేతులతో ఎత్తుపల్లాలు తడిమేస్తూ.."

"ఆపండాపండి... అబ్బాయిగారు మరీ స్పీడ్‌గా వెళ్ళిపోతున్నారు" నవ్వింది పద్మాలక్ష్మి.

"నా స్పీడ్ చూపించే అవకాశం జస్ట్ మిస్స య్యానని ఇప్పటికీ బాధపడుతూ ఉంటాను".

"ఆ బాధ తనలోనూ ఉంది. ఆ రోజు అలా జరగకుండా ఉండిఉంటే ఒక అద్భుత ఆనంద పరవశాన్ని గుర్తు తెచ్చుకుంటూ ఆస్వాదిస్తూ ఉండేది. కాని ఆ తర్వాత అలాంటి అవకాశం దొరకలేదు. కాదు తనే ఆహ్వానం పలకలేకపోయింది'.

పద్మాలక్ష్మి కొద్ది సెకన్లు ఆలోచించింది. పిల్లలి ద్దరూ ట్యూషన్‌కి వెళ్ళారు. సాయంత్రం వరకూ రారు. అందువల్లే అనగలిగింది "మిస్సైన అవ కాశం మళ్ళీ దొరికితే?"

ఆమె ఏమన్నదో అర్థం కావటానికి అతడికి పది సెకన్లు అవసర పడ్డట్టుంది. అర్థం కాగానే గొంతులో ఎక్కడలేని ఉత్సాహం ధ్వనించింది. "కళ్ళు మూసి తెరిచేలోగా అక్కడుంటాను. అప్పటిదాకా నా ఊహల్లోని ఆ శిల్పాన్ని కదలనివ్వకు... ప్లీజ్!..."

"శిల్పం?"

"అవును! ఎక్కడో చూశాను. అరకొర బట్టలు ధరించిన పాలరాతి శిల్పాన్ని. ఎప్పుడో చూసిన శిల్పానికి రూపంవస్తే ఎలా ఉంటుందో ఇప్పుడు నా ఊహల్లో కదలాడుతోంది. ఆ సజీవశిల్పాన్ని చూసే అవకాశం మిస్ చేసుకోను".

"అబ్బో కవిత్వంతోపాటు కోరికలూ కొత్తగా ఉన్నాయే"

"నువ్వు పరిచయమయ్యాకే కవిత్వమైనా, కొత్త దనమైనా.."

"సరే! రండి"

ఫోన్ కట్టయ్యింది.

ఆమె బెడ్‌రూమ్‌లో నుండి హాల్లోకెళ్ళి మెయిన్ డోర్ తెరిచింది. తిరిగొచ్చాక ఫోన్‌లో మాట్లాడే టప్పుడు ఎక్కడ, ఎలా ఉందో, అక్కడ అలాగే శిల్పంలా నిలబడింది. పెట్టీకోట్ మాత్రమే కట్టింది. కుచ్చిళ్ళు పెట్టకపోవడంతో చీర జారి కుప్పలా నేలమీద పడి ఉంది. ఒంటిమీద బ్రా పేరుకు మాత్రమే. ఉండీ, లేనట్టే! ఇంకా జాకెట్ చేతికి అందుకోలేదు. సెకన్లు నిముషాలుగా మారుతు న్నాయి. ఆమెకు అనూప్ గుర్తుకొచ్చాడు.

•••

హార్ట్ఎటాక్‌తో భర్త చనిపోయాడు. అప్పటికి తన వయసు ముప్ఫయారేళ్ళే. కాని తను అంత వయసున్నట్టు కూడా కనిపించేది కాదు. పద్మాలు గేళ్ళ కూతురుతో బయటకు వెళ్తే తామిద్దర్నీ అక్కా చెల్లెళ్ళు అనుకునేవారు.

కాని అది తన అందం గురించో, ఆనందం గురించో ఆలోచించే సమయం కాదు. భర్త హఠాత్ మరణంతో, బాధ్యతలన్నీ తన మీద పడ్డాయ్. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ. తమ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి సిటీలో మంచి పేరుంది. కంపెనీ మూసేస్తే, వందలమంది రోడ్డున పడ తారు. అందుకే కంపెనీ నిర్వహణా బాధ్యత తను తీసుకుంది.

బిజినెస్‌లో పడి తననుతాను మరిచిపోవాలను కుంది. కాని చుట్టూ ఉన్న జనం తన వయసును తనకు గుర్తుచేసేలా ప్రవర్తించేవారు.

ఐదున్నర అడుగుల ఎత్తులో, సన్నగా, మెరిసి పోయే మేనిచ్ఛాయతో చూడగానే కళ్ళువిప్పార్చి చూసేలా కనిపించేది. అందులోనూ ఖరీదైన వస్త్ర ధారణ, లైట్ మేకప్‌తో పదిమందిలో ఉన్నా, అందరి చూపులూ తనమీదే నిలిచేవి.

జీవితభాగస్వామిని కోల్పోయానన్న బాధ ఒకవైపు, వ్యాపార బరువు బాధ్యతలు మరోవైపు, పిల్లల భవిష్యత్తు గురించిన బెంగతో ఓ సంవ త్సరం పాటు మనసులో మరే ఆలోచనలులేవు. సంవత్సరం తర్వాత జీవితంలో ఏదో తెలియని వెలితి కదలాడటం మొదలైంది. పిల్లల భవిష్యత్తు, ఆర్థిక అంశాలతో పాటు మరేదో కావాలి. అది మనసుకి సంబంధించిందా? లేక తనువు కోరుకుంటుందా? అంటే మనసు కోరుకుంటోంది. తనువు కావాలను కుంటోంది.

కానీ ఎన్నో అనుమానాలు! మరెన్నో భయాలు!! అమ్మో! మనసును మళ్ళించాలి. తనువును అదు పులో ఉంచాలి. అందుకు ఏం చేయాలో అవన్నీ చేయడం మొదలుపెట్టింది. మంచి పుస్తకాలు చాలా కొనుక్కుంది. ఆధ్యాత్మిక ప్రసంగాలకు హాజరు కావడం ప్రారంభించింది. మనసు, తనువు - అదుపులోకి వస్తున్నట్టనిపించింది. అనూప్ పరి చయం కాకుంటే, జీవితం అలాగే సాగిపోయి ఉండేదేమో!

అనూప్ సిటీలో చైన్ ఎలక్ట్రానిక్ షాప్స్ ఓనర్. తమ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ నుంచి కోట్లలో సరుకు కొంటుంటాడు. అతడి గురించి మేనేజర్, స్టాఫ్‌తో చాలాసార్లు ప్రస్తావన వచ్చింది. తన భర్త ఉండగా చాలాసార్లు ఆఫీసుకి కూడా వచ్చాడని తెలిసింది. ఆయన మరణం తర్వాత రావడం మానేశాడు. స్టాక్ కొనడమూ తగ్గించాడు.

ఓ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మీటింగ్‌లో కలిశాడు. క్లోజ్‌గా మాట్లాడాడు. తన భర్తతో ఉన్న అను బంధం వివరించాడు. ఓసారి ఆఫీస్‌కి రమ్మని విజిటింగ్ కార్డ్ అందించాడు. బిజినెస్ ప్రమోషన్‌లో భాగంగా అతడిని కలిసింది. ఆ సమయంలో అతడి చూపులు, మాటతీరు ఇబ్బందిగా అనిపించినా, కాస్త ఆనందాన్ని కూడా పంచాయి. 'ఈ వయసులో కూడా ఓ మగాడు తనకేసి ప్రత్యేకంగా చూడడం, గర్వించాల్సిన విషయమేననిపించింది. అందులోనూ అతడు సాధారణ వ్యక్తేంకాదు. ఆర్థికంగా, సామాజి కంగా తనకన్నా చాలా ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి.

అప్పటివరకు మేనేజర్‌స్థాయి వ్యక్తులమధ్య జరుగుతున్న బిజినెస్ వ్యవహారాలు, పర్సనల్‌గా జరగడం మొదలైంది. అతడు విపరీతంగా స్టాక్ ఆర్డర్స్ తనకే చెప్పేవాడు. తనే ఆ ఆర్డర్స్ డెలివరీ అయ్యేలా చూసేది.

వ్యాపార సంభాషణ క్రమంగా వ్యక్తిగత సంభా షణగా మారింది. ఒకరి మంచిచెడులు మరొకరికి చెప్పుకునేవారు. మాటల మధ్యలోనే అతడి భార్య అనారోగ్యంతో బాధపడుతోందని తెలిసింది. జబ్బు పడి ఉన్న భార్య వలన అతడికి సుఖం లేదని అర్థం చేసుకుని జాలిపడింది.

ఇద్దరిమధ్యా చనువు పెరిగింది. అప్పుడప్పుడు అతడు రెస్టారెంట్స్‌కి ఆహ్వానించేవాడు. అవసర మున్నా, లేకున్నా చేతుల్ని తాకడం, భుజాలమీద చేతులేయడం చేసేవాడు. అతడేం కోరుకుంటు న్నాడో తనకూ అర్థమవుతూనే ఉంది. తనకు కావల సిందీ అదేనేమో అని మనసుకి అనిపించేది.

ఓరోజు ఫోన్‌లో అనూప్ అన్నాడు. "రేపు మీ ఇంటికి లంచ్‌కి వస్తున్నాను".

"డిన్నర్‌కి రాకూడదు?!...' అనబోయి ఆగిపోయింది. సాయంత్రానికి పిల్లలు ఇంటి కొస్తారు. వారిముందు అతడి దగ్గరితనాన్ని ఆస్వాదించలేనేమో!

'అలాగే' ఒప్పుకుంది.

మధ్యాహ్నం ఆఫీసులో 'లంచ్'కి వెళ్తున్నానని 'మేనేజర్‌కిచెప్పి ఇంటికొచ్చేసింది. అనూప్ ఇంటి కొచ్చాడు. అతడు మొదటిసారి తనింటికి రావడం!

అందుకే ఇల్లంతా చూపించింది. బెడ్‌రూమ్ చూపించినప్పుడు అతడు "అద్భుత శృంగారాన్ని చూసిన ఈ గది ఇప్పుడు నీరసంగా నిట్టూరుస్తున్నట్టుంది" అన్నాడు. బాత్‌రూమ్‌లోకి తొంగిచూసి "ఈ బాత్ టబ్ ఎంత అదృష్టం చేసుకుందో" అని నిట్టూర్చాడు. తనకు సిగ్గుగా అనిపించినా, ఎంజాయ్ చేసింది. ఇల్లంతా చూశాక, హాల్లోకి రాగానే అనూప్ తన కళ్లల్లోకి చూశాడు. ఆ చూపుల్లో ఏదోతేడా గమనించింది. కాని ఆ చూపులు మనసుకి నచ్చాయి. అయితే మనసు మూలల్లో ఎక్కడో చిన్నభయం. ఏదో జరగబోతోందని అర్థమైపోయింది. అనూప్ చెయ్యి తన భుజంమీద పడింది. చాలా ముద్దుగా పలికాడు "ప్లీజ్". "వద్దు... ప్లీజ్" తనూ అంది. ఆ సమయంలో అలాంటి రియాక్షన్ అస్సలు సరిపోదు. కోప్పడటమో, మనిషిని నెట్టేయడమో చేయాలి. తనలా చేయక పోవడంతో అతడు రెచ్చిపోయాడు. రెండో చెయ్యి కూడా భుజంమీద వేస్తూ గట్టిగా హత్తుకున్నాడు.

అప్పటికీ తను "ప్లీజ్... వద్దండి" అని గొణిగిందేగానీ, చూపించాల్సిన స్థాయిలో రియాక్షన్ చూపించలేదు. నిజానికి అతడి చర్యల్ని తనువు ఆస్వాదిస్తుంటే, ఆమె మనసు కూడా అదే కోరుకుంటుందేమో! అందుకే ప్రతిఘటించలేకపోయింది.

"నీలాంటి అందగత్తెను నేనింత వరకూ చూడలేదు. ఈ రోజు నుండి నేను నీ దాసుణ్ణి..." ప్రతిఘటించడం మానేసింది. అంతే. అతడు ముద్దులతో తనువంతా తడిపేశాడు. చేతుల్ని ఎదపొంగుల మీదకు చేర్చాడు. ఎంతోకాలంగా నిద్రాణంగా ఉన్న కోరిక ఒక్కసారిగా ఉవ్వెత్తున లేచిపడింది. ఒక్కసారిగా అతడిని మరింత దగ్గరకు లాక్కుని జుట్టును చెరిపేస్తూ పెదవులతో పెదవులు మూసేసింది.

అర నిముషం తర్వాత హాలు తలుపులు మూసుకుపోయాయి. తనువు తలుపులు తెరుచుకునేవే! కాని... అప్పుడే మొబైల్ మోగింది. ఇద్దరికీ చిరాగ్గానే అనిపించింది. లిఫ్ట్ చేసింది. "హలో"

"మేడమ్! ఎక్కడున్నారు?" మేనేజర్ గొంతు అది.

అతడి చెయ్యి ఆమె భుజం మీద పడింది. ముద్దుగా ప్లీజ్... అన్నాడు. వద్దండీ అని గొణిగిందికానీ ప్రతిఘటించలేకపోయింది. తను వంతా ముద్దులతో తడిపేశాడు. అతన్ని గట్టిగా దగ్గరకు లాక్కుని పెదవులు కలిపింది.

"లంచ్‌కి ఇంటికొచ్చానుగా! ఇంట్లోనే ఉన్నాను"

"మీరు అర్జంట్‌గా ఆఫీసుకు రావాలి" మేనేజర్ గొంతులో టెన్షన్ స్పష్టంగా అర్థమవుతోంది.

మూడ్ ఒక్కసారిగా మారిపోయింది. అక్కడ ఏం జరిగిందోనన్న కంగారు మొదలైంది.

"ఎందుకు?"

"ఇన్‌కమ్‌టాక్స్ వాళ్ళు వచ్చారు"

ఆమె కిందపడ్డ తన శారీకొంగు అందుకుంటూ "సారీ.." అంది అతడికేసిచూసి.

"ఏం జరిగింది?"

"ఇన్‌కమ్‌టాక్స్ వాళ్ళు రైడ్ చేశారు".

"లెక్కలన్నీ పర్‌ఫెక్ట్‌గానే ఉన్నాయి కదా?"

"కాని వాళ్ళు లొసుగులు వెతుకుతారు కదా?"

అతడు మరేం మాట్లాడలేదు. వడివడిగా గది లోంచి బయటకు నడుస్తుంటే అనుసరించక తప్పలేదు.

•••

అదిగో అప్పుడు మిస్సయింది.

ఇదిగో ఇప్పుడు మరో అవకాశం సృష్టించుకుంది.

బయట వెహికల్ చప్పుడయింది. 'అనూప్ వచ్చాడు' మనసులోనే అనుకుందామె. అడుగుల సవ్వడి దగ్గరైంది. ఉచ్ఛ్వాసనిశ్వాసాలు బరువయ్యాయి. అతడి చేతులు నెమ్మదిగా తన నడుమును చుట్టాయి. చేతి స్పర్శ తనువు తాకగానే ఆనందపు పారవశ్యంతో సర్వం మరచిపోయింది. ఆ పారవశ్యపు మత్తును కొనసాగిస్తూ, ఫోన్‌లో చెప్పినట్టే అతడు భుజాలమీద తలవాల్చి తనువు వెదజల్లే పరిమళాలు ఆస్వాదిస్తూ కొద్ది క్షణాలు అలా ఉండిపోయాడు. మెల్లగా రెండు చేతులూ పైపైకి పోనించాడు.

అప్రయత్నంగానే ఆమె అతడికి అభిముఖంగా తిరిగింది.

"సగం జారిన చీర 'మీ మధ్య నేను అవసరమా?' అని అడుగుతోంది. జవాబేం చెప్పను?" చిలిపితనం అతడి గొంతుతో పలికింది.

"చీర కట్టడం ఒక ఆర్ట్ అయితే, చీర విప్పడం అనే ఆర్ట్ నేను చూపించనా? అని అడిగి పర్మిషన్ తీసుకోండి' ఆమె లోనూ ఆవేశం మెల్లమెల్లగా పొంగి పొరలుతోంది.

ఆమె చెప్పినట్టే అతడు చీరను అలాగే అడిగి పర్మిషన్ తీసుకుని దానిని తన పళ్ళతో పట్టి తప్పించాడు. "ఆహా! రసికాగ్రేసరులే" అందామె.

"కాని దూరంగా జరిగిన చీరను చూసి, తన

ఫ్రెండ్ తనూ వెళ్ళిపోతానని గోలచేస్తుంది. ఏం చేయను?" చెవిలో గొణిగాడు అతడు.

"పోతానని గొడవ చేస్తున్నవాళ్ళను ఎంతసేపో బ్రతిమలాడలేరు కదా. తన ముచ్చటేంటో తీర్చేయండి" అంటుండగా కాలింగ్ బెల్ మోగింది.

ఇద్దరూ ఉలిక్కిపడ్డారు.

"ఈ సమయంలో తన కోసం వచ్చేవాళ్ళు ఎవరు? పిల్లలు ట్యూషన్‌కి వెళ్ళారు. వాళ్ళు ఎనిమిదింటివరకూ రారు. ఆఫీసునుండి ఎవరూ వచ్చే అవకాశం లేదు. మరెవరు?"

ఆమె అతడి ముఖంలోకి చూసింది. చాలా నిరుత్సాహంగా కనిపించాడు. ఇలా జరగటం ఇది రెండోసారి.

ఆమె చీర చుట్టుకుని, చెదిరిన జుట్టు సరిచేసుకుంటూ ఆ గదిలో నుండి బయటకు నడిచింది.

తలుపు తెరిచి అటు చూసిన పద్మాలక్ష్మి ఉలిక్కిపడింది.

ఎదురుగా శైలజ!

తనకు దూరపు బంధువే కాదు, క్లాస్‌మేట్ ఇంకా క్లోజ్‌ఫ్రెండ్ కూడా! కాని ఇప్పుడు ఈ సమయంలో హఠాత్తుగా ఇంటికి రావటం?!

శైలజ తననిచూసి నవ్వుతూ "ఏంటే అలా చూస్తున్నావ్? జస్ట్ షాపింగ్‌కి వెళ్తూ, నిన్నూ తీసుకు వెళ్దామని వచ్చాను. ఫోన్‌లో అడిగితే నువ్వు రావంటావని నేనే వచ్చేశాను.." అనేశాక తేరిపార చూసింది. వెంటనే తనకు ఏం అర్థమయ్యిందో ఏమో.. లోపలికి రావచ్చా?" అడిగింది అనుమానంగా.

ఏం చెప్పాలో అర్థం కాలేదు. "రా.. రా.." అంది.

శైలజ హాలులోకి అడుగుపెట్టి చుట్టూ పరిశీలనగా చూసింది. "పిల్లలు ట్యూషన్‌కి వెళ్ళారా?"

"అవును.."

"మరి నువ్వేం చేస్తున్నావ్?..."

"అది..అదీ...." బిజినెస్‌లో ఎంతగా పండిపోయి, స్పాంటేనియస్‌గా జవాబు చెప్పగలిగినా, ఇలాంటి పరిస్థితి తనకు కొత్త. అందుకే తడబాటు తప్పని సరి అయ్యింది.

ఫ్రెండ్ ఎందుకలా కంగారుగా ఉందో పూర్తిగా అర్థం కాకపోయినా, ఏదో అనుమానం మనసులో కదలాడింది. "మనం అలా వెళ్ళి నీ బెడ్‌రూమ్‌లో కూర్చుందామా?"

"వద్దొద్దు. ఇక్కడే కూర్చుందాం"

అనుమానం బలపడింది. కాని ఫ్రెండ్‌ని బయట పెట్టడం ఇష్టం లేకపోయింది. అందుకే పది నిముషాలు ముళ్ళమీద కూర్చున్నట్టు కూర్చుని "సరే! నేను వెళ్ళొస్తానే. నువ్వేదో పనిలో ఉన్నట్టున్నావ్" అంటూ బయటకు నడిచింది. ఆమె వెళ్ళిపోతుంటే పెద్దగా అడ్డు చెప్పలేదు. "అ...అలాగే..' అంది.

శైలజ ఇంట్లోంచి బయటకు నడుస్తూ తనకేసి చూసిన చూపు అంత త్వరగా మరిచిపోవటం సాధ్యం కాదు. ఫ్రెండ్ వెళ్ళిపోయాక వెంటనే బెడ్‌రూమ్‌లోకి వెళ్ళలేక అలా కూలబడిపోయింది. గదిలో అనూప్ ఉన్నాడన్న విషయం ఎప్పటికో గుర్తుకువచ్చి మెల్లగా అటువైపు నడిచింది.

ఆమె గదిలోకి రాగానే అతడు అడిగాడు. "ఎవరొచ్చారు?"

రీతూ వచ్చే...స్వాతి పోయే!

కొత్త పిల్ల రీతూ వర్మకి అవకాశాల మీద అవకాశాలు తన్నుకు వస్తున్నాయి. చిన్న సినిమాలకు రీతూ మంచి ఆప్షన్ అయిపోయింది. అప్పుడెప్పుడో నిఖిల్ హీరోగా వచ్చిన 'స్వామి రా రా' సినిమా సీక్వెల్ రాబోతోంది. అప్పట్లో ఈ సినిమాలో నిఖిల్ పక్కన స్వాతి నటించింది. సీక్వెల్ సినిమాలో కూడా తనకే అవకాశం వస్తుందని స్వాతి బోలెడన్ని ఆశలు పెట్టుకుందట! కానీ సీక్వెల్‌లో స్వాతి ప్లేసులో రీతూ వర్మ వచ్చి చేరిందట! ఈ వార్త విన్న స్వాతి కొద్దిగా షాక్‌కి గురైందట!

"నా ఫ్రెండ్"

"వెళ్ళిపోయిందా?"

"ఆ!"

ఆ జవాబుతో అతడు చాలా రిలాక్స్ అయినట్టు, ఆమె దగ్గరగా వచ్చి భుజం మీద చెయ్యి వేశాడు. ఎందుకో తెలియదు, కొద్దిసేపటిక్రితం ఉన్న తీవ్రమైన కోరిక ఆమెలో లేదు. ఆమె కనుల ముందు శైలజ చూసిన చూపే కదలాడుతోంది. తను ఫ్రెండ్ కాబట్టి ఆ క్షణం అపార్థం చేసుకున్నా తర్వాత అర్థం చేసుకోవటానికి ప్రయత్నించొచ్చు. అదే ఆ వచ్చింది, తన కూతురే అయి ఉంటే?!...

అతడు ఆమె దగ్గరగా వచ్చి భుజం మీద చెయ్యేశాడు. "ఇదేంటి మనకే ఇలా జరుగుతోంది?! లాస్ట్ టైమ్ మొబైల్, ఈసారి కాలింగ్ బెల్... ఇక ఏ బెల్ మోగినా నిన్ను మాత్రం వదలనుగాక వదలను.." అంటూ చుట్టేస్తుంటే ఆమె శిలలాగే ఉండిపోయింది.

ఆవేశంతో ఆత్రపడిపోతూ ఆ వైపు నుండి ఎలాంటి రెస్పాన్స్ లేదని ఎప్పటికో అర్థం చేసుకున్న అతడు అయోమయంగా అడిగాడు. "ఏంటలా ఉన్నావ్?"

"సారీ..."

ఆమెకి దూరంగా జరగక తప్పలేదతనికి.

ఆమెను మూడ్‌లోకి తీసుకురావడానికి కాసేపు ప్రయత్నించినా ఆ ప్రయత్నం సఫలం కాకపోవడంతో నిరాశగా వెళ్ళిపోయాడు. వయసులో ఉండి భర్తను కోల్పోయిన స్త్రీ కోరికలకు దూరంగా ఉండవలసిందేనా?

అలా ఎంతోసేపు కూర్చుండిపోయిన ఆమెకు ఏదో తోచింది.

•••

"ఏయ్!... పగలే ఏమిటిది?" గొణిగిందామె.

"పగలైతేనే ఈ అందాలను తనివితీరా చూడగలను కాబట్టి"

పద్మాలక్ష్మి సిగ్గుపడింది. అతడిని హత్తుకుపోయింది. తనువుల తహతహలో ఒకరిలో ఒకరు కలిసిపోతూ, ఆరాటపడుతున్న వేళ... కాలింగ్‌బెల్ మోగింది.

వాళ్ళిద్దరూ ముఖాలు చూసుకున్నారు. 'ఎవరో చూసిరా' అన్నాడు అతడు.

ఆమె బెడ్‌రూమ్‌లో నుండి మెయిన్‌డోర్ వైపు వెళ్లింది.

తలుపు తీస్తే ఎదురుగా శైలజ!

"తలుపు తీయడానికి ఇంతసేపు పట్టిందేంటే.." అంటూ ఆమెకేసి చూసిన శైలజ లోపలికి అడుగు పెట్టబోతూ లేపిన కాలు అలాగే వెనక్కుతీసుకుంది. ".....సారీ! ఏదో టైమ్‌కాని టైమ్‌లో వచ్చినట్టున్నాను. మళ్ళీ వస్తా" అని కన్ను గీటింది.

పద్మాలక్ష్మి హాయిగా నవ్వుకుంది. ఒకరోజు శైలజ ఇదేస్థితిలో ఇంటికివస్తే చాలా ఇబ్బందిపడిపోయింది. కాని నేడు... తనలో ఎలాంటి గిల్టీ ఫీలింగ్ లేదు.

ఆ క్షణం ఆమెకు తను నెల క్రితం తీసుకున్న నిర్ణయం గుర్తుకొచ్చింది.

అనూప్ పరిచయంలో కలిగిన ఇబ్బందికర భావం తర్వాత తన మార్గమేమిటో ఆలోచించింది.

'అక్రమ సంబంధాలన్నీ ఇబ్బందికరంగానే ఉంటాయని లేదా భయంతో కూడుకుని ఉంటాయని అర్థం చేసుకుంది. అందుకే ఆ వయసులో, ఆ స్థితిలో కావలసింది అక్రమ సంబంధంకాదు, సక్రమ సంబంధమేనని తెలుసుకుని, ఆ దిశగా అడుగులేసింది.

మ్యారేజ్‌బ్యూరోల ద్వారా, బంధుమిత్రుల ద్వారా ఆరాతీస్తే - చివరికి 'నిరుపమ్' దొరికాడు.

పెళ్ళైన రెండేళ్ళకే భార్యను కోల్పోయిన అతడు, ఆ తర్వాత పెళ్ళి గురించి ఆలోచించలేదు. నలభై దాటాక అతడికీ తోడు కావాలనిపించింది. ఇద్దరూ ఒకరి గురించి ఒకరు తెలుసుకున్నారు. అతడికి పిల్లలు లేరు. పిల్లలు కావాలన్న కోరికా లేదు. తను మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనుకుంటున్న విషయం పిల్లలకు చెబితే వారు మనస్ఫూర్తిగా అంగీకరించారు. చాలా సింపుల్‌గా పెళ్ళి జరిగిపోయింది. ఇదిగో ఇప్పుడు తన భర్త కౌగిలిలో నిశ్చింతగా, సంతృప్తిగా!

ఎవరొచ్చినా తనకిప్పుడు ఎలాంటి భయమూ లేదు. గిల్టీఫీలింగ్ అంతకన్నా రాదు.

సెల్:93475 11839

ఇక రోబో వేశ్యలు!!

ఇక రోబో వేశ్యలు రానున్నారు!! ఇదెంత మాత్రం ఆశ్చర్యకరమైన విషయం కాదు. ఎందుకంటే మానవరూపంలో ఉన్న స్త్రీ పురుషుల మధ్య సృష్టిచర్యకు బదులు మనుషులు రోబోలతో శారీరక కోర్కెలు తీర్చుకునే రోజులు 2050 నాటికి వస్తాయి. వ్యాపార పద్ధతిపై రోబో వేశ్యా గృహాలు మార్కెట్లో ఏర్పడిన తర్వాత ఊహకు అందని అందం గల ఆడ రోబోలతో కోర్కెలు తీర్చుకోవడం పురుషులకు సర్వసాధారణ విషయంగా మారిపోతుందనీ, దీని వల్ల స్త్రీలపై జరిగే లైంగిక నేరాలు తగ్గిపోతాయని కొందరు నిపుణులు ఘంటాపథంగా చెబుతున్నారు. లైంగిక బానిసత్వం అనే పదం చరిత్ర పుటల్లో కలిసి పోతుందనీ, స్త్రీలను లైంగిక దృష్టితో చూడటం తగ్గి పోతుందనీ నిపుణులు అంటున్నారు. దీనిపై అభి

ప్రాయ సేకరణ జరుపుతున్నారు. ఇవి కేవలం సైన్స్ ఫిక్షన్ ఫిలిమ్ ఆలోచనలు కావనీ, ప్రతి ఐదుగురి లోనూ ఒకరు దీనిపై సానుకూలమైన అభిప్రాయంతో ఉన్నారనీ సరికొత్త పరిశోధనలు వెల్లడించాయి. ఈ *Droids* వల్ల ఇంటర్నేషనల్ సెక్స్ ఇండస్ట్రీలో గణనీయమైన మార్పులు సంభవిస్తాయి, యువతులను కిడ్నాప్ చేసి పలు దేశాలకు తరలించే అంతర్జాతీయ ముఠాలు అదృశ్యమైపోవడానికి, లైంగిక బానిసత్వ నివారణకు రోబో వేశ్యలు దోహద పడతాయని విద్యావేత్తలు చెబుతున్నారు. ఇది ఒక ఆరోగ్యవంతమైన ప్రత్యామ్నాయం, రోగాల నివారణకు దోహదపడతాయంటున్నారు. ఇప్పటివరకు జరిపిన సర్వేలో రోబోతో సెక్స్ చేసేందుకు 21 శాతం మంది బ్రిటీషర్లు సుముఖత వ్యక్తం చేశారు. వంటలు, రూమ్ క్లీనింగ్ పనులు చేయించుకోవడానికి 45 శాతం మంది, ఇతర పద్ధతుల్లో వినియోగించుకోవడానికి 38 శాతం మంది, సరదాగా మాట్లాడుకుంటూ రోజు గడపడానికి 41 శాతం మంది, ఆటలు ఆడేందుకు 12 శాతంమంది సుముఖత వ్యక్తం చేశారు. అయితే రోబోలతో సెక్స్ చేయడంవల్ల పురుషులకు తాదాత్మ్యం, ప్రకృతి సహజసిద్ధమైన అనుభూతి, సెక్స్ ముందు, అనంతరం ఏర్పడే ప్రేమ భావన వంటి విషయాల్లో అసంతృప్తి ఉండవచ్చునని సీనియర్ ఎథిక్స్ పరిశోధకుడు *Dr. Kathleen Richardson* అంటున్నారు.

పుస్తక సమీక్ష

తప్పక చదవాల్సిన వంద కథానికలు

గురజాడ వందో వర్ధంతికి నివాళి

డాక్టర్ వేదగిరి రాంబాబు

ధర: 250 రూపాయలు, పేజీలు: 226

అక్షర

శతాధిక కవుల కవితాహారం

గురజాడ శతవర్ధంతి నివాళి

సంకలనకర్త: సుధామ

ప్రచురణకర్త: డా.వేదగిరి రాంబాబు

ధర: 300 రూపాయలు, పేజీలు: 320

ప్రతులకు: శ్రీవేదగిరి కమ్యూనికేషన్స్, బ్లాక్-6, ఫ్లాట్-10, హెచ్ఐజి-1, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-44, సెల్: 93913 43916.

గురజాడ శతవర్ధంతి సందర్భం (2015)గా వెలువడిన రెండు పుస్తకాలివి. కథానికోద్యమ రథసారథి డా.వేదగిరి రాంబాబు. అంతకు మించి ఆయన గురజాడ స్ఫూర్తి దీపధారి. 'తప్పక చదవాల్సిన కథానికలు' శీర్షికన ఒక పత్రికలో రాంబాబుగారు రాసిన 100 కథానికల పరిచయ, పరామర్శలే ఈ సంకలనం. స్వాతంత్ర్యానికి ముందు-అనంతరమున్న తెలుగు సాంఘిక జీవన స్థితిగతులను వీటిల్లో రాంబాబు మన కళ్ళముందు ఆవిష్కరించారు. అన్ని తరాలవారూ ఎప్పటికీ చదువుకునే ఊరగాయ లాంటి పుస్తకమిది. మరో పుస్తకం 'అక్షర'. 157 మంది కవులు రాసిన కవితా సంకలనం ఇది. తెలుగు భాషను, కవిత్వాన్ని సుసంపన్నం చేసే ప్రయత్నం.

రథచక్రాలు

మహీధర రామమోహనరావు

పేజీలు: 414,

ప్రతులకు: సాహితీమిత్రులు, 28-10-16, మసీదువీధి, అరండల్‌పేట, విజయవాడ-2.

సెల్: 94906 34849

వామపక్ష రచయిత, కమ్యూనిస్టు విలువలతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన వారు మహీధర రామమోహనరావు. తెలుగు రాష్ట్రంలో డెబ్భైయేళ్ళనాడు ప్రజా ఉద్యమాలు అభివృద్ధి చెందిన సంధియుగంనాటి పరిస్థితుల్ని భూమికగా తీసుకుని ఈ నవల రాశారు మహీధర. వర్గ స్వభావాన్ని బహిర్గతంచేసి పాఠకులను ఎడ్యుకేట్ చేసే నవలిది.

తనికెళ్ళభరణి 'మిథునం'

ఒక పరిశీలన

సర్వమంగళగౌరి

ధర: 100 రూపాయలు, పేజీలు: 84

ప్రతులకు: హాస్యానందం, డో.నెం.8-215/4, యర్రబాలెం-03 మంగళగిరి మండలం, ఆంధ్రప్రదేశ్.

విలువల ప్రపంచం ఇష్టపడే అమ్మానాన్నల కథ, అద్భుత దృశ్య కావ్య చిత్రం 'మిథునం'. ప్రసిద్ధ రచయిత, నటుడు తనికెళ్ళ భరణి తీసిన ఈ చిత్రంపై సర్వమంగళ గౌరి చేసిన విశిష్ట పరిశోధనే ఈ పుస్తకం.



జ్యోతిలక్ష్మి

కె.సర్వమంగళగౌరి

ధర: 375 రూపాయలు

పేజీలు: 80

ప్రతులకు: అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు

కన్యాశుల్కం నాటకంలో మధురవాణికీ, పూరీ జగన్నాథ్ తీసిన 'జ్యోతిలక్ష్మి' చిత్రంలో పాత్రకీ కొన్ని సమకాలీన, సాంఘిక సారూప్యతలు, ప్రయోజనాలున్నాయంటారు ఈ పుస్తక రచయిత్రి సర్వమంగళగౌరి. ఈ చిత్రంలో ఝాన్సీలక్ష్మీబాయిని తలపించే ఆధునిక అపరకాళిక పాత్ర జ్యోతిలక్ష్మి. స్త్రీని చులకనగా చూసే సామాజికాంశ దృక్కోణంలో ఈ చిత్రంపై చేసిన విశ్లేషణ ఇది.

స్వీకారాలు

ఆత్మీయం

అభినందన మందారమాల

సంపాదకులు: కందిమళ్ళ భారతి

ధర: 150 రూపాయలు

పేజీలు: 196

ప్రతులకు: ప్రముఖ పుస్తక కేంద్రాలు

పర్యావరణ పండుగలు

తోట లక్ష్మణరావు, నిజాం వెంకటేశం

ధర: ఉచితం, పేజీలు: 118

ప్రతులకు: మానేరు పర్యావరణ సమితి, కరీంనగర్

-లలితా త్రిపుర సుందరి

(సెప్టెంబర్ 10 ప్రపంచ ఆత్మహత్యల నివారణదినం)

బలవన్మరణంపై బతుకు బావుటా!

మనసు విరిగిపోతే...?
హృదయానికి తట్టుకోలేనంత గాయం తగిలితే?
అనూహ్య అవమానం ఎదురైతే...?
నెరవేరుతుందనుకున్న కోటి ఆశల కోరిక కొడిగడితే..?
ప్రేమించినవాడు గుండెకోత కోస్తే..
అయినవాళ్ళు అసహ్యించుకుంటే...?
బతుకు భారమనిపిస్తుంది.
ఆపై ఆలోచనల అల్మార మూసుకుపోతుంది.
తక్షణం మృత్యువు మీసం మెలేస్తుంది.
కానీ
కొద్ది క్షణాలు నిలకడగా, నిబ్బరంతో ఆలోచించ గలిగితే...?
బతుకుమీద ఆశ పుడుతుంది. పునరుజ్జీవన కోరిక మొలకెత్తుతుంది.

ఇలా మృత్యుకోరల్లోంచి బైటపడినవారెందరో ఉన్నతస్థానాల నధిరోహించారు! అందుకే బలవన్మరణాన్ని చావుదెబ్బతీద్దాం, బతుకు బావుటా ఎగరేద్దాం అంటున్నారు సామాజికవేత్తలు, సైకాలజిస్టులు.

పరీక్ష తప్పామని, కోరుకున్న కాలేజీ సీటు రాలేదని, ప్రేమ విఫలమైందని, తమ ప్రేమ పెళ్లిపీటలెక్కలేకపోయిందని, అప్పుల బాధ, అనారోగ్యం, గృహ హింస, ఎదుటివాణ్ణి జైలుకు పంపాలనే ప్రతీకారేచ్ఛ... ఇలా ఆత్మహత్యలకు ఎన్నో కారణాలు. చివరకు రిమోట్ ఇవ్వలేదనీ, తల్లిదండ్రులు సినిమాకు పంపలేదనే అసందర్భ విషయాలకూ ఆత్మహత్యలే శరణ్యంగా మారాయి!

ప్రపంచంలో సగటున రెండు నిమిషాల కొకరు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.

వలలో చిక్కిన చేపపిల్ల చివరినిమిషం దాకా బతికేయత్నమే చేస్తుంది. పిల్లాడికి చిక్కిన రెక్కల తూనీగ ఎగిరి తప్పించుకోవాలనే చూస్తుంది. సృష్టిలో ప్రతి ప్రాణికీ బతకాలనే తాపత్రయమే! కానీ మనిషికే విపరీత బుద్ధి! చిన్న సమస్యలకూ చావే పరిష్కారమనే ధోరణి పెరిగిందని అనేక సర్వేలు చెబుతున్నాయి.

డిప్రెసివ్ డిజార్డర్

ప్రతి చిన్న విషయానికి ఆత్మహత్యలకు పాల్పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. మానసిక నిరాశే దీనికి కారణమంటున్నారు సైకాలజిస్టులు. మెదడులో కొన్ని రసాయన మార్పుల వల్ల ఒత్తిడికి గురవుతుంటారు. ఇదే డిప్రెసివ్ డిజార్డర్‌కు దారితీస్తుంది. ఒకసారి ఈ స్థితికి జేరితే చిన్న పనిపట్ల కూడా తీవ్ర విముఖత, ఆత్మన్యూనత భావం, ఏ పనికీ న్యాయం చేయలేక పోతున్నామన్న ఆందోళన కలుగుతుంది. ప్రతీదీ భూతద్దంలో కనిపిస్తుంది. తనకెవరూ లేరు, ఉండీ ప్రయోజనం లేదనే తీవ్ర నిరాశలో కుంగిపోతారు.

కాపాడే అవకాశం

ఈ డిప్రెసివ్ డిజార్డర్ ఉన్నవారిని ముందుగా గుర్తిస్తే, వారిని కాపాడే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కౌన్సెలింగ్ లేదా ఔషధాల ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకురావచ్చు. మెదడులో ఉండే కొన్ని రకాల రసాయనాల పరిమాణం తగ్గిపోవడంవల్ల మనిషి డిప్రెసివ్ డిజార్డర్‌కు గురవుతాడు. వీటి మోతాదు తిరిగి పెంచేందుకు కొన్ని రకాల మందులు ఉపయోగపడతాయి. మరోవైపు సూసైడ్ టెండెన్సీకి గల కారణాలు గుర్తించి కౌన్సెలింగ్ ద్వారా వ్యక్తి ప్రవర్తనలో మార్పు తేవచ్చు. సమస్యలను ఎదుర్కొనే విధంగా వరుస సిట్టింగ్స్‌లో కౌన్సెలింగ్ చేసి ఆ మనిషిలో ఆత్మవిశ్వాసం తీసుకురావచ్చు. ఆ విధంగా ఆ వ్యక్తి తిరిగి సాధారణ జనజీవన స్రవంతిలో ఒకడుగా బతికేందుకు చక్కటి అవకాశాలున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ఇవే లక్షణాలు

డిప్రెసివ్ డిజార్డర్‌తో బాధపడే వారిలో తీవ్ర ఒత్తిడి, కోపం ఆందోళన వంటివి కనిపిస్తాయి. వ్యవహారశైలిలో గతానికి భిన్నంగా ఎన్నో తేడాలు చోటు చేసుకుంటాయి. దగ్గరనుంచి పరిశీలించిన వారు ఈ తేడాలను, వారిలోని సూసైడ్ టెండెన్సీని చాలా స్పష్టంగా గుర్తించగలుగుతారు. ఇలాంటి ధోరణులను ముందుగా తెలుసుకుంటే

కుటుంబం, సమాజం ఆసరా

ఆత్మహత్యల నివారణలో వ్యక్తి మనసు మార్చాలంటే ముఖ్యంగా కుటుంబం, సమాజమే ప్రధాన పాత్ర వహించాల్సి ఉంటుంది. ప్రస్తుత సమాజంలో ముఖ్యంగా టీనేజ్‌లో సున్నితత్వం బాగా పెరిగింది. వారిని మానసికంగా దృఢంగా మార్చేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలి. విశాల దృక్పథంతో ఆలోచించే ధోరణి పెంపొందించాలి. ప్రతి ఆత్మహత్య కేసులోనూ సమాజమూ సగం ముద్దాయే. ఆత్మహత్య చేసుకునే వ్యక్తి లక్షణాలను ఒక్క ఆత్మీయులు మాత్రమే స్పష్టంగా కనిపెట్టగలరు. ప్రతి ఆత్మహత్య ఆలోచనా చావును కోరుకునే ప్రయత్నం కాకపోవచ్చు అయిన వారో ఆత్మీయులో తమను పట్టించుకోవాలన్న ఆరాటం కావచ్చు. తమవైపు వాళ్ల దృష్టిని మళ్లించుకోవాలన్న ఆశ కావచ్చు. ఆ దుర్బల పరిస్థితిలో ఏ చిన్న ఆసరా దొరికినా జీవితంపై వారికి మమకారం కలుగుతుంది. అలాంటి ఆసరా అందించేందుకు కుటుంబమూ, సమాజమూ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. అంతే కాని అసలే నిరాశా నిస్పృహలతో ఉన్నవారిని ఎంతమాత్రం సూటిపోటిమాటలతో దెప్పి పొడుపులు చేయకూడదు.

ఆత్మహత్యల్లో ఐదు అగ్రదేశాలివే!

ప్రపంచంలో ఆత్మహత్యలు ఎక్కువగా ఐదు దేశాల్లో జరుగుతూ ఉంటాయి.

గుయానా: ఇది అత్యంత పెద్ద గ్రామీణ ప్రాంతం. పేదరికంతో బాధపడే వాళ్ల సంఖ్య ఎక్కువ. ఇక్కడ మరణాల్లో దాదాపు 44.2 శాతం ఆత్మహత్యలే. ఈ ప్రాంతంలో ప్రాణాం తకమైన కెమికల్స్ అందుబాటులో ఉంటాయి. దీంతో ఏ చిన్న సమస్య వచ్చినా ఆలోచనా రహితంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

ఉత్తర కొరియా: ఆత్మహత్యలు ఎక్కువగా జరిగే దేశాల్లో ఉత్తర కొరియాది రెండో స్థానం. ఇక్కడ 38.5 శాతంగా డెత్‌రేట్ నమోదైంది. మానవ హక్కుల ఉల్లంఘన, హింస, ఆర్థిక ఒత్తిళ్ళ వల్ల ఎక్కువమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

దక్షిణ కొరియా: ఆత్మహత్యల్లో దక్షిణ కొరియా మూడో స్థానంలో ఉంది. ఇక్కడ డెత్‌రేట్ 28.9 శాతం ఉంది. ఈ దేశంలో విద్యావ్యవస్థ, హెల్త్‌కేర్ చాలా గొప్పగా ఉంటుందిగానీ సూసైడ్ రేట్ ఎక్కువగా ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

శ్రీలంక: ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో శ్రీలంక ఒకటి. ఇక్కడ మాత్రం ఆత్మహత్యలను నిలవరించడం కష్టంగా ఉంటోందట. ఈ దేశంలో ఆత్మహ త్యలు 28.8 శాతంగా నమోదవుతున్నాయి. ఉరి వేసుకోవడం, విషం తీసుకోవడంవల్ల ఎక్కువ మంది చనిపోతున్నారు.

లిథువేనియా: రోజురోజుకూ ఆత్మహత్యల సంఖ్య పెరుగుతున్న దేశం లిథువేనియా. ఈ జాబితాలో ఈ దేశమే మొదటి స్థానా నికి చేరుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఇక్కడ డెత్ రేట్ 28.2 శాతంగా ఉంది. సామాజిక ఆర్థిక సమస్యలే ఇక్కడ ఆత్మ హత్యలకు కారణమని గణాంకాలు చెబు తున్నాయి.



వారిని రక్షించేందుకు అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అటువంటి వారిలో ఈ దిగువ పేర్కొన్న లక్షణాలు కనిపిస్తాయి.

- గతంతో పోల్చుకుంటే పనిమీద శ్రద్ధ తగ్గి నట్టు కనిపిస్తుంది.
- ఏదో కోల్పోయినట్టు ప్రవర్తిస్తారు. తప్పదన్న ట్టుగా తమ విధులు నిర్వర్తిస్తారు.
- సరదాలకు సంతోషాలకు దూరంగా ఉంటారు. కొన్నిసార్లు విపరీతమైన కోపంతో ఊగిపోతుం టారు. అయినదానికి కానిదానికి ఉద్దేశపూర్వ కంగా గొడవలు పెట్టుకుంటారు. మరికొన్ని సార్లు ప్రేమగా దగ్గరికి తీసుకుని ఏడుస్తుంటారు.
- రోజులు భారంగా గడుపుతారు. మాటిమాటికీ వాచ్‌కేసి చూస్తారు. ఎదుటివారిని కూడా విసిగించేలా టైమ్ అడుగుతూ ఉంటారు.

- గతంతో పోలిస్తే డల్‌గా కనిపిస్తారు. కొంత వరకు వీక్‌గా ఉంటూ, ఏదో ఇబ్బందుల్లో ఉన్నట్టుగా చూపరులకు తెలిసిపోతూ ఉంటుంది.
- సరైన సమయానికి భోజనం తినరు. భోజనంపై ఆసక్తి తగ్గినట్టు వ్యవహరిస్తారు.
- మాటతీరులో చాలావరకు మార్పులు కనిపి స్తాయి. ఇలాంటి వారిని కదిలిస్తే జీవితంపై విరక్తి భావం కనబరిచేలా మాట్లాడతారు. ఇంకా పరోక్షంగా తమను పట్టించుకోవాలనే సంకేతాలు వారి మాటల్లో అంతర్లీనంగా కని పిస్తూ ఉంటాయి.
- కోరికలు తగ్గించుకుంటారు, ఏదీ కావాలనుకోరు.
- ఇతరులతో మాట్లాడేటప్పుడు కూడా అలస త్వంతో వ్యవహరిస్తారు.
- హార్మోన్లలో వచ్చిన తేడాలు కూడా కొన్ని సందర్భాల్లో కొందరిని ఆత్మహత్యకు ప్రేరే పించేలా సహకరిస్తాయి. ఉదాహరణకు ఎత్తైన ప్రదేశం లోంచి కిందికి తొంగిచూసిన పుడు కిందకు దూకాలనే కాంక్ష కలగడం లాంటివన్నమాట!
- అప్పటివరకు అపురూపంగా దాచుకున్న వస్తు వులను ఇతరులకు ఇచ్చేస్తుంటారు. రాతల్లోనూ మాటల్లోనూ తీవ్ర నైరాశ్యం తొంగి చూస్తుంది.

బయటపడే మార్గం ఇదే

చావు ఆలోచనలు అసహజం కాదు. నిరాశ ఆవహించినప్పుడూ, నిస్పృహ కమ్మేసినప్పుడూ మనసు తెగిన గాలిపటంలా తయారై పిచ్చి పిచ్చి ఆలోచనలు చుట్టుముడతాయి. ఆ క్షణంలో ఆలో చనలు బలహీనపడితే ఈ భావనలు మరింతగా పెరుగుతాయి. బతుకును ప్రేమించాలి. అప్పుడే బతుకూ మనల్ని ప్రేమిస్తుంది. ధీమంతుడైన హనుమంతుడికి సైతం ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన వచ్చింది. రామకార్య నిర్వహణలో ఎక్కడ విఫలం అవుతానో అనే భయం పట్టు కుంది. కానీ అంతలోనే అతనిలో విచక్షణ మేలు కుంది. పట్టుదలతో శోధన పెంచి రామకార్యం సాధించాడు. గతంతో పోల్చుకుంటే ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్నవారు కూడా ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా పెరుగుతున్న పని భారం, వారిపై ఉన్న అంచనాల వల్ల తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. దీనివల్ల స్వీయ సామ ర్థ్యంపై వారికున్న నమ్మకం తగ్గిపోతుంది. నేను ఎందుకూ పనికిరానన్న భావన పెరిగిపోయి వారిని ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నాయి. కాస్త ఆలో చించి కొద్దిసేపు ఆ చావు ఆలోచనలు వదిలేసి బతికితే ఎలా ఉంటుంది అన్న కోణంలో ఆలోచించి చూడమంటున్నారు వైద్య నిపుణులు. మిమ్మల్ని మీరే గౌరవిస్తూ, ప్రేమిస్తూ, చుట్టూ ఉన్న సమా జాన్ని గమనిస్తూ ఆదర్శవంతమైన వ్యక్తుల జీవి తాలను అధ్యయనం చేయండి. త్వరలోనే ఆ ఆలోచనల నుంచి బయటపడతారు.

కొలిమిలో ఇనుములా

కష్టాలు ఎప్పుడూ మనిషిని కడతేర్చడానికి రావు. కత్తిలాంటి మన ఆత్మవిశ్వాసాన్ని సాన బెట్టడానికే వస్తాయి. జీవితంలో కఠిన పరీక్షలు ఎదురైనప్పుడు మనిషి కొలిమిలో ఇనుములా మెత్తబడతాడు. దానికి ఆలోచన తోడైతే కోరిన రూపం ధరించి పునరుజ్జీవం పొందుతాడు. నాకే ఎందుకీ కష్టాలు అని బాధపడిపోవడం కన్నా పరీ క్షను ఎదుర్కొందాం, దీన్నో కొత్త సవాలుగా స్వీకరించి భవిష్యత్తుపట్ల ఆశావహ దృక్పథంతో ఉందాం అని ఆలోచిస్తే, ఆ భావన కలిగిస్తే ఆత్మహత్యల రేటును తగ్గించవచ్చు.

-సంతోషి దహగాం

15

శరత్‌చంద్ర

సమంత@లవ్

సెల్: 98492 41286

"ఒంట్లో బావోలేదా?" అడిగాడు కర్కరే.

"బాగానే ఉంది సర్. మనసు బావోలేదు. లీవ్ కోసం మెయిల్ పంపుతున్నాను" చెప్పి ఫోన్ కట్ చేసింది.

మళ్ళీ కర్కరే ఫోన్ చేయడానికి ప్రయత్నించినా, ఆమె ఫోన్ 'స్విచ్ఛాఫ్' అని రావడంతో ఉస్సూరుమన్నాడు. సమంత మధ్యాహ్నం కూడా భోజనం చేయలేదు. శ్రీకర్‌కి ఫోన్ చేసి, "భోజనం చేశారా?" అడిగింది.

"చేశాను" అబద్ధం చెప్పాడు. ఆ విషయం ఆమెకి అర్థమవుతూనే ఉంది. "క్యారేజీ తీసుకురానా?" అడిగింది.

"ఈరోజు నువ్వు తెస్తావు. నాలుగు రోజుల తర్వాత...?" అడిగాడు. సమంత దగ్గర సమాధానం లేదు.

ఆరోజు రాత్రి కూడా శ్రీకర్ భోజనం చేయలేదు. తలుపు నాలుగైదుసార్లు కొట్టి, ఆఖరికి అతడు తలుపు తీసిన తర్వాత..,

"నువ్వు భోజనం చేయకపోతే నేనూ చేయను.." అంది మొండిగా.

అతడు ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ, "నీకింత పెంకితనం అవసరమా?" అడిగాడు.

"మరి నీకు అవసరమా?" అడిగింది.

"నువ్వు వెళ్ళిపోతున్నావంటే... నాకు నవనాడులూ కుంగిపోతున్నాయి. ఆ బాధతో అన్నం, నీళ్ళు ముట్టాలని అనిపించడం లేదు. నీకేమైంది? నన్ను కాదనుకునే కదా వెళ్ళిపోతున్నావ్. ఇందులో నీకేం బాధ ఉంది? నువ్వు భోజనం మానడంలో అర్థం లేదు కదా?" అన్నాడు కోపంగా.

"అదంతా వద్దు. నువ్వాగదిలో తిండి మాని పడుకుంటే, నేనిక్కడ పుష్టిగా భోం చేస్తానా? నేను యుఎస్ వెళ్ళిన తర్వాత నీ ఇష్టం వచ్చినట్టు ఉండు. నా ముందు మటుకు ఇటువంటి పనులు చేయకు" అంది.

నిస్సహాయంగా సమంత వైపు చూసి, "సరే పద" అన్నాడు.

కోడి కెలికినట్టు కాసేపు కెలికి రెండు ముద్దలు మాత్రమే తిని "నాకిక చాలు" అని వెళ్ళి పడుకున్నాడు. సమంతక్కూడా భోజనం చేయాలనిపించలేదు.

ఏదో తిన్నాననిపించి తను కూడా వెళ్ళి పడుకుంది. మర్నాడు ఉదయం ఫోన్లో అలారం పెట్టుకొని లేచింది.

శ్రీకర్ ఆఫీసుకు రెడీ అయ్యాడు.

టిఫిన్ చేసే సూచనలు కనిపించడం లేదు. తల కూడా శుభ్రంగా దువ్వుకోలేదు. ఎప్పుడూ ట్రిమ్‌గా ఆఫీసుకి వెళ్ళే శ్రీకర్ గడ్డం తీసి రెండురోజులవుతోందనిపించింది. "టిఫిన్ చెయ్యవా?" అడిగింది.

"ఆఫీస్ క్యాంటీన్‌లో చేస్తానని" చెప్పి అక్కడ ఫ్లాస్క్‌లో ఉన్న టీని తానే గ్లాసులోకి వంపుకొని, రెండు గుక్కలు తాగి బయలుదేరాడు.

శ్రీకర్ వ్యవహార శైలి భరించడం సమంతకు చాలా నరకంగా ఉంది. అంతా నిరామయంగా, నిస్సత్తువగా, నిస్పృహగా అనిపించింది. అతణ్ణి అలా చూడడం చాలా బాధాకరంగా ఉంది. లేని శక్తి కూడదీసుకుని ఆఫీసుకు వెళ్ళింది.

సమంత రాకకోసమే ఎదురు చూస్తున్నాడు కర్కరే. "సమంతాజీ ఎలా ఉన్నారు?" అడిగాడు పీక్కుపోయిన ఆమె ముఖాన్ని చూస్తూ...

"బావున్నాను సర్..." అంది.

"మనమొకసారి పాస్‌పోర్ట్ ఆఫీసుకు పోయి రావాల్సి ఉంటుంది. చిన్న చిన్న ఫార్మాలిటీస్" చెప్పాడు.

"అలాగే" చెప్పింది.

గంట వ్యవధి తర్వాత కర్కరే కారులో సమంత పాస్‌పోర్ట్ ఆఫీసుకు బయలుదేరింది. పాస్‌పోర్ట్ ఆఫీసర్ సాదరంగా ఆహ్వానించాడు.

"నా ఫియాన్సీ" పరిచయం చేశాడు కర్కరే. కాస్త ఇబ్బందనిపించింది సమంతకు.

ఏవో కొన్ని సంతకాలు, వేలి ముద్రలు తీసుకున్నారు. ఫార్మాలిటీస్ అన్నీ పూర్తయ్యేసరికి గంట పట్టింది.

తిరుగు ప్రయాణంలో "సమంతా, ఆకలి వేస్తోందా? ప్యారడైజ్‌కి వెళ్దామా?" అడిగాడు. అప్పటికి చాలా సార్లు అతడి ప్రపోజల్ రిజెక్ట్ చేసి ఉంది. ఎలాగూ నాలుగు రోజుల్లో అతడితో వెళ్ళేప్పుడు నిరాశ పర్చడం ఎందుకని "ఓకే సర్" అంది.

కర్కరే ఆర్డర్ ఇచ్చాడు. ఘుమఘుమలాడే బిర్యానీ వచ్చింది. "నాకు కొంచెం రైస్ చాలు సర్" అంది.

"సమంతా, సర్ అని పిలవడం ఎప్పుడు మానేస్తావ్?" అడిగాడు.

"మీరు ఆఫీసులో పొజిషన్‌లో పెద్దవారు. వయసులో పెద్దవారు. యుఎస్ వెళ్ళిన తర్వాత పిలుపు మారుస్తాలెండి" అంది.

"సమంతా! గత రెండు మూడు రోజులుగా నువ్వు మూడాఫ్‌లో ఉన్నావు. బహుశా దానికి శ్రీకర్ కారణం కావచ్చు. నువ్వెదురుగా ఉంటే అతడిక్కూడా బాధ ఉండవచ్చు. ఈ రెండ్రోజులు ఒకరికి ఒకరు ఎదురెదురుగా ఉండి ఎందుకు నెర్వస్‌గా ఫీల్ కావడం? మీరు ఈరోజే నా ఫ్లాట్‌కి వచ్చేయండి. అన్వర్‌ని పంపి లగేజ్ తెప్పిస్తాను" చెప్పాడు కర్కరే.

ఆలోచనల్లో పడింది సమంత. ఎట్టకేలకు ఒక నిర్ణయానికి వచ్చి బయలుదేరింది. శ్రీకర్ కాళ్ళ మీద పడి క్షమాపణలు చెప్పాలనుకుంది. తనను విడిచి వెళ్ళిపోతున్నందుకు కన్నీళ్ళతో వేడుకోవాలనుకుంది. తనకి చాలా గట్టి నమ్మకం. శ్రీకర్ తన కన్నీళ్ళు చూడలేడు. దుఃఖాన్ని తనలో దాచుకుని వీడ్కోలు పలుకుతాడు. ఆలోచనల మధ్యే ఇంటికి చేరింది.

శ్రీకర్ రాలేదు. పది దాటింది, శ్రీకర్ రాలేదు.

సమీర, రమణలకు ఫోన్ చేసింది. "వెళ్ళిపోయే దానికి నీకెందుకే అంత టెన్షనూ?" అంది సమీర.

"స్టుపిడ్‌లా మాట్లాడకు" అంది కోపంగా సమంత.

సమంత ఫీలింగ్స్ అర్థం చేసుకుని "సర్లే వర్రీ కాకు! తాగవద్దని చెప్పావట కదా. తాగకూడదనే అనుకున్నాడట. నువ్వు బాధపడటం చూడలేనని రమణకు చెప్పాడట. కాబట్టి తాగి డ్రైవ్ చేయకుండా సేఫ్‌గా వస్తాడు. ఓకేనా" అంది సమీర.

"సమీరా... ఒకసారి ఫోన్ చేసి ఎక్కడున్నాడో అడుగు" అంది సమంత.

"ఏం, ఆ పని నువ్వు చేయడానికి అహం అడ్డుగా వస్తోందా?" చివాట్లేసింది సమీర.

రమణ ఫోను అందుకొని "సమంతా, నేను ట్రై చేస్తాను. డోంట్ వర్రీ" అన్నాడు.

జరిగిన కథ

పెళ్ళి, తాళి వ్యవస్థపై నమ్మకంలేదు సమంతకి. కానీ ప్రియుడు శ్రీకర్‌తో సహజీవనం అగ్రిమెంట్ చేసుకుంటుంది. ఒక బిడ్డనుకని తన తండ్రి కోర్కె తీర్చమంటాడు శ్రీకర్. అందుకు తిరస్కరించి, అతన్ని మరో వివాహం చేసుకోమంటుంది. అతడికి దూరంగా వెళ్ళిపోవాలనుకుంటుంది. వయసు మళ్ళిన కంపెనీ బాస్‌తో సహజీవనానికి ఒప్పుకుని అతడితో అమెరికా వెళ్ళే ప్రయత్నాలు ప్రారంభిస్తుంది. దీన్ని తట్టుకోలేని శ్రీకర్‌ను సూసైడ్ టెండెన్సీ నుంచి బైటపడేస్తారు బంధువులు. సమంత అమెరికా ప్రయాణం ఖరారవుతుంది. ఇది తెలిసి శ్రీకర్ మళ్ళీ అప్‌సెట్టయి బాగా తాగుతాడు. తాను వెళ్ళిపోతే ఇతడిలా తాగుబోతుగా మారిపోతాడా? అని సందేహిస్తుంది సమంత. ఆ తర్వాత....

"నేను చేస్తే లిఫ్ట్ చేయడం లేదు రమణా. మీరు ఫోన్ చేసి చూడండి" అంది సమంత.

శ్రీకర్ ఎవరి ఫోనూ లిఫ్ట్ చేయడం లేదు. రాత్రి పన్నెండు దాటింది. శ్రీకర్ జాడ లేదు.

సమంత కళ్ళల్లో నీళ్ళు ఉబికి వస్తున్నాయి. ఓదార్చేందుకు కూడా ఎవరూ లేరు.

ముందు కర్కరేకి ఫోన్ చేయాలనుకుంది. ఎందుకో మనసు రాలేదు. మధ్య మధ్యలో రెండు మూడు సార్లు సమీర, రమణలకు ఫోన్ చేసింది. వాళ్ళు ఏదో ఓదార్పు వచనాలు చెప్పారు. కానీ వాళ్ళలో కూడా టెన్షన్ మొదలైంది.

సమంతకి ధైర్యం చెప్పడానికి బయలుదేరారు. సమీరను సమంత దగ్గర దింపి, రమణ శ్రీకర్ కోసం వెళ్ళాడు. మొదట ఆఫీస్‌ను కాంటాక్ట్ చేశాడు. మధ్యాహ్నామే వెళ్ళిపోయాడన్న సమాచారం వచ్చింది. సిటీ మొత్తం సెర్చ్ మొదలుపెట్టాడు. తెలిసిన వాళ్ళందరికీ ఫోన్ చేశాడు, ఇతర విషయాలేవీ చెప్పకుండా.

"శ్రీకర్ మీ దగ్గరకు వచ్చాడా?" దినకర్‌ని అడిగాడు.

"రాలేదు. వస్తానని చెప్పాడా?" అడిగాడు దినకర్.

"అవునవును.." అని ఫోన్ పెట్టేశాడు.

తెల్లవారిందాకా తిరిగి అలసిపోయి సమంత ఫ్లాట్‌కి చేరుకున్నాడు. ఇద్దరూ ఒక్కసారి ఎదురొచ్చి "కన్పించాడా?" అడిగారు.

'లేదన్నట్టు' తల ఊపాడు.

మొదటిసారి దీర్ఘాలోచనలో పడింది సమంత. తాను ఎటువైపు కొట్టుకుపోతున్నానా? అని ఆలోచనల్లో పడింది. శ్రీకర్ అర్థమయ్యే కొద్దీ ఆమె హృదయం జాలితో నిండిపోతోంది. తనపట్ల అతడి కన్‌సర్న్ తాత్కాలికం అనిపించడం లేదు. మగాళ్ళందరూ తన తండ్రి లాంటివారు కాదేమోనన్న ఆలోచన పెరిగింది. తాను ఎంత కఠినంగా మారుతున్నా తనను మార్చుకునేందుకు శ్రీకర్ ప్రయత్నిస్తున్నాడే కానీ ఒక్క మాట కూడా తూలలేదతడు.

అన్నం, నీళ్ళు మానేసి తనను తాను దహించుకుంటున్నాడే కానీ తనను పన్నెత్తి మాటనడం లేదు? ప్రేమంటే ఇదేనా? తొలిసారి ఆలోచనల్లో పడింది.

ఈ ప్రేమ కోసమే తాను అలమటిస్తోందా?

శ్రీకర్‌ని వదిలివెళ్ళాలన్న తన ఆలోచన ఎవర్నీ సజావుగా ఉంచడం లేదు. ఈ ఒక్కరాత్రి శ్రీకర్ రాకపోతే ఏమవుతుంది? ఎందుకు తనలా తల్లడిల్లిపోతోంది? రేపైనా వస్తాడు కదా? మరెందుకు తాను ఇంత ఆత్రుత పడుతోంది? ఏ బంధం తనని కుదిపివేస్తోంది?

నిజానికి తాను కూడా అతడి ప్రేమలో నిలువెత్తున కూరుకుపోయిందా? అందుకే అతడి కోసం పరితపిస్తోందా? రాకుండా ఎక్కడికి పోతాడులే అని ఎందుకు అనుకోలేకపోతోంది?

వివాహ వ్యవస్థను తాను తృణీకరించింది. అతడితో బంధాన్ని వదులుకోవాలన్న ఆలోచన ఎవరికీ ఎందుకు ఆమోదయోగ్యం కాకుండా పోతోంది?

అమ్మా... మావయ్యా.. సమీరా అందరూ ఎందుకు తాను శ్రీకర్‌కి దూరం కావడాన్ని అంగీకరించలేకపోతున్నారు? తనపైన జాలా? అతడిపైన కనికరమా? సాంప్రదాయం పైన ఆపేక్షా?

ఆలోచనలు ఆమెని కుదిపి వేస్తున్నాయి. ప్రేమతో తనని శ్రీకర్ జయిస్తున్నాడా? ఆమె హృదయం తల్లడిల్లిపోతోంది. "శ్రీకర్ ఎక్కడున్నావ్? త్వరగా రా.... ఈ ఒత్తిడి తట్టుకోలేకపోతున్నాను" అరవాలనిపించింది.

అతడికి ఏమీ కాలేదు కదా? కన్నీళ్ళు ధారాపాతమవుతున్నాయి. శ్రీకర్ మాటలు గుర్తుకు వస్తున్నాయి.

"సమంతా, ఇద్దరు వ్యక్తులు కలిసి జీవించడానికి కావల్సింది వేదమంత్రాలూ, మూడు ముళ్ళూ కాదు. నమ్మకం కావాలి. ఆ నమ్మకాన్ని నిలుపుకోవడమే జీవితం" ఇలా సాగుతుండేది శ్రీకర్ వాదన.

తాను కొట్టి పడేస్తూ ఉండేది. "ఇదంతా ట్రాష్" అనేది.

నాలుగైదు గంటల క్రితం వరకూ కూడా అతణ్ణి వదిలిపెట్టి వెళ్ళడానికి మానసికంగా సిద్ధమయింది. అతడి క్షేమ సమాచారం తెలీక ఇప్పుడు అల్లాడుతోంది. ఎందుకని ఇలా?

"త్వరగా రా శ్రీకర్..." పదే పదే అనిపిస్తోంది.

"సమంతా" సమీర పిలుపుతో లోకంలోకి వచ్చింది.

"నీ ఫోన్ మోగుతోంది చూడు" అంది.

నిజమే తాను గుర్తించలేదు. అప్పటికే రెండు మిస్డ్ కాల్స్ ఉన్నాయి. మళ్ళీ ఫోన్. ఆత్రుతతో ఫోన్ లిఫ్ట్ చేసింది.

●●●

ఆ వార్త విని అందరి గుండెలూ అవిసిపోయాయి. శ్రీకర్ ప్రమాదానికి గురయ్యాడు. పోలీసుల నుండి సమాచారం ముందు అతడి ఆఫీసుకు... అక్కడి నుండి ఇంటికి చేరింది. అందరూ జారిపోయిన గుండెలతో హాస్పిటల్‌కి చేరుకున్నారు.

ఎదురుగా వస్తున్న పెద్ద ట్రాలీ శ్రీకర్‌ని గుద్దడంతో తలకి పెద్ద గాయమైనట్టు వైద్యులు చెప్పారు. దాని ఫలితంగా శ్రీకర్ కోమాలోకి జారుకున్నాడు.

తిరిగి మామూలు స్థితికి రావడం కాలమే నిర్ణ



యిస్తుందని వైద్యులు తేల్చారు.

సమంత కన్నీరు మున్నీరైంది.

అందరూ చేరారు.

శ్రీకర్ తాలూకూ, సమంత వైపు వాళ్ళూ అందరూ హాస్పిటల్‌కి చేరుకున్నారు. సమంతను ఓదార్చడానికి సిద్ధపడ్డవాళ్ళు కొంతమంది కాగా, మరికొందరు శాపనార్థాలు పెట్టారు. అన్నీ మౌనంగా భరించింది సమంత.

కర్కరే కూడా హాస్పిటల్‌కి వచ్చాడు.

అన్వర్ ఏడ్చేశాడు.

"సర్... ఈ స్థితిలో నేను రాలేను సర్. మనిషిగా మరణించలేను" చెప్పింది.

"ఐకెన్ అండర్‌స్టాండ్ యువర్ ఫీలింగ్స్ సమంతా! కానివ్వండి. ముందు అతణ్ణి రికవరీ కానివ్వండి" చెప్పి వెళ్ళాడు.

●●●

కాలం చిత్రమైంది.

అనేక సమస్యలకు అదే పరిష్కారం చెబుతుంది. రెండు నెలల తర్వాత శ్రీకర్ స్పృహలోకి వచ్చాడు. కానీ చిత్రమేమిటంటే... అచ్చు సినిమాలోలా అతడు గతాన్ని మర్చిపోయాడు. మనుషుల్ని గుర్తుపట్టడం తప్ప...గతం తాలూకు జ్ఞాపకాలేవీ అతడి స్మృతి పథంలో లేవు.

కర్కరే ఒంటరిగా యుఎస్ వెళ్ళిపోయాడు.

ఎందుకో రిలీఫ్‌గా అనిపించింది సమంతకు. అతణ్ణి చూస్తూ ఆఫీసులో ఉండడం కష్టం అనిపించింది.

మెల్కోటే బెస్టాఫ్‌లక్ చెబుతూ ఈ మెయిల్ పంపాడు. శ్రీకర్ త్వరగా కోలుకోవాలని కోరుకున్నాడు.

ఏడాది తర్వాత అన్వర్ ఇచ్చిన సమాచారంతో కర్కరే అరెస్ట్ అయ్యాడు. ఇంటర్‌పోల్ సీరియస్‌గా రియాక్టయింది. అందుకు మెల్కోటే కూడా ఒక కారణం.

ఇదంతా తెలిసిన సమంత కొద్ది నిమిషాలు షాకయింది.

కర్కరే సీట్లోకి సమంత వచ్చింది. ఇప్పుడామె బాస్.. ప్రాజెక్ట్ హెడ్.

దేవుడి పేరుతో లేని గ్రహం భూమి ఒక్కటే.

"ఆరోజు మీరు పాస్‌పోర్ట్ ఆఫీసునుండి నేరుగా ఇంటికి వెళ్ళారమ్మా. కర్కరేకి మీరు ఏం చెప్పారో గానీ చాలా హుషారుగా ఉన్నారు. ఏంటి సార్? అంత హ్యాపీగా ఉన్నారని" అడిగాను.

"ఈరోజు నుండే సమంత మన ఫ్లాట్‌కి వస్తుందిరా. బహుశా యుఎస్‌కి చేరకముందే తన బాడీని షేర్ చేసుకోవచ్చు. నువ్వెళ్ళి తన లగేజీ ఫ్లాట్‌కి తెచ్చేయ్." అని చెప్పాడు. నాకెందుకో సంతోషమనిపించలేదు. బయటకు వస్తుంటే శ్రీకర్ సార్ ఎదురొచ్చాడు. అనుమానంగా చూస్తూ బయటకు వచ్చాను. లోపల వారిద్దరి మధ్య సంభాషణ ఏం జరిగిందో, శ్రీకర్ సర్ పది పదిహేను నిమిషాల తర్వాత బయటకు వచ్చాడు. పది నిమిషాల తరువాత లోపలకు వెళ్ళాను.

"అన్వర్... సమంత లగేజ్ కోసం నువ్వు వెళ్ళాల్సిన అవసరం లేదు" అన్నాడు.

"ఎందుకని సర్" అని అడిగాను.

అమెరికా వెళ్ళేందుకు రెండు రోజులముందే లగేజీతో తన ఫ్లాట్‌కి వచ్చేయమని ఆమెను అడిగాడతను. సరే అందామె. శ్రీకర్‌కు చెప్పి వెళదామని ఇంటికివెళ్ళి అతడికోసం రాత్రంతా ఎదురుచూసింది. కానీ అతడు రాలేదు. ఆమెలో ఆందోళన మొదలైంది. మరి శ్రీకర్ ఏమయ్యాడు? ఆమె తనను వదిలి వెళ్ళిపోతోందన్న వేదనతో ఆత్మహత్యకు పాల్పడ్డాడా? లేక రోడ్డు ప్రమాదంలో మరణించాడా?

"మళ్ళీ చెబుతాను" అన్నాడు.

నాకేమీ అర్థంకాలేదు. మర్నాడు శ్రీకర్‌గారికి యాక్సిడెంట్ అయిన వార్త తెలిసి షాకయ్యాను. హాస్పిటల్‌లో మిమ్మల్ని పరామర్శించే పేరుతో వచ్చి తిరిగి వెళ్ళేటప్పుడు కర్కరే సర్ ముఖం చాలా సీరియస్‌గా ఉంది.

'ఏంటి సర్ అలా ఉన్నారు?' అని అడిగాను.

ముందు చెప్పలేదు. కొద్ది నిమిషాల తర్వాత కోపంగా "మిస్సయ్యాడు రోగ్" అన్నాడు.

నాకెందుకో అనుమానం వచ్చి..."సార్ ఆ ట్రక్ యాక్సిడెంట్... యాక్సిడెంటల్‌గా జరిగింది కాదా?" అడిగాను.

"నోర్ముయ్! ఎక్కువ వాగితే నిన్ను కూడా లారీతో గుద్దిస్తాను" అన్నాడు కోపంగా.

నేనిక మాట్లాడలేదు. ఏమనుకున్నాడో ఏమో యుఎస్ వెళ్ళిపోయాడు. శ్రీకర్ సార్ కోమాలో నుంచి బయటపడతాడో లేదోనన్న ఆందోళన మీతోపాటు అందరికీ ఉండిపోయింది. నా సందేహాల్ని ఎక్కడా బయటపెట్టకుండా మెల్కోటే సార్‌కి మాత్రమే ఫోన్ చేసి చెప్పాను. తర్వాత సంగతి మీకు తెలిసిందే కదమ్మా... మెల్కోటే సర్ మిమ్మల్ని ప్రాజెక్ట్ హెడ్‌ని చేశాడు. కర్కరే సర్‌ని జైలుకి పంపాడు" చెప్పాడు అన్వర్.

అభినందనగానూ, కృతజ్ఞతగానూ చూసింది సమంత.

"తమరికి కాఫీ తెస్తానమ్మా.." చెప్పి వెళ్ళబోతుంటే...

"అన్వర్ వన్ మినిట్..." అని "అన్వర్ ఇక నుండి నువ్వు అటెండర్‌వి కావు. నిన్ను ఆఫీస్ అసిస్టెంట్‌గా ప్రమోట్ చేస్తున్నాను" చెప్పింది.

అన్వర్ సమంత కాళ్ళమీద పడినంత పని చేశాడు. "నన్ను మీరు ఏ పోస్టులో ప్రమోట్ చేసినా మీకిలా సేవ చేసుకునే భాగ్యాన్ని ఇవ్వండమ్మా.." అన్నాడు.

"ఆఫీస్ రూల్స్ ఒప్పుకోవు కదా అన్వర్. ఆఫీస్ అసిస్టెంట్ ద్వారా అటెండర్ పనులు చేయించుకో కూడదు కదా" అంది.

"అయితే నాకు ప్రమోషన్ వద్దమ్మా.." అని అన్వర్ ఏదో చెప్పబోతూ ఉంటే...

"మే...ఐ..కమిన్ మేడమ్.." అన్న స్వరం వినిపించింది. అది సమీరది.

"ఎస్.." అంది హుందాగా సమంత.

"నిన్ను చూస్తుంటే నాకు చాలా జెలసీగా ఉంది" అంది లోనికి వస్తూ.

"ఇంత చిన్న వయసులో ప్రాజెక్ట్ హెడ్ కావడమంటే మాటలా?" అంది మళ్ళీ తనే.

"అవును కదూ.." అంది నవ్వుతూ సమంత.

అన్వర్ చెప్పిన విషయం చెప్పింది.

"యాక్సిడెంట్ అయిన రోజు శ్రీకర్ కర్కరేని కలిసేందుకు వచ్చాడట. ఎందుకు వచ్చి ఉంటాడు? ఏం మాట్లాడి ఉంటాడు?" అడిగింది.

"ఆ విషయం శ్రీకర్‌ని అడిగితే తెలుస్తుంది కదా?" అంది సమీర.

"ఆయనకి అవన్నీ గుర్తు లేవు కదా?" అంది సాలోచనగా.

●●●

సమంత సేఫ్టీ మెథడ్స్ ఏం ఉపయోగించడం లేదు. శ్రీకర్‌కి పిల్లాడిని కనాలని నిర్ణయించుకుంది. కన్సీవ్ కాలేదు.

నెలలూ..సంవత్సరాలూ గడిచిపోయాయి.

అతడికి వారసుణ్ణి ఇవ్వాలని తనకు తపన పెరిగింది కానీ...ఫలితం లేకుండా పోతోంది.

శ్రీకర్ తండ్రి కాలం చేశాడు. సమంత తల్లి కూడా కాలం చేసింది.

కన్నీరు మున్నీరైంది సమంత. "శ్రీకర్‌తోనే ఉంటున్నా కదా మావయ్యా! అమ్మ శాంతిస్తుంది కదా.." అంది చిన్నపిల్లలా.

"అమ్మకు నీ పైన ఎప్పుడూ కోపం లేదురా. నువ్వు సంతోషంగా ఉండాలని మాత్రమే తపన పడింది. నువ్వూ శ్రీకర్ అన్యోన్యంగా ఉన్నారు కదా? ఇంతకంటే మాకేం కావాలి..." అన్నాడు రాజారావు.

"నేను... నేను... శ్రీకర్‌కి బిడ్డని ఇవ్వలేకపోతున్నాను" అంది గిల్టీగా...బేలగా...

"భగవంతుడు నిన్ను చల్లగా చూస్తాడులే తల్లీ! మంచి డాక్టరుకి చూపించుకో" అన్నాడు భరోసాగా.

డాక్టర్లు సమంతలో ఏ లోపం లేదని తేల్చారు.

ఏ సేఫ్టీ మెథడ్స్ వాడడం లేదని శ్రీకర్‌కి చెప్పాలనుకుంది. పిల్లల్ని కనేందుకు తాను సిద్ధమేనని చెప్పాలనుకుంది. కానీ కన్సీవ్ అయ్యాక చెప్పి థ్రిల్ చేయాలని ఎదురు చూస్తోంది. వారసుణ్ణి ఇస్తానని ఆప్యాయంగా చెప్పాలనుకుంది. కానీ భగవంతుడు ఇలా ఎందుకు చేస్తున్నాడు? అన్న వ్యధ పెరిగిపోయింది. డాక్టర్లు తనలో ఏ లోపం లేదని చెప్పారు.

ఒకరోజు శ్రీకర్‌తో చెప్పింది.

"శ్రీ...పిల్లలు కావాలని నీకు అనిపించడం లేదా? అప్పుడు వెంట పడ్డావు కదా? ఇప్పుడు నేను సిద్ధంగా ఉన్నాను. నీ కోరికను కూడా తీర్చాలనుకుంటున్నాను. నీ వంశాన్ని నిలపాలనుకుంటున్నాను" అంది బిడియంగా, కాస్త సిగ్గు పడుతూ.

"మరేం చేయాలి నేను" నవ్వుతూ అన్నాడు సమంతను దగ్గరకు తీసుకుంటూ.

"మీకు చెప్పలేదు కానీ రెండు మూడేళ్ళుగా నేనే జాగ్రత్తలూ తీసుకోవడం లేదు. నాలో ఏ లోపమూ లేదని డాక్టర్లు అంటున్నారు" అంది అతణ్ణి అల్లుకుపోతూ.

"బహుశా బిడ్డల్ని కనేందుకు సిద్ధంగా లేవని భగవంతుడు ఇలా చేశాడేమో" అన్నాడు నవ్వుతూ.

"ఒకసారి డాక్టర్ దగ్గరకెళితే.." చెప్పబోయింది.

"వద్దు! భగవంతుడిస్తే తీసుకుందాం. లేకపోతే వద్దు. నువ్వే నా పాపవు..." అన్నాడు నుదుటిపై ముద్దు పెట్టుకుంటూ. సమంత కళ్ళల్లో నీళ్ళు...

●●●

అరుణ, దినకర్ కూడా వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడిపోయారు. అప్పుడప్పుడూ ఫోన్ చేస్తుంటుంది అరుణ.

"అరుణా...నాకు పిల్లలు పుట్టరా..?" అడిగింది నిస్పృహగా ఒకసారి.

"ఒకసారి యుఎస్‌కి రాక్కా. ఇక్కడ అడ్వాన్స్ ట్రీట్‌మెంట్స్ ఉన్నాయి కదా? మాకైతే సాధ్యం కాదని డాక్టర్లు తేల్చారు" అంది అరుణ నవ్వుతూ.

సమంత ఒత్తిడిపై యుఎస్ బయలుదేరేందుకు సిద్ధమయ్యాడు శ్రీకర్. మెల్కోటే కూడా యుఎస్‌లోనే ఉన్నాడు. మధ్యలో ఒకసారి ఇండియా వచ్చినప్పుడు కలిసి తన జీవితం గాడిన పడేందుకు కారణమైనందుకు కాళ్ళమీద పడి ధన్యవాదాలు చెప్పింది.

"మే గాడ్ బ్లెస్ యూ రా... నీకు భగవంతుడు అంతా మేలే చేస్తాడు" చెప్పాడు.

ఆఖరి నిమిషంలో ప్రయాణం రద్దు చేసుకున్నాడు శ్రీకర్. "పిల్లల కోసం అక్కడ వరకూ వెళ్ళి ఏ పరీక్షలూ చేయించుకోవాల్సిన అవసరం లేదు. అది దైవ నిర్ణయం" చెప్పాడు. సమంత ఎదురు చెప్పలేదు. మౌనం వహించింది.

గతం...తన స్మృతికి వచ్చింది అని చెప్పాలనుకున్నాడు. ఏదో చెప్పాలని పెదవుల చివర వరకూ వచ్చిన మాటలు మధ్యలోనే ఆగిపోయాయి.

●●●

కాలచక్రం గిర్రున తిరిగింది. పదిహేనేళ్ళు గడిచిపోయాయి. అరుణా, దినకర్‌లు ఇండియాకు తిరిగి ప్రయాణమయ్యారు. ఈసారి వాళ్ళ వెంట పదేళ్ళ పిల్లాడు ఉన్నాడు. వాడి పేరు అభిషేక్ ఆనందరావు. ముద్దుగా అభీ అని పిలవడం అరుణా, దినకర్‌లకు అలవాటు. ఇండియన్ ఆర్ఫనేజ్‌లో పదేళ్ళ క్రితం తెచ్చుకుని పెంచుకుంటున్నారు.

అభిషేక్‌కి రెగ్యులర్‌గా సమంతతో మాట్లాడే అలవాటుంది.

ఇండియాకి రాగానే 'పెద్దమ్మా' అంటూ సమంతను కౌగిలించుకున్నాడు. సమంత మురిసిపోయింది. ఆరోజు అందరి భోజనాలయ్యాక...

అరుణ, సమంత కబుర్లు చెప్పుకుంటున్నారు. అభిషేక్ సమంత ఒడిలో పడుకొని ఉన్నాడు. "పెద్దమ్మా! కథ చెప్పవూ" అంటున్నాడు వాడు. "మీ పెదనాన్నని పిలుస్తాను ఉండరా...ఆయనైతే బోలెడన్ని చెబుతారు" అని లేచి శ్రీకర్ గది ఉన్నవైపు నడిచింది.

శ్రీకర్ ల్యాప్‌టాప్‌లో ఏదో చేస్తున్నాడు. అప్పుడే అక్కడికి వచ్చిన దినకర్... అన్నతో మాట్లాడుతున్నాడు.

కర్కరే అన్న పేరు విన్పించి ఆగిపోయింది సమంత. "కర్కరే కనిపించాడన్నయ్యా" చెప్పాడు.

ఒక నిమిషం ఇబ్బందిగా ముఖం పెట్టాడు శ్రీకర్. "ఎలా ఉన్నాడు తను?" అడిగాడు.

"కేన్సర్‌తో హాస్పిటల్‌లో చేరాడు. అతడికి ట్రీట్‌మెంట్ ఇస్తున్న డాక్టర్ నీ తమ్ముడని తెలిసి ఒక రోజు కాళ్ళమీద పడ్డాడు. తప్పు చేశానన్నాడు. ఐదేళ్ళు జైలు శిక్ష అనుభవించానని, ఆ శిక్ష కూడా చాలదని భగవంతుడు ఈ వ్యాధిని కూడా ఇచ్చాడని ఏడుస్తూ చెప్పాడు.."

"పాపం భగవంతుడు అతణ్ణి ఆ విధంగా కూడా శిక్షించాడా?" అన్నాడు జాలిగా శ్రీకర్.

"మీ అన్నయ్యకు పిల్లలు లేరు కదూ" అన్నాడు.

"అవునని చెప్పాను."

"పుట్టరు! సమంత కోసం పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాడు. ఆ విషయం ఆమెకి చెప్పి ఆపుతానన్నాడు. అప్పటికే సమంత మీద ఉన్న వ్యామోహంతో ట్రక్ డ్రైవర్‌కి డబ్బులిచ్చి యాక్సిడెంట్ చేయించానని ఏడ్చాడు. నాకు చాలా కోపం వచ్చింది. వాణ్ణి చంపేయాలనిపించింది. ఎలాగూ కొద్ది నెలల్లో చనిపోయేవాడిని ఎందుకు చంపడమా?

ఈసారి నవ్వి ఊరుకోలేదు శ్రీకర్. "నీకు నమ్మకం కలిగించేందుకు ఒక జీవితకాలం పట్టింది. మరో జన్మ ఉందో లేదో" అన్నాడు, సమంత తల నిమురుతూ.

ఆమె కనుకొలకుల్లోంచి జాలువారే కన్నీళ్ళు అతడి గుండెను తడిపేస్తున్నాయ్. మళ్ళీ ప్రశ్నించింది "నువ్వెందుకలా చేశావ్?"

"తప్పలేదు. రెండ్రోజుల్లో నువ్వు యుఎస్ వెళ్ళిపోతున్నావని తెలిసి నాకు పిచ్చెక్కిపోయింది. నెక్లెస్ రోడ్‌లో జనం మధ్య కూర్చుని ఏడ్చేశాను.

"ఏమైందని?" ఆదుర్దాగా అడిగారు. "మా అమ్మ చనిపోయిందని" చెప్పాను. నిజానికి అమ్మ పోయినప్పుడు కూడా అలా ఏడ్చానో లేదో తెలీదు. నా వంశాన్ని మరో స్త్రీ ద్వారా నిలుపుకుంటానన్న విశ్వాసంతోనే నాకు దూరమయ్యేందుకు సిద్ధమయ్యావు నువ్వు. నిన్నాపే శక్తి నాకు లేకుండా అని ఆగిపోయాను" చెప్పడం ఆపాడు దినకర్.

సమంత షాకయింది.

ఆ సంభాషణ విని శ్రీకర్ ముఖం భావరహితంగా ఉంది.

"వదిన పిల్లల కోసం అలమటిస్తోంది అన్నయ్యా.. ప్రయత్నిస్తే ఈ వయసులో కూడా మీకు అవకాశం ఉంది. రీకానలైజేషన్ చేయిస్తా" అంటున్నాడు దినకర్.

"వద్దు, ఈ జన్మలో సమంతే నాకు సర్వస్వం" అంటున్నాడు శ్రీకర్.

ఏడుస్తూ కూలబడింది సమంత. ఎంతకీ రాకపోవడంతో వెతుక్కుంటూ వచ్చిన అరుణ "ఏమైందక్కా..." అంటూ దగ్గరకు తీసుకుంది.

స్పృహ తప్పుతున్న సమంతను ఒడిసి పట్టుకున్న చప్పుడుకు దినకర్, శ్రీకర్ పరుగున బయటకు వచ్చారు.

●●●

నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ పట్టాలపై పరుగులు తీస్తోంది. ఏసీ కూపే అది. "మీరెందుకిలా చేశారు?" శ్రీకర్ గుండెలపై తలవాల్చి ఎప్పటికి మల్లే ప్రశ్నించింది సమంత.



శృతి అందుకే చేస్తోందట!

'జనతాగ్యారేజ్'లో ఐటెంసాంగ్‌కి డేట్లు లేవన్న శృతి వెంటనే కొత్త హీరో సినిమాలో ఐటెంసాంగ్‌కి ఓకే చెప్పేసింది. కాకపోతే రెమ్యునరేషన్ వింటే కళ్ళు తిరగడం ఖాయం! ఆ సాంగ్‌కి శృతి రెండుకోట్లు తీసుకుంటోందట! ఓ సినిమా చేసినా శృతికి అంత ఇవ్వడం లేదు. ఐటెంసాంగ్‌కి అంతా? అని ఆశ్చర్యపోతున్నారు సినీ జనాలు. కాకపోతే ఈ పాటలో శృతిని హాట్‌గా కనిపించమని అడిగారట! ప్రత్యేకించి అడగకపోయినా హాట్ హాట్‌గా కనిపించే శృతి ఈ సాంగ్‌లో మరీ హాట్‌గా కనిపించనుందట! రెండు కోట్లకు అవసరమైనంత అందాలు ఆరబోస్తుందన్నమాట అంటున్నారు సినీ జనాలు.

పోయింది. పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాను. 'నా సమంతను వదిలేసెయ్' అని చెప్పడానికే కర్కరే దగ్గరకు వెళ్ళాను. కాళ్ళ మీద పడ్డాను. కర్కరే ఏమీ మాట్లాడలేదు. బ్రతిమాలి బయటకు నడిచాను. ఆపరేషన్ చేసిన దేహం... నిస్సత్తువ... నీరసం... స్టీరింగ్ కంట్రోల్ తప్పుతుందేమో అనుకున్నాను. కానీ కర్కరే పంపిన వాహనం మృత్యువు రూపంలో వస్తుందనుకోలేదు. ఏది ఏమైనా నీ నమ్మకం కోసం జీవితకాలం పెనుగులాడాను..." అన్నాడు మరింత దగ్గరకు తీసుకొని.

రైలు కుదుపులకు మరింత దగ్గరగా జరిగింది సమంత.

"మెనోపాజ్ దశ దాటారు. మీకు పిల్లలు పుట్టడం ఇక సాధ్యం కాదమ్మా..." తన ఫ్యామిలీ డాక్టర్ యశోధర మాటలు గుర్తొచ్చాయి.

బిడ్డలు పుట్టే అవకాశం ఉంటే శ్రీకర్‌తో కొట్లాడి రీకానలైజేషన్ చేయించాలనుకుంది. విధి మరోసారి ఆమెతో ఆడుకుంది.

"మీ నాన్న నీ అందమైన బాల్యాన్ని చిదిమితే.. మా నాన్న అమ్మ లేని మాకు అన్నీ అయ్యాడు. ఒక్కొక్కరికీ ఒక్కో అనుభవం. అందరికీ ఒకలా ఉండదు. అమ్మను కూడా నీలో చూసుకోవాలని పరితపించాను సమంతా...అందుకే నువ్వంటే నాకంత ప్రేమ" శ్రీకర్ మాటలు మదిలో కదిలాయి.

రైలు ఒక్క కుదుపుతో ఆగింది. టీ అమ్ముకునే కుర్రాళ్ళు బోగీలపై ఎగబడ్డారు. నిడదవోలు రైల్వే స్టేషన్. ఆమె జ్ఞాపకాలు సంవత్సరాల తరబడి వెనక్కి వెళ్ళాయి. ఏవో ప్రకంపనలు..వంద రూపాయల నోటిస్తే నవ్వి ఆత్మాభిమానాన్ని ప్రకటించిన టీ అమ్మే కుర్రవాడు గుర్తొచ్చాడు. వాడి తెంపరితనం గుర్తొచ్చింది. కళ్ళలో ధీమా, ముఖంలో ఆత్మవిశ్వాసం ప్రతిఫలించిన వాడి రూపం కదలాడింది. ఇప్పుడు ఎంత వాడయ్యుంటాడు వాడు?

ఇంకా టీ అమ్ముతూనే ఉంటాడా? ఎంత బాగా కన్పించాడు వాడు. చుక్కల్లో చంద్రుడిలా! ఎన్నోసార్లు దిగి వాకబు చేయాలనుకుంది. రైలు తక్కువ సమయం ఆగే పరిస్థితి ఉండడంతో సాహసం చేయలేకపోయేది. ఈసారి ఎందుకో దృఢంగా అన్పించింది వాడు ఇదే స్టేషన్‌లో పని చేస్తున్నాడేమోనని! వాణ్ణి చూడాలి అనుకుంది.

"శ్రీ... ఒకసారి ఈ స్టేషన్లో దిగుదామా?" అడిగింది సమంత.

"రైలు వెళ్ళిపోతుందేమో రా" అన్నాడు ఆదుర్దాగా.

"పర్వాలేదులే. మరో ట్రైన్‌కో, లేకపోతే బస్‌కో వెళ్దాం" అంది. తన మాటకు ఎదురుచెప్పడం శ్రీకర్‌కి అలవాటు లేదు. "సరే" అన్నాడు.

వడి వడిగా నడుచుకుంటూ రైల్వే క్యాంటీన్ వైపు నడిచింది. "బాబూ చాలా సంవత్సరాల క్రితం... దరిదాపు పదిహేను సంవత్సరాల క్రితం... టీ అమ్మే కుర్రాడు ఈ స్టేషన్‌లోనే ఈ ట్రైన్‌లోనే కనిపించాడు" ఏదో చెబుతోంది.

పిచ్చిదాన్ని చూసినట్టు చూశాడు కౌంటర్‌లోని కుర్రాడు.

శ్రీకర్ వడి వడిగా నడుచుకుంటూ, లగేజీ మోసుకుంటూ క్యాంటీన్ దగ్గరకు వచ్చాడు.

లోపల్నించి ఏదో స్వరం వినిపించింది. "ఎవర్రా.." అంటున్నాడా వ్యక్తి.

"ఎవరో సార్... పదేళ్ళ క్రితం టీ అమ్మే కుర్రాడట. ఈమెకి పరిచయమయ్యాడట.." చెబుతున్నాడు వాడు. లోపల్నించి పాతికేళ్ళ యువకుడు "అవునా?" అంటూ బయటికి వచ్చాడు.

ఆ కుర్రాణ్ణి పోల్చుకోవడానికి శ్రమ పడుతోంది సమంత. అతడే ముందుగా గుర్తుపట్టాడు.

"అక్కా... వంద రూపాయల నోటివ్వబోయిన అక్కవు కదూ..." అంటున్నాడతను.

"అవున్రా... నువ్వే కదా" అంది సంభ్రమాశ్చర్యాలతో.

"అవునక్కా! ఇప్పుడు నేనే క్యాంటీన్ ఓనర్ని. ఎన్నాళ్ళయిందక్కా నిన్ను చూసి?" అతడి కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. "ఎక్కడదాకా వెళుతున్నావక్కా?"

"ఇదిగో ఈ ట్రైన్‌కేరా. అమ్మ సంవత్సరీకం. ప్రతి ఏడాది ఊరికి వెళ్తాను" చెప్పింది.

శ్రీకర్‌ని చూస్తూ "ఎవరక్కా...బావగారా?" అడిగాడు ఒక నిమిషం అతణ్ణే చూస్తూ.

"బావగారు మాత్రమే కాదురా... నువ్వు అంగీకరిస్తే నీకు ఆయన నాన్న... నేను అమ్మను అవుతాను" అంది.

షాకయ్యాడు అతను.

"నిన్ను దత్తత తీసుకోవాలన్న ఆలోచన ఇప్పుడే మెరుపులా వచ్చిందిరా. నీ చేత పెద్ద హోటల్ పెట్టిస్తాను." భావోద్వేగంతో అంది సమంత.

శ్రీకర్‌కి ఏమీ అర్థం కావట్లేదు. అయోమయంగా చూస్తున్నాడు... వింటున్నాడు.

అతడు చప్పున సమంత కాళ్ళ మీద పడి..." చాలక్కా. అమ్మని గుర్తుచేశావు. నన్నీ స్థితిలో చూసి సంతోషపడలేకపోయిన అమ్మని, నాకు భౌతికంగా దూరమైన అమ్మని గుర్తు చేశావ్. ఈ తృప్తి చాలక్కా! నేను ఇలాగే పైకి వస్తాను. నువ్వు గర్వపడే స్థితికి వస్తాను. అమ్మ సంవత్సరీకానికి నేను కూడా వస్తాను. ఊరిపేరు, అడ్రస్ చెప్పక్కా" అన్నాడు. అదే ఆత్మాభిమానం ప్రదర్శించాడు అతడు.

ట్రైన్ వెళుతుందన్న హడావిడిలో శ్రీకర్ అడ్రస్ రాసిచ్చాడు.

తృప్తిగా చూసింది సమంత అతణ్ణి. ఆప్యాయంగా అతడి తల నిమిరింది. "నీ పేరేంట్రా?" అడిగింది.

"సత్యమక్కా... సత్యనారాయణ" చెప్పాడు అతడు.

రైలు బయలుదేరడానికి గార్డు పచ్చజెండా ఊపాడు. శ్రీకర్ ముఖంలో ఆత్రుత గుర్తించి, "అరేయ్, అక్కావాళ్లు ఎక్కేవరకూ ట్రైన్ ఆపమని గార్డు బాబాయ్‌కి చెప్పిరారా" పురమాయించాడు సత్యం.

సమంత కళ్ళల్లో చాలా కాలం తర్వాత వెలుగు కనిపించింది.

•••

గుంటూరు రైల్వేస్టేషన్లో రైలు ఆగింది. పెద్దమ్మ సులోచన కొడుకు కేశవుడు సమంత దంపతులను రిసీవ్ చేసుకోవడానికి వచ్చాడు. అక్క కాళ్ళకి స్టేషన్లో దండం పెట్టాడు.

అతడి వెనక ఉన్న అటెండర్, ప్రయాణికులు విస్తుపోయి చూస్తున్నారు. పోలీస్ సిబ్బంది సరేసరి.

"అరేయ్, నువ్విప్పుడు డిప్యూటీ కలెక్టర్‌విరా... ఈ పాదాభివందనాలేమిటి?" అంది కాస్త అసహనంగా.

"ఇదంతా నీ భిక్షేనక్కా. నీ తోడ్పాటు లేకపోతే బట్టల కొట్లో గుమాస్తాగా బ్రతుకుతూ ఉండేవాణ్ణి" అంటున్నాడతను.

పీజీ తర్వాత గ్రూప్ వన్ రాయమని ప్రోత్సహించి ఆర్థికంగా అండగా నిలిచింది సమంత. దాని తాలుకూ కృతజ్ఞత కేశవుడిలో కనిపిస్తోంది. శ్రీకర్ హృదయం ఆనందంతో ఉప్పొంగి కళ్ళల్లో బాష్పాలుగా నిలిచాయి. అప్పుడు అనుకున్నాడు అతడు...

'సమంత ఎట్ ది రేట్ ఆఫ్ లవ్!'

(అయిపోయింది) D

ఎం. వెంకటేశ్వరరావు

డాక్టర్ మాధురి I.A.S

సీరియల్

వచ్చేవారమే ప్రారంభం

వంటలు

అంజీర్ వెరైటీలు

భిన్న రుచుల సమ్మేళనమైన అంజీర్ ఆరోగ్య రీత్యా చాలా ప్రాధాన్యం కలిగి ఉంది. మెత్తగా, తియ్యగా, మధురంగా ఉండే ఈ పండులో అన్నీ ఆరోగ్యాన్ని పెంచే లక్షణాలే. దీనిని ఎండబెట్టి డ్రైఫ్రూట్‌గా వాడుతుంటారు. ఇందులో కొవ్వు, పిండి పదార్థాలు తక్కువగానూ, ఖనిజాలు, పీచు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. మరి అంతటి ఆరోగ్యాన్నిచ్చే అత్తిపండుతో స్పెషల్ వెరైటీలు మీకోసం...

జామ్

కావలసిన పదార్థాలు: అంజీర్ - కిలో, పంచదార - 700 గ్రా, కమలాపండు - 1, కమలా రసం - అరకప్పు

తయారుచేసే పద్ధతి: అంజీర్‌లను నాలుగు ముక్కలుగా కట్ చేసి పంచదార కలిపి ఒక రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి, తరువాతి రోజు చిన్న మంటపై ఉడికించాలి. మిశ్రమం చిక్కబడ్డాక కట్ చేసిన కమలాపండు ముక్కలు వేసి 15 నిమిషాలు ఉంచి కమలా రసం కలిపి దించేయాలి. బ్రెడ్‌తో పాటు తినడానికి చాలా రుచిగా ఉండే జామ్ తయారైనట్లే.

జ్యూస్

కావలసిన పదార్థాలు: అంజీర్ డ్రైఫ్రూట్స్ - 4, నీరు - ఒక కప్పు, బెల్లం - ఒక టేబుల్ స్పూన్, యాలకులు - 2, అల్లం - అంగుళం ముక్క, తులసి ఆకులు - 5 లేదా 6

తయారీ పద్ధతి: అంజీర్‌ని అరకప్పు నీటిలో దాదాపు రెండు గంటలు నానబెట్టి చేత్తో చిదిమి నీటిలో కరిగించాలి. మరో కప్పు నీటిలో బెల్లం వేడిచేసి తులసి ఆకులు, యాలకులు, అల్లం వేసి మూతపెట్టాలి. గంట తర్వాత బెల్లం నీటిని వడకట్టి, కరిగిన అంజీర్ నీటిలో కలుపుకుంటే తాగడానికి అంజీర్ జ్యూస్ రెడీ.

అంజీర్, ఖర్జూరం రోల్

కావలసిన పదార్థాలు: అంజీర్ - 20, గింజల్లేని ఖర్జూరాలు - ఒకటిన్నర కప్పు, బాదం, జీడిపప్పు పలుకులు - రెండూ కలిపి అరకప్పు, యాలకుల పొడి - కొద్దిగా, కొబ్బరి తురుము - ముప్పావు కప్పు, పల్చని ప్లాస్టిక్ కవర్లు - కొన్ని

తయారీ పద్ధతి: అంజీర్ ముక్కల్ని గంట ముందు నీళ్ళల్లో నానబెట్టుకోవాలి. ఖర్జూరాలను ముక్కల్లా కోసుకోవాలి. నానబెట్టిన అంజీర్‌లను నీళ్ళు లేకుండా తీసుకుని మిక్సీలో వేసి మిశ్రమంలా చేసుకోవాలి. తరువాత ఖర్జూరం ముక్కల్ని కూడా వేసుకుని మెత్తని మిశ్రమంలా గ్రైండ్ చేసుకోవాలి. జీడిపప్పు, బాదం పలుకుల్లో సగం విడిగా తీసుకుని ఖర్జూర మిశ్రమంలో కలపాలి. అలాగే కొబ్బరిపొడి, యాలకుల పొడిని కూడా ఖర్జూర మిశ్రమంలో వేసుకుని బాగా కలిపితే గట్టి ముద్దలా అవుతుంది. ఇప్పుడు ఖర్జూర మిశ్రమాన్ని తీసుకుని ప్లాస్టిక్ కవర్‌పై ఉంచి చేత్తో చిన్నసైజు చపాతీలా తట్టాలి. ఇందులో బాదం, జీడిపప్పు పలుకుల్ని కొద్దిగా వేసి రోల్‌లా చుట్టేయాలి. ఇదేవిధంగా మిగిలిన మిశ్రమాన్నీ చేసుకోవాలి. ఈ రోల్స్‌ని ఓ రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచేయాలి. ఆ తరువాత అలాగే తీసుకోవచ్చు. లేదంటే చక్రాల్లా కోసినా చూడ్డానికి బాగుంటుంది.

కేక్

కావలసిన పదార్థాలు: అంజీర్ - 4 (అర ముక్కలుగా కట్ చేయాలి), వెన్న - అరకప్పు, పంచదార పొడి - రెండు కప్పులు, గుడ్లు - 4, మైదా - ఒక కప్పు, బేకింగ్ పౌడర్ - అర టీ స్పూన్, బాదం పలుకులు - అరకప్పు, దాల్చినచెక్క పొడి - అర టీ స్పూన్

తయారీ పద్ధతి: కేక్ టిన్ తీసుకుని అడుగున వెన్న రాసి, అక్కడక్కడ అంజీర్‌లను బోర్లించాలి. వేరే గిన్నె తీసుకుని వెన్న, పంచదార, గుడ్లు, బేకింగ్ పౌడర్, బాదంపలుకులు, దాల్చినచెక్కపొడి అన్నీ తీసుకుని, బాగా కలిసేలా గిలక్కొట్టాలి. ఈ మిశ్రమాన్ని కేక్ టిన్‌లో పోసి 350 డిగ్రీల వద్ద ప్రీహీట్ చేసున్న అవెన్‌లో ఉంచాలి. టూత్‌పిక్‌తో చెక్ చేసుకుని, చల్లారిన తర్వాత ముక్కలుగా కట్ చేసుకోవాలి (అవెన్ లేనివాళ్ళు కేక్‌పాన్‌లో కూడా చేసుకోవచ్చు).

అంజీర్ కా మీఠా

కావలసిన పదార్థాలు: ఎండు అంజీరాలు - కిలో, పాలు - అరలీటర్, పంచదార - అరకిలో, నెయ్యి - 200 గ్రా, కోవా - 200 గ్రా, యాలకుల పొడి - టీ స్పూన్, బాదం, జీడిపప్పు, పిస్తా - అలంకరణకు సరిపడా.

తయారీ పద్ధతి: అంజీరాల్ని బాగా కడగాలి. గిన్నెలో పాలు పోసి మరిగించి దించాలి. కడిగిన అంజీర్ పండ్లను చిన్న చిన్న ముక్కలుగా చేసి పాలల్లో వేసి సుమారు 20 నిమిషాల పాటు నాననివ్వాలి. ఆ తరువాత ఈ మొత్తాన్ని మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. తరువాత ఈ మిశ్రమాన్ని కోవాతో కలపాలి.

బాణలిలో నెయ్యి వేసి కోవా మిశ్రమాన్ని సిమ్‌లో సుమారు అరగంటసేపు కలుపుతూ ఉడికించాలి. అందులోనే పంచదారవేసి మరో పది నిమిషాలపాటు కలుపుతూ ఉండాలి. మిశ్రమం దగ్గరగా అయిన తరువాత నెయ్యి రాసిన ప్లేటులో వేసి బాదం, జీడిపప్పు, పిస్తా పప్పులతో అలంకరించి ఆరాక ముక్కలుగా కోస్తే సరి.

కశ్మీర్ ఏం కాబోతోంది?

కశ్మీర్ సమస్యకు పరిష్కారం ఈసారి కాస్తంత జటిలంగానే ఉంది. సాధ్యమైనంత త్వరలో పరిష్కారమవుతుందా అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

కశ్మీర్‌పై భారత్ ఓ అప్రకటిత యుద్ధంలో మునిగి ఉంది. పైగా ఈ యుద్ధంలో భారత్ దిక్కుతోచని స్థితిలో ఉంది. కశ్మీర్ విషయాన్ని పాలకులు ఎప్పటి మాదిరిగానే తేలికగా తీసుకోవడంవల్ల ఆ దుస్థితి తలెత్తింది. అయితే, బుర్హాన్ వనీ హతమైన తరువాత తలెత్తిన ఈ అల్లర్లు అశాంతిగా మారి రావణ కాష్టంలా మండుతూనే ఉన్నాయితప్ప ఎక్కడా చల్లారే సూచనలు కనిపించడం లేదు. పరిస్థితిని చక్కదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం ఒక పక్క అల్లర్లను అణచివేయడానికి ఆపసోపాలు పడుతూ మరో పక్క రకరకాల వాగ్దానాలు, వరాలు గుప్పిస్తోంది. అయినా దాదాపు రెండు నెలలుగా కశ్మీర్ అశాంతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అక్కడ విధించిన కర్ఫ్యూ అనంతంగా కొనసాగుతూనే ఉంది. ఢిల్లీలో కూడా వేడిపుట్టే వరకూ కేంద్ర ప్రభుత్వం దాదాపు ఉదాసీనంగా ఉంది.

మన రాజకీయ పక్షాలన్నీ కళ్లు మూసుకుని ఉన్నాయి. కశ్మీర్‌లో జరుగుతున్నది అంత సీరియస్ వ్యవహారం కాదనే తమకు తాము సర్దిచెప్పుకుంటున్నాయి. ఇక మన భద్రతా సంస్థల కాళ్లూ చేతుల్ని పాలక పక్షాలు కట్టేసి ఉంచాయి. ఇక మేధావి వర్గాల్లో కొన్ని ప్రభుత్వాలను పెద్ద సైజు భూతాల్లో ప్రజల కళ్ల ముందుంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదీ పరిస్థితి. చివరికి దేశ ప్రాదేశిక సరిహద్దులు ప్రమాదంలో పడ్డాయి. పొరుగు దేశాలు దీన్ని అవకాశంగా తీసుకుని, భయానక పరిస్థితులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఏతావతా, వందలాది యువ ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. నిజానికి, ఇలాంటి దురదృష్టకర పరిస్థితుల్లో దేశంలోని రాజకీయ పక్షాలన్నీ ఒక తాటి మీదకు వచ్చి, దేశాన్ని కాపాడుకుంటాయని ఆశిస్తాం. కానీ, దేశంలో అంతా అందుకు విరుద్ధంగా జరుగుతోంది. మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య అవసరాలే పైచేయి సాధించాయి. రాజకీయ పక్షాలు వాటి స్వప్రయోజనాల కోసం దాలి గుంటలో చేపలు పడుతున్నాయి.

జమ్ము కాశ్మీర్ సమస్య శాంతి భద్రతల సమస్య కాదనీ, అది రాజకీయ పరిష్కారం ద్వారానే సమసిపోతుందనీ ప్రస్తుతం ఒక వాదన ప్రబలుతోంది. మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నాయకత్వంలో ఓ ఎనిమిది మంది సభ్యుల కశ్మీరీ ప్రతినిధి వర్గం ఈ మధ్య ప్రధాని నరేంద్ర మోదీని కలుసుకుని, ప్రస్తుత అశాంతికి రాజకీయ పరిష్కారం కనుగొనకపోవడం ఆశ్చర్యంగా ఉందని వ్యాఖ్యానించింది. కశ్మీర్ సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనాలన్న ఆయన అభిప్రాయానికి కాంగ్రెస్ పార్టీ కూడా వత్తాసు పలికింది. "కశ్మీర్ సమస్య శాంతి భద్రతల సమస్య అనుకుంటే పొరపాటే. కశ్మీర్ సమస్య శాంతి భద్రతల సమస్య కానేకాదు. ఇది రాజకీయ సమస్య. ఈ దిశలో మనం పరిష్కారం గురించి ఆలోచించాలి" అని కాంగ్రెస్ నాయకులు కొందరు సూచించారు.

పరిష్కార మార్గమేమిటి?

రాజకీయ పరిష్కారం అంటే ఏమిటి? కశ్మీర్ విషయంలో ఏమిటా రాజకీయ పరిష్కారం? ప్రధాన స్రవంతి రాజకీయ పక్షాలతో చర్చించి, నమ్మకం పెంచడానికి ప్రయత్నించాలా? ఇటీవల మోదీని కలిసిన ప్రతినిధి వర్గం కూడా రాజకీయ పక్షాలతో చర్చలు జరపాలనే కోరింది. "రాష్ట్రంలో ప్రస్తుత అశాంతిని చల్లార్చడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలకు ఉపక్రమించాలి. ముఖ్యంగా ప్రధాన స్రవంతి రాజకీయ పక్షాలతో చర్చలు జరిపి పరిష్కారం కనుగొనాలి" అని ఆ ప్రతినిధి వర్గం సూచించింది. విచిత్రమేమిటంటే, కేంద్రం ఇప్పటికే వివిధ రాజకీయ పక్షాలతో చర్చలు జరుపుతోంది. అక్కడి పాలక కూటమితో కూడా పలు దఫాలు చర్చలు జరిపింది. అయితే, వివిధ

రివ్యూ

- రాజశుక

రాజకీయ పక్షాలతో చర్చలు జరపాలనడంలో ప్రతినిధి వర్గం ఉద్దేశం వేర్పాటువాదులతో, పాక్ ప్రాయోజిత ఉగ్రవాద వర్గాలతో కూడా చర్చలు జరపాలనే.

అంటే, అశాంతిని వ్యాపింపజేస్తున్న లేక హింసా విధ్వంసకాండలను ప్రోత్సహిస్తున్న వర్గాలతో కూడా భారత ప్రభుత్వం చర్చలు జరపాలని ఒమర్ అబ్దుల్లా నాయకత్వంలోని ప్రతినిధి వర్గం పరోక్షంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తోందన్న మాట. పాక్ సైనిక గూఢచారి సంస్థ (ఐఎస్ఐ) ప్రాయోజిత హురియత్ కాన్ఫరెన్స్, జమ్మతే ఇస్లామి, దుఖ్‌త్రానన్ ఎ మిల్లత్ వంటి వేర్పాటువాద సంస్థలతో కూడా చర్చలు జరపడం రాజకీయ పరిష్కారంగా ప్రతిపక్షాలకు కనిపిస్తోంది. ఈ పార్టీలతో గనుక చర్చలు జరిపితే, కశ్మీర్ అశాంతి సమసిపోతుందనీ, వేర్పాటువాద వర్గాలు ఇక కశ్మీర్ జోలికి రావనీ మన రాజకీయ పార్టీల నాయకులు గట్టి నమ్మకంతో ఉన్నట్టుంది. ఇంత కన్నా దారుణమైన రాజకీయ వ్యూహం మరొకటి ఉండదు. రాజ్యాంగానికి లోబడి కశ్మీర్ సమస్యకు

పరిష్కారం కనుగొనాలని మోదీ ప్రకటించారు. అంటే కశ్మీర్ భారత్‌లో భాగమని ఆయన ఉద్దేశం. కాగా, ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా ఈ సమస్య పరిష్కారానికి మార్గాలు అన్వేషించాలని హురియత్ కాన్ఫరెన్స్ నాయకుడు సయ్యద్ అలీ గిలానీ వెంటనే స్పందించారు. ఇటువంటి పార్టీలతో ఇక చర్చించేదేముంది?



భారత్‌పై కార్గిల్ తరహా యుద్ధానికి పాక్ దిగే అవకాశం లేదు. భారత్‌పై యుద్ధానికి వెళ్లకపోయినా, కనీసం ఇటువంటి అశాంతిని శాశ్వతంగా కొనసాగించాలని పాకిస్థాన్ భావిస్తోంది. భారత్‌ను మూడు విధాలుగా వేధించాలని పాక్ వ్యూహం. హఫీజ్ సయీద్, సయ్యద్ సలాహుద్దీన్ వంటి వేర్పాటువాద నాయకులను ప్రోత్సహించి, భయోత్పాతం సృష్టించడం ఇందులో ఒకటి. హురియత్ వంటి పాకిస్థాన్ అనుకూల వర్గాలను రెచ్చగొట్టి హింసా విధ్వంసకాండలను ఎగదోయడం రెండో వ్యూహం. భారత్ అణచివేత చర్యలకు పాల్పడుతోందంటూ ప్రచారం చేసి, భారత్‌ను ఓ ఉగ్రవాద దేశంగా ప్రపంచం ముందుంచడం మూడో వ్యూహం. కశ్మీర్ అశాంతికి రాజకీయ పరిష్కారం కనుగొనాలనే అభిప్రాయానికి రావడమంటే, ఈ సమస్యను తక్కువగా అంచనా వేయడమే అవుతుంది. అంతేకాక, మన శత్రువుల చేతుల్లోకి వెళ్లడమే అవుతుంది. కశ్మీర్‌లో ఉగ్రవాద చర్యలను పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్నంత కాలం ఈ సమస్యకు రాజకీయ పరిష్కారం సాధ్యం కాదు.

ఎగదోస్తున్న పాకిస్థాన్

కశ్మీర్‌లో అశాంతి కొనసాగించడానికి పాకిస్థాన్ ఈ పది వారాలుగా కనీసం 30 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని విశ్వసనీయ సమాచారం. అందుకే ఈ పర్యాయం అశాంతి నినాదాలు ఒక పట్టాన చల్లారడం లేదు. "అల్లర్లు చేయడానికి, భద్రతా దళాల మీద దాడులు చేయడానికి కశ్మీర్‌లోని యువతకు కోట్లాది రూపాయల నిధులు అందుతున్నాయి" అని నిఘా వర్గాలు బాహాటంగానే చెబుతున్నాయి. పుల్వామా, షోపియాన్, కుల్గామ్, అనంతనాగ్ జిల్లాల్లో పోలీసు స్టేషన్లపై దాడులు జరిగిన తీరునుబట్టి, ఇది కేవలం స్కూలు పిల్లలు, యువకుల వ్యవహారంగా కనిపించడం లేదు. దీని వెనుక పెద్ద ప్రణాళికే ఉన్నట్లు తేలికగా అర్థమవుతోంది. కశ్మీర్‌లో అల్లర్లు ప్రారంభమైన మొదటి 45 రోజుల్లో 70 మంది ప్రాణాలు కోల్పోవడం నిజానికి భద్రతా దళాల సహనానికి అద్దం పడుతోంది. ఇతర దేశాల్లో ఇదే రకమైన అల్లర్లలో వేలాది మంది ప్రాణాలు పోవడాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే ఈ సంఖ్య చాలా తక్కువే. మరణించినవారిలో, గాయపడ్డవారిలో చాలా మంది జవాన్లు కూడా ఉన్నారు! అల్లరి మూకలు పెట్రోల్ బాంబులు, గ్రెనేడ్లతో కూడా పోలీస్ స్టేషన్ల మీద దాడి చేయడం ఆశ్చర్యంగా ఉంది.

కశ్మీరులో గత పదివారాలుగా పాకిస్థాన్ కనీసం 30 కోట్లు ఖర్చుపెట్టి అశాంతిని రావణకాష్టంలా మండించేందుకు యత్నిస్తోంది. కనుచూపు మేరలో ఈ అశాంతి చల్లారే సూచనలు కనిపించడం లేదు. భద్రతా సంస్థల చేతులు కట్టేయడం, రాజకీయ పక్షాలు ఒకేతాటిమీదకు రాకపోవడం, అశాంతిని కొనసాగించేందుకు పాకిస్థాన్ త్రిముఖ వేధింపుల వ్యూహం, కశ్మీర్ నిరుద్యోగ సమస్య వంటివెన్నో దీంతో ముడిపడి ఉన్నాయి.

భద్రతా సిబ్బంది ఇదే స్థాయిలో సహనం ప్రదర్శిస్తూ పోతే, మనం బలహీనులం కావడం ఖాయం. భద్రతా సిబ్బంది సహనాన్ని అవకాశంగా తీసుకుని, అల్లరి మూకలు మరీ రెచ్చిపోతున్నాయి. వారిపై దాడులు ఉధృతం చేస్తున్నాయి. చివరికి రాష్ట్ర పోలీసులు భద్రతారాహిత్యంతో ఇబ్బందులు పడుతున్నారు. వారిని నిరాశా నిస్పృహలు ఆవహిస్తున్నాయి. నాలుగు జిల్లాల్లో ఉన్న 36 పోలీస్ స్టేషన్లలో ఒక్క పోలీస్ స్టేషన్ మాత్రమే అల్లరి మూకలను సమర్థవంతంగా ఎదుర్కోగలిగింది. రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పగల ఒకే ఒక వ్యవస్థ ఈ విధంగా కుంగిపోతే ఇక పరిస్థితిని అదుపు చేయడం ఎలా అన్నది ఇప్పుడు కేంద్రానికి ఓ సమస్యగా మారిపోయింది.

కశ్మీర్ అల్లర్లు, అశాంతి రాష్ట్రమంతటికీ విస్తరించకపోవడం ఒక విధంగా అదృష్టమే. జమ్ము, లడఖ్ ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. ఒక్క కశ్మీర్‌లో మాత్రమే అందులోనూ కొన్ని జిల్లాలలో మాత్రమే ఈ అశాంతి వ్యాపించి ఉంది. అల్లరి మూకలు ఆజాదీ అని నినాదాలు చేయవచ్చు కానీ, అవి రాష్ట్రానికంతటికీ వర్తించవు. ఇక కశ్మీర్ అశాంతికి పాకిస్థాన్ నుంచి తప్ప మరెక్కడ నుంచీ మద్దతు లభించడం లేదు. ప్రపంచ దేశాల మద్దతు కూడా ఉంటే తప్ప, కశ్మీర్ ఆజాదీ ఉద్యమం విజయం సాధించే అవకాశం లేదు. కశ్మీర్‌లో అసలు సమస్య నిరుద్యోగం. ఇది అధిక జనాభా వల్ల తలెత్తిన సమస్య. కశ్మీర్‌లో తరచూ శాంతి భద్రతల సమస్య తలెత్తుతున్నందువల్ల పర్యాటకులు, పెట్టుబడులు దూరంగా ఉండాల్సి వస్తోంది. పెట్టుబడులు వస్తే తప్ప నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు.

ప్రస్తుత సమస్యకు పరిష్కారం కనుచూపు మేరలో లేనట్టు కనిపిస్తోంది. హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వచ్చి వెళ్లిన తరువాత కూడా సమస్య పరిష్కారం కాలేదు. అనేక పర్యాయాలు కశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ఢిల్లీ వచ్చి వెళ్లిన తరువాత కూడా సమస్యకు పరిష్కారం కనిపించ లేదు. అయితే, నిపుణుల సలహా ఏమిటంటే దీనికి రెండు పరిష్కార మార్గాలున్నాయి. ఒకటి, ఈ అల్లరి ఎంతకాలం కొనసాగుతుందో అంత కాలం కొనసాగించడం. అంటే, హింసా విధ్వంసకాండలతో అల్లరి మూకలు అలసిపోయేటట్టు చేయడమన్న మాట. రెండవది, అల్లర్ల వెనుక ఉన్నవారితో మాట్లాడడం లేదా గట్టి చర్యలు తీసుకోవడం. కశ్మీర్ వెళ్లి వచ్చిన రాజ్‌నాథ్ సింగ్ ఈసారి కశ్మీరీ ప్రజలకు అంగీకారయోగ్యమైన పరిష్కారంతో ముందుకు రావాల్సిందే.





సార్డీనియా నక్క

నోబెల్ కథలు

-గ్రేజియా డిలెడ్డా

మే నెల... వేసవికాలం మొదలైంది. పండుటాకులాంటి టోమాస్ ఎప్పటిలానే ఇంటి వరండాలో కూర్చున్నాడు. నిజం చెప్పాలంటే గత పదేళ్ళుగా అదేవరస. అతడి దినచర్య చెక్కుచెదరలేదు. కొండవాలులో ఊరి చివర ఉంది టోమాస్ ఇల్లు. అతనికి నల్లకుక్క ఒకవైపు, పసుపు రంగు పిల్లి మరోవైపు ఎప్పటిలానే కూర్చున్నాయి. తన చుట్టూ ఉన్న చెట్టూ చేమా లాగానే టోమాస్ కూడా కదలకుండా మెదలకుండా రాయిలా కూర్చుండిపోయాడు.

రాత్రుళ్ళు పచ్చని పొలాల పైనుంచి వీచే పైరగాలి, సముద్రం మీదనుంచి పైకి తేలి వచ్చే చంద్రుడు, సుదూరంగా కనిపించే కొండల వరుస, వాటిని ఆనుకున్న ఆకుపచ్చని లోయలు చూసినప్పుడు మాత్రం టోమాస్‌కి తన చిన్నప్పటి రోజులు గుర్తుకు వస్తాయి. అతనికి ఎప్పుడూ అంతగా మాట్లాడే అలవాటులేదు. టోమాస్ మనుమరాలు జెనా. అతన్ని పడుకోమని చెప్పడానికి వరండాలో కుర్చీ దగ్గరకు వచ్చి కదలకుండా రాయిలా బిగుసుకుపోయిన టోమాస్‌ని చూసి చనిపోయాడని భయపడింది. పక్కింటి జియాలెనార్డా సహాయంతో టోమాస్‌ని అతికష్టం మీద లేపి ఇంట్లోకి తీసుకువచ్చి నెగడు ముందు పడుకోబెట్టింది జెనా.

"తాత శవంలా బిగుసుకుపోయాడు, డాక్టర్‌ని పిలవడం మంచిదేమో అనుకుంటున్నాను జియా లెనార్డా" అంది జెనా.

"డాక్టరు ఊళ్ళో లేడు. చెవికి సంబంధించిన వ్యాధుల మీద అధ్యయనానికి రెండు నెలలు సెలవు మీద వెళ్ళాడు. తన పొలాలకి కౌలు చెల్లించమని ఏ కౌలుదారును అడిగినా వినిపించుకోవడం లేదట. అందుకని వ్యాధుల అధ్యయనానికి వెళ్ళాట్ట. ఆ పొలాలన్నీ అతను ఇక్కడి వాళ్ళ డబ్బులతో కొనుక్కున్నవేగా. ఆయన స్థానంలో వచ్చిన పట్నం డాక్టరు తనేదో రాజుగారి ఆస్థాన వైద్యుడిని అన్నట్టు మాట్లాడుతూ ఉంటాడు. పిలిస్తే ఆయన వస్తాడో రాడో మరి".

"ఏది ఏమైనా ఆయన రాక తప్పదు లెనార్డా. ఆయన మన ఇంటికి వచ్చి తాతయ్యను చూసినందుకు ఇరవై లైర్‌లు తీసుకుంటాడట" అంది జెనా.

లెనార్డా డాక్టరు కోసం బయలుదేరింది. కొత్తగా వచ్చిన డాక్టరు అక్కడికి దగ్గరలోనే తోటలో ఉన్న బంగ్లాలో ఉంటాడు. ఊరు మొత్తం మీద అదే మంచి ఇల్లు. దాన్ని ఊరు అనేదానికన్నా చిన్న పట్నం అనొచ్చు. అయినా పెద్దపట్నాల్లో ఉండే అవలక్షణాలన్నీ దానికి కూడా వచ్చాయి. కొద్దిపాటి సౌకర్యాలు, వాటిని మించిన నేరాలు, హంతకులు, వ్యభిచారులు, పేకాట క్లబ్బులు అన్నీ ఉన్నాయి.

జియాలెనార్డా వెళ్ళే సమయానికి డాక్టరు ఏదో పుస్తకం చదువుకుంటూ కూర్చున్నాడు. అతను దీక్షగా చదువుతూ ఉండటంతో అది ఏదో వైద్యగ్రంథం అయ్యుండొచ్చని లెనార్డా అనుకుంది. లెనార్డాని చూడగానే డాక్టరు పుస్తకం మూసేసి ఆమె వెంట వచ్చాడు. కొండగుట్టలు, ఎత్తు పల్లాలతో నిండినదారిలో వాళ్ళు నడవడం మొదలుపెట్టారు. వెన్నెల వెలుగుల్లో పర్వత శిఖరాలు వెండి కొండల్లా ఉన్నాయి. పర్వతలోయలనుంచి గొర్రెలమందల తాలూకూ ఘాటు వాసనలు తేలి వస్తున్నాయి. టోమాస్ ఇంటి ఆవరణ అంతా గడ్డివాసన, సబ్జా మొక్కల వాసనతో అలుముకుపోయింది. పిట్టగోడలపై నుంచి పూర్ణచంద్రుడు సిగపై తారను అలంకరించుకుని మరీ సాక్షాత్కరించాడు. వెన్నెల వెలుగులో ఒక చక్కటి సన్నటి అమ్మాయి ఆవరణలో నిలబడి డాక్టరుకి కనిపించింది. డాక్టరుని చూడగానే ఆమె ఇంట్లోకి వెళ్ళి దీపం తీసుకువచ్చి తాత పక్కన ఉంచింది. లెనార్డా డాక్టరుకి కుర్చీ కోసం పరుగుపెట్టింది.

జెనా తలెత్తి డాక్టరు వంక చూసింది. డాక్టరు హృదయంలో ఏదో కదలిక. అంత అందమైన యువతిని అంతకు ముందెప్పుడూ చూడలేదని డాక్టరుకి అనిపించింది. ఆమె చూపు అతన్ని కట్టిపడేసింది. డాక్టరు తనని నఖశిఖ పర్యంతం చూడడం గమనించి జెనా తలవంచుకుంది. అయితే డాక్టరు అడుగుతున్న రకరకాల ప్రశ్నలకు తాత సమాధానం చెప్పకపోవడం చూసి "ఆయనకు ఇరవై ఏళ్ళ నుంచీ చెముడు, ఏమీ వినపడదు" అంది.

ఆ ఇంట్లో వృద్ధుడికి చికిత్స చేయడానికి వెళ్ళాడు ఊరి డాక్టరు. అతడి మనవరాలిని చూసి ప్రేమలో పడ్డాడు. అప్పటి నుంచి అతను వైద్యం వంకతో ఆ ఇంటిచుట్టూ తిరగడం మొదలెట్టాడు. ఇంతలో గొర్రెల బొచ్చును కత్తిరించే పండుగ రానే వచ్చింది. ఆ పండుగరోజు డాక్టరు, ఆమె కలిసి ఏం చేశారు? విషం తెచ్చి ఇమ్మని డాక్టర్ని ఆమె ఎందుకు అడిగింది? ఎవర్నైనా చంపాలనుకుంటోందా? ఆమె దాచిన రహస్యాలేంటి?

గ్రేజియా డిలెడ్డా 27 సెప్టెంబరు 1871లో ఇటలీలో జన్మించారు. 1926లో సాహిత్యంలో నోబెల్ బహుమతి సంపాదించారు. 15 ఆగస్టు 1936లో 64వ యేట మరణించారు.

"చెముడని చెప్పాలి కదా మరి. సరే. కనీసం కొంచెం వేడి నీళ్ళు అన్నా తేగలవా? ఆయన కాళ్ళు గడ్డకట్టుకుపోయాయి" డాక్టరు అన్నాడు.

"కాళ్ళు తడపడమా? కష్టమేమో. ఆయన ఎనిమిది నెలల నుంచీ కనీసం బూట్లు కూడా విప్పలేదు" లెనార్డా అంది.

"సరే. ఈయన్ని ఇక్కడే ఉంచేస్తారా?"

"ఇంకెక్కడ ఉంచుతాం? ఆయన ఎప్పుడూ ఇక్కడే నిద్రపోతాడు" జెనా చెప్పింది.

డాక్టరు కాగితం మీద కొన్ని మందులు రాసి జెనాకిచ్చి చుట్టూరా పరిసరాల్ని చూస్తూ ఉండిపోయాడు. ఆ చోటు అంతా నల్లటి గుహలా ఉంది. గదిలో ఉన్న వస్తువులన్నీ దారిద్ర్యానికి చిహ్నాలుగా ఉన్నాయి. తెల్లటి సన్నటి ఆ అందమైన అమ్మాయి మీద అతనికి జాలి కలిగింది. 'బురదలో విరిసిన పద్మం' అనుకున్నాడు.

"ముసలాయనకు పుష్టికరమైన ఆహారం దొరుకుతున్నట్టు లేదు. నిజానికి నువ్వు కూడా సరైన తిండి తింటున్నట్టు అనిపించడం లేదు. మీరిద్దరూ మంచిగా తిండి తినాలి. మీకు భరించగలిగిన స్తోమత ఉన్నట్టయితే.."

జెనాకు ఆయన చెప్పదలుచుకున్నది అర్థమైంది.

"మేం ఏదైనా చెయ్యగలం" ఆమె గొంతులో తిరస్కారం ధ్వనించింది. డాక్టరు ఇంకేమీ అనకుండా వెళ్ళిపోయాడు.

డాక్టరు తిరిగి గుట్టలెక్కి తన ఇంటికి చేరాడు. విస్టారియా పూల సువాసన పరిసరాల్ని మత్తెక్కిస్తోంది. డాక్టరు ఇంటికి వచ్చే సమయానికి పనిమనిషి ఇల్లు ఊడుస్తోంది. జెనా విలక్షణ రూపం ఇంకా డాక్టరు కళ్ళముందే కదలాడుతోంది.

"ముసలి టోమాస్ తెలుసా నీకు?" పనిమనిషిని అడిగాడు.

"టోమాస్ గురించి తెలియని వాళ్ళెవరు? జెనాను పెళ్ళి చేసుకోవడానికి ఎక్కడెక్కడివాళ్ళో ఎగబడుతున్నారు".

“అవునా! జెనా అందంగా ఉంటుంది. కానీ ఆమెను ఇంతకుముందు చూడలేదే?”

“బైటకు పెద్దగా రాదు. రావాల్సిన అవసరం కూడా లేదు. ఇంట్లో ఉన్నా గులాబీల సువాసన బైటకు తెలుస్తుంది కదా. జెనాను ఒక్కసారి చూసిపోవాలని విదేశాల నుంచి కూడా వస్తుంటారు” ముసలి పని మనిషి అంది.

“ఏంటి? ఆమె అందం గురించి ఊళ్లో ఏమన్నా టముకు వేయించారా?” డాక్టరు వ్యంగ్యంగా అడిగాడు.

“ఆమె అందం ఒక్కటేకాదు. ముసలి టోమాస్ దగ్గర చాలా డబ్బుంది. ఎంత ఉందో అతనికే తెలీదు. పెద్దపెద్ద పంటపొలాలు ఉన్నాయి. ఆ డబ్బంతా ఎక్కడో దాచి పెట్టాడు. అది ఎక్కడ ఉందో ఒక్క జెనాకే తెలుసు. అందుకే జెనా డబ్బున్న వాళ్ళని తప్ప ఎంత గొప్పవాళ్ళయినా లెక్క చెయ్యదు”.

“ఈ డబ్బంతా ఎక్కడి నుంచి వచ్చింది”.

“ఎక్కడినుంచీ అంటే అట్లా వచ్చింది. టోమాస్ యువకుడిగా ఉన్నప్పుడు బందిపోట్ల ముఠాలో కొంతకాలం ఉన్నాడని అందరూ అంటుంటారు. అప్పుడు వాళ్ళందరూ సంచులతో బంగారు నాణాలు తెచ్చేవాళ్ళట”.

“మేం ఏదన్నా చెయ్యగలం” అని జెనా అంత తిరస్కారంగా ఎందుకు అన్నదో డాక్టరుకి అర్థమైంది.

రెండోసారి మళ్ళీ డాక్టరు వెళ్ళే సమయానికి టోమాస్ చాపమీద కూర్చుని బార్లీతో చేసిన రొట్టె నీళ్ళలో ముంచి తింటున్నాడు. అతనికి చెరో పక్కా పిల్లి, కుక్క పడుకుని ఉన్నాయి. టోమాస్‌నుంచి ఉన్నితోళ్ళ వాసనని మోసుకువస్తోంది గాలి.

“ఎలా ఉంది?” డాక్టరు అడిగాడు.

“చూస్తున్నారుగా” జెనా గొంతులో మళ్ళీ అదే తిరస్కారం.

“అవును, చూస్తున్నాను. టోమాస్! ఇప్పుడు నీ వయసెంత?”

జెనా తాత మీదకు వంగి వేళ్ళు చూపిస్తూ గట్టిగా చెప్పింది.

“వయసా? తొంభై ఏళ్ళు” టోమాస్ చెప్పాడు.

“మంచిది. మీరు నిండునూరేళ్ళు జీవించాలి. అన్నట్టు జెనా నువ్వు ఇక్కడ ఒంటరిగా ఒక్కదానివే ఉంటావా?” డాక్టరు అడిగాడు.

తన బంధువులు, మామలు, బాబాయిలు, అత్తలు, వాళ్ళ పిల్లలు అందరూ ఎలా చనిపోయారో ఆమె చెప్పింది. చావుకి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వకుండా అది ఏదో మామూలు విషయం అన్నట్టు ఆమె చెప్పడం డాక్టరు దృష్టిని ఆకర్షించింది. చివరికి డాక్టరు ముసలాయన వైపు తిరిగాడు.

‘మీరు మీ అలవాట్లన్నీ మార్చుకోవాలి. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి. మాంసం ఉడికించి తినండి. మంచి వైన్ తాగండి. జెనా కాస్త సంతోషంగా గడిపేలా చూడండి” డాక్టరు చెప్పాడు.

“ఆయన ఎప్పుడు తిరిగి వస్తాడు” టోమాస్ అడిగాడు.

టోమాస్ పాత డాక్టరు గురించి అడుగుతున్నాడని, అతను వస్తే చెముడు బాగు చేయించుకోవాలనుకుంటున్నాడని జెనా చెప్పింది. డాక్టరు ఆ చిన్న పట్నంలో ఇంకొకటి కూడా గమనించాడు. పేద వాళ్ళు శుభ్రంగా ఉండడం, డబ్బున్న వాళ్ళు పరిశుభ్రత గురించి నిర్లక్ష్యంగా ఉండడం కనిపించింది.

జియా లెనార్డాకు కూడా చాలా ఆస్తి ఉందని, గొర్రెల మందలున్నాయని డాక్టరుకి తెలిసింది. అయితే ఆమె కూడా పని మనిషిలాగే ఉంటుంది. నలభైమూడేళ్ళ లెనార్డా ఇరవై ఏళ్ళ అందమైన యువకుడిని పెళ్ళి చేసుకుంది. ఓ రోజు డాక్టరు జెనా ఇంటికి వచ్చినప్పుడు లెనార్డా ఆయన్ని పట్టుకుంది.

“డాక్టరు గారూ, మీరు నాకో చిన్నసాయం చేసి పెట్టాలి. నా భర్త జాకూ సైన్యంలో ఉన్నాడు. ఇది గొర్రెలకు బొచ్చు కత్తిరించే సమయం. తను ఇంటికి రావడం నాకు చాలా అవసరం. మీకు అక్కడ ఎవరన్నా తెలిసిన వాళ్ళున్నారా?”

“ఎవరూ లేరు” డాక్టరు చెప్పాడు.

“అంతకు ముందున్న డాక్టరు ఎప్పుడూ అధికారులతో చెబుతాననేవాడు. ఎవరికీ చెప్పలేదు. జాకూ చాలా అందంగా ఉంటాడు. కొంచెం ప్రోత్సాహం ఇస్తే చాలు ఏదైనా చేయగలడు” లెనార్డా మొదలుపెట్టింది.

“అందంగా, మంచిగా ఉన్నంత మాత్రాన లోకంలో మనం కోరుకున్నవన్నీ దొరకవు లెనార్డా” అన్నాడు డాక్టరు.

తన ఇంటికి వెళ్ళేదారి పొడవునా జెనా గురించి డాక్టరు ఆలోచిస్తూనే ఉన్నాడు. యువకుడిగా ఉన్నప్పుడు ఈ డాక్టరు అందంగా మంచిగా ఉండేవాడు. అయితే అతనికి ప్రేమా, డబ్బు చివరికి ఆనందం కూడా దక్కలేదు. నిజానికి అతను వాటికోసం ప్రయత్నించలేదు. వాటంతట అవే తనకు వచ్చిచేరాలని అనుకున్నాడు. వాటికోసం ఎదురు చూసి విసిగిపోయాడు. వాటిని వెతుకుతూ లోకం మీదకు బయలుదేరాడు. అయితే వాటిని కొనలేమని చివరికి అతనికి అర్థమైంది. అతని దగ్గర డబ్బు కూడా అయిపోవచ్చింది. దానితో అతను చివరికి మళ్ళీ తన రోగుల దగ్గరకు వచ్చాడు. వాళ్ళతో సరదాగా మాట్లాడుతూ, వ్యాహ్యాళికి వెళుతూ, ఫ్రెంచి నవలలు చదువుతూ కాలక్షేపం చేస్తూ వస్తున్నాడు.

అయితే డాక్టరు జెనా ఇంటిచుట్టూ తిరగడం చూసిన లెనార్డా మాత్రం అందం ఏదైనా చేయగలదని, చేయించగలదని నమ్ముతూనే ఉంది. ఆమె ఒకరోజు జెనాను పట్టుకుని జాకూని ఇంటికి రప్పించేందుకు డాక్టరుకు సిఫార్సు చేయమని అడిగింది. జెనా మాట్లాడకుండా ఉండిపోయింది. మర్నాడు డాక్టరు వచ్చినప్పుడు ఆమె ఆ విషయం ఈ విషయం మాట్లాడింది తప్ప జాకూ గురించి చెప్పలేదు. గొర్రెలబొచ్చు కత్తిరించడాన్ని ఊళ్ళో ఒక పండు

గలా చేసుకుంటారని ఈ పండుగకు జాకూ రాక పోవడం లోటుగా ఉంటుందని డాక్టరుని పీడించ సాగింది లెనార్డా. డాక్టరు విసిగిపోయాడు.

"లెనార్డా నీకో నిజం చెప్పనా! నువ్వు జబ్బు పడితేనే వాళ్ళు జాకూకు సెలవు ఇస్తారు. నువ్వు చూస్తేనేమో పిడిరాయిలా ఉన్నావు. మరి సెలవు ఎలా వస్తుంది?" అంటూ డాక్టరు విసుక్కున్నాడు.

ఇక అక్కడ నుంచీ లెనార్డా తనకున్న జబ్బులన్నింటినీ ఏకరువు పెట్టింది. దానితో డాక్టరు సర్టిఫికెట్ ఇవ్వడంతోపాటు ఆమెకు కొన్ని మందులు కూడా ఇచ్చాడు. ఇదంతా చూస్తున్న జెనా, ఆ మందులన్నీ పరీక్షించి "ఇది విషం కాదు కదా" అని లెనార్డాతో గుసగుసలాడింది.

తర్వాత ఆమె డాక్టరు కూర్చున్నచోటుకు వచ్చింది. అది జూన్ నెల అందమైన సాయంకాలం. ప్రేమల్నీ, దాని తాలూకు జ్ఞాపకాల్నీ గుర్తుకుతెచ్చే సమయం. డాక్టరు జెనా దగ్గరికి కుర్చీ లాక్కుని కూర్చున్నాడు. అప్పుడప్పుడు అటువైపు వచ్చే ఊరు వాళ్ళు టోమాస్ ఇంట్లో డాక్టరుని చూడడానికి అలవాటు పడిపోయారు. జెనా, డాక్టరు ఇద్దరూ ఔషధ మొక్కల గురించి, మత్తు కలిగించే మొక్కలు, విషపూరితమైన మొక్కల గురించి చర్చించుకుంటూ కూర్చున్నారు.

"హేమ్‌లాక్‌మొక్క గురించి తెలుసా? అది నీలాగే నవ్వుతూ మనుషుల్ని చంపేయగలదు" అంటూ డాక్టరు ఆమె చేయి పట్టుకున్నాడు.

"చెయ్యివదలండి డాక్టర్. లెనార్డా లాగా నాకు జ్వరంలేదు" చేయి విడిపించుకుంటూ అంది జెనా.

"కానీ నాకు మాత్రం జ్వరంగా ఉంది జెనా".

"జ్వరంగా ఉంటే క్వినైన్ తీసుకోండి. అది కూడా విషమేనా?"

"ఎందుకు ఇవాళ అన్నీ విషం గురించిన ప్రశ్నలే అడుగుతున్నావు? ఎవరినైనా చంపడానికి చూస్తున్నావా? ఎవరినన్నా చంపాలని ఉంటే చెప్పు నీ కోసం వాళ్ళని నేనే చంపుతాను. కానీ..."

"ఊ... కానీ.."

డాక్టరు మళ్ళీ ఆమె చేయి పట్టుకున్నాడు. ఈసారి ఆమె చేయి లాక్కోలేదు. ఎటుతిరిగీ చీకటి పడింది. వాళ్ళు ఎవరికీ కనిపించరు.

"అవును నాకు కొంచెం విషం కావాలి. నక్క కోసం"

"నక్క కోసమా? నక్కలు ఇంతదూరం వస్తున్నాయా?"

"వస్తున్నాయి. ఇంక నన్ను వెళ్ళనివ్వండి" అంటూ ఆమె చేయి విడిపించుకుంది.

"ఒక ముద్దివ్వు జెనా. ఒకే ఒక్కటి"

"సరే. అలాగే. అయితే నాకు విషం ఇవ్వాలి. ఆ షరతు మీదే. ఆ నక్క ఇక్కడికి వచ్చి కొత్తగా పుట్టిన దూడల్ని కూడా ఎత్తుకుపోతోంది" జెనా అంది.

సెలవుకోసం జాకు పెట్టిన దరఖాస్తు, డాక్టరు సర్టిఫికెట్ పోస్టులో పడగానే లెనార్డా మంచం మీద నుండి లేచింది. డాక్టరు రోజూ చిన్నపిల్లాడిలా జెనా ఇంటిచుట్టూ తిరగడం, ఆమె కోసం తపించిపోవడం లెనార్డా గమనిస్తూనే ఉంది. అయితే జెనా మాత్రం డాక్టరు వచ్చినప్పుడు ముభావంగా ఉండిపోతోంది. ఒక్కోసారి ఆమె బైటకు కూడా రాకుండా గదిలోనే ఉండిపోతోంది. ఆదివారం ఆమె చర్చికి వెళ్ళినప్పుడు అక్కడ ఆమెకంటే ముందే డాక్టరు హాజరైపోయేవాడు. చర్చిలో అందరూ ప్రార్థనలు చేస్తుంటే అతను

సగటు మనిషి శరీరంలో మొత్తం రక్తాన్ని ఒకేసారి పీల్చేయాలంటే 12 లక్షల దోమలు కావాలి.

కళ్ళప్పగించి జెనా వైపే తదేకంగా చూస్తూ కూర్చునేవాడు. దానితో జెనా డాక్టరుకి ఏదో మందు పెట్టిందని అందరూ అనుకోవడం మొదలుపెట్టారు.

ఒకరోజు జాకూ ఇంటికి వచ్చేశాడు. లెనార్డా చెప్పినట్టుగానే అతను అందంగా ఉన్నాడు. పొడవుగా, దృఢంగా, ఆకుపచ్చటికళ్ళతో ఎవరినైనా ఇట్టే ఆకర్షించేలా ఉన్నాడు. అతను వచ్చీరాగానే డాక్టరుని కలిసి కృతజ్ఞతలు తెలిపాడు. గొర్రెలబొచ్చు కత్తిరించే ఉత్సవానికి రావలసిందిగా ఆహ్వానించాడు.

"ఎక్కువమందిని పిలుస్తున్నారా?" అని డాక్టరు అడిగాడు.

"అవును. మాది పెద్ద కుటుంబం. శత్రువులు, మిత్రులు కూడా ఎక్కువమందే ఉన్నారు. నాది నిజానికి విశాల హృదయం. అందుకే లెనార్డా మొదటిభర్త తాలూకు బంధువుల్ని కూడా పిలుస్తున్నాను" జాకూ చెప్పాడు.

"అయితే ఇరుగూపొరుగూ వాళ్ళనికూడా పిలుస్తారన్న మాట" డాక్టరన్నాడు. డాక్టర్‌కి జెనాపై ఉన్న అభిమానం గురించి జాకూ తెలియనట్టు నటించాడు.

"బంధువులకన్నా ఇరుగూపొరుగే ఎక్కువకదా" అన్నాడు.

గొర్రెల బొచ్చు కత్తిరించే ఉత్సవం రానే వచ్చింది. జాకు బండి తోలుతోంటే జెనా, లెనార్డ్ ఇంకొంతమంది ఆడవాళ్ళు బండిలో కూర్చున్నారు. జెనా మాట్లాడకుండా మౌనంగా కూర్చుంది. ఆమె దిగులుగా కనిపించినా కళ్ళు వింత సంతోషంతో మెరిసిపోతున్నాయి.

"జెనా! ఎందుకంత దిగులుగా ఉన్నావు? దిగులుపడకు ఆయన వస్తాడు. తర్వాత ప్రీస్టుతో పాటు వస్తానన్నాడు" జాకూ కవ్వించాడు.

"నవ్వు జెనా. నీ సొమ్మేంపోదులే" అంటూ ఆడవాళ్ళందరూ ఆట పట్టించారు. దానితో జెనాకు కోపం వచ్చింది.

"ఇంకచాలు నోరుముయ్యండి. నన్ను ఒంటరిగా వదిలేయండి చాలు. డాక్టరు ఉనికిని కూడా భరించలేక పోతున్నాను. ఇవాళ నేను కనీసం ఆయన మొహం అయినా చూడను. చూస్తే నా కళ్ళు పీకేయండి" జెనా అరిచింది.

డాక్టరు, ప్రీస్టు మధ్యాహ్నానికి అక్కడికి చేరుకున్నారు. అందరూ చప్పట్లతో వాళ్ళకి స్వాగతం చెప్పారు. ఒక పెద్ద చెట్టుకింద జాకూ, అతని స్నేహితులు గొర్రెల బొచ్చు కత్తిరించే పని మొదలు పెట్టారు. కుక్కలు ఒకదానిని ఒకటి తరుముతూ గోలగోలగా అరుస్తున్నాయి. పక్షులు ఓక్ చెట్టు

చిక్కు?

ఆమె నవ్వింది... కళ్ళతో
ఆ మెరుపు విరుపులో
నా గుండె జారింది
అలజడిలో...
నాలో భావావేశం
భాషకందక
కలానికి
సవాలై కూర్చుంది!

భాష నవ్వింది
నా అక్షరాలు
నీ అంతరంగాన్ని
ఆవిష్కరించలేవా?
జీవనదిలా పొంగి పొరలే
వేల పదాలు
నీవణువణువులో ఉబికే
శబ్ద తరంగాలను పసిగట్టలేవా?
కవితలల్లలేవా?

ఏం చెప్పను!
భాష నాకు కలిమి
భాష నాకు బలిమి
చెదిరే నా ఊహాచిత్రాలు
ఒడిసిపట్టి ఒడుపుగా
కావ్య రమణీయం చేసి
నన్నో కవిగా మలచిన
భాషంటే నాకు
ప్రాణం ప్రణవం!

ఏమైతేనేం
సృజించ కదిలాను
మరలా కలం కదిపాను-

ఊహా....
కదలదే కలం
అందదే భాషాలేశం
ఉరకలెత్తే నా భావావేశం
ఏ పదాలకు అందనిదా?
ఏ అక్షరాలకు లొంగనిదా?

చినబోయి తప్పుకుంది భాష
తీరేదెలా నా హృదయఘోష
అలా... అలా...
అనుకునేంతలో..

ఆమె ఎదురైంది
మరలా నవ్వింది
అదే మెరుపు
అదే విరుపు
ఆ కళ్ళతోనే..
ఆ కళ్ళతోనే..!

-నూనెల శ్రీనివాసరావు
సెల్: 94929 70231

మీద వాలి కిలకిలారావాలు చేస్తున్నాయి. బొచ్చు కత్తిరించిన గొర్రెలు భారం తగ్గించుకుని వెంట్రుకల గుట్టలోంచి ఒక్క ఉరుకున బైటకు వస్తున్నాయి.

డాక్టర్ ఇదంతా చూస్తూ కాసేపు నిలబడ్డాడు. తర్వాత ఆడవాళ్ళు వంట చేస్తున్న గుడిసెలోకి వచ్చి కూర్చున్నాడు. ఆడవాళ్ళు నవ్వుతూ జెనాకు డాక్టరుని చూపించి ఆట పట్టించారు. జెనా కూడా డాక్టరుతో సరదాగా మాట్లాడుతూ ఖాళీగా కూర్చోకపోతే, జలపాతం దగ్గరికి వెళ్ళి కొన్ని నీళ్ళు పట్టుకు రావచ్చుగా అని అడిగింది. డాక్టరు సీసా తీసుకుని బయలుదేరగానే కాసేపాగి తనుకూడా అతన్ని చేరుకుంది. మాంసం వేపుతున్న జాకూ తండ్రి ఇదంతా చూస్తూ తుపుక్కున ఉమ్మేశాడు.

"టోమాస్ మనవరాల్ని చూశారా? డాక్టరుతో ఒంటరిగా గడిపేందుకు చూస్తోంది. అదే నా కూతురు అయితేనా దాని మెడ మీద కాలుపెట్టి తొక్కి చంపేసేవాడిని" కోపంగా అన్నాడు.

"పోనీలే వదిలేయి మామయ్యా" లెనార్డా దయగా అంది. మనుషుల్ని ప్రేమ ఎంత పిచ్చి వాళ్ళను చేస్తుందో ఆమెకు తెలుసు.

మండుతున్న ఎండకి డాక్టరుకి కళ్ళు చెదిరినట్ట య్యాయి. జలపాతం పక్కనున్న దట్టమైన చెట్ల నీడల్లోకి చేరగానే అతను జెనాను మళ్ళీ చేతుల్లోకి తీసుకోవడానికి ప్రయత్నించాడు. అయితే జెనా అతన్ని తోసివేసి మీద నీళ్ళు పోస్తానని బెదిరించింది. కలిసిన మొదటిరోజు నుంచీ ఆమె అంతే. అతన్ని కాసేపు కవ్విస్తుంది. కాసేపు దూరంగా జరుగుతుంది. కాసేపు దయ చూపిస్తుంది. కాసేపు కపటంగా ఉంటుంది. కానీ ఎప్పుడూ కొంచెం విషం కావాలని మాత్రం అడుగుతుంది.

"సరే జెనా. నేను నీకు సంతోషం కలిగించదలచుకున్నాను. ఇవాళ రాత్రికి మీ ఇంటికి వచ్చి నీకు విషం సీసా ఇస్తాను. సరేనా. కానీ జాగ్రత్త. చివరికి జైలు ఊచలు లెక్కపెట్టకుండా చూసుకో".

"అది నక్కకోసం అని చెబుతున్నాగా. సరే. ఇంక నన్ను వదిలేయ్. ఎవరో ఇటే వస్తున్నట్టున్నారు".

నిజానికి అక్కడికి వచ్చింది జాకూ. అతని మొహం కరకుగా ఉంది. అతను డాక్టరునీ, జెనానీ అక్కడ పట్టుకోవడం సరదాగా చేసిన పనిగా నటించి "మీరిద్దరూ ఈ చీకటిలో ఏం చేస్తున్నారు. ఇది తినే సమయం, ప్రేమించుకునే సమయం కాదు" అన్నాడు.

"నువ్వు ఆకలితో ఉన్నట్టులేవు. దాహంతో ఉన్నట్లు ఉన్నావు. ఇదుగో మంచినీళ్ళు కావాలా" జెనా అతన్ని ఆట పట్టించింది. జాకూ ఆమెను పట్టించుకోకుండా జలపాతం దగ్గరికి వెళ్ళి కడుపు నిండా నీళ్లు తాగాడు.

విందు జరిగే సమయంలో డాక్టరు, ప్రీస్టు మాట్లాడుకుంటూ కూర్చున్నారు. ప్రీస్టు కూడా రొట్టె ముక్కలు డాక్టరు మీదకు విసిరి జెనా గురించి ఆటపట్టించాడు. అయితే తర్వాత తర్వాత డాక్టరుకు వేరే ఆలోచన స్ఫురించింది. ఇంక ఉండబట్టలేకపోయాడు. అతను అక్కడినుంచీ లేచి ఒంటరిగా గుడిసె వెనుక ఉన్న చెట్లకిందకు చేరాడు. రాళ్ళ గుట్టల మీద కాసేపు నడుము వాల్చాడు. అతను పడుకున్న దగ్గరనుంచీ అతను ఎవరికీ కనిపించకుండా అందర్నీ చూడగల అవకాశం ఉంది. ప్రీస్టు, మరికొందరు కలిసి పాటల పోటీ పెట్టారు. ఆడవాళ్ళు వాళ్ళ చుట్టూ చేరి పాట వింటున్నారు. రకరకాల గొంతులు, పాటలు, నవ్వులు, మాటలు గాలిలో తేలి వస్తున్నాయి. పక్కనే ఉన్న గుడిసెలో కుక్క ఎముకను చప్పుడు చేస్తూ తింటోంది. కత్తిరించిన గొర్రె బొచ్చును గుడిసెలో పెట్టటం కోసం జాకూ మాటిమాటికీ గుడిసె లోపలికి వచ్చి పోతున్నాడు.

పాటలపోటీ హుషారుగా నడుస్తుండగా జెనా ఏదో పనిఉన్నట్టు లేచి గుడిసెలోకి వెళ్ళింది. డాక్టరు పొగతాగుతూ ఉన్నాడు. సిగార్ నుంచి నీలంరంగు దారంలా పైకి లేస్తున్న పొగను చూస్తున్న డాక్టరు భృకుటి ముడిపడింది.

చివరికి జాకూ గుడిసెలోకి వచ్చాడు. గుడిసెకు ఉన్న కంతల్లోంచి చూశాడు డాక్టరు. జెనా వెక్కుతూ అంటున్న మాటలు ముక్కలు ముక్కలుగా వినిపిస్తున్నాయి.

"నేను ఒట్టు వేస్తున్నా. అతను కనీసం నా చేయి పట్టుకున్నా నన్ను రాబందులు పీక్కుతిన్నట్టే. అతనితో మంచిగా ఉండడంలో నాకున్న కారణాలు నాకు ఉన్నాయి. అదంతా మనమంచి కోసమే. ఈ బాధంతా ముగిసిపోడానికే.

జాకూ గొర్రె బొచ్చును గుట్టగా పోస్తూ మౌనంగా ఉన్నట్టున్నాడు. అతని గొంతు వినిపించలేదు. మళ్ళీ వెక్కుతున్న జెనా గొంతే వినిపించింది. ఆమె గొంతులో ఉద్వేగంతో పాటు ద్వేషంకూడా నిండి ఉంది.

"నా సంగతి ఏంటి? నీ భార్యని చూసి నేను ఎప్పుడన్నా అసూయపడ్డానా? ఆ ముసలికాకి... ఆ నక్క... అయితే త్వరలో అదంతా ముగిసిపోతుందిలే.."

జాకూ నవ్వాడు. మళ్ళీ నవ్వులు, పాటలు, గుర్రాల సకిలింతలు కలగాపులగంగా వినిపించాయి.

ఇదంతా వింటున్న డాక్టరుకి వాళ్ళని ఆటపట్టించాలనిపించింది. అతను ఒక్క ఉదుటున లేచి నిలబడి "హో! నక్క... నక్క వచ్చింది" అంటూ కేకలు పెట్టాడు. ప్రేమికులిద్దరూ ఆశ్చర్యపడి గుడిసెలోంచి బైటకు పరిగెత్తుకొచ్చారు.

పాటలపోటీ కూడా పూర్తయింది. ఆడవాళ్ళు చుట్టూరా చూడటం మొదలుపెట్టారు. నిజంగా ఏదో నక్కను చూసినట్టే కుక్కలు మొరగటం మొదలు పెట్టాయి. నవ్య

అనువాదం: జి.లక్ష్మి e-mail: guttalakshmi62@gmail.com

తగ్గడం కాదు రావడం లేదట!

ఇప్పుడిప్పుడే సమంత మాయలోంచి సినీ జనాలు బయట పడుతున్నారట! మొన్నటి వరకూ తెలుగు, తమిళం భాషలకు సమంత మంచి ఆప్షన్‌గా ఉండేది. ఇన్ని సంవత్సరాలుగా తెరమీద సమంతను చూసి ప్రేక్షకులకి బోర్ కొడుతోందట, అంతే కాకుండా నటనలో కొత్తదనమేమీ లేకపోవడం, చూసిన అందాలే మళ్ళీ మళ్ళీ చూడటం అనే అంశాలు ప్రేక్షకులను ప్రభావితం చేస్తుండటంతో ఇటీవలి కాలంలో సమంత సినిమాలు పెద్దగా సక్సెస్ కావడం లేదు. ఒకప్పుడు సక్సెస్‌కి కేరాఫ్ అడ్రస్‌గా ఉండే ఈమె ఇప్పుడు ఫ్లాపులకు అడ్రస్‌గా మారిపోయింది. అంతే కాకుండా రెమ్యునరేషన్ కూడా దర్శక నిర్మాతలకు కళ్ళు తిరిగేలా ఉండడం వెరసి సమంతకు అవకాశాలు తగ్గాయి. ఈ విషయం కవర్ చేసుకోవడానికే సమంత ఏ సినిమా ఒప్పుకోవడం లేదనే వార్తను ఆమె సన్నిహితులు ప్రచారం చేస్తున్నారట! మొత్తానికి సమంత హవాకి గండి పడినట్టే అని సినీ జనాలు అంటున్నారు.

హైవే చౌరాస్తాలో వ్యాపారి శవం

ప్రఖ్యాత వ్యాపారి కొడుకు ప్రహ్లాద్. వ్యాపారంలో రాకెట్‌లా దూసుకుపోతున్నాడతను. ఆ దూకుడును ప్రత్యర్థులు తట్టుకోలేకపోతున్నారు. ఆ దశలో అతడు మద్రాసు వెళ్లాడు. ఒక రోజు తర్వాత హైదరాబాద్ హైవే రోడ్డులో శవమై తేలాడు. డిటెక్టివ్ శరత్‌ను ఆశ్రయించాడు ప్రహ్లాద్ తండ్రి. బంధువులే ప్రహ్లాద్‌ని చంపించారా? లేక శత్రువులా? అసలేం జరిగింది?

'మా అబ్బాయి ప్రహ్లాద్ హత్యకు గురయ్యాడు. ఎవరు హత్యచేశారో, ఎందుకు చేశారో కనుక్కోవాలి' సూటిగా చెప్పాడు ప్రఖ్యాత వ్యాపారవేత్త హరిప్రసాద్.

'పోలీసులు దర్యాప్తు చేస్తున్నారుగా' అడిగాడు డిటెక్టివ్ శరత్.

'నిజమే. కానీ మా కేసు సరిగ్గా పట్టించుకోపోవచ్చు. అందుకే మీ దగ్గరకు వచ్చాను'.

'వివరాలు చెప్పండి'

'నేను, నా తమ్ముడు శివప్రసాద్ వ్యాపార భాగస్వాములం. వ్యాపారం బాగా వృద్ధిచెందుతోంది. నా తమ్ముడు కూడా నాతోపాటే వ్యాపారంలో పాలు పంచుకుంటాడు. మా అబ్బాయి ప్రహ్లాద్ వ్యాపారంలో దిగాక వాడి దూకుడు మా ప్రత్యర్థులకు నచ్చటంలేదు. నా తమ్ముడు కూడా ఈ విషయం నాకు చెప్పాడు. అయితే అది హత్యకు దారితీస్తుందనుకోలేదు'.

'మీకు ఎవరి మీదైనా అనుమానం ఉందా?'

'లేదు. హంతకుల్ని మీరే పట్టుకోవాలి' అన్నాడు హరిప్రసాద్.

'సరే, అలాగే' అన్నాడు శరత్.

•••

'బాస్, ఇన్‌స్పెక్టర్ విజయ్, ప్రహ్లాద్ ఫైలు పంపాడు. ఈలోపు నువ్వు చెప్పినవన్నీ నేను తెలుసుకున్నా' అన్నాడు అసిస్టెంట్ రాము.

'ముందు ఫైలుచూడనీ' అంటూ విజయ్ పంపిన ఫైలు తెరిచాడు శరత్.

•••

ఆదివారం ఉదయం హైవేలో వెళ్తున్న వాళ్లు రోడ్డు పక్కన ఓ శవం పడి ఉండటం చూసి పోలీసులకు చెప్పారు. అది ప్రహ్లాద్ శవం. అతడు మరణించి అప్పటికే 24 గంటలు దాటిందని పోస్ట్‌మార్టంలో తేలింది. ఎక్కడో తుపాకీతో కాల్చి చంపి హైవే పక్కన పారేసి ఉంటారని పోలీసుల అనుమానం. రోడ్డుకు ఎడమవైపు శవం పడి ఉంది కాబట్టి హైదరాబాదు వైపు వస్తున్న కారులోంచి అతడిని పారేసి ఉంటారని భావిస్తున్నారు. అయితే, శవం ఉన్న చోటుకు కొంతదూరంలో బెంగుళూరు, ముంబాయి, నిజామాబాద్, సికింద్రాబాద్‌ల వైపు వెళ్ళే చౌరాస్తా ఉంది. దాంతో కారు ఎటునుంచి వచ్చిందో ఊహించటం కష్టం. ప్రహ్లాద్ ఆఫీసు పని కోసం మద్రాసు విమానం ఎక్కి మద్రాసు చేరాడు. కానీ హోటల్‌కి వెళ్లలేదు. ఏమయ్యాడో తెలియటం లేదు. 24 గంటల తరువాత శవమై కనిపించాడు. అతని పి.ఎ, ఇతర అసిస్టెంట్లను, ప్రత్యర్థులనిపించిన వారిని పోలీసులు ప్రశ్నించారు. కాల్ రికార్డులు, ఫేస్‌బుక్, ఈమెయిల్స్ పరిశీలించారు. కానీ ఆధారం దొరకలేదు.

చదివి నిట్టూర్చాడు శరత్.

'బాస్... ప్రహ్లాద్‌కు తక్కువకాలంలో ఎక్కువ పేరు వచ్చింది. చిన్నచిన్న వ్యాపారాలను తమ వ్యాపారంలో కలిపేసుకోవటంలో దిట్ట. కాబట్టి తమ చిన్న వ్యాపారాన్ని మింగేసిన పెద్దచేపమీద కోపం సహజమే కానీ పలానావాళ్ళు చేశారని చెప్పలేం'.

'ఓ పని చెయ్యి. మద్రాసులోని నీ అసిస్టెంట్లకు పని పెట్టు. ఈలోపు నేనోసారి శివప్రసాద్‌ని కలుస్తా' అంటూ లేచాడు శరత్.

•••

'వాడిది కంప్యూటర్ తరం, స్పీడు ఎక్కువ. మేం పాతతరం వాళ్ళం, కాస్త నెమ్మదిగా ఉండమని చెప్పాంతప్ప వాడి మీద మాకు కోపం, ద్వేషం లేదు. వాడు వచ్చాక వ్యాపారం వేగం పెరిగింది' చెప్పాడు శివప్రసాద్.

'మీకెవరి మీదైనా అనుమానం ఉందా?'

తల అడ్డంగా ఊపాడాయన. 'వ్యాపారంలో పోటీ ఉంటుంది. ఎత్తుకు పైఎత్తు తప్ప కత్తిపోటు, తుపాకీగుండు సమాధానం కాదు వ్యాపారంలో' అన్నాడు.

•••

'ఆయన చాలా మంచివారు' కన్నీళ్లు తుడుచుకుంటూ చెప్పాడు ప్రహ్లాద్ కారు డ్రైవర్ కరీమ్.

'ప్రహ్లాద్ ఎక్కడికెళ్లినా నిన్ను వెంట తీసుకువెళతాడటగా, మరి మద్రాసు తీసుకువెళ్లలేదే'

'ఆయనే వద్దన్నారు. ఎందుకో తెలియదు'.

'ప్రహ్లాద్ బార్‌కి వెళ్తాడు. మరి ఎక్కువగా ఎవరితో కలిసి వెళ్లేవాడు?'

'ఆయనకి చాలామంది ఫ్రెండ్స్. ఫలానా వాళ్ళనేం ఉండదు' అంటూ మూడ్‌నిబట్టి 'ఏ బార్‌కి వెళ్లేవాడో చెప్పాడు కరీమ్.

•••

'ప్రహ్లాద్‌గారు రెగ్యులర్‌గా వచ్చేవారు. పాపం చాలా చిన్న వయసువాడు' ఫోటో చూస్తూ శరత్‌కు చెప్పాడు బార్ యజమాని.

'మీ బార్‌లో ఎవరితోనైనా సన్నిహితంగా ఉండేవాడా? ఎవరినైనా తరచు కలిసేవాడా?' అడిగాడు శరత్.

'అతనికి నా వెయిటర్ వినోద్ సర్వ్ చేసేవాడు. అతను కనబడకపోతే అడిగేవాడు' అని ఇంటర్‌కమ్‌లో వినోద్‌ని పంపమని చెప్పాడు.

కాసేపటికి ఓ యువకుడు వచ్చాడు.

'వినోద్‌ని రమ్మంటే నువ్వొచ్చావేం?' అడిగాడు బార్ యజమాని.

'ఒంట్లో బాగోలేదని వారం రోజుల నుంచీ వినోద్ రావటం లేదు' చెప్పాడతడు.

'వినోద్ అడ్రసు చెప్పు' అడిగాడు శరత్.

•••

'ఏమోనండి. వారం పదిరోజుల నుండీ రావటం లేదు. ఇంటితాళంచెవి నా దగ్గరే ఉంచుతాడు' చెప్పాడు ఇంటి యజమాని.

'సెల్ స్విచ్చాఫ్ వస్తోంది. తాళం చెవి ఇస్తారా?' అడిగాడు శరత్. విజయ్‌ని చూసి మౌనంగా తాళం చెవి ఇచ్చాడు యజమాని. తలుపుతీసి లోపలకు వెళ్ళారిద్దరూ. ఇల్లు ఖాళీగా ఉంది. ఇంటి యజమాని చూసి ఆశ్చర్యపోయాడు.

'వినోద్‌కి ఇల్లు అద్దెకివ్వమని సిఫార్సు చేసిందెవరు?' అడిగాడు శరత్.

ఆయన ఇంట్లోకి వెళ్ళి ఓ డైరీతెచ్చి దాంట్లో చూసి చెప్పాడు. 'డాక్టర్ మాధవ్' అడ్రసు, ఫోను నెంబరు ఇచ్చాడు.

•••

'వినోద్‌తో పెద్దగా పరిచయంలేదు. బార్‌లో కలిసేవాడు. మంచిగా ప్రవర్తించేవాడు. మాటల సందర్భంలో ఇల్లు కావాలంటే చెప్పానుతప్ప అతనితో సాన్నిహిత్యం లేదు. వాడు వెయిటర్. నేను డాక్టర్. మా మధ్య ఏం ఉంటుంది?' అన్నాడు మాధవ్.

అతన్ని పరిశీలనగా చూసి 'మీకు ప్రహ్లాద్ తెలుసా?' అని అడిగాడు.

'తెలుసు. ట్రీట్‌మెంట్ కూడా చేశాను'.

'దేనికి?'

'హీ ఈజ్ ఏ హోమో. వీళ్ళకి వినోద్ బాయ్స్‌ను సప్లై చేసేవాడు. అది తెలిశాక నేను బార్‌కి వెళ్లటం మానేశా' చెప్పాడు మాధవ్.

•••

'ఈ కేసులో వినోద్ కీలక వ్యక్తిలా ఉన్నాడు' రాముతో అన్నాడు శరత్. అంతలో బార్ యజమాని లోపలకు వచ్చాడు. 'మళ్లీ వచ్చారేం? వినోద్ జాడ తెలిసిందా? కస్టమర్లు అందరూ వాణ్ణే

అడుగుతున్నారు. వాడు రాకపోతే మా డిమాండ్ పడిపోయేట్టుంది' అన్నాడు నవ్వుతూ.

'వినోద్ గురించి మీకేం తెలుసు?' అడిగాడు శరత్.

'ఏడాది క్రితం చేరాడిక్కడ. మంచి పని వాడు' అంటూ ఏదో గుర్తొచ్చినట్టుగా ఆ! నెల క్రితం అతనికో ఉత్తరం వచ్చింది' అంటూ షెల్ఫ్ లోంచి ఓ కార్డు తీసిచ్చాడు.

చూశాడు శరత్. 'డబ్బులు పంపరా వెధవా' అని రాసి ఉంది దాన్లో. సంతకం లేదు. పోస్టల్ స్టాంప్ చూశాడు శరత్. 'ఫకీర్‌పాలెం' అని ఉంది.

●●●

'నాలుగైదు పల్లెల ఉత్తరాలు మా దగ్గరకు వస్తాయి. ఏది ఎక్కడిదో చెప్పలేం. పైగా దీని మీద పేరు, ఊరు, అడ్రసు లేదు' శరత్ ఇచ్చిన ఉత్తరం చూస్తూ చెప్పాడు పోస్ట్‌మాస్టర్.

వినోద్ ఫోటో చూపించాడు శరత్. చూసి పోస్ట్‌మేన్‌కి ఇచ్చాడు.

ఫోటో చూస్తూనే నవ్వాడు పోస్ట్‌మేన్. 'వీడు నా క్లాస్‌మేట్ వినోద్. వీళ్ళిల్లు నాకు తెలుసు' అన్నాడు.

●●●

తలుపు తట్టాడు శరత్.

'ఎవరు?' లోపల నుంచి బొంగురు గొంతు వినిపించింది.

'వినోద్ ఉన్నాడా?' అడిగాడు శరత్.

'లోపలకు రండి' అందా గొంతు.

తలుపు తోసి లోపలకు అడుగుపెట్టాడు శరత్.

లోపల అడుగుపెట్టగానే బలమైన చేతులు అతన్ని పక్కకు లాగాయి.

శరత్ ఆశ్చర్యం నుంచి తేరుకునేలోగా గరుకు చేతులు అతడి మెడచుట్టూ బిగుసుకుంటున్నాయి.

గదిలో ఒకరు కాదు, ఎక్కువమంది ఉన్నట్టు గ్రహించాడు శరత్. ప్రతిఘటించే ప్రయత్నం చేయలేదు. కళ్ళు తేలేసినట్టు నటించి కిందకి జారిపోయాడు.

వీడు 'పులికాదు. పిల్లి' అంటూ నవ్వి శరత్ మెడ అలాగే బిగించిపట్టుకున్నాడు ఒకవ్యక్తి. మరో వ్యక్తి శరత్ ఎదురుగా వచ్చి నిలబడి, 'వినోద్ గురించి నీకు ఎందుకురా?' అని బొంగురు గొంతుతో అడిగాడు.

జేబులోంచి ఉత్తరం తీశాడు శరత్. 'ఇది ఇవ్వాలని' అన్నాడు నొప్పిని భరిస్తూ. అది చూసి నవ్వాడు ఆ వ్యక్తి. 'అరే వినోద్, ఇట్రారా. డబ్బులు పంపమని నెలల క్రితం రాసి చచ్చిపోయిన మీ నాన్న ఉత్తరం పట్టుకుని నిన్ను వెతుకుతూ వచ్చాడు వీడు' అన్నాడా వ్యక్తి.

వినోద్ లోపలి గదిలోంచివచ్చి, ఉత్తరాన్ని, శరత్‌ని పరిశీలనగా చూశాడు.

'వీడెవడో, ఎందుకొచ్చాడో తెలియదు' అన్నాడు. ఈ సంభాషణ సమయంలో మెడపై పట్టు సడలటం గమనించిన శరత్, వెనకున్నవాడి పొట్టలో బలంగా ఒక పోటు పొడిచి, చేతులు విడిపించుకున్నాడు. వాడి చేతులు మెలితిప్పి మళ్ళీ పొట్టలో బలంగా గుద్దాడు. గదిలోంచి అందరూ వచ్చేలోపు జేబులోంచి తుపాకీ తీసి ఎదుటివాడి కాళ్ళ

మీద కాల్చాడు. వాళ్ళు నేలపై పడ్డారు. శరత్ వెళ్ళి వినోద్ జుట్టు పట్టుకున్నాడు.

'ప్రహ్లాద్‌ని ఎందుకు హత్య చేశావు?' అడిగాడు తుపాకీ గురిపెట్టి.

'నేను హత్య చేయలేదు. మద్రాసు యువకుడితో ప్రహ్లాద్‌కి అపాయింట్‌మెంట్ కుదిర్చాను అంతే'.

'మరెందుకు పారిపోయావు?'

'కేసులో ఇరుక్కుపోతాననే భయంతో ఉద్యోగం వదిలి వచ్చేశా' అన్నాడు వినోద్

'అయితే మద్రాసు యువకుడి అడ్రసు చెప్పు' అని అడిగి పోలీసులకు ఫోన్ చేశాడు శరత్.

●●●

'మీకెవరో తప్పుడు సమాచారం ఇచ్చారు. ప్రహ్లాద్ అనే వాడెవడో, వినోద్ అనేవాడెవడో నాకు తెలియదు. నాకు అతనితో ఎవరూ అపాయింట్‌మెంట్ కుదర్చలేదు'.

'నేను అడిగింది మీ అబ్బాయి శివదాసన్ గురించి' అన్నాడు శరత్.

'శివదాసన్ అమెరికా వెళ్తున్నాడు. ఇప్పుడే విమానాశ్రయంలో వదలి వస్తున్నా' గర్వంగా చెప్పాడు నటరాజన్.

'సారీ.. మీరు మీ అబ్బాయి చెక్ ఇన్ అయ్యాక లోపలకు వెళ్ళటమే చూశారు. కానీ పోలీసులు మీ అబ్బాయిని విమానం ఎక్కకుండా ఆపేశారు'

'ఎందుకని?'

'మీ అబ్బాయి హోమో. విమానాశ్రయంలో దిగిన ప్రహ్లాద్‌ను మీ అబ్బాయి అక్కడే కలిశాడు. ఆ తరువాత ప్రహ్లాద్ హతమయ్యాడు. అందువల్ల మీ అబ్బాయే ఈ హత్య కేసులో అనుమానితుడు'

'వాడు నిరపరాధి, ప్లీజ్..వాణ్ణి వదిలేయండి'

'అది పరిశోధనలో వెల్లడవుతుంది'.

'అవసరం లేదు. వాడే జైలుకెళ్ళాక ఇంకేదీ దాచలేను. అంతా చెబుతా. ప్రహ్లాద్, నా కొడుకు శివదాసన్ ఒకరాత్రి గడిపి, మళ్ళీ కలుసుకోవాలని పథకం వేసుకున్నారు. నాకు ఈ తంతు నచ్చలేదు. తిరుగు ప్రయాణంలో విమానాశ్రయం చేరేలోగా మా డ్రైవర్ వాళ్ళు అతన్ని చంపేశారు. అదే కారులో తీసుకెళ్ళి హైదరాబాద్ హైవేలో పారేసి వచ్చాడు. ఇంతదూరం పోలీసులు వెతుక్కుంటూ వస్తారనుకోలేదు. చంపిన వాళ్ల వివరాలు ఇస్తాను. నా కొడుకును వదిలేయండి, వాడు నిర్దోషి' అన్నాడు నటరాజన్.

ఈ కేసులో హత్య చేసిన కిరాయిగుండాలే జైలుకు వెళతారు. నటరాజన్, శివదాసన్‌ల మీద కేసు నిలవదని శరత్‌కు తెలుసు. మాట్లాడకుండా విజయ్‌కు ఫోన్ చేశాడు శరత్.

-కస్తూరి మురళీకృష్ణ
సెల్: 98496 17392

12

హావేలీ

-ఎస్. ఘటికాచలరావు సెల్:90031 41474

రాత్రి ఎనిమిది గంటల ప్రాంతానికి భోజనం ముగిశాక విష్ణు మాటలు కలిపాడు.

"ఇప్పుడెలా ఉంది ఆరోగ్యం? ఆరోజు రాత్రి చాలా అవస్థపడ్డారు గదా."

రాధకు అర్థం కాక గోపాలరావు వంక చూసింది.

అంతలో గోపాలరావు తేరుకుని "అదా, ప్రస్తుతం ఫరవాలేదు. అయినా ఆ సమస్య అప్పుడప్పుడు వస్తూ ఉంటుంది. వారం క్రితం కూడా నువ్వు లేనప్పుడు మళ్ళీ అదే సమస్య వచ్చింది. అప్పుడుకూడా ఇలా అర్ధరాత్రే పరిగెత్తాల్సి వచ్చింది. రానురాను దేశంలో మంచి డాక్టర్లు కూడా కరువైపోతున్నారు. చదువుకుంటున్నారో, చదువుకొంటున్నారో అర్థం కావడం లేదు" ఆవేదన వెళ్ళగక్కాడు.

తనలోనే నవ్వుకున్నాడు విష్ణు. తమ సమస్య తీరకపోతే వ్యవస్థను తూలనాడడం మానవ సహజం అనుకుని మిన్నకుండిపోయాడు.

ఆరోజు రాత్రి ఎప్పటిలాగే అంతా సద్దుమణిగాక విష్ణు కిటికీ తలుపు కొద్దిగా తీశాడు. రెండు రోజులుగా ఎలాంటి శబ్దాలూ వినరాలేదు. కాబట్టి లాజిక్ ప్రకారం ఈరోజు వినిపించాలి. ఆ ఇద్దరూ ఎవరన్నది ఎలాగైనా తెలుసుకోవాలి.

పల్చటి వెన్నెల్లో దూరంగా మసకబారిన మంచుముద్దలా కనిపిస్తోంది హవేలీ. బయట హాల్లో ఇంకా టీవీ మోగుతున్న శబ్దం వినవస్తూనే ఉంది. రాధ ఇంకా పడుకున్నట్టు లేదు. గోపాలరావు పడుకున్నాడా? వీళ్ళిద్దరి కళ్ళు గప్పి ఎలా బయటికి వెళ్ళడం?

అంతలోనే టీవీ కట్టేసినట్టనిపించింది. తలుపు సందులో నుంచి హాల్లోని లైటు తీసేయడం కూడా కనబడింది.

మరికాసేపటికి మెల్లగా వచ్చి తలుపు లాగి చూశాడు. సులభంగానే తెరుచుకుంది. బయటికి తొంగిచూస్తే హాల్లో ఎవరూ లేరు. తలుపు మరి కాస్త తెరుచుకుని మెల్లగా బయటికి వచ్చాడు. హాలంతా చీకటిగా ఉంది. నైట్‌ల్యాంప్ కూడా వెలగడం లేదు. లోపల గదిలో కూడా చీకటిగానే ఉంది. కాసేపు నిలబడి చీకటికి అలవాటుపడిన కళ్ళతో చుట్టూచూశాడు. తండ్రీ కూతుళ్ళు కనబడలేదు. వంటగదిలో కూడా చూశాడు. అక్కడా లేరు.

అతనికెందుకో కాస్త అనుమానం కలిగింది. ఇంత రాత్రి ఎక్కడికెళ్ళారు. ఇంతసేపు ఆరోగ్యం కూడా బాగానే ఉంది కదా?

హఠాత్తుగా వాళ్ళిద్దరి మీద అనుమానం కలిగింది. హవేలీలో చూసిన ఆడ మగ వీళ్ళే అయి ఉండరు కదా! ఆ ఆలోచన రాగానే ఒళ్ళంతా చల్లబడింది. మొదటిసారి తీసిన ఫోటోల్లో ఏవీ సరిగ్గా రాలేదు. దాంతో వాళ్ళెవరని నిర్ధారించుకోలేక పోయాడు. ఇప్పుడీ అనుమానం రావడంతో తక్షణం అక్కడికి వెళ్ళాలన్న తపన అధికమైంది. ముఖద్వారం తెరిచేందుకు ప్రయత్నించాడు. అయితే బయటివైపు గొళ్ళెం వేసుంది. తనను బయటికి వెళ్ళనివ్వకుండా చేసిన ఉపాయం అని వెంటనే అర్థమైపోయింది. దాంతో అనుమానం అధికమైంది. వెనుకవైపు తలుపు కూడా తీసేందుకు ప్రయత్నించి విఫలుడయ్యాడు. హాల్లోకి, వంటింట్లోకి వెళ్ళి లైట్లు వేశాడు. ఇల్లంతా చక్కగా సర్ది ఉంది. వీళ్ళరహస్యం తెలుసుకోవాలంటే ఏం చెయ్యాలో అర్థం కాలేదు.

ఇక ఆలస్యం చేయకూడదని నిశ్చయించుకుని తిరిగి తన గదిలోకి వచ్చి కిటికీ పూర్తిగా తెరిచి, మధ్యలోని కొయ్యను హేక్సా బ్లేడుతో కోయసాగాడు. సుమారు పది నిమిషాల వ్యవధిలో అది తెగి చేతికొచ్చింది.

సరిగ్గా మనిషి అతికష్టం మీద దూరేంత సందు దొరికింది. మెల్లగా బయటికివచ్చి కిటికీ తలుపులు ఎప్పటిలాగే మూసి ఇంటి వెనుక వైపున్న పొదలు దాటుకుని దూరంగా కనబడే హవేలీ వైపు వెళ్ళాడు.

ఇదివరకే ఒకసారి లోపలికి వెళ్ళి ఉన్నందువల్ల మరోసారి వెళ్ళడం పెద్దగా కష్టం అనిపించలేదు. ముందు వెనుక తననెవరైనా ఫాలో అవుతున్నారా అన్న సందేహంతో అప్పుడప్పుడూ వెనక్కు తిరిగి చూస్తూ, హవేలీ చేరుకున్నాడు.

సరిగ్గా అదే సమయంలో దూరంగా ఏదో వాహనం వస్తున్న శబ్దం వినిపించింది. ఠక్కున వేపచెట్టు వెనక్కు నక్కాడు.

కాసేపటికి సుమో ఒకటి సరిగ్గా గేటు ముందు ఆగింది. అందులో నుంచి ముగ్గురు వ్యక్తులు దిగారు. వెన్నెల మసక వెలుతురులో వాళ్ళ ముఖాలు స్పష్టంగా కనిపించలేదు. అయితే అందులో ఒకరు ఆడమనిషి అన్న విషయం మాత్రం స్పష్టమైంది.

అంటే, వాళ్ళు క్రితం సారి చూసిన మనుషులేనన్నమాట. ఇద్దరు కలిసి గేటు పక్కనున్న సొరంగమార్గం ద్వారా మూడోవాణ్ణి తోసుకుంటూ లోపలికి తీసుకెళ్ళారు.

వాళ్ళు సొరంగమార్గంలోకి దిగగానే మెరుపు వేగంతో గేటు మీది నుంచి దూకి లోనికి ప్రవేశించాడు విష్ణు. అదే వేగంతో పైపు పట్టుకుని మేడ పైకి కూడా వెళ్ళిపోయాడు.

మెల్లగా అక్కడున్న మెట్ల మార్గం ద్వారా లోపలికి దిగాడు. అదే సమయంలో ముఖద్వారం తెరుచుకుంది. చప్పున అదే మెట్లగదిలో నక్కి కూర్చున్నాడు విష్ణు. ఆ ముగ్గురూ హాలు

జరిగిన కథ

రత్నగిరి సంస్థాన రాచమహలు హవేలీ ప్యాలెస్. అందులో నివసించిన మహారాజా కుటుంబం అదృశ్యమైపోవడం మిస్టరీగా మారుతుంది. అదో దయ్యాల మేడగా పేరుపడుతుంది. మహలులో అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిసి పోలీసులు జోక్యం చేసుకుంటారు. పలుకుబడిగల 'అక్రమార్కులు' వారిని అడ్డుకుంటారు. ఆ మహలులో అక్రమవ్యాపారాలు జరుగుతున్నట్టూ, బడా బిల్డర్లు, ఎమ్మెల్యే కొడుకులు ఈ వ్యవహారంలో ఉన్నట్టూ వాళ్ళే తన కొడుకును చంపేసినట్టూ గ్రహిస్తాడు కాంట్రాక్టర్ దివాకర్. మరోవైపు సిఐడి స్పెషల్ ఆఫీసర్ గోవర్ధన్ రంగంలోకి దిగి కొన్ని సాక్ష్యాధారాలు సేకరిస్తాడు. ఈ కేసులో మొదట నియమించిన గోపాలరావుకే తిరిగి దర్యాప్తు బాధ్యతలు అప్పగిస్తారు పై అధికారులు. తన ఇంట్లో ఉంటున్న విష్ణు ఒకవేళ పోలీసు మనిషేమో అనే సందేహం కలుగుతుంది గోపాలరావుకి. **ఆ తర్వాత.....**

దాటి మరో గదిలోకి వెళ్ళారు.

వెంటనే విష్ణు మరో మార్గం ద్వారా తన వద్ద ఉన్న శక్తిమంతమైన స్పై కెమెరాలను ఆ హవేలీలో ఒక్కొక్క గదిలో ఒక్కొక్కటి చొప్పున అమర్చుకుంటూ వెళ్ళాడు. చీకట్లో కూడా స్పష్టంగా వీడియో తీయగలగడం వాటి ప్రత్యేకత. వాటన్నింటినీ వేరే ఒక హార్డ్‌డిస్క్‌కు అనుసంధానం చేసి ఆ హార్డ్‌డిస్క్‌ను రిమోట్ ద్వారా ఆపరేట్ చేశాడు. అన్ని కెమెరాలూ పనిచేయసాగాయి.

లోపలికి వెళ్ళినవాళ్ళు ఎక్కడికెళ్ళారో వెదకడం వీలుపడలేదు. దాంతో దర్బారు హాల్లోనే చీకట్లో ఒక మూలగా నిలబడి వాళ్ళ జాడకోసం కాచుకున్నాడు.

కాసేపటికి ఏదో అలికిడి వినిపించి, రెండు నీడలు కనిపించాయి. కొవ్వొత్తి పట్టుకుని ఒక ఆడమనిషి ముందు నడుస్తూండగా ఆమె వెనకే మరో వ్యక్తి ఎవర్నో మోసుకుని వచ్చి దర్బారు హాలు పక్కనే ఉన్న ఒక గదిలోకి వెళ్ళారు.

అక్కడ క్రితం సారి లాగే ఆ వ్యక్తిని స్తంభానికి కట్టేసి ఉంచి ముందుగా అతనికి తిండి పెట్టారు. ఆ తరువాత తాము తీసుకొచ్చిన వ్యక్తిని అతని ముందు నిలబెట్టి అతనిచేతికి తుపాకీ ఇచ్చి కాల్చమన్నారు.

అదివరకే అక్కడ అమర్చిన కెమెరా ద్వారా జరిగే తతంగమంతా స్పష్టంగా రికార్డు అవుతోంది. సైలెన్సర్ అమర్చిన తుపాకీ నుంచి శబ్దం లేకుండా బుల్లెట్ వెలువడింది.

“నా పంథా మార్చుకున్నాను. నిన్ను నేను చంపను. అందరినీ నీచేత చంపించి చివరిగా నిన్ను చట్టానికి అప్పగిస్తాను. చట్టమే నిన్ను శిక్షిస్తుంది. ఒకవేళ చట్టం నుంచి నువ్వు తప్పించుకునే పరిస్థితి వస్తే అప్పుడు చట్టాన్ని నా చేతుల్లోకి తీసుకుంటాను. మీ బారిన పడ్డ అమాయకుల ఆత్మశాంతికి ఇంతకన్నా నేనేమీ చెయ్యలేను” అన్నాడతను.

మరి కాసేపటికి హఠాత్తుగా గుండెలవిసేలా ఒక ఆర్తనాదం! ఉలిక్కిపడ్డాడు విష్ణు. అప్పుడు తెలిసింది, ఆర్తనాదం చేసింది ఆ ఆడ మనిషేనని! ఆ ఆర్తనాదం వెనుక ఉన్న అంతరార్థమేమిటో అర్థమైంది. గ్రామప్రజలను భయభ్రాంతులను చేసి హవేలీ ఛాయలకు రానివ్వకుండా చేయడానికే చేస్తున్నారనిపించింది. అంటే గ్రామప్రజల్లో చాలామందికి హవేలీలో జరిగిన అకృత్యాలు గానీ, రవీంద్రవర్మ నిజ స్వరూపం గానీ తెలియదన్నమాటే.

చూస్తుండగానే ఆ ఇద్దరూ అక్కణ్ణుంచి బయటికి నడిచారు.

ఆలోచనల నుంచి బయటపడ్డ విష్ణు చప్పున రిమోట్‌తో కెమెరాలన్నీ ఆఫ్‌చేసి ఠక్కున వెనక్కు తిరిగి చూశాడు. అప్పటికే వాళ్ళిద్దరూ తలుపు తీసుకుని బయటికి వెళ్ళడం కనిపించింది. ఆ వెంటనే తలుపు మూసుకుంది.

ఒక్క అంగలో తలుపును చేరుకుని లాగి చూస్తే బయట గడియ వేసి ఉంది. ఇక లాభం లేదనుకుని మళ్లీ మెట్ల మార్గంలో పైకెళ్ళి పైప్ మార్గంలో కిందికి దిగి గేటు బయటికొచ్చాడు. అయితే అక్కడ జనసంచారం లేదు. బయటికి వచ్చిన ఆ ఇద్దరూ ఎటువెళ్ళారో, ఎక్కడికెళ్ళారో తెలియలేదు. గేటు ముందు టాటాసుమో కూడా లేదు. ఈసారి కూడా వాళ్ళను ఫాలో చేయలేకపోయినందుకు కించిత్ చింతించాడు. కనుచూపు మేరలో కూడా సుమో ఎక్కడా కనిపించలేదు.

అప్పుడే అతనికి గుర్తొచ్చింది, కనీసం స్టార్ట్ చేసిన శబ్దం కూడా రాలేదని! అంటే దాన్ని తోసుకు వెళ్ళారా?

సుమోలో మొత్తం ఎంతమంది వచ్చారు? డ్రైవర్ అందులోనే ఉండిపోయాడా?

వెళ్ళిన వాళ్ళెలాగూ వెళ్ళారు. చచ్చినవాళ్ళెక్కడున్నారో చూడాలనుకుని తిరిగి హవేలీలోకి ప్రవేశించాడు. హవేలీలో జరిగే వింతల్లో ఒకటి ఈ శవాలు మాయమవడం. వాటంతట అవే నడుచుకుంటూ వెళ్తాయా? నవ్వుకున్నాడు.

తాను చూసిన గదిలోకి వెళ్ళి చూస్తే క్రితం సారి లాగే ఈసారి కూడా అక్కడ ఉండాల్సిన మనుషులు లేరు. ఊహించినదే జరిగింది. అసలు గాయాలపాలైన వాళ్ళు, చనిపోయిన వాళ్ళు హఠాత్తుగా ఎలా మాయమవుతున్నారు? దీని మర్మమేమిటి? మెల్లగా ఆ వ్యక్తిని కట్టేసిన స్తంభాన్ని పట్టుకుని కదిలించి చూశాడు. అది బాగా దృఢంగానే ఉంది.

సెల్‌టార్చ్ వేసి చూశాడు. అక్కడ నేలమీద రక్తపు చారికలు కనబడ్డాయి. వాటినే అనుసరిస్తూ అలాగే ముందుకు వెళ్ళాడు.

ఆ చారలు అతన్ని నేరుగా అక్కడికి దాదాపుగా యాభై అడుగుల దూరంలో ఉన్న మరో గదిలోకి తీసుకెళ్ళాయి. ఆ గది తలుపు మూసి ఉంది. మెల్లగా తలుపు తోయగానే అది తెరుచుకుంది.

ఎదురుగా ఒక ఊయల దాని మీద ఒక పరుపు ఉన్నాయి. ఊయల కింద చీకట్లో నల్లగా ఏదో రాయి ఉన్నట్టు కనిపించింది. వెళ్ళి దాని మీద కాలుపెట్టగానే ఎడమవైపు గోడ తలుపు తెరుచుకుంది. అక్కడ మరో గది. అక్కడ ఎవరూ లేరు.

అంతా చీకటి మయం. అప్పుడప్పుడూ ఫ్లాష్ లైట్ వేసుకుంటూ అడుగులేస్తున్న విష్ణు ఆ గదిలోకి అడుగు పెట్టగానే పక్కనే మరో తలుపు తెరుచుకుంది.

విసుగెత్తిందతనికి. ఈ హవేలీలో ఇన్ని రహస్యాలెందుకో అర్థం కాలేదు. ఇక అంతకుమించి లోపలికి వెళ్ళదల్చుకోలేదు. వెంటనే వెనుదిరిగాడు. ఈ సమయంలో కనీసం వాళ్ళను ఫాలో అయినా కాస్త ఫలితం దక్కేదేమో అనిపించింది.

కెమెరాలు ఉంచిన చోటునుంచి తీయదల్చుకోలేదు. మరోసారి వచ్చే పని పడితే అవి ఉపయోగపడతాయన్న ఉద్దేశంతో వాటిని అలాగే వదిలేశాడు. అంతేకాక ఒక వేళ పగలెవరైనా ఆ హవేలీలో సంచరిస్తూ ఉంటే దాన్ని కూడా రికార్డ్ చెయ్యొచ్చునను కున్నాడు.

ఆలోచిస్తూ మెల్లగా ఇంటిదారి పట్టాడు. ఇంటికెళ్ళి తన వద్ద ఉన్న హార్డ్ డిస్క్‌లో రికార్డైనవన్నీ ల్యాప్‌టాప్‌లో వేసి చూస్తే విషయం తెలుస్తుంది అను

అర్ధరాత్రి గదిలోంచి వచ్చి చూశాడతను. బైట గదులన్నీ చీకటిగా ఉన్నాయి. తండ్రీకూతుళ్ళు లేరు. తనను ఇంట్లోనే ఉంచేసి వాళ్ళిద్దరూ ఎక్కడికో వెళ్ళారని అర్థమైంది అతనికి. ఇంత అర్ధరాత్రి చీకట్లో తండ్రీకూతుళ్ళకు ఏం పని పడింది? ఆ ఆలోచన రాగానే వారిపై అనుమానం బలపడింది. వెంటనే హేక్సాబ్లేడుతో కిటికీ కొయ్యను కోసి బైటపడ్డాడు. తర్వాత అతనేం చేశాడు?

కుంటూ నడక వేగం పెంచాడు.

ఇంటికి కొద్దిదూరంలో ఉండగానే ఇంటి తలుపులు ఎవరో తెరుస్తున్నట్టు కనిపించి ఉలికి పడ్డాడు. బహుశా బయటికెళ్ళిన తండ్రీకూతుళ్ళు తిరిగి వచ్చారేమో అనుకుని ఒక్కంగలో పొదల్లోకి జంప్ చేసి నక్కినక్కి వచ్చి కిటికీ మార్గంగా గదిలోనికి చేరుకుని మళ్ళీ కిటికీని ఎప్పటిలాగే మూసేసి పడుకున్నాడు.

మరుక్షణమే తలుపు తోసిన చప్పుడైంది. గోపాలరావు గదిలోకి తొంగి చూసి వెళ్ళడం కనిపించింది. సరైన సమయంలో లోపలికి చేరుకున్నాడు కాబట్టి పెద్ద ప్రమాదం తప్పింది! లేకుంటే పర్యవసానాలు విపరీతంగా ఉండేవి.

ఆలోచిస్తూండగా హఠాత్తుగా అతని అనుమానం మళ్ళీ తండ్రీకూతుళ్ళ మీదికి మళ్ళింది. తనిక్కడున్నప్పుడు బయటికి వెళ్ళారు, తను వచ్చిన తరువాత తిరిగి వచ్చారు. అక్కడ ఉన్నప్పుడు రెండు మానవాకారాలు, ఒక ఆడ ఒక మగ కనిపించాయి. తను హవేలీలోని గదులన్నీ సర్వేచేసి తిరిగి వచ్చేందుకు కనీసం గంటయినా పట్టి ఉంటుంది. ఈ గంట సమయంలో వాళ్ళు సుమోలో ఎక్కడికైనా వెళ్ళి వచ్చుండొచ్చు. పేపర్లో వచ్చిన వార్తల ప్రకారం చంపిన వాళ్ళను వాళ్ళ ప్రాంగణంలోనే పడేసి వచ్చేందుకు ఆ గంట ఉపయోగించి ఉండవచ్చు. అందుకు సాక్ష్యమన్నట్టుగా చనిపోయిన వాళ్ళ శవాలు

తమన్నా తెలివి అదుర్స్

ఒక సినిమా చేస్తే ఎంతొస్తుంది? అదీ నెలా రెండు నెలలు కష్టపడితే వచ్చేది కోటి లేదా కోటిన్నర! అదే ఐటెంసాంగ్ అయితే ఓ నాలుగైదురోజులు కష్టపడితే కోటి రూపాయలు ఎంచక్కా చేతిలో వచ్చిపడతాయి. ఈ చిట్కా బాగానే ఒంట పట్టించుకుంది తమన్నా. సినిమాల గురించి ఎదురు చూస్తూ టైం వేస్ట్ చేసుకోకుండా అవకాశం వచ్చినప్పుడల్లా ఐటెంసాంగ్స్ చేస్తూ ఎంచక్కా బ్యాంక్ బ్యాలెన్స్ పెంచుకుంటోంది. తాజాగా కోలీవుడ్‌లో విశాల్ సినిమాలో తమన్నా ఐటెం సాంగ్ కోసం కోటి రూపాయలు అడిగిందట! తమన్నా ఐటెంసాంగ్స్ క్రేజ్ తెలుసుకున్న ఆ దర్శకనిర్మాతలు మారు మాట్లాడకుండా అడిగినంతా చేతిలో పెట్టారట! కాకపోతే పాటలో మరీ కురచ దుస్తులు వేసుకోవాలని చెప్పారట! దానికి ఏమాత్రం అభ్యంతరం చెప్పకుండా సాధ్యమైనంత పొట్టి దుస్తులు వేసుకుని సాంగ్ చేసేసిందట! ఈ పాటే సినిమాలో హైలెట్ అవుతుందనీ, తమకు కాసుల వర్షం కురిపిస్తుందనీ దర్శకనిర్మాతలు అంటున్నారట!

కూడా హవేలీలో కనబడలేదు.

ఇవన్నీ క్రోడీకరిస్తే అవి తండ్రీకూతుళ్ళనే చూపుతున్నాయి. అయితే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవాలి. వీళ్ళీ పనులన్నీ ఎందుకు చేస్తున్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉంటూ అతను ఇటువంటి పనులకు పాల్పడడం అసందర్భంగా తోచింది. రవీంద్రవర్మ ఎంత దుర్మార్గుడైనా అతన్ని చట్టపరంగా పట్టుకోకుండా ఈ పంథా ఎందుకు ఎంచుకున్నాడో అర్థం కాలేదు. ఆలోచనలతో కంటిమీద కునుకు పడలేదు. అప్పుడు సమయం రాత్రి మూడు గంటలు. తెల్లారేందుకు ఇంకా మూడు గంటల సమయం ఉంది. బలవంతం మీద నిద్రాదేవిని ఆహ్వానించాడు.

మర్నాడు ఉదయం లేవగానే మొదటి ప్రశ్నగా "రాత్రి మీరు బయటికెళ్ళారా?" అనడిగాడు పనిగట్టుకుని విష్ణు.

అసంకల్పితంగా అతని ప్రశ్నను ఎదుర్కోవడం కష్టమనిపించింది వాళ్ళిద్దరికీ.

రాధ కాదని తలూపితే గోపాలరావు అవునని తలూపాడు. అయితే ఒక సమయంలో ఒకరివైపే చూడగలిగినందువల్ల ఇద్దరూ పట్టుబడలేదు.

గోపాలరావు "మళ్ళీ అదే సమస్య. అందువల్లే రాత్రి వెళ్ళాల్సి వచ్చింది. తన ఆరోగ్యం ఎప్పటికి కుదుట పడుతుందో భగవంతుడికే తెలియాలి" అంటూ నిట్టూర్చాడు.

"రాత్రి మీరు లేచారా?" ఆమె ప్రశ్నలో ఏదో ఆందోళన.

"దాహం వేస్తేనూ నీళ్ళకోసం లేచాను. రోజూ మీరు తెచ్చి ఉంచుతారు. బహుశా నిన్న మర్చిపోయారేమో అనుకున్నాను".

అంతకు మించి అతనికి అనుమానం రాకుండా ఉంటేనే మంచిదన్న ఉద్దేశం ఆ ఇద్దరి మనసుల్లో ఉంది. అతను పళ్ళు తోముకుని రాగానే కాఫీ ఇచ్చింది రాధ.

"అంకుల్, మీరు మీ పని ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పండి. నేను కూడా మిమ్మల్ని ఫాలో అవుతాను. ఆ హవేలీని చూసే అవకాశం వస్తుంది" అన్నాడు.

"నేనేం హాలిడే క్యాంప్‌కు వెళ్ళడం లేదు. ఇన్వెస్టిగేషన్‌కు వెళ్తున్నాను. ఎవరంటే వాళ్ళను కూడా పిల్చుకుని వెళ్ళకూడదు".

"మీ తోడుగా మరో ఇద్దరిని పిల్చుకెళ్ళొచ్చన్నారుగా! అందులో నన్నొకణ్ణిగా వేసుకోండి".

"నువ్వు డిపార్టుమెంటువాడివి కాదు".

"కాకపోతే ఏం? కాబోయే వాడినని చెప్పండి".

"ఒప్పుకోరు. విపరీతంగా ఆలోచించకు. వచ్చిన పని ముగించుకో" అతని మాటలు సీరియస్‌గా ఉన్నాయి.

తొమ్మిది గంటలకు గోపాలరావు డ్యూటీకి బయలుదేరాడు. బయలుదేరే ముందు "చూడు, ఈ గ్రామంలో ఇష్టం వచ్చినట్టు తిరగొద్దు. రవీంద్రవర్మ మనుషులు ఎక్కడ ఏ రూపంలో ఉంటారో చెప్పడం కష్టం. ఏ మాత్రం అనుమానం వచ్చినా నీ ప్రాణాలకే ముప్పు. మీ కన్నవాళ్ళకు నేనే జవాబివ్వాల్సి వస్తుంది" అన్నాడు.

"ఎలాగూ ఇన్వెస్టిగేషన్ తప్పదని తేలింది. ఇవాళ లేకుంటే రేపు, పల్లె ప్రజలంతా హవేలీ లోపలికి ప్రవేశిస్తారు. కాకపోతే నేను కాస్త ముందుగానే వెళ్దామనుకుంటున్నాను. ఏమంటారు?"

"మితిమీరిన ఆత్మవిశ్వాసం వద్దంటాను. చెప్పినట్టుగా నడుచుకో. రాధా, నువ్వు కూడా కాస్త జాగ్రత్తగా ఉండమ్మా" అనేసి గోపాలరావు బయటికి నడిచాడు.

వాదన పొడిగించలేదు విష్ణు. రాధకు వాళ్ళ వాదన ఇబ్బందికరంగా ఉంది. అయితే గోపాలరావునే సమర్థించాల్సిన అగత్యం. మాటల్లో చెప్పలేని ఇబ్బంది అనుభవిస్తూ ఉందామె.

గోపాలరావు బయటికి వెళ్ళగానే "మీరు నన్ను కట్టి పడెయ్యగలననుకుంటున్నారా?" అన్నాడు



రాధికా ఆప్టే డబ్బు మనిషా?

ఇప్పుడు చాలా మందిని వేధిస్తున్న ప్రశ్న ఇది. రాధిక తాజా సినిమాలో కొన్ని శృంగార సన్నివేశాలకు సంబంధించిన వీడియో ఇటీవల లీకయింది. ఆ వీడియో గురించి ఇప్పటి వరకూ రాధిక ఒక్క మాటంటే ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దానికి కారణం ఆ సినిమా దర్శక నిర్మాతలు ముందుగానే ఆమెకు ఈ విషయం చెప్పి మాట్లాడకుండా ఉండడానికి కొంత సొమ్ము ముట్టజెప్పారట! సినిమా మీద మంచి హైప్ తీసుకురావడానికి ఈ విధంగా వీడియో వాళ్ళే స్వయంగా లీక్ చేయించారని అంటున్నారు. తనకు ఏది తోస్తే అది మాట్లాడే తత్త్వం ఉన్న రాధికా ఆప్టే మౌనవ్రతం చూసి సినీజనం షాకవుతున్నారట! డబ్బు ఇస్తే రాధిక నోరు మూసుకుంటుందన్న వార్త బాగా హల్ చల్ చేస్తోంది.

విష్ణు, కవ్వింపుగా.

ఆమె వెంటనే జవాబు చెప్పలేదు. "విధి రాతను ఎవ్వరూ తప్పించుకోలేరన్న మాట మీ విషయంలో నిజమవుతుందేమోననిపిస్తోంది" అన్నది.

నవ్వాడు విష్ణు. "అంటే నాకేదో జరుగుతుందని మీ భయమా?"

"భయం కాదు. జరగబోయే నిజం!"

"మీరు ఆస్తికులా నాస్తికులా?"

"మనిషిని. మానవత్వాన్ని నమ్మేదాన్ని. దానికి విరుద్ధంగా ఎవరు నడుచుకున్నా ఎదిరించాలనుకునే దాన్ని. కన్నతండ్రైనా, దేశాన్నేలే ప్రభువైనా మినహాయింపు లేదు".

"నా ప్రశ్నకు జవాబు అది కాదు. మీరు చెప్పే డైలాగు చాలామంది చాలా సందర్భాల్లో చెప్పేదే. కాస్త కొత్తదేదైనా చెప్పండి".

"ఆస్తికురాల్నే. ఈ హవేలీలో జరిగే సంఘటనలు బయటి ప్రపంచానికి తప్పుగా అనిపించినా, ఈ గ్రామానికి సంబంధించి అవి మంచి పనులే. అక్కడ జరిగేది దుష్ట శిక్షణే. భగవంతుడు మంచివైపే ఉన్నాడనేందుకు ఇదే నిదర్శనం".

చకితుడై ఆమె వంక చూశాడు విష్ణు. "హలో మేడమ్, మీరు ఏదేదో మాట్లాడుతున్నారు. అంటే అదృశ్యమైన అరడజను మందిని ఎవరో హవేలీలోనే పెట్టి చంపేశారంటారా?"

ఉలికిపడ్డ రాధ అతనివైపు భీతిగా చూసింది. ఆవేశంలో నోరు జారిందన్న విషయం స్పష్టమైంది. నోరు జారినా, కాలుజారినా వెనక్కు తీసుకోవడం కష్టం.

అయితే రాధ ఇప్పుడు భయపడలేదు. వెంటనే సర్దుకుంది.

"గ్రామంలో అక్కడక్కడ గుసగుసలు వినవస్తుంటే అలాగే అనుకోవాల్సి వస్తుంది. నిజంగా అదే జరిగుంటే, ఆ పని చేసిందెవరైనా మంచి పనే చేశారంటాను. మా గ్రామంలో అలాంటి పని జరిగినందుకు సంతోషిస్తాను".

"మాటను సమర్థవంతంగా తిప్పి మాట్లాడినంత మాత్రాన తప్పు ఒప్పై పోదన్న విషయం మర్చిపోగూడదు".

ఠక్కున మౌనం దాల్చింది రాధ. ఇక ఆపై మాటలు పొడిగించడం మంచిది కాదన్న అర్థం అతని మాటల్లో ఆమెకు స్ఫురించింది. విష్ణు కూడా మౌనం దాల్చాడు. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యుత్సాహం కనబర్చడం కూడా మంచిది కాదన్న విషయం గ్రహించాడు.

సుమారు పావుగంట గడిచిన మీదట "నేను వెళ్ళి ఈరోజు పేపరు తీసుకొస్తాను. ఎలాగూ అంకుల్ కేస్ డీల్ చేస్తారు కాబట్టి ఇక భయపడనవసరం లేదు కదా" అన్నాడు.

రాధ ముఖంలో ఏదో ఆందోళన! అతన్ని అడ్డుకోవాలా వద్దా అన్న విషయమ్మై మెదడులో తర్జనభర్జన మొదలైంది.

"మీరేమీ ఆలోచించనవసరం లేదు. ఒకవేళ నాకేదైనా జరిగినా దాని గురించి మీరు చింతించొద్దు. చెప్పిన మాట వినకపోతే జరిగే శాస్తి ఇదే అనుకుని మౌనం వహించండి" అంటూ ఆమె అనుమతి, ప్రతిక్రియ కోసం ఎదురు చూడకుండా చెప్పులు తొడుక్కుని బయటికి నడిచాడు విష్ణు.

•••

తన చేతిలోని కాగితాన్ని రమణమూర్తి చేతిలో ఉంచాడు గోపాలరావు.

అది చూసిన రమణమూర్తి కొద్దిగా అప్‌సెట్ అయ్యాడు. బహుశా ఇది గోవర్ధన్ పనే అయ్యుంటుందన్న నిర్ణయానికి వచ్చేశాడు.

"రెండ్రోజుల క్రితమే ఒకతను వచ్చి ఈ కేసు వివరాలన్నీ సేకరించుకుని వెళ్ళాడు. ఎవరో గోవర్ధన్ అని సీఐడీ స్పెషల్ ఆఫీసరట. అప్పుడే నాకు అనుమానం వచ్చింది. అయితే ఇంత త్వరగా పని జరుగుతుందనుకోలేదు. ఆయన నీ గురించి యాదయ్యనడిగాడట. యాదయ్య ఏం వివరాలు చెప్పాడో తెలీదు".

గోవర్ధన్ పేరు వినగానే ఎక్కడో అతని మెదడులో మరో పేరు మెరిసింది. అదే విష్ణువర్ధన్! అతనూ ఇతనూ ఒకరేనా? అన్న అనుమానం క్షణకాలం మదిలో మెదిలి మాయమైంది. 'గోవర్ధన్‌ను చూడలేదు. బహుశా ఇద్దరూ ఒకరయ్యేందుకు అవకాశం ఉండదు' అని తనకు తానే సర్ది చెప్పుకున్నాడు.

ఆ వెంటనే గోపాలరావు యాదయ్యను పిలిచి అడిగాడు.

"నేనేమీ చెప్పలేదయ్యా. మీ పేరు, ఊరు మాత్రం చెప్పాను. మిగతా విషయాలు తెలుసుకునే ఇక్కడికి వచ్చినట్టున్నారాయన? ఇంతకు ముందు ఈ కేసు చూసింది మీరే కదా అని అడిగారు. అవునన్నాను".

గోపాలరావుకు తెరవెనుక ఏదో గూడుపుఠాణీ జరుగుతోందన్న భావన కలిగింది. అయితే రమణమూర్తి తనకు తానుగా ఇటువంటి పని చెయ్యడన్న విషయం తనకు తెలుసు. మరి ఈ ఆలోచన వేరే ఎవరికి వచ్చుంటుంది? ఎందుకిలా చేశారన్నదే అర్థం కాలేదు.

(ఇంకావుంది)

రుధిర జలపాతం!!

అదో జన సంచారం లేని ప్రాంతం! మంచు ఆవరించుకుని ఉంటుంది. గడ్డకట్టుకుపోయే ఆ చలి ప్రదేశంలో ధవళకాంతులు ఆవరించుకున్న మంచు కొండల మధ్యలోంచి రుధిర వర్ణంలో జలపాతం జాలువారుతూ ఉంటుంది!

రక్తవర్ణంలో ఉన్న ఆ నీరు కొండల మీదనుంచి కిందకు దూకుతుంటే, 'రక్తం ఏరులై ప్రవహిస్తోందా?' అనిపించకమానదు. శ్వేతవర్ణంలో ఆవరించుకున్న ఆ మంచు కొండల పైన ఏదో మహాయుద్ధం జరుగుతోందని, రక్తం కాలువలు కట్టి జలపాతంలా పడుతోందనే భ్రాంతి కలిగి ఎవరికైనా భయం కలుగుతుంది. లేదా అదేమిటా? అనే సందేహం మనల్ని పట్టిపీడిస్తుంది. ఆ వివరాలేంటో మీరూ తెలుసుకోండి!

ఈ అందమైన రుధిరవర్ణ జలపాతం అంటార్కిటికా ఖండంలో ఉంది. దీనికాపేరు ఎలా వచ్చిందంటే ఆ జలపాతం నీరు రక్తవర్ణంలో ఉంటుంది కాబట్టి! అక్కడి జలపాతం రక్తవర్ణంలో ఎందుకు ఉందో చాలాయేళ్ళపాటు ఎవరికీ అంతుబట్టలేదు. ఆ రహస్యం కొరుకుడు పడకుండా, శాస్త్రవేత్తలను ముప్పుతిప్పలు పెట్టింది. ఇటీవలే ఆ రహస్యాన్ని ఛేదించారు.

అదో మధురానుభూతి

భూమికి దక్షిణాన ఉన్న ధృవఖండం అంటార్కిటికా. దక్షిణార్ధ గోళంలో ఉంది. కోటీ నలభై నాలుగు లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ ఖండం ఆవరించుకుని ఉంది. ఆసియా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా తరువాత ఐదవ పెద్ద ఖండం ఇదే. ఈ ఖండం 98 శాతం మంచుతో కప్పబడి ఉంటుంది. ప్రపంచంలోకెల్లా అతి చల్లని ప్రాంతం కావడం మూలాన ఇది శాశ్వత నివాసయోగ్యం కాదు. అక్కడ చలికి తట్టుకోవడం చాలా కష్టం. కేవలం చలికి తట్టుకునే కొన్ని జంతువులు, కొన్ని మొక్కలు మాత్రమే అక్కడ జీవిస్తాయి. అంతేకాదు సూర్యుడు 24 గంటలూ కనిపిస్తాడు. అక్కడ సూర్యాస్తమయం ఉండదు. కొంచెం ఏటవాలుగా ఆకాశంలో 24 గంటలూ ఏదో ఒక పక్క సూర్యుడు కనబడుతూ ఉంటాడు. అదో మధురమైన అనుభూతిని కలిగిస్తుంది.

మొత్తం చలిప్రాంతమే

భారతదేశం కన్నా నాలుగు రెట్లు పెద్దదిగా ఉంటుంది అంటార్కిటికా. అప్పట్లో ఆ ప్రాంతం అంతా విపరీతమైన మంచుతో కప్పబడి ఉంది. లక్షలాది సంవత్సరాలుగా విపరీతమైన హిమపాతంతో 4.5 కిలోమీటర్ల మందాన మంచు పేరుకుపోయింది. భూమి కనబడకుండా పోయింది. 19వ శతాబ్దం చివరిలోనే మానవుడు మొదటి సారిగా అంటార్కిటికాపై అడుగుపెట్టగలిగాడు. అంతా మంచుమయమైన ఆ ప్రాంతంలో ఒక వంతు మంచు పైకి తేలియాడుతుంటే మిగిలిన తొమ్మిది వంతులూ నీటమునిగి ఉంటుంది. పెద్ద మంచుగడ్డలు నీటిలో తేలియాడుతూ ఉంటాయి. ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా ప్రాణాలకు ముప్పే! శాస్త్రవేత్తలు అక్కడ పరిశోధనా కేంద్రాలు ఏర్పాటు చేసుకుని వివిధ అంశాలపై పరిశోధనలు చేస్తున్నారు.

రక్తపుటేరు కనుగొన్నదిలా!

శాస్త్రవేత్త గ్రిఫ్ఫిత్ టైలర్ నాయకత్వంలో 1911లో అంటార్కిటికాలో అన్వేషణ యాత్ర ప్రారంభించింది ఓ బృందం. ఈ బృందానికి అద్భుతమైన దృశ్యం కనబడింది. గడ్డ కట్టుకుపోయి ఉన్న మంచుఖండంలో ఒకచోట రక్తపుటేరు కనిపించింది. అది జలపాతంలా కిందకు జాలువారుతోంది. ఆశ్చర్యపడిపోయారు. గడ్డకట్టుకుపోయే మంచు ప్రాంతంలో ఎర్రని ద్రావకం జలపాతంలా కిందికి దూకుతోందంటే ఎవరికైనా భయం కలుగుతుంది. ఈ జలపాతాన్ని గ్రిఫ్ఫిత్ టైలర్ కనుగొన్నాడు కాబట్టి ఆ ప్రాంతానికి టైలర్ హిమానీనదం అనే పేరు స్థిరపడింది.

ద్రావకపాతమా? జలపాతమా?

ఆ ప్రాంతంలో ఎరుపునీరు గడ్డకట్టకుండా జలపాతంలా దూకటంతో, దీనిని ద్రావకపాతమనీ, ఆల్గే దీనికి కారణమని మొదట శాస్త్రవేత్తలు భావించారు. ఐదు అంతస్తుల మంచుగడ్డలపై నుంచి పారుతున్న ఈ రుధిరవర్ణ జలపాతం కింద ఉన్న సరస్సులో కలుస్తుంది. తదుపరి పరిశోధనల్లో అది నీరే అని తేల్చారుగానీ, దానికి ఎర్రరంగు ఎలా వస్తోంది? ఆ నీరు ఎందుకు గడ్డకట్టడం లేదు? అనే విషయాలపై మరింతగా పరిశోధించారు.

ఇదే కారణమా!

ఇరవై లక్షల సంవత్సరాల క్రితం టైలర్ హిమానీనదం కింద 1300 అడుగుల లోతులో చిన్న సరస్సు ఉండేదని పరిశోధకులు గ్రహించారు. ఆశ్చర్యమేమంటంటే ఆ హిమానీనదంకింద సరస్సులో ప్రాణవాయువు, వెలుతురు, వేడి లేకుండానే సూక్ష్మజీవులు మనుగడ సాగించేవట. వీటిని స్రవించే సూక్ష్మ ప్రాణులంటారు. ఈ జీవుల నుంచే భూమి మీద ప్రాణులు ఉద్భవించాయట. జీవరాశులు తీవ్రమైన వాతావరణాల్లో బహుశా ఇతర గ్రహాలలోనూ ఉంటాయనడానికి రుధిర జలపాతం కూడా ఒక సాక్ష్యం అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అంటార్కిటికాలోని రుధిరవర్ణ జలపాతం సైన్స్ పరంగా ఆశ్చర్యకరమైన అంశంగా మిగిలింది.

- విజేత

రామాయణం

103

కుంభుణ్ణి సుగ్రీవుడు తుదముట్టిస్తే, నికుంభుణ్ణి హనుమ మట్టికరిపించాడు. కుంభ నికుంభులు మరణించారని తెలిసి, భోరుమన్నాడు రావణుడు. మకరాక్షుణ్ణి యుద్ధానికి పంపాడతను. యుద్ధరంగానికి వస్తూనే రాముణ్ణి ఎదుర్కొన్నాడు మకరాక్షుడు. ఇద్దరిమధ్యా పెద్ద యుద్ధం జరిగింది. ఆఖరికి రాముడు ప్రయోగించిన ఆగ్నేయాస్త్రానికి మకరాక్షుడు ప్రాణాలు విడిచాడు. ఈ సంగతి తెలిసి, అచేతనుడై పోయాడు రావణుడు. రామలక్ష్మణులను ఎదిరించేవారే లేరా? అనుకున్నాడు. ఎందుకులేరు? ఉన్నాడు, ఇంద్రజిత్తు ఉన్నాడనుకున్నాడు. కేకేశాడతన్ని. ఏం చేస్తావో చేసి, రామలక్ష్మణులు మరణించారన్న శుభవార్త తెలియజేయాలన్నాడు రావణుడు. అలాగే అన్నాడు ఇంద్రజిత్తు. అక్కణ్ణుంచి బయల్దేరాడు.

మాయాసీత వధ: మనసునొచ్చిన విభీషణుడు

యుద్ధరంగంలోకి ప్రవేశించాడు ఇంద్రజిత్తు. గతంలో చేసినట్టుగానే ఆ రోజు కూడా చుట్టూ సైన్యాలను కాపలా ఉంచి, అగ్నిహోత్రుణ్ణి అర్చించాడు. పూజలందుకుని ప్రత్యక్షమయ్యాడు అగ్నిదేవుడు. హవిస్సులందుకున్నాడు. అగ్నిదేవుడు అటు హవిస్సులందుకోగానే ఇటు ఇంద్రజిత్తు గతంలో మాదిరిగానే ఆయుధాలతో, అదృశ్యశక్తిగల రథంతో ఆకాశానికి ఎగిశాడు. చిటికెలో చీకటిమయం చేసి, రామలక్ష్మణులపై శరపరంపర కురిపించాడు. గాయాలపాలయినా రామలక్ష్మణులిద్దరూ దీటుగానే స్పందించారు. మహాస్త్రాలతో ఇంద్రజిత్తు బాణాలను కూల్చారు. రెచ్చిపోతున్న రామలక్ష్మణులను పట్టించుకోక, తన బాణాలను వానర సైన్యంపైకి గురిపెట్టాడు ఇంద్రజిత్తు. వేలకొలది వానరులను కూల్చాడు. పక్షులు రాలుతున్నట్టుగా వానరులు రాలిపోవడాన్ని చూసి తట్టుకోలేకపోయాడు రాముడు. రోషారుణ నేత్రాలతో ఇంద్రజిత్తుకేసి చూశాడు. తేరిపారజూస్తున్న రామునితో మాయాయుద్ధం చేయడం అసాధ్యం అనుకున్నాడు ఇంద్రజిత్తు. వెనక్కి వెళ్ళిపోయాడు. లంకకు చేరుకున్నాడు.

తండ్రి సూచన మేరకు రామలక్ష్మణులను యుద్ధ విముఖుల్ని చెయ్యాలి.

ఎలా?

ఆలోచనలో పడ్డాడు ఇంద్రజిత్తు. బాగా ఆలోచించిన మీదట తట్టిన ఊహ మేరకు మాయాసీతను సృజించాడతను. ఆ సీతను రథంలో కూర్చోబెట్టి యుద్ధరంగానికి బయల్దేరాడు. హనుమ ముట్టడించిన పడమటిద్వారం దగ్గరకు వచ్చాడు. గుండ్రాయితో అతన్ని ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యాడు హనుమ. దగ్గరగా వచ్చిన రథం వైపు తేరిపారజూశాడు. సీత కనిపించిందతనికి.

మాసిన చీరలో ఉంది సీత. జుత్తు విరబోసుకుని ఉంది. కృశించి ఉంది. ధూళితో ఉంది. దీనురాలై ఉంది. కన్నీరుమున్నీరుగా విలపిస్తూ ఉంది. పదేపదే చూశాడు హనుమ. నిజానిజాలు తెలుసుకోలేకపోయాడు. మాయాసీతను నిజమైన సీత అనుకున్నాడు. ఆమె ఈ రథంలో ఎందుకు ఉన్నదీ అర్థంగాక చేతిలోని గుండ్రాయిని జారవిడిచాడు హనుమ. గమనించాడది ఇంద్రజిత్తు. అదే అవకాశంగా ఓ చేత్తో మాయాసీత శిరోజాలు పట్టుకుని, మరో చేత్తో ఆమెపైకి కత్తి దూశాడతను.

"రామా రామా" విలపిస్తోంది సీత. ఆమెను నరకబోయాడు ఇంద్రజిత్తు.

"ఆగు" వారించాడు హనుమ.

"ఏ సీతకోసం మీరంతా ఇంతకు తెగించారో ఆ సీతను మీకు కాకుండా చేస్తాను, చూస్కో." అన్నాడు ఇంద్రజిత్తు. వద్దు వద్దని హనుమ అరుస్తున్నా పట్టించుకోక, కత్తితో సీత కంఠాన్ని తెగనరికాడతను. చూసి వానరులంతా అవాక్కయ్యారు.

"రాముడి మీది నా పగంతా సీతను చంపడంతో తీరిపోయింది. ఇక మీరెంత? మీ బలం ఎంత?" అన్నాడు ఇంద్రజిత్తు. వానరులను హీనంగా చూశాడు. గట్టిగా సింహనాదం చేశాడు. ఆ నాదానికి వానరులంతా భయపడ్డారు. వెనక్కి పరుగెత్తారు. హనుమ అడ్డుకున్నాడు వారిని. ఇంద్రజిత్తుపైకి పురిగొల్పాడు.

వానర రాక్షససైన్యాలు ఢీకొన్నాయి.

ఇందాక జారవిడిచిన గుండ్రాయిని అందుకున్నాడు హనుమ. దానిని గురి చూసి ఇంద్రజిత్తు మీదికి విసిరాడు. తెలివిగా ప్రవర్తించాడు సారథి. రథాన్ని పక్కకు మరల్చాడు. అలా రథాన్ని పక్కకు మరల్చడంతో గుండ్రాయి రథం మీదగాక కింద పడింది. గురి తప్పడంతో హనుమ నిస్పృహ చెందాడు. వానరులసహా వెనక్కి మరలాడు. ఇంద్రజిత్తు సీతను వధించిన సంగతి రామునికి తెలియజేసేందుకు అతన్ని సమీపించాడు. రాముణ్ణి హనుమ సమీపించడం, అతనితో దుఃఖిస్తూ జరిగింది చెప్పడాన్ని గమనించి ఆనందించాడు ఇంద్రజిత్తు. తన ఎత్తు పారినందుకు సంతోషించాడు. హోమం చేసేందుకు నికుంబిలకు బయల్దేరాడు.

సీతను ఇంద్రజిత్తు వధించిన సంగతి, తాను కళ్ళారా చూసిన వైనం అంతా రామునికి దుఃఖిస్తూ చెప్పాడు హనుమ. సీత ఇక లేదన్నది తెలిసి కుప్పకూలిపోయాడు రాముడు. స్పృహకోల్పోయాడు.

చలువమందు ఇవ్వడంతో కాసేపటికి తేరుకున్నాడు రాముడు. లక్ష్మణుని దగ్గరగా తీసుకుని విలపించసాగాడు.

యుద్ధం ఆగిపోయింది. వానరులంతా నిరాశా నిస్పృహలతో నిల్చున్నారు. గమనించాడది విభీషణుడు.

ఏమైంది? ఎందుకు అంతా ఇలా ఉన్నారు? కనుక్కునేందుకు మంత్రులసహా ముందుకు నడిచాడు విభీషణుడు. క్రమబద్ధంగా నిలిచిన సైన్యాన్ని తప్పించుకుని రాముణ్ణి చేరుకున్నాడు. రామలక్ష్మణులు దుఃఖించడం చూసి ఆశ్చర్యపోయాడు. ఆందోళన చెందాడు.

ఏం జరిగింది?

హనుమను అడిగాడు విభీషణుడు. జరిగిందంతా చెప్పాడు హనుమ.

"అది అబద్ధం. నిజం కాదు." అన్నాడు విభీషణుడు. రాముణ్ణి సమీపించాడు. చెప్పాడిలా.

"రామా! అదంతా మాయ. మీరంతా ఇంద్రజిత్తు మాయాజాలంలో ఇరుక్కున్నారు. సముద్రం ఇంకిపోయినా ఇంకిపోవచ్చుగాని, సీత మరణించడం జరగదు. ఎందుకు జరగదంటే...ఆమెకు ఎలాంటి బాధ కలిగించేందుకూ రావణుడు ఒప్పుకోడు. పైగా సామదానభేదాలతోగాని, వంచనతోగాని సీతను సమీపించడం, ఆమెను వధించడం ఎవరివల్లా కాదు."

అవును! సీతను చంపడం ఎవరివల్లా కాదు అనుకున్నాడు రాముడు. ధైర్యాన్ని పుంజుకున్నాడు. లేచి నిల్చున్నాడు.

రామలక్ష్మణులను యుద్ధవిముఖుల్ని చేసేందుకు మాయా సీతను సృష్టించి హనుమ సమక్షంలో ఆమె కంఠాన్ని తెగనరికాడు ఇంద్రజిత్తు. యుద్ధం ఆగిపోయింది. వానరసేన దుఃఖసాగరంలో మునిగిపోయింది. ఆ వార్త విని స్పృహ కోల్పోయిన రాముడికి చలువమందిచ్చి స్పృహ రప్పించారు. అప్పుడు విభీషణుడు జోక్యం చేసుకున్నాడు. రామునితో అతడేమన్నాడు? ఇంద్రజిత్తు సంహారానికి ఎలాంటి సలహా ఇచ్చాడు?

"ఇంద్రజిత్తు ఈ మాయపన్నడానికి అసలు కారణం ఇందాకే నాకు తెలిసింది. బ్రహ్మశిరోనామకాస్త్రాన్నీ, ఆకాశంలో పరుగుదీసే రథాన్నీ కోరుకుంటూ బ్రహ్మను మెప్పించేందుకు వాడు హోమం తలపెట్టాడు. నికుంభిలలో హోమం ప్రారంభమైంది. అది నిర్విఘ్నంగా కొనసాగితే ఇంద్రజిత్తును ఇక ఓడించడం ఎవరితరమూ కాదు. దానిని భగ్నం చెయ్యగలగాలి. ఆ హోమాన్ని భగ్నం చేసినవాడే ఇంద్రజిత్తును కూడా వధించగలడు." అన్నాడు విభీషణుడు.

"అయితే అందుకు నేను సిద్ధం." అన్నాడు లక్ష్మణుడు. అన్నగారి ఆజ్ఞకోసం చూడసాగాడు.

"రామా! ఇది మంచి అవకాశం. దీనిని వదులుకోవద్దు. పెద్దసైన్యంతో లక్ష్మణుణ్ణి నికుంభిలకు పంపించు. మనకి అంతా మంచే జరుగుతుంది." అన్నాడు విభీషణుడు.

ఆలోచనలో పడ్డాడు రాముడు.

"లక్ష్మణునికి తోడుగా నేనూ, హనుమాదులు కూడా ఉంటాం." చెప్పాడు విభీషణుడు.

ఆ మాటకి సరేనన్నట్టుగా తలూపాడు రాముడు. లక్ష్మణుణ్ణి దగ్గరగా తీసుకున్నాడు. అన్నాడిలా.

"తమ్ముడూ! ఇంద్రజిత్తు కుట్రను భగ్నం చేసి, అతన్ని సంహరించి మరీ రా."

"తప్పకుండా" అన్నాడు లక్ష్మణుడు. అద్భుతమైన కవచాన్ని ధరించాడు. బలమైన ధనుస్సును అందుకున్నాడు. బాణాలతో నిండిన అమ్ములపొదులు ధరించి, అన్న చుట్టూ ప్రదక్షిణం చేశాడు. తర్వాత అతనికి సాష్టాంగనమస్కారం చేశాడు. ఆశీస్సులందించాడు రాముడు. విభీషణ, హనుమాదులు, సైన్యంసహా నికుంభిలకు చేరాడు లక్ష్మణుడు. అక్కడ సైన్యాన్ని ప్రాకారంలా నిలిపి, మధ్యలో మర్రిచెట్టు నీడన హోమం చేస్తున్న ఇంద్రజిత్తును చూశాడు. తక్షణ కర్తవ్యాన్ని గుర్తు చేస్తున్నట్టుగా హనుమను కనుసైగతో హెచ్చరించాడు. అంతే! దగ్గరలో ఉన్న పెద్ద చెట్టును వేళ్ళసహా పెరికి, దాంతో రాక్షససైన్యాన్ని మోదసాగాడు హనుమ. అతని విజృంభణ నాంది పలికింది. వానరవీరులు చెట్లూ, గుండ్రాళ్ళతో రాక్షసులపై దాడి చేశారు. ఇరువర్గాలకీ చాలాసేపు యుద్ధం జరిగింది. వానరుల ధాటికి తట్టుకోలేక రాక్షసులు పరుగందుకున్నారు. అక్కణ్ణుంచి పారిపోయారు. ప్రాణభయంతో పరుగుదీస్తున్న తన సైన్యాన్ని చూశాడు ఇంద్రజిత్తు. కోపోద్రిక్తుడయ్యాడు. హోమాన్ని పూర్తి చేయలేకపోయాడు. అసంపూర్తిగా చాలించి లేచి నిల్చున్నాడు. ధనుస్సు అందుకుని, రథాన్ని ఎక్కి హనుమపై దాడి చేశాడు. అతనిపై కుప్పలుతెప్పలుగా బాణాల్ని కురిపించాడు. ఏ బాణానికీ గాయపడక, చాకచాక్యంగా తప్పించుకున్నాడు హనుమ. అతనిపై మరిన్ని బాణాలు గురిపెడుతుండగా, ఆ సమయంలో విభీషణుడుసహా ఎదురుగా నిలిచి, ధనుష్టంకారం చేశాడు లక్ష్మణుడు. లక్ష్మణుడుసహా విభీషణుడు తనకి ఎదురు నిలవడాన్ని తట్టుకోలేకపోయాడు ఇంద్రజిత్తు. పిడికిళ్ళు బిగించి అసహనాన్ని ప్రదర్శించాడు.

"ఇంద్రజిత్తూ! ఇక నీ మాయలు సాగవు. నీతో యుద్ధం చెయ్యడానికే నిన్ను వెదుక్కుంటూ వచ్చానిక్కడికి. రా! పౌరుష ప్రతాపాలు ఉంటే నాతో యుద్ధం చెయ్యి." అన్నాడు లక్ష్మణుడు.

యుద్ధానికి సన్నద్ధమవుతూ లక్ష్మణుని వెనుక నక్కిన విభీషణుణ్ణి గమనించాడు ఇంద్రజిత్తు. తన గుట్టు రట్టు చేసింది అతనేనని గ్రహించాడు. విభీషణునిపై చెప్పలేనంత కోపం పెంచుకున్నాడు. నిప్పులుమిసే కళ్ళతో అతన్ని చూస్తూ అన్నాడిలా.

"విభీషణా! సాక్షాత్తు నా తండ్రికి సోదరుడివై ఉండి, బంధుప్రేమనూ, జాతి అభిమానాన్నీ కాదనుకుని, నన్ను అంతం చెయ్యాలని కంకణం కట్టుకున్నావు. నీలాంటివాడు ఈ గడ్డపై పుట్టడమే మహాపాపం."

బాధగా తల దించుకున్నాడు విభీషణుడు.

"దుర్మార్గుడా! స్వజనులను కాదని, పరులకు సేవకుడివై సంచరిస్తున్నావు. నిన్ను చూస్తే అసహ్యంతోపాటు జాలి కూడా కలుగుతోంది. నీకు తెలుసో తెలియదో, తనవారిని కాదనుకుని పగవారిని నెత్తికెక్కించుకునే నీలాంటివారిని, ఆ పగవారే అంతమొందిస్తారు." అన్నాడు ఇంద్రజిత్తు.

రామలక్ష్మణుల్ని పగవారనడాన్ని తట్టుకోలేకపోయాడు విభీషణుడు. పైగా వారు తనని అంతమొందిస్తారని చెప్పడాన్ని భరించలేకపోయాడతను.. అన్నాడిలా.

"ఇంద్రజిత్తూ! నోటికి ఎలా వస్తే అలా మాట్లాడకు! అది నీకెన్నటికీ మంచిది కాదు. ఎవరు స్వజనులు? రాక్షసులా? నేను రాక్షసకులంలో పుట్టినా నాకు చిన్నతనం నుండీ అధర్మం, దారుణాలంటే పడవు. కులం కంటే గుణం ప్రధానమనుకునేవాణ్ణి. నా గుణాన్ని బట్టి నేను రాక్షసుణ్ణి కాను. నీకు తెలియదా, నేనెందుకు లంకను వదలి వచ్చానో?"

చెప్పొచ్చావు చాల్లే అన్నట్టుగా తలెగరేశాడు ఇంద్రజిత్తు. అయినా చెప్పడం తన బాధ్యత అన్నట్టుగా చెప్పుకొచ్చాడిలా విభీషణుడు.

"మంచి చెప్పిన నన్ను, నీ తండ్రి కట్టుగుడ్డలతో వెళ్ళగొట్టాడు. అందుకే పుట్టినగడ్డను కాదనుకున్నాను. నీతిమంతులు పరధనాన్నీ, పరుల భార్యల్నీ ఆశించరు. నీ తండ్రి ఆ రెంటినీ ఆశిస్తాడు. అలాంటివాణ్ణి అంటిపెట్టుకుని ఉండడం పొరబాటు. చేతిలో పామునీ, తగలబడుతున్న ఇంటినీ వెంటనే వదిలెయ్యాలి. అందుకే వదలి వచ్చాను."

వినడం ఇష్టం లేనట్టుగా చూశాడు ఇంద్రజిత్తు. విభీషణుణ్ణి విషం పూసిన కత్తి అనుకున్నాడు.

"ఇంద్రజిత్తూ! ఇక నీ మాయలు చెల్లవు. లక్ష్మణుని బాణాలనుంచి నువ్వు తప్పించుకోలేవు. నీకిక మరణమే శరణ్యం." అన్నాడు విభీషణుడు.

"వదరుబోతా" అన్నాడు ఇంద్రజిత్తు. విభీషణుణ్ణీ, లక్ష్మణుణ్ణీ కొరకొరా చూశాడు.

-అరణి

ఇంటర్వ్యూ

ఇది నా జీవితంలో ఊహించని మలుపే!

-సన

'నిన్నేపెళ్ళాడతా' చిత్రంతో తెరంగేట్రం చేసిన అందాలరాశి సన. 'చుప్ చుప్ తార... తార...తార...' అనే పాట సన్నివేశంలో దుమ్మురేపి, దాదాపు రెండు దశాబ్దాలుగా దక్షిణాది భాషల్లో, హిందీ చిత్రాల్లో అనేక పాత్రలు పోషిస్తున్నారామె. 400 పైగా చిత్రాల్లో నటించి తరగని గ్లామర్‌తో దూసుకుపోతున్న సన ఇంటర్వ్యూ ఈ వారం....

సికింద్రాబాద్ చిలకలగూడలో పుట్టాను. మా నాన్నగారు రాబర్ట్ హార్డింగ్. అమ్మ జైతూన్. వారిది మతాంతర ప్రేమ వివాహం. మా అన్నయ్య పేరు మున్నా. నా విద్యాభ్యాసమంతా జంటనగరాల్లోనే. 1988లో ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తిచేశాను.

నా ఆరవ యేట నుండే డాన్స్ నేర్చుకున్నాను. కూచిపూడి, భరతనాట్యం, జానపదం, కథక్ నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించాను. వీణ, శాస్త్రీయ సంగీతంలోనూ పట్టు సంపాదించాను. క్రికెట్, బాక్సింగ్, సెల్ఫ్ ప్రొటెక్షన్ కరాటే నేర్చుకున్నాను. తల్లిదండ్రుల ప్రోద్బలం, ప్రోత్సాహమే దీనికి కారణం. పాఠశాలలో మొదట నేను శివ తాండవ నృత్య ప్రదర్శన చేశాను. అదే నాకు మంచి పేరు తెచ్చింది. స్టేజ్ ఫియర్ పోవడంతో పాటు అందరి ప్రోత్సాహం లభించింది.

వివాహం తర్వాతే సినిమాల్లోకి

చాలామంది సినిమా తారలు కెరీర్ తర్వాత వివాహం చేసుకుంటారు. కానీ వివాహ జీవితంలో కొన్ని ముఖ్యమైన బాధ్యతలన్నీ తీరిపోయిన తర్వాతే నేను సినిమా రంగంలోకి అడుగుపెట్టాను. బహుశా ఏ నటికి ఇలా జరిగి ఉండదు. చాలా చిన్న వయసులో, పద్నాలుగవ యేటే నాకు వివాహం జరిగింది. ఇది పెద్దలు చేసిన పెళ్ళి. నా భర్త పేరు సయ్యద్ సాదత్. రియల్ ఎస్టేట్ వ్యాపారి. మాకు ఇద్దరు పిల్లలు. సయ్యద్ అన్వర్, పాప తబస్సూమ్. వీరిలో అన్వర్ నటుడు, నిర్మాత. ప్రస్తుతం తమిళ టీవీ ఛానల్‌లో 'పగల్ నిలువు' అనే సీరియల్‌లో నటిస్తున్నాడు. పాపకు వివాహం చేశాం. అల్లుడు పేరు ఒవైసీ అహ్మద్‌ఖాన్. దుబాయ్ ఫైవ్‌స్టార్ హోటల్‌లో చెఫ్‌గా పనిచేస్తున్నాడు.

ఎయిర్ హోస్టెస్ నా కల

ఎలాగైనా ట్రైనింగ్ తీసుకుని ఎయిర్ హోస్టెస్ ఉద్యోగం చేయాలనేది నాలో బలమైన కోరిక. కానీ ఆకస్మికంగా వివాహం నిశ్చయమైంది. నేను కూడా ఊహించలేదు. తర్వాత ఉపాధ్యాయ రంగంలో అనుభవం సంపాదించాను. చిన్న స్కూలు పెట్టాలని ప్లాన్ చేశాను. కానీ వివాహం వల్ల నా కోరికలన్నీ తారుమారయ్యాయి.

ఏదో సాధించాలనే తపన

జీవితంలో ఏదైనా సాధించాలనే తపన నా మనసులో ఉండేది. న్యూస్ పేపర్ చదవడం చాలా అరుదు. ఎందుకో ఆ రోజు మాత్రం టీచర్స్ జాబ్స్ ఏమైనా దొరుకుతాయేమోనని ఉబుసుపోక పేపరు తిరగేస్తుంటే మోడలింగ్ ప్రకటన కనిపించింది. మా వాళ్ళెవరూ ఒప్పుకోరని తెలుసు. అయినా ప్రయత్నం చేయడంలో తప్పులేదనిపించింది. అత్తగారిని అడిగితే, ససేమిరా వద్దంది. దాంతో నా ముఖకవళికలను ఆమె కనిపెట్టింది గానీ ఏమీ అనలేదు. నేను కూడా సైలెంట్‌గా ఉండిపోయాను. మూడు రోజుల తర్వాత మళ్ళీ అదే ప్రకటన వచ్చింది. పుర్రెకు పుట్టిన బుద్ధి పోతుందా! మళ్ళీ అత్తగారిని అడిగాను. ఈ సారి మాత్రం కొంచెం ప్రేమగా, గోముగా, నిదానంగా అడిగాను. ప్రయత్నం చేద్దాం, వస్తే వస్తుంది, లేకపోతే లేదు అన్నాను. మొత్తానికి ఆమె ఒప్పుకుంది.

మోడలింగ్

దరఖాస్తు చేసిన మూడు రోజుల తర్వాత సెలక్షన్స్‌కి రమ్మని కబురు పంపారు. వెళ్ళాను. సెలెక్టయ్యాను. అగ్రిమెంట్‌మీద సంతకం చేశాను. ఒక రిసార్ట్స్‌లో పిల్లలతో కలిసి పిక్నిక్‌కి వెళ్ళి ఎంజాయ్ చేస్తున్నట్టు నటించే యాడ్. ఆ యాడ్ ఎంతో సక్సెస్ కావడంతో నేను అందరి దృష్టిలో పడ్డాను. అప్పుడప్పుడు యాంకరింగ్ చేయడం ప్రారంభించాను. దూరదర్శన్‌లో, మరికొన్ని ఛానల్స్‌లో చేసేదాన్ని.

కృష్ణవంశీ దృష్టిలో పడ్డా

అన్నపూర్ణా స్టూడియోలో టీవీ సీరియల్ యాంకరింగ్ చేస్తున్న సమయంలో కృష్ణవంశీగారు ఏదో పనిమీద వచ్చారు. వెళ్తూ వెళ్తూ నన్ను చూసుకుంటూ వెళ్ళిపోయారు. ఆ మర్నాడు కూడా నేను అదే స్టూడియోలో ఉండటంతో, 'కృష్ణవంశీగారు ఒకసారి మిమ్మల్ని వచ్చి కలవ

మన్నారు' అని వారి మేనేజర్‌తో కబురు పంపారు. ఆ రోజు రాత్రే ఇంట్లో మా అత్తయ్య మావయ్య లతో ఈ విషయం చర్చించాను. వాళ్ళ అంగీ కారంతో మర్నాడు కృష్ణవంశీగారిని కలిశాను. 'నన్ను చూస్తూనే, 'వదిలేది లేదు, యూ ఆర్ సెలెక్టెడ్' అన్నారు. నటించేందుకు సిద్ధంగా ఉండండి, సినిమా పేరు 'నిన్నే పెళ్ళాడతా', వచ్చే వారమే షూటింగ్ ప్రారంభమవుతుంది. రేపు ఒకసారి వచ్చి ప్రొడక్షన్ మేనేజర్‌ని కలిసి అగ్రి మెంట్ మీద సంతకం చేసి అడ్వాన్స్ తీసుకోండి అన్నారు. ఆ విధంగా చాలా యాదృచ్ఛికంగా నేను సినీరంగంలోకి ప్రవేశించాను. ఈ సంఘట నను ఇప్పటికీ నేను మరచిపోలేను. ఇది కలా! నిజమా! అనుకున్నాను. అలా అన్నీ ఆఘమేఘాల మీద జరిగిపోయాయి.

పూర్వజన్మ సుకృతం

మా ముస్లిం మతంలో ఇలా సినిమాల్లో నటించడం లాంటివాటికి తొందరగా ఒప్పుకోరు. నా అదృష్టమో లేక మా అత్తమామలు సహృద యంతో ఒప్పుకోవడమోగానీ ఈ రంగంలో నిల దొక్కుకున్నాను. ఈరోజు ఇలా ఉన్నానంటే నిజంగా నా పూర్వజన్మ సుకృతం. లక్షలాదిమంది సినీ ప్రేక్షకులు ఈ రోజు నన్ను ఆదరిస్తున్నారంటే, ఇది నా జీవితంలో ఊహించని మలుపే. ఇలాంటి అవకాశం కృష్ణవంశీగారి దర్శకత్వంలో నాకు వస్తుందని కలలో కూడా నేను ఊహించలేదు.

నిన్నే పెళ్ళాడతా

చుప్ చుప్ తార....తార... తార తార.... అనే పాట సన్నివేశం చేస్తున్నప్పుడు నిజంగా ఏదో లోకంలో, మరో ప్రపంచంలో ఆనందాల హరి విల్లులో ఉన్నట్టు అనిపించింది. ఆనందంతో కేరింతలు కొడుతుంటే, లక్ష్మి, కవిత, టబూ, రమాప్రభ, నేనూ, నాగార్జున, చలపతిరావు తది తర నటవర్గంతో ఈ పాట సన్నివేశాన్ని అద్భు తంగా చిత్రీకరించారు. సహనటిగా చేసిన నా మొదటి చిత్రమే సూపర్‌హిట్ కావడం నా లక్కీ.

కుటుంబసభ్యులతో

ఇక ఆ తర్వాత వెనక్కి తిరిగి చూడ లేదు. డేట్స్ ఇవ్వలేకపోయిన చిత్రాలు కూడా ఎన్నో ఉన్నాయి. పరుగెత్తి పాలు తాగేకంటే, నిలబడి నీళ్ళు తాగడం మేలు అన్నారు కదా. అంత తొందరగా డేట్స్ ఇచ్చేదాన్ని కాదు. ముఖ్యంగా కథ కూడా ఎలా ఉంటుందో దర్శకుణ్ణి బట్టి ఊహించుకుని సంతకం చేసేదాన్ని. చిన్న చిత్రమైనా, పెద్దచిత్రమైనా అదే పద్ధతి.

లిటిల్ సోల్జర్స్

కొన్ని సినిమాలు తప్ప, నేను నటించిన చిత్రాలన్నీ సూపర్ సక్సెసే. ఒకటి నచ్చింది, మరోటి నచ్చలేదు అనేదేం లేదు. అన్నీ మంచి చిత్రాలే, ప్రేక్షకులు మెచ్చినవే. కానీ కొన్ని చిత్రాల్లో నా నటన మెచ్చుకుంటూ ప్రేక్షకుల నుండి ఎక్కువ ఫోన్లు వస్తూ ఉంటాయి. నిన్నే పెళ్ళాడతాతో పాటు, కల్యాణరాముడు, కృష్ణ, మల్లీశ్వరి, కంది రీగ, ఈ అబ్బాయి చాలా మంచోడు, ఆంజ నేయులు చిత్రాలు ఎక్కువమందికి నచ్చినవి.

ఏఎన్నార్‌తో మట్టిమనుషులు

అక్కినేని నాగేశ్వరరావుగారికి జోడీగా 'మట్టి మనుషులు' టీవీ సీరియల్‌లో నటించాను. క్రమ శిక్షణకు మారు పేరు అక్కినేనిగారు. ఆయనతో నటించినన్ని రోజులూ నిజంగా ఎన్నటికీ మరువ లేనివి. అలాంటి ఉన్నత భావాలున్న మహా నటుడు ఈ రోజు మన మధ్య లేకపోవడం ఎంతో బాధగా ఉంటుంది.

కన్నడంలో విలన్‌పాత్ర

పోలీస్ స్టోరీ-2 అనే కన్నడ చిత్రంలో విలన్ పాత్ర చేశాను. లేడీ విలన్ పాత్ర నాకు ఇష్టమే. అందుకే ఒప్పుకున్నాను. ఆ తర్వాత కన్నడ, తమిళ, మలయాళ చిత్రాల్లో విలన్ క్యారెక్టర్లకు అవకాశాలు వచ్చాయి. అవి చూసి కొందరు తెలుగు దర్శకులు కూడా నాకు శాడిస్టు పాత్రలు ఇస్తున్నారు. నటన అన్నప్పుడు ఏ పాత్ర అయినా చెయ్యాలి. అప్పుడే మనకు ఒక గుర్తింపు. ఇది వద్దు, అది కావాలి అని నేను ఎన్నడూ అనలేదు. త్రికోఠిగారి దర్శకత్వంలో ఒక చిత్రంలో నటిస్తు న్నాను. ఇంకా పేరు పెట్టలేదు. ఇందులో నాది మేజర్‌రోల్. త్రికోఠిగారు రాజమౌళిగారికి సహ దర్శకులు.

వెనుదిరిగి చూడలేదు

సినిమా రంగంలో ప్రవేశించిన దగ్గర నుంచి ఇప్పటివరకు నేను ఎన్నడూ వెనుదిరిగి చూడ లేదు. ఈ విషయంలో నేను లక్కీ. దాదాపుగా కంటిన్యూగా బిజీగానే ఉంటున్నాను. హీరోయి న్‌గా చేయమని అడిగారు, వద్దన్నాను. ప్రేక్షకులు నన్ను ఎలా చూస్తే ఆదరిస్తారో, ఇష్టపడతారో అవే పాత్రలు ఇప్పటివరకు చేస్తూ వచ్చాను.

ఆంధ్రా ఆడబడుచు

ప్రస్తుతం డిఫరెంట్ డిఫరెంట్ క్యారెక్టర్లు,

ముఖ్యంగా మేజర్ రోల్స్ చేస్తున్నాను. ప్రేక్షకుల దీవెనలే దీనికి కారణం. భక్తి చిత్రాలు, సీరియల్స్ చేశాను. తమిళ, కన్నడ, మలయాళ చిత్రాల్లో దేవతల పాత్రలు పోషించాను. ఆదిపరాశక్తి, విజ యవాడ కనకదుర్గ, లక్ష్మీదేవి, పార్వతి...ఇలా సీరి యల్స్‌లో నా పాత్రలకు ప్రేక్షకులు నాకు ఆంధ్రా ఆడబడుచుగా గుర్తింపునిచ్చారు.

టైమ్‌పాస్‌కోసం రాకండి

పిల్లలకీ పెద్దలకీ నచ్చేవిధంగా జానపద, చారిత్రక, పౌరాణిక, కుటుంబ కథాచిత్రాలు డిఫ రెంట్‌గా తీస్తే బాగుంటుంది. ఈ మధ్య చిత్రా లన్నీ ఒకే మూసలో వస్తున్నాయి. కథ ఉండటం లేదు. నేను కొత్తవారికి చెప్పేది ఒక్కటే. టైమ్ పాస్ కోసం మాత్రం సినిమా రంగంలోకి రావద్దు. ఏదో వచ్చాం, చేశాం, అయిపోయింది, ఫేం అయి పోయాం అన్నట్టు కాకుండా నిజంగా నటనమీద, సినిమాల మీద ఆసక్తి ఉండీ పాత్రోచితంగా నటించగలవాళ్ళు మాత్రమే ఈ రంగంలోకి వస్తే బాగుంటుంది అనుకుంటున్నాను. ఇలా చేయడం వల్ల ఇళ్ళల్లో ఉండిపోతున్న ఎంతోమంది ఆర్టిస్టు లకు సహాయం చేసినవారవుతారు.

ఉదయభాస్కర్ ఔదార్యం

ఆదిపరాశక్తి షూటింగ్ సమయంలో దర్శకుడు ఉదయభాస్కర్‌గారు చూపించిన ఔదార్యం మరువ లేనిది. ఉదయం తొమ్మిదికల్లా షూటింగ్‌కి వెళ్ళాలి. కానీ ముందురోజు హాస్పిటల్‌కి వెళ్ళాను. అపెండి సైటిస్ అన్నారు. రెస్టుకు వీలు కాలేదు. అలాగే ఆలస్యంగా 11 గంటలకు వెళ్ళాను. భారీ సెట్టింగ్. అందరూ ఎదురుచూస్తున్నారు. ఉదయభాస్కర్‌గారు నా సమస్య విని ఒక్క ఫోన్ చెయ్యొచ్చుగా అన్నారు. కానీ ఈరోజే ఫినిష్ చేద్దామనుకున్నానని చెప్పా. మిగతావారిని ఆపి నావే 70 షాట్స్ తీసు కున్నారు. మర్నాడు ఆపరేషన్ తర్వాత కుట్లుండ గానే కొన్ని షాట్స్ చేశాను. కానీ దర్శకుడు మాత్రం విశ్రాంతి తర్వాతే షూటింగ్ అన్నారు. భారీ సెట్టిం గులు వేసుకుని కూడా ఉదారంగా విశ్రాంతికి అవకాశం ఇచ్చిన అలాంటి దర్శకులు ఈ రోజుల్లో దొరుకుతారా? అనిపిస్తుంది అప్పుడప్పుడు.

-కె.హరనాథ్, సెల్: 97035 42598

సౌభాగ్య చక్రం

సెప్టెంబర్ 7 నుంచి సెప్టెంబర్ 13 వరకు

శ్రీ బిజుమళ్ళ బిందుమాధవశర్మ

మేషం (మార్చి 21 - ఏప్రిల్ 20 మధ్య పుట్టినవారు)

ఆరోగ్యం, పెట్టుబడులు, వృత్తి, వ్యాపారాలు, ఆర్థికపరమైన వ్యూహాలకు ఈ వారం అనుకూలం. బుధవారం కృషి రంగంలో ఆర్థికంగా ప్రోత్సాహకరం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. 8,9,10 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. బంధుమిత్రులతో విందుల్లో పాల్గొంటారు. 11,12 తేదీల్లో ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. 13న విందులు, వేడుకల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

వృషభం (ఏప్రిల్ 21 - మే 21 మధ్య పుట్టినవారు)

వృత్తి, వ్యాపారాలు, ప్రేమానుబంధాలు, ఆరోగ్యం, సమావేశాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం వేడుకల్లో పాల్గొంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. 8,9,10 తేదీల్లో ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. ప్రియతముల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి. 11,12 తేదీల్లో విద్యార్థులకు శుభప్రదం. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కీలక సమాచారం అందుకుంటారు. 13న సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు.

మిథునం (మే 22 - జూన్ 21 మధ్య పుట్టినవారు)

కుటుంబ వ్యవహారాలు, వేడుకలు, బదిలీలు, ఆర్థిక లావాదేవీలకు ఈ వారం అనుకూలం. బుధవారం బదిలీలు, మార్పులకు అనుకూలం. 8,9,10 తేదీల్లో శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురవుతాయి. బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. 11,12 తేదీల్లో ఇంటికోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. 13న రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.

కర్కాటకం (జూన్ 22 - జులై 22 మధ్య పుట్టినవారు)

ఆర్థికపరమైన చర్చలు, వేడుకలు, విద్యా విషయాలు, ప్రయాణాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం విద్యార్థులకు శుభప్రదం. శుభవార్త అందుకుంటారు. 8,9,10 తేదీల్లో సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురయ్యే అవకాశం ఉంది. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. 11,12 తేదీల్లో సమావేశాల్లో పాల్గొంటారు. ప్రియతములతో సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. 13న సోదరీసోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

సింహం (జులై 23 - ఆగస్టు 23 మధ్య పుట్టినవారు)

స్పెక్యులేషన్లు, పెట్టుబడులు, షాపింగ్, విద్యా విషయాలు, ప్రయాణాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం రియల్ ఎస్టేట్, నిర్మాణరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. 8,9,10 తేదీల్లో పెట్టుబడుల్లో అచితూచి వ్యవహరించాలి. ఫీజులు, బిల్లుల చెల్లింపులతో ఇబ్బందులు ఎదుర్కొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. 11,12 తేదీల్లో వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి అనుకూల సమయం. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరం. 13న షాపింగ్‌లో నాణ్యత గమనించాలి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్య (ఆగస్టు 24 - సెప్టెంబర్ 22 మధ్య పుట్టినవారు)

విద్య, వృత్తి, వ్యాపారాలు, కొత్త ప్రాజెక్టులు, వేడుకలు, ఆర్థిక వ్యవహారాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం కీలక సమాచారం, విలువైన పత్రాలు అందుకుంటారు. 8,9,10 తేదీల్లో బదిలీలు, మార్పులు, చేర్పుల కారణంగా అసౌకర్యానికి గురవుతారు. కుటుంబ వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్ రంగంలోనివారు జాగ్రత్తలు పాటించాలి. 11,12 తేదీల్లో పొదుపు పథకాలు లాభిస్తాయి. వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశం లభిస్తుంది. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు విజయం సాధిస్తారు. 13న వృత్తి, వ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలు చేసి విజయం సాధిస్తారు.

తుల (సెప్టెంబర్ 23 - అక్టోబర్ 23 మధ్య పుట్టినవారు)

కుటుంబ వ్యవహారాలు, చిన్నారుల విషయాలు, జనసంబంధాలకు ఈ వారం ప్రాధాన్యం ఇస్తారు. బుధవారం దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. 8,9,10 తేదీల్లో ఒక సమాచారం నిరాశ కలిగిస్తుంది. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. 11, 12 తేదీల్లో మీ మనసు మార్పు కోరుకుంటుంది. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాలవారికి అనుకూలం. బదిలీలు, మార్పులకు సంబంధించిన సమాచారం అందుతుంది. 13న దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభదాయకం.

వృశ్చికం (అక్టోబర్ 24 - నవంబర్ 22 మధ్య పుట్టినవారు)

రియల్ ఎస్టేట్, బదిలీలు, విద్య, వృత్తి, వ్యాపారాలు, వేడుకలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. 8,9,10 తేదీల్లో ఆర్థిక విషయాల్లో నిరుత్సాహంగా ఉంటుంది. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఖర్చులు అంచనాలు మించుతాయి. 11,12 తేదీల్లో సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు అందుకుంటారు. 13న బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా ఉంటుంది.

ధనుస్సు (నవంబర్ 23 - డిసెంబర్ 21 మధ్య పుట్టినవారు)

ఇంటర్వ్యూలు, పెద్దలతో సమావేశాలు, కుటుంబ వ్యవహారాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం రాజకీయ, సినీరంగాలవారికి శుభప్రదం. గౌరవ పదవులు అందుకుంటారు. 8,9,10 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో కొత్త పనుల ప్రారంభానికి తగిన సమయం కాదు. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 11,12 తేదీల్లో అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో పెద్దల ప్రోత్సాహం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. 13న ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

మకరం (డిసెంబర్ 22 - జనవరి 20 మధ్య పుట్టినవారు)

ఆర్థికపరమైన సమావేశాలు, ప్రయాణాలు, విద్య, బదిలీలు, వేడుకలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం ప్రదర్శనలు, సమావేశాల్లో పాల్గొంటారు. 8,9,10 తేదీల్లో రాజకీయ, సినీ, బోధన, పర్యాటక రంగాల వారి అంచనాలు తల్లకిందులయ్యే అవకాశం ఉంది. సమావేశాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలి. 11,12 తేదీల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. కీలక సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు అనుకూలం. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. 13న ఆర్థిక విషయాల్లో కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు.

కుంభం (జనవరి 21 - ఫిబ్రవరి 18 మధ్య పుట్టినవారు)

ఆరోగ్యం, పెట్టుబడులు, షాపింగ్, విద్యా విషయాలకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధవారం పెద్దల ఆరోగ్యం మెరుగవుతుంది. రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. 8,9,10 తేదీల్లో సమావేశాలు, వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం. 11,12 తేదీల్లో రాజకీయ, సినీరంగాల వారికి అనుకూలం. ఆత్మావలోకనం చేసుకుంటారు. ప్రయాణాలు, ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. 13న పెట్టుబడులపై ఒక నిర్ణయానికి వస్తారు. గత అనుభవాలను నెమరు వేసుకుంటారు.

మీనం (ఫిబ్రవరి 19 - మార్చి 20 మధ్య పుట్టినవారు)

దీర్ఘకాలిక పెట్టుబడులు, భాగస్వామ్యాలు, వేడుకలు, షాపింగ్‌లకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధవారం వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి. 8,9,10 తేదీల్లో పెద్దల కారణంగా చికాకులు ఎదుర్కొంటారు. గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. వివాహ నిర్ణయాల్లో తొందరపాటు తగదు. 11,12 తేదీల్లో బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు, వేడుకల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. 13న కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

నవ్య

నవ్య సినిమా

మొహంజోదారో దెబ్బకు డిస్నీ ఔట్?

వాల్ట్ డిస్నీ సినీ ప్రియులకు పరిచయం అక్కర్లేని ప్రొడక్షన్ హౌజ్! వాల్ట్ డిస్నీ ఇప్పటి వరకూ ఎన్నో గొప్ప గొప్ప సినిమాలు తీసి భారతీయ సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టింది. ఇప్పటి వరకూ లాభాలుతప్ప నష్టాలు కళ్ళచూడని ఈ సంస్థకు మొదటి సారి దిమ్మతిరిగే ఎదురు దెబ్బ తగిలిందట! 'మొహంజోదారో' సినిమాను యూటీవీ భాగస్వామ్యంతో హక్కులు కొనుగోలు చేసి విడుదల చేసిన ఈ సంస్థకు భారీ నష్టం వాటిల్లింది. గతంలో విడుదల చేసిన సినిమాలో ఏదో విధంగా పెట్టుబడి తిరిగి ఇచ్చేసినా ఈ సినిమా మాత్రం పెద్ద షాకే ఇచ్చింది. దాంతో భారతీయ సినిమాలకు టాటా చెప్పేయాలన్న నిర్ణయానికి వచ్చిందట! ఈ మేరకు మన దేశంలో ఆ సంస్థకు చెందిన సెటప్‌ను నెమ్మదిగా తొలగించేస్తోంది. ఈ ప్రక్రియ డిసెంబరు నాటికి పూర్తవుతుందని అంటున్నారు.

'బాహుబలి-2'కి బ్రేక్?

కంగారు పడకండి. షూటింగ్‌కి ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదు. చకచకా సాగిపోతూనే ఉంది. మొన్నటి వరకూ దీని క్లైమాక్స్ గురించి రకరకాల ఊహాగానాలు తెరమీదకు వచ్చాయి. నాలుగు క్లైమాక్స్‌లను షూట్ చేస్తున్నారనీ, లేదు...లేదు రెండే ఫైనలైజ్ అయ్యాయనీ వాటిల్లో ఒకటి మాత్రమే షూట్ చేస్తారనీ...ఇలా రకరకాల కథలు వినిపించాయి. వీటి మీద కనీసం స్పందించని రాజమౌళి కామ్‌గా తన పని తాను కానిచ్చేశాడట! క్లైమాక్స్ షూటింగ్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసేసి యూనిట్‌కి కొంత విరామం కూడా ప్రకటించేశాడట! పండగ తరువాత మిగిలిన భాగాన్ని షూట్ చేసే ఆలోచనలో ఉన్నాడట! మొత్తానికి ముందు అనుకున్న విధంగానే సినిమాని విడుదల చేయడానికి రాజమౌళి చాలా కష్టపడుతున్నాడని సినీ జనాలు అంటున్నారు.

అభిషేక్‌కి ఆ మాట వర్తిస్తుందా?

'పండిత పుత్రా పరమ శుంఠా' అన్న సామెత అభిషేక్‌బచ్చన్‌కి వర్తిస్తుంది అంటున్నారు బాలీవుడ్ జనాలు. స్టార్ కొడుకు అన్న కారణంతో మొదట్లో అభిషేక్‌కి అవకాశాలు వెల్లువెత్తాయి. కానీ అతగాడితో సావాసం ఫ్లాపులు విడవకుండా చేయసాగాయి. దాంతో స్టార్ డైరెక్టర్లు ఒక్కొక్కరే పక్కకు తప్పుకోవడం మొదలెట్టారు. చివరికి రాంగోపాలవర్మ కూడా తన 'సర్కార్' సీక్వెల్‌లో అభిషేక్‌కి అన్యాయం చేశాడు. ఫ్లాప్ హీరోగా ముద్రపడిన అభిషేక్‌ని రెండవ భాగంలో తీసుకుంటే సినిమా ఫ్లాప్ అవుతుందని వర్మ భయపడ్డాడు అంటున్నారు. భయానికే భయం పుట్టించగల వర్మ, అభిషేక్‌కి భయపడడం ఏమిటి? కామెడీ కాకపోతే అని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతానికి అభిషేక్ పేరు వింటే పేరున్న దర్శకులు పక్కకి పోతున్నారన్నది మాత్రం నిజమట!

ర్యాంపుపై 'శిల్ప' అందాలు

నాలుగు పదుల వయస్సులో కూడా స్లిమ్‌గా, క్యూట్‌గా ఉండడం అందరికీ సాధ్యం కాదు. కానీ పొడుగు కాళ్ళ సుందరి శిల్పా శెట్టికే అది సాధ్యం. ఇటీవల జరిగిన లాక్మే ఫ్యాషన్ వీక్‌లో ర్యాంప్ మీద శిల్ప నడిచి వస్తుంటే ఆమె హొయలు చూసి ప్రేక్షకుల మైండ్ బ్లాంక్ అయింది! ఈ వయస్సులో కూడా తను ఇంత అందంగా ఎలా ఉండగలుగుతున్నదీ, ఆ తరువాత శిల్ప ప్రత్యేకంగా వివరించినా దాని గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదట! ఆమె చెబుతున్నంత సేపూ ఆమె అందాన్ని చూస్తూ అలాగే ఉండిపోయారట!

గౌతమ్‌మీనన్‌కి అల్లుడి సిఫార్సు

గౌతమ్ మీనన్ ఎంత ప్రతిభావంతుడైన దర్శకుడో అందరికీ తెలిసిందే! అలాంటి డైరెక్టర్‌కి కూడా ఓ వ్యక్తి సిఫార్సు అవసరమైంది. ఆ వ్యక్తి ఎవరో కాదు ధనుష్.

రజనీకాంత్‌తో సినిమా చేయాలని గౌతమ్ ఓ కథ రెడీ చేసుకున్నాడట! కాకపోతే ఆయనకి కథ వినిపించే అవకాశమే ఇంతవరకూ గౌతమ్‌కి రాలేదు. దాంతో తన కథను ఆయన అల్లుడు ధనుష్‌కి వినిపించాడట! కథ విన్న అల్లుడు ఫ్లాట్ అయిపోయి తన మామగారి దగ్గరకు తీసుకువెడతానన్నాడట! అనడమే కాకుండా దాన్ని కార్యరూపంలో పెట్టేశాడట! గౌతమ్ కథ రజనీకాంత్‌కి నచ్చడమే కాకుండా అల్లుడి రికమెండేషన్ కూడా ఉండడంతో గౌతమ్‌కి ఓకే చెప్పేశాడని అంటున్నారు. 'రోబో2.0' తరువాత రజనీ ఓ సినిమా చేయాల్సి ఉంది. ఆ తరువాత వెంటనే గౌతమ్ సినిమా మొదలవుతుందని కోలీవుడ్ జనాలు అంటున్నారు.

బాలీవుడ్ హీరోయిన్లు తెరమీద అద్భుతమైన హావభావాలు పలికించడం, ప్రేక్షకులకు తమ అందాలతో కనువిందు చేయడం.... పాటలకు అలవోకగా నర్తించడమే కాదు....తెర వెనుక కొందరు చదువుల సరస్వతులున్నారు. పెద్ద పెద్ద చదువులు చదివి కూడా తమ తెలివినీ, విజ్ఞానాన్నీ పక్కన బెట్టి రంగుల ప్రపంచం వైపు అడుగులు వేసి వెండితెర రారాణులుగా నీరాజనాలు అందుకుంటున్నారు కొందరు. సాధారణంగా హీరోయిన్ల గురించీ, వారి చదువుల గురించీ చాలా తక్కువ మందికి తెలుసు. తెలియని వారి కోసమే ఈ వివరాలు...

చదువుల 'తార'లు

బ్యూటీ విత్ బ్రెయిన్!:

ఈ పదం అందరికీ సరిపోదు. కొందరికి మాత్రమే సరిగ్గా సూటవుతుంది. అలాంటి వారిలో ప్రియాంకా చోప్రా పేరు కూడా చోటు చేసుకుంటుంది. ఓనమాలు దిద్దింది లక్నోలో అయినా ప్రియాంక చదువు కొంత భాగం అమెరికాలో జరిగింది. ఆ తరువాత ఉత్తర ప్రదేశ్, ముంబాయిల్లోనూ సాగింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీరో, క్రిమినల్ సైకాలజిస్టో అవ్వాలని కలలు కనేది. అందాల పోటీలు ఆమె జీవితాన్నే మార్చేశాయి. రంగుల ప్రపంచం రారమ్మంటూ ఆహ్వానించడంతో అటువైపు అడుగులు వేసింది. బాలీవుడ్‌లో మోపిన పాదం హాలీవుడ్ దాకా వెళ్ళింది. తనే కాకుండా తన కజిన్స్‌కి ఇన్‌స్పిరేషన్‌గా నిలిచింది. చిన్నతనం నుంచీ అనుకున్న రంగంలో వెడితే ఇంతమంది అభిమానాన్నీ, పేరునూ పొందలేకపోయే దాన్ననీ, ఈ రంగంలోకి వచ్చినందుకు ఎప్పుడూ బాధపడిందిలేదని తరచూ చెబుతూ ఉంటుంది ప్రియాంకా చోప్రా.

డాక్టరు కాబోయి

డాక్టరు కాబోయి యాక్టర్‌ని అయ్యాననే మాట ఐశ్వర్యారాయ్‌కి కరెక్టుగా సరిపోతుంది. చదువుకునే రోజుల్లో డాక్టరు కావాలనుకుని అందుకు అనుగుణంగానే కష్టపడి చదివి హెచ్‌ఎస్‌సిలో 90 శాతం మార్కులు కూడా తెచ్చుకుంది. మనం ఒకటి తలిస్తే భగవంతుడు మరొకటి తలుస్తాడన్న విషయం ఐశ్వర్య విషయంలో నూటికి నూరుపాళ్ళు నిజమైంది. కాలేజీకి రాకముందు డాక్టరు అవ్వాలని అనుకున్న ఆమె కాలేజీకి వచ్చేసరికి మనసు మార్చుకుంది. ఆర్కిటెక్చర్ డిగ్రీలో చేరింది. డిగ్రీ ఎలాగైనా పూర్తి చేద్దామనుకున్న ఐష్ ఆలోచనలకు 'మిస్ వరల్డ్' కిరీటం బ్రేకులు వేసింది. 21 సంవత్సరాలకే మిస్ వరల్డ్ అయిన ఐష్ ఆ తరువాత చదువుకన్నా సినిమాల మీదే దృష్టి పెట్టింది. చదువు పక్కకు నెట్టేసింది.

ఆట తెలిసిన నటి

ఆమె ఎవరో ఈపాటికి గుర్తు పట్టే ఉంటారు. దీపికా పదుకొనె. చదువుతో పాటు తండ్రి నేతృత్వంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా పేరు తెచ్చుకుంది. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న దీపికాకు జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం రాలేదు. కారణం సినిమాలు. తనలోని క్రీడాకారిణిని మరుగున పడేసి సినిమాలవైపు మొగ్గు చూపింది దీపిక. చదువుకునే రోజుల్లో సరదాగా చేసిన మోడలింగ్ ఆమెకు వెండితెర అవకాశాలు ఇప్పించింది. మొదట్లో కొన్ని చేదు అనుభవాలు ఎదురైనా తనలోని క్రీడాకారిణిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగిపోయింది. పరాజయం వెంటే విజయం తప్పక ఉంటుందనేది దీపికా నమ్మకం. ఆమె నమ్మకం వమ్ము కాలేదు. అటు హాలీవుడ్‌నూ, ఇటు బాలీవుడ్‌నూ ఏకకాలంలో ఏలేస్తోంది.

పేరుకన్నా డిగ్రీలే పెద్ద

అనిల్ కపూర్ ముద్దుల కూతురు సోనమ్ కపూర్. కానీ ఆమె పేరు వెనుక ఉండే చాంతాడంత డిగ్రీల లిస్టు గురించి చాలామందికి తెలియకపోవచ్చు. తెరమీద బయట కూడా ఫ్యాషన

బుల్‌గా కనిపించే సోనమ్ రెండు పీజీలు చేసిందని ఎవరూ ఊహించరు. యునైటెడ్ వరల్డ్ కాలేజీ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియాలో చదివిన తరువాత ముంబాయి యూనివర్సిటీ నుంచి పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్‌లో పీజీ డిగ్రీ చేసింది. ఇక కథక్, క్లాసికల్ డ్యాన్సుల్లో ప్రావీణ్యం గురించి చెప్పనక్కర్లేదు. ఆమెలోని డ్యాన్స్ స్కిల్స్ అందరికీ తెలిసినవే!

కళల హాసిని

'బొమ్మరిల్లు'లో తను చేసిన పాత్రనే తన పేరుగా మలుచుకున్న ఘనత జెనీలియాది. 'బొమ్మరిల్లు' తరువాత ఆమెను అందరూ హాసిని గానే గుర్తు పెట్టుకున్నారు. నటనను కేవలం ఒక ఆప్షన్‌గా తీసుకున్నది జెనీలియా మాత్రమే నంటారు ఆమె స్నేహితులు. మేనేజ్‌మెంటులో

డిగ్రీ సంపాదించిన జెనీలియా మంచి అథ్లెటిక్ కూడా! రాష్ట్రస్థాయిలో సత్తా చాటి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి. తనలో ఇన్ని కళలు దాగున్నా వాటిని పక్కన పెట్టేసి వెండితెర వైపు అడుగులు వేసింది. ఈ కొత్త కళలో కూడా సుదీర్ఘకాలం ఉండలేక గృహిణి పాత్రలోకి మారిపోయి, ఇద్దరు పిల్లల తల్లిగా ఇంటికే పరిమితమైంది జెనీలియా!

మనసుని చదవగలదు

సొట్టబుగ్గల ప్రీతిజింతాకు ఎదుటివారి మనసును చదివే సత్తా ఉందట! హ్యూమన్ సైకాలజీపై పట్టు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రీతి క్రిమినల్ సైకాలజీలో ఇంటెన్సివ్ మాస్టర్ డిగ్రీ పూర్తి చేసింది. బిఏ ఇంగ్లీష్ ఆనర్స్‌లో డిగ్రీ సంపాదించిన ప్రీతి తన కెరీర్‌ని మాత్రం వెండి

తెరను ఎంచుకుంది. వ్యాపార రంగంలోకి ప్రవేశించి తనో మంచి వ్యాపారవేత్త అని ప్రూవ్ చేసుకుంది.

బహుభాషా ప్రవీణ

నిండైన చీరకట్టు, నుదుటి మీద కుంకుమ బొట్టుతో కనిపించే విద్యాబాలన్‌ని చూడగానే ఎవరికైనా నమస్కరించాలనిపిస్తుంది. బాలీవుడ్ హీరోయిన్లందరూ రకరకాల డ్రెస్సుల్లో అందంగా

కనిపించడానికి పడరాని పాట్లు పడుతుంటే చీరలోనే అందంగా కనిపించవచ్చన్న విషయాన్ని తెలియజేసిన ఘనత విద్యాబాలన్‌కే దక్కుతుంది. ఎం.ఎ. పట్టా పుచ్చుకున్న విద్యా దాదాపు ఆరు భారతీయ భాషల్లో అనర్గళంగా మాట్లాడగలదు, చదవగలదు. తమిళం, మలయాళం, హిందీ, ఇంగ్లీషు, బెంగాలీ, ఉర్దూ భాషలు తెలుసు. ఇన్ని భాషలు తెలిసిన నటి బాలీవుడ్‌లో విద్యా ఒక్కరే అంటారామె సన్నిహితులు.

అక్కే ఆదర్శం

కొందరు కొంతమందిని చూసి వెంటనే ఇన్‌స్పైర్ అవుతారు. అలా ప్రభావితం అయిన హీరోయిన్ పరిణీతి చోప్రా. యాక్టింగ్ గురించి ఏ మాత్రం ఆలోచించని పరిణీతి అక్కను చూసి

